28-05Pg1exHMNWJQER:Layout 1 5/28/23 12:20 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 117, పేజీలు : 10+6 వెల : 8.00

అమెరికాలో ఇక దీపావళి సెలవు? 13వ

మరో 24 మందితో కర్ణాటక కేబినెట్ విస్తరణ



శనివారం రాజమహేంద్రవరంలో జరిగిన టిడిపి మహానాడులో చంద్రబాబు, అచ్చెన్నాయుడు తదితరులు. హాజరైన ప్రజానీకం

## ప్రపంచంలో ఎక్కడైనా తిరుగులేని తెలుగు జాతి

**సంక్షేమ కార్యక్రమాలకు చిరునామా టిడిపి**

**ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా..**

**ప్రస్తుతం పాలన రివర్స్ గేర్‌లో ఉంది**

**టిడిపి 'మహానాడు'లో పార్టీ అధినేత చంద్రబాబు**

**పసుపుమయంగా మారిన రాజమహేంద్రవరం**

**అంచనాలకు మించి జనప్రభంజనం**

**రాజమహేంద్రవరం బ్యూరో, మే27,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహానాడు పండుగకు అంచనాలకు మించి.. జనం తరలిరావడంతో మహానాడు సభా ప్రాంగణంతో పాటు.. రాజమహేంద్రవరం గోదావరి పరివాహక ప్రాంతం జన సంద్రంతో.. పసుపు రంగుల జెండాలతో పసుపు మయంగా మారడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు రెట్టించిన ఉత్సాహంతో ప్రసంగించారు. వడగాల్పును సైతం లెక్కచేయకుండా జనం తరలిరావడంతో సభా ప్రాంగణం కిరువైపులా సుమారు పది కిలోమీటర్ల ట్రాఫిక్ స్తంభించింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారాలోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ≫2

## కొత్త పార్లమెంటు ఆవిష్కరణ నేడే

**ఉదయం 7.30కే పూజా కార్యక్రమం ఆరంభం**

**అనంతరం జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోడీ**

**పాల్గొననున్న లోక్‌సభ స్పీకర్, మంత్రులు, ఎంపీలు**

**స్పీకర్ ఆసనం కుడివైపున కొత్తగా రాజదండం** 3వ

**బహిష్కరణ ప్రకటించిన 20 విపక్షాలు**



## నీతి ఆయోగ్‌కు హాజరైన సిఎం

### జిడిపి వృద్ధిలో సేవలు, తయారీ రంగాలు కీలకం : సిఎం జగన్

**విజయవాడ,మే27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆరోగ్యకరమైన పెట్టుబడుల ద్వారా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ సత్వర పురోభివృద్ధిని సాధిస్తుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. శనివారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 8వ పాలక మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఎం జగన్ వివిధ అంశాలలో రాష్ట్రం సాధించిన ప్రగతిని వివరించే విధంగా పత్ర సమర్పణ చేసారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ భారత్‌లో లాజిస్టిక్ రంగంలో వ్యయం ఎక్కువగా ఉందన్నారు. ఈ వ్యయం గణనీయంగా తగ్గాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రపంచ స్థాయిలో భారత ఉత్పత్తులు పోటీ పడాలంటే రవాణా వ్యయం కుడా గుర్తించదగిన రీతిలో తగ్గాల్సివుందన్నారు.దేశంలో సరుకు రవాణా కారిడార్, జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం చేస్తున్న వ్యయం ప్రశంసనీయమన్నారు. ఏపీలో కూడా పోర్టు ఆధారిత రవాణా అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు.

ఇందులో భాగంగా కేంద్ర సహకారంతో ≫2




నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్న సిఎం జగన్

## పశువులకు బీమా సౌకర్యం

**● బీమా ప్రీమియంలో 80శాతం ప్రభుత్వమే చెల్లిస్తోంది ● పాడి పశువుల ఆరోగ్యం కోసం కెటిల్ డాక్టర్ కాన్సెప్ట్ అమలు ● అందుబాటులో వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవా రథాలు: సిఎం జగన్**



**విజయవాడ,మే27,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పాడిపశువులన్నింటికీ బీమా సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది.పాడి రంగంలో ప్రమాదవశాత్తు,రోగాల వల్ల పశువులు చనిపోతే రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితులను అధిగమించాలనే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. పశునష్టం వలన రైతులు నష్టపోకుండా ఏపీ పశు బీమా పథకాన్ని అమలుకు చర్యలు తీసుకుంది.ఈ విషయంలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాలకు అనుగుణంగా అధికారులు కార్యచరణ చేపట్టారు పాడిరైతులకు, జీవాల పెంపకందారులకు బీమా పథకం తోడ్పడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. పశు బీమా మొత్తంలో 80శాతం ప్రీమియంను ప్రభుత్వమే భరిస్తోందన్నారు. ఇందుకు సంబంధించినంశాలపై సీఎం జగన్ తరచు పశుసంవర్ధక శాఖాధికారులతో ఇంటరాక్ట్ అవుతున్నారు.ఆ శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో పశువుల సంరక్షణకు ప్రభుత్వం కీలక చర్యలను తీసుకుంటుంది. ఇందుకు సంబంధించి సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసే సందర్భంలో పశు సంవర్ధక రంగంలో సంచలనాత్మక సంస్కరణలను తీసుకుని వస్తోన్నట్లు వెల్లడిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపదను ఆరోగ్యవంతంగా పెంచడంతోపాటుగా పాల ఉత్పత్తి పెంచుతామన్నారు.పశువులకు ఏ ఆరోగ్య సమస్యలు వస్తే,పాడిదారుల ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఇందులో భాగంగానే కేటిల్ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేస్తామన్నారు.

పశువైద్యశాలల్లో నాడు,నేడు కింద పనులు చేపట్టాలన్నారు. మండలం ఒక యూనిట్‌గా తీసుకుని ప్రతి చోటా వెటర్నరీ వైద్య సదుపాయాలు ఉండేలా సమగ్ర ప్రణాళిక అమలు చేయాలన్నారు. వ్యవసాయ రంగానికి పాడి పరిశ్రమను అనుసంధానం చేసి పలు సదుపాయాలను అందుబాటలోకి తీసుకుని వస్తున్నామన్నారు.పాడిపశువులతో పాటు ఇతర పశువులకు.పెంపుడు జంతువులకు సైతం ఉపకరించే రీతిలో వైఎస్సాఆర్ సంచార పశు ఆరోగ్య సేవా రథాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఇదే అంశంపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారిక ఆదేశాల్లో పశువులు అనారోగ్యానికి గురైతే సంప్రదించేందుకు టోల్ ఫ్రీ నెంబరు 1962ను ఏర్పాటు చేసామన్నారు.ఈ నెంబరు పాడి రైతులకు కచ్చితంగా తెలియాలన్నారు. ప్రతి పశువుల ఆస్పత్రి,గ్రామ సచివాలయ కేంద్రాల వద్ద ఈ నెంబరు 1962 నెంబరు గురించి అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో సైతం పాడి పశువులతో పాటు, పెంపుడు జంతువులకు అత్యవసరమైన, నాణ్యమైన పశువైద్య సేవలు అందించేందుకు వీలుగా ఈ వాహనాల నిర్వాహణకు కూడా మన ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ... ఒక్కొక్క వాహన ≫2



## 31దాకా అవినాష్‌ను అరెస్టు చేయొద్దు

**హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, ఎంపికి తాత్కాలిక ఊరట**

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో అవినాష్ రెడ్డిపై వచ్చే బుధవారం వరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ శనివారం నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో అదే రోజున అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును ఇస్తామని వెకేషన్ బెంచ్ వెల్లడించింది.

వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న అవినాష్ రెడ్డి సిబిఐ తనను అరెస్టు చేయకుండా వుండేందుకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతుండడం విదితమే. ఇదే క్రమంలో ఆయన దాఖలు చేసుకున్న పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో గురువారం నుంచి వాదనలు కొన సాగుతుండడం విదితమే. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు మొదలైన వాదనలు మధ్యాహ్నం వరకు సాగాయి. ఈ సందర్భంగా అటు సిబిఐ తరపున, ఇటు వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి తరపున న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. మొదట సిబిఐ తరపున వాదనలు వినిపించిన అదనపు సోలిసిటర్ జనరల్ వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి సిబిఐకి సహకరించడం లేదని, విచారణకు పిలిచిన ప్రతీ సారి ఏదో ఒక సాకుతో డుమ్మా కొడుతున్నాడని తెలిపారు. వివేకా హత్య కేసు విచారణ ముందుకు సాగకుండా అవినాష్ రెడ్డి అడుగడుగునా అడ్డుకుంటున్నాడని ఆయన వాదించారు. ≫14

## సచివాలయ ఉద్యోగుల బదలీ నేటినుంచి ఆరంభం

### ఆన్‌లైన్ దరఖాస్తులకు జూన్ 3 వరకు గడువు

**విజయవాడ, మే27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గ్రామ,వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ప్రక్రియ ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతుంది,ఆన్‌లైన్‌లో బదిలీ దరఖాస్తుల సమర్పణకు ఉద్యోగులకు జూన్ 3వతేది వరకు అవకాశం కల్పించారు.ఆన్‌లైన్‌లో జిల్లాల పరిధిలో గ్రామ,వార్డు సచివాలయాల ఉద్యోగుల సంబంధిత శాఖ ఈ నెల 28 ఖాళీల వివరాలు నమోదు చేస్తోంది.వాటిని బట్టి గ్రామ,వార్డు సచివాలయాల ఉద్యోగులు బదిలీలకు ఆన్‌లైన్ చేసుకో వచ్చు. ఆన్‌లైన్‌లో అందిన దరఖాస్తుల సమర్పణకు ఆఖరు తేది జూన్3గా ఉంటుంది.జూన్6వ తేది దరఖాస్తుల పరిశీలనకు చివరి తేదిగా నిర్ణయించారు.

వెబ్ ర్యాంకు లిస్టుతో పాటు బదిలీలో ఉద్యోగికి కేటాయించిన మండలం లేదా పట్టణం వివరాలు అదే రోజు వెల్లడిస్తారు.తిరస్కరించిన దరఖాస్తులు,తిరస్కరణ కారణాలతో కూడిన జాబితాను అదే రోజు తెలిపుతారు. బదిలీ అయిన ఉద్యోగులకు కేటాయించిన మండలం లేదా పట్టణానికి సంబంధించి జూన్ 8,9,10 తేదిల్లో నిర్వహిస్తారు.

ఈ మూడు రోజుల్లోనే బదిలీలో కొత్తగా కేటాయించిన సచివాలయ వివరాలతో ట్రాన్స్‌ఫర్ పత్రాలు అందిస్తారు జూన్10వ తేదిన జిల్లా కలెక్టర్లుకు బదిలీలపై అభ్యంతరాలు ఉంటే తెలుపుకునే అవకాశం కల్పించారు.వేరే జిల్లాలకు బదిలీలకు వెళ్లాలనుకునే వారు ఈ నెల28నుంచి ప్రకటించిన ఖాళీలను అనుసరించి జూన్3లోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి.

వారికి జూన్ 8వ తేదిన బదిలీలకు వీరు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారు.బదిలీలు అయ్యాక ఉద్యోగులక వ్యక్తిగత కౌన్సిలింగ్‌ను జూన్ 8,9, 10 తేదిల్లో నిర్వహిస్తారు.ఈ మూడు రోజుల్లోనే బదిలీ పత్రాలు ఇస్తారు.

## జగ్గయ్యపేటలో విషం చిమ్మిన కెమికల్ ఫ్యాక్టరీ

**పలువురికి తీవ్ర అస్వస్థత**

**జగ్గయ్యపేట, మే 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణ శివారు లోగల ఆటోనగర్‌లో ఇటీవల వెలిసిన ఎస్‌ఎల్ ఫార్మాసిటికల్ కెమికల్ ఫ్యాక్టరీలో శనివారం ఉదయం ప్రమాదం సంభవించింది. కార్మికులు పనిచేస్తున్న రియాక్టర్స్ వద్ద విషవాయువులు లీక్ కావటంతో నాలుగురు కార్మికులపై దీని ప్రభావం పడింది. వీరిలో అస్సాంకు చెందిన ఇరువురుకార్మికులు హబిబుల్ రహ్మాన్, జైలూర్ రహమాన్ పరిస్థితి విషమంగా ఉండగా మరో ఇద్దరికి ప్రాణాపాయం తప్పింది. అపాయంలో వున్న ఇరువురు కార్మికులతోపాటు మరోక కార్మికుడు శివప్రసాద్‌లకు ప్రభుత్వవైద్యశాలలో చికిత్స చేసిన అనంతరం వారిని విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకుని నందిగామ ఆర్‌డిఓ రవీంద్రరావు, డిప్యూటిఫ్యాక్టరీస్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఫ్యాక్టరీస్ ≫14



## తిరుమలలో అధునాతన భద్రతా వ్యవస్థ!

**గంటకు 5,500మంది భక్తుల్ని తనిఖీచేసేలా బాడీ స్కానర్లు**

### వెంకన్న ఆలయ రక్షణపై మరింత దృష్టి

**పి.పద్మనాభమ్/తిరుమల**

ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన ఆలయానికి రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో మరింత కట్టుదిట్టమైన భద్రత కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం,రాష్ట్రపోలీసుశాఖ అవసరమైన చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా తిరుమలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని అనుసంధానిస్తూ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడానికి కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఆలయంలోనికి ప్రవేశించే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 1,2 మార్గాల వద్ద, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్ల మధ్యలో విమానాశ్రయం తరహాలో భద్రతలో భాగంగా భక్తులను, లగేజీలను నిశితంగా తనిఖీ చేస్తున్నారు. భక్తుల రద్దీ మరింత ఎక్కువైతే భక్తులను తనిఖీ చేయడంలో భద్రత బలగాలు ఒకింత నిర్లిప్తతో వ్యవహరిస్తున్నట్లు టిటిడి ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు గుర్తించారు. దీన్ని కొంతవరకు నియంత్రించి గంటకు 5,500మంది భక్తులను మరింత క్షుణ్ణంగా పూర్తిస్థాయిలో తనిఖీ చేసేందుకు విదేశాల్లోని విమానాశ్రయాల్లో అమలవుతున్న భద్రతా వ్యవస్థను బాడీస్కానర్స్‌ను ఏర్పాటు చేసేదిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ మార్గంలో ప్రవేశిస్తున్న భక్తులు ఎవరు, వారి కదలికలను మరింత క్షుణ్ణంగా గమనించేందుకు వీలుగా అత్యుత్తమ సాంకేతిక భద్రతా వ్యవస్థను ఏర్పాటుకు కూడా కార్యాచరణ రూపొందించారు. దీనివల్ల మరింతగా భద్రత కట్టుదిట్టం చేయవచ్చనే ఉన్నతాధికారుల ఆలోచనకు కార్యరూపం దాల్చినట్లవుతుంది. సరిగ్గా ఇరవై రోజుల క్రిందట రోజువారీగా భక్తులు పెద్దసంఖ్యలో ఏడుకొండలస్వామి దర్శనానికి రావడంతో ఏకంగా తెలంగాణా కరీంనగర్‌కు చెందిన ఓ భక్తుడు తనిఖీలను దాటుకుని సెల్‌ఫోన్‌తో ఆలయంలోనికి ప్రవేశించాడు. ఆనందనిలయంలోపల బంగారువాకిలి నుంచి వైకుంఠద్వారం, ఆనందనిలయం నలుదిక్కులు, విమానవేంకటేశ్వరస్వామి వరకు వీడియో చిత్రీకరించాడు. ఈ వీడియోను ఆ భక్తుడు తను ప్రయాణించిన బస్సులోనే సెల్‌ఫోన్‌లో వీక్షించాడు. బస్సులో ఉన్న తోటి భక్తులు దీనిపై ఒకింత ఆశ్చర్యం వ్యక్తంచేయడం, చివరకు రెండు రోజులతరువాత సామాజిక మాధ్యమాల్లో ≫2

28-05Pg2exHMNWJQER:Layout 1 5/28/23 12:22 AM Page 1





శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశం దృశ్యం



ఎన్టీఆర్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న చంద్రబాబు తదితరులు



మహానాడులో అభిమానుల మధ్య లోకేష్

# నీతి ఆయోగ్‌కు హాజరైన సిఎం

కొత్తగా నాలుగు పోర్టులు, 10 పిషింగ్ హార్బర్లను కేంద్ర సహకారంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. జిడిపి పెరుగుదలలో సేవలు, తయారీ రంగాలే కీలమని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. విశాఖలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ద్వారా రూ.13లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని వివరించారు. దీని వలన 6 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. ప్రజారోగ్యం, పౌష్టికాహారంపై దృష్టి పెట్టామన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రం పురోభివృద్ధి దిశలో ముందుకు సాగుతుందన్నారు.

# టిడిపి జాతీయ అధ్యక్షుడిగా మళ్లీ చంద్రబాబు ఏకగ్రీవం

## 14వ సారి ఏకగ్రీవంగా చంద్రబాబు ఎన్నిక

**రాజమహేంద్రవరం బ్యూరో, మే27,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ మహానాడు పండుగలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని 14వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 11 నామినేషన్లు రాగా అన్ని నామినేషన్లు చంద్రబాబు నాయుడును అధ్యక్షుడిగా బలపరుస్తూ దాఖలు అయ్యాయి. దీంతో నారా చంద్రబాబు నాయుడు 14వ సారి పార్టీ జాతీయ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం చంద్రబాబు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ప్రమాణ సీ ్వకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు తెలుగు జాతి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన శక్తి ఉన్నంత వరకు పనిచేస్తానన్నారు. అందరికీ సముచిత స్థానం కల్పిస్తూ పాలన సాగిస్తానన్నారు.

# తిరుగులేని తెలుగు జాతి

**ప్రపంచంలోనే తెలుగుజాతిని ముందుంచాలి..**

ప్రతిష్టా ్ఠత్మకమైన రాజమహేంద్రవరంలో మహానాడు జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. ప్రపంచంలోనే తెలుగు జాతిని ముందుంచాలని ఈ మహానాడు వేదిక ద్వారా సంకల్పిస్తున్నానన్నారు. తెలుగుదేశం పార్టీ జెండా చూస్తే ఎక్కడా లేని ఉత్సాహం వస్తుందని, ఇది శుభానికి సూచకం పసుపు, రైతుకు చిహ్నం నాగలి, సంక్షేమంగా చక్రాలు, కామన్ మ్యాన్ వాహనం సైకిల్ గుర్తు ఎన్టీఆర్ సృష్టి అన్నారు. టిడిపి నేతలు నాలుగేళ్లుగా ఎన్నో త్యాగాలు చేశారన్నారు. తప్పుడు కేసులు పెట్టినా భరించారన్నారు. జీఓ నెంబరు 1 వంటి చీకటి జీఓలను తెచ్చినా ఏఒక్క నాయకుడు భయపడలేదన్నారు. మాచర్ల నియోజకవర్గంలో చంద్రయ్యను చంపే ముందు జగన్ అంటే వదిలిపెడతామని చెప్పినా కూడా జై తెలుగుదేశం అన్నారని అందుకే ఆయన పాడే మోసానన్నారు.

**ప్రతీకార్యకర్తకు చంద్రన్న కొండంత అండ..**

ప్రతీ ఒక్క కార్యకర్తకు చంద్రన్న అండగా ఉంటాడు.. కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధి నా ధ్యేయం.. సంక్షేమ కార్యక్రమాలకు చిరునామా తెలుగుదేశం పార్టీ అన్నారు. ఎన్టీఆర్ రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, సగం ధరకే విద్యుత్, ఫించన్ ప్రారంభం ఎన్టీఆర్‌తోనేనని ఫించన్ 10రెట్లు పెంచిన పార్టీటిడిపియేనన్నారు. వందల కొద్ది సంక్షేమ పథకాలను పేదలకు అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ యేనన్నారు. హైదరాబాద్‌లో సంపద సృష్టించి ప్రపంచ పటంలోఉంచిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత 2029కి దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఉంచాలని ప్రణాళికలు రచించామన్నారు. వ్యవసాయ రంగాన్ని 11శాతం వృద్ధి చెందించామని, జలవనరులకు రూ.64 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులు తెచ్చామని, అవి గ్రాంట్ అయ్యి ఉంటే 30లక్షల మందికి ఉద్యోగాలు దొరికి ఉండేవని తెలిపారు.

**ఒక్కఛాన్స్ అంటూ సైకో అధికారంలోకి వచ్చాడు..**

ఒక్క చాన్స్ అన్నాడు.. ముద్దులు పెట్టాడు.. తండ్రి లేని బిడ్డను అన్నాడు.. కోడి కత్తి డ్రామా ఆడి ఒక సైకో అధికారంలోకి వచ్చాడని చంద్రబాబు ఘాటుగా విమర్శించారు. జగన్ ప్రజావేదిక ద్వారా విధ్వంసానికి నాంది పలికి పరిపాలన రివర్స్‌లో పెట్టాడని, రాష్ట్రం భవిష్యత్ దెబ్బతిందని, అమరావతిని సర్వనాశనానికి పూనుకున్నాడని, మూడు రాజధానుల పేరుతో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేశారన్నారు. పోలవరం పూర్తి అయ్యి నదులను అనుసంధానం జరిగితే ప్రతి ఎకరాకు నీరందించాలని పనులు చేస్తే పోలవరాన్ని గోదావరిలో కలిపేశారన్నారు. ఒక్క రోడ్డు వేసిన దాఖలాలు లేవన్నారు. వ్యవసాయ రంగం పూర్తిగా భ్రష్టుపట్టిందన్నారు. ఎక్కడికక్కడ అవినీతి పెరిగిపోయిందన్నారు. పెట్టుబడులు రావడం లేదన్నారు. జాబ్ క్యాలెండర్ లేదన్నారు. నిరుద్యోగులు ఏం చేయాలని దిక్కు తెలియని పరిస్థితిలో చదువు కోవాలంటే పక్క రాష్ట్రాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుందన్నారు. లేని చట్టం పేరుతో దిశ పోలీస్ స్టేషన్‌ను రాజమహేంద్రవరంలో జగన్ ప్రారంభించారన్నారు. హోదా వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పి అధికారంలోకి వచ్చాక కేసుల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి ఇచ్చిన ఒక్క హామీని నిలబెట్టుకోలేదని, అమ్మఒడి నాటకం, నాన్న బుడ్డి వాస్తవం, మద్యపాన నిషేధం అని హామీ ఇచ్చి మద్యాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకుంటున్నారన్నారు.

**జగన్ అక్రమాలకు అంతేలేదు...**

జలజీవన్ మిషన్ 18వ స్థానంలో ఉందన్నారు. రైతుల ఆత్మహత్యలో ఏపీ 3వ స్థానం, అప్పుల్లో 1వ స్థానం, విదేశీ పెట్టుబడుల్లో 14వ స్థానంలో ఉందన్నారు. పేదలు అత్యధికంగా ఉన్న రాష్ట్రంలో ముఖ్యమంత్రి మాత్రం ధనికుడు, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రిలన్నీ సహాయ నిరాకరణ చేశారన్నారు. తిరుమలలో గంజాయి వ్యాపారం కొనసాగుతుందని, 6 నెలల్లో చెత్త పన్నును ఒకేసారి తీసుకుంటామని చెబుతున్నారన్నారు. గత 4 నెలల్లో ఏదో ఒకరోజు ఏదో ఒక అక్రమం, అరాచకం, దుర్మార్గం జరుగుతున్నాయన్నారు. దేశంలో అందరి ముఖ్యమంత్రుల ఆస్తులు కలిస్తే రూ.500 కోట్లు ఒక్క ముఖ్యమంత్రి ఆస్తి రూ.510 కోట్లు అని తెలిపారు. పేద రాష్ట్రానికి ధనిక ముఖ్యమంత్రి అన్నారు. ఇసుక, మద్యం, భూములు, ఖనిజ సంపద ఏదీ దొరికితే అది దోచుకుంటున్నారన్నారు. రూ.2.27 లక్షల కోట్లు ఇప్పటి వరకు దోచుకున్నట్లు తెలిపారు. దేశంలోనే అత్యధిక ధరలు ఉండే రాష్ట్రం ఎపి, ఎక్కువ కేసులు పెట్టే రాష్ట్రం కూడా ఎపినేనన్నారు.

**ప్రతీస్కీంలో జగన్‌ది మాస్టర్‌మైండ్..**

ఎక్కడో ఉండే అమూల్‌ను ఇక్కడకు తెచ్చారన్నారు. మన అమూల్ బేబి ప్రతీ స్కీంలోనూ స్కాం అన్నారు. స్కాంలో జగన్ రెడ్డిది మాస్టర్ మైండ్ అన్నారు. సైకో రెడ్డిది అబద్దాల పుట్ట అని విమర్శించారు. కోడి కత్తి డ్రామా నుంచి వివేకానంద రెడ్డి వరకు అన్ని అబద్దాలేనన్నారు. రావణాసురుడు సీతను అపహరించడానికి మారు వేషంలో వస్తాడన్నారు. అలాగే జగన్ రెడ్డి ప్రజలను సర్వనాశనం చేయడానికి వచ్చాడన్నారు. రూ.2వేల నోట్లు ఎక్కడా కనపడలేదన్నారు. దేశంలోని నోట్లన్ని జగన్ రెడ్డి గ్యాంగ్ దాచిపెట్టుకున్నారన్నారు. డిజిటల్ కరెన్సీకి నాంది పలికిన ప్రభుత్వం టిడిపి అన్నారు. పెద్ద నోట్లను రద్దు చేస్తేనే నీతి వంతమైన ప్రభుత్వం వస్తుందని ఎప్పుడో చెప్పామన్నారు. పబ్లిక్, ప్రభుత్వం, ప్రైవేట్, పార్టనర్ షిప్ అనే పీ4తో పేద వాడిని ధనికుడిని చేసేందుకు నాంది పలుకుదామన్నారు. రేపు ఫేజ్-1 మ్యానిఫెస్టోను విడుదల చేయబోతున్నామని తెలిపారు. తెలంగాణా రాష్ట్రంలో మనం ప్రారంభించిన పనుల వలన దేశానికే నెంబర్-1 రాష్ట్రంగా వచ్చిందన్నారు. ఏపీలో విధ్వంసకర పాలన వలన చివర స్థానంలో ఉంటున్నామన్నారు. మళ్లీ ఈ రాష్ట్రాన్ని గట్టెక్కించే విధంగా కార్యక్రమాలు రూపొందించేలా ప్రణా ళికలు రచిస్తున్నామన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సైకిల్ సిద్ధంగా ఉందన్నారు.

రాష్ట్రంలో పిచ్చోడి చేతిలో రాయిలా మారిందన్నారు. పేదల వాళ్లకు సంక్షేమం, రాష్ట్రానికి అభివృద్ధి ఎలా చేయాలో చర్చిద్దామన్నారు. తెలుగుదేశం నాయకులు ప్రతీ ఒక్క పేదవాడికి అనుసంధానం కావాలన్నారు. బాదుడే.. బాదుడు, ఇదేం ఖర్మం, యువగళం కార్యక్రమాలను బ్రహ్మాండంగా చేపట్టామన్నారు. ఈ రాష్ట్రాన్ని కాపాడుకుంటామని ప్రజలు ముక్తకంఠంతో పలకాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, పూసపాటి అశోక్ గజపతిరాజు, నక్కా ఆనంద్‌బాబు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి , కాలువ శ్రీనివాసులు, గుమ్మడి సంధ్యారాణి, ఎన్ఎండి ఫరూఖ్, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్‌కుమార్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పట్టాభి, తెలుగు రాష్ట్రాలలోని టిడిపి నియోజకవర్గ ఇంచార్జిలు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:27/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 279783
2nd Prize Rs.7000/- 35753
3rd Prize Rs.3500/-
01764 04875 11055 14807 21239
32987 45638 48502 66548 85288
4th Prize Rs.200/-
0086 0946 1481 1709 3367 5088 5818
9443 9588 9773
5th Prize Rs.100/-
1615 1939 2837 3350 6041 6393 6421
6891 6967 9604
6th Prize Rs.50/-
0050 1581 3307 5301 6961 8022 9169
0233 1711 3460 5457 7076 8085 9199
0283 1732 3623 5499 7173 8203 9227
0290 1991 3723 5510 7199 8248 9406
0334 2039 3745 5553 7224 8250 9437
0403 2250 4028 5755 7248 8282 9447
0562 2333 4070 5765 7260 8291 9453
0580 2383 4190 5856 7349 8354 9477
0851 2446 4302 6134 7352 8543 9725
1178 2516 4473 6248 7358 8548 9736
1419 2776 4755 6446 7387 8704
1450 2930 4941 6473 7785 8877
1453 3175 4963 6578 7853 8980
1492 3185 5021 6591 7868 9044
1516 3189 5145 6657 7909 9154

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 684396
2nd Prize Rs.7000/- 09576
3rd Prize Rs.3500/-
09182 15613 35530 42065 49547
50192 66881 69642 76331 79270
4th Prize Rs.200/-
1106 2856 3500 3952 4418 5643 5687
5719 8330 9194
5th Prize Rs.100/-
1095 1552 2023 2315 2798 3830 5124
5630 8768 9895
6th Prize Rs.50/-
0090 1889 3491 4922 5603 6659 8368
0125 2020 3672 4940 5763 6684 8607
0252 2028 3727 4968 5845 6907 8612
0334 2183 3728 5028 5932 7079 8770
0417 2197 3801 5095 6015 7164 9050
0454 2235 3914 5171 6091 7187 9061
0584 2347 3924 5215 6099 7256 9076
0831 2413 4115 5237 6131 7461 9331
0865 2559 4157 5263 6321 7667 9960
1231 2711 4196 5289 6412 7691 9989
1386 2715 4259 5329 6427 7712
1396 2717 4320 5333 6496 7779
1420 2718 4589 5350 6506 7943
1679 2769 4772 5401 6514 8071
1765 2794 4916 5412 6569 8303

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:27/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 447159
2nd Prize Rs.7000/- 98905
3rd Prize Rs.3500/-
00020 05329 07702 08566 09493
19578 28542 75926 77149 84794
4th Prize Rs.200/-
0133 0713 1722 2102 4471 4677 6071
6336 7909 8240
5th Prize Rs.100/-
0355 1399 2587 5935 6759 6996 7053
7382 7709 9569
6th Prize Rs.50/-
0039 1688 3835 4870 5980 7847 9085
0437 1733 3845 4914 6438 7852 9197
0725 1894 3882 5071 6450 8086 9263
0775 1957 3906 5112 6543 8089 9307
0899 2185 3954 5228 6589 8142 9443
1043 2391 4014 5276 6655 8241 9523
1058 2457 4139 5294 6661 8279 9571
1424 2545 4149 5400 6683 8382 9795
1468 3002 4370 5410 6831 8407 9909
1484 3301 4496 5441 6863 8572 9964
1503 3468 4497 5504 6922 8621
1519 3683 4537 5548 7272 8803
1538 3793 4698 5609 7470 8808
1577 3800 4819 5634 7579 8958
1683 3830 4833 5930 7609 8962

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 945370
2nd Prize Rs.7000/- 86293
3rd Prize Rs.3500/-
22802 36051 47366 47909 49335
53787 55920 56433 74866 94932
4th Prize Rs.200/-
0201 0379 0660 2284 2849 3306 6411
8450 8616 8906
5th Prize Rs.100/-
1073 2226 2791 4857 4940 5056 8253
8962 8968 9017
6th Prize Rs.50/-
0060 1945 3516 5003 6163 7261 8709
0509 1993 3597 5151 6464 7277 8729
0646 2031 3666 5170 6486 7349 8841
0817 2057 3814 5226 6514 7351 9067
0900 2113 4046 5315 6537 7489 9344
1004 2609 4121 5320 6680 7540 9417
1036 2711 4183 5424 6715 7636 9472
1038 2743 4211 5513 6799 8007 9817
1108 3043 4226 5524 6928 8156 9921
1460 3132 4396 5564 6929 8158 9953
1505 3134 4527 5701 7012 8203
1594 3273 4589 5723 7019 8288
1637 3394 4653 5961 7046 8674
1928 3414 4739 6011 7060 8694
1935 3461 4884 6059 7188 8701

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:27/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 532500
2nd Prize Rs.7000/- 43891
3rd Prize Rs.3500/-
03221 10445 15046 21133 27831
29795 42534 43471 62452 74295
4th Prize Rs.200/-
0387 1557 2854 3389 4189 4973 5635
6974 8401 8414
5th Prize Rs.100/-
0437 2488 4756 5279 6536 6759 6831
7623 9294 9616
6th Prize Rs.50/-
0022 1193 2707 4359 5835 7088 8992
0155 1199 3051 4654 5994 7561 9002
0195 1564 3213 4748 6381 7708 9201
0419 1617 3241 4789 6405 7859 9339
0623 1894 3436 4866 6451 7866 9353
0637 1915 3445 4895 6455 7983 9422
0647 1939 3500 4994 6523 8027 9696
0656 2106 3560 5019 6580 8028 9747
0726 2255 3668 5025 6605 8039 9915
0810 2267 3771 5166 6671 8047 9919
0837 2389 3811 5178 6688 8260
1013 2470 4126 5374 6823 8376
1101 2501 4176 5469 6848 8410
1140 2507 4198 5582 6876 8943
1183 2573 4311 5649 7018 8944

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 175314
2nd Prize Rs.7000/- 43600
3rd Prize Rs.3500/-
31769 32146 43482 46381 56199
59833 88652 93949 95608 97958
4th Prize Rs.200/-
1572 1888 3197 3990 4444 5128 5213
6991 8809 9895
5th Prize Rs.100/-
0139 0454 3891 4502 4735 5725 6287
6711 7671 9986
6th Prize Rs.50/-
0011 1981 2968 4155 6127 7565 9365
0117 2026 3150 4261 6185 7611 9435
0300 2112 3184 4281 6229 7894 9513
0372 2195 3340 4468 6252 8014 9542
0375 2376 3519 5036 6322 8049 9558
0424 2458 3567 5351 6427 8202 9575
0523 2468 3585 5392 6474 8227 9738
0529 2589 3724 5401 6705 8251 9741
0562 2607 3744 5439 6715 8313 9747
0663 2634 3768 5581 6768 8358 9957
0893 2644 3808 5790 7270 8628
1181 2844 3872 5914 7297 8735
1339 2897 4039 5928 7505 9025
1552 2904 4055 6018 7517 9134
1905 2935 4094 6043 7540 9241

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:27/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 166392
2nd Prize Rs.7000/- 85864
3rd Prize Rs.3500/-
11839 24057 25438 32208 33936
55117 68828 85623 88543 97915
4th Prize Rs.200/-
0279 2074 2445 3382 3611 5217 6269
7796 8597 9384
5th Prize Rs.100/-
1240 1466 2613 3211 3322 3736 6144
6182 8108 9462
6th Prize Rs.50/-
0264 1448 3166 4661 6016 7897 8835
0293 1537 3172 4799 6020 7929 8889
0298 1618 3175 4836 6067 7963 9050
0434 1854 3336 4862 6197 8187 9093
0436 1859 3352 4888 6276 8200 9103
0594 1874 3568 4935 6358 8211 9154
0701 1928 3665 5077 6574 8244 9269
0717 2063 3807 5160 6575 8266 9333
0946 2064 3820 5171 6734 8310 9352
1028 2311 3836 5179 6945 8350 9560
1219 2390 3950 5286 7242 8480
1317 2443 4157 5288 7338 8628
1324 2679 4299 5354 7371 8700
1330 2720 4324 5366 7462 8807
1417 3115 4382 5970 7687 8832

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 479508
2nd Prize Rs.7000/- 39317
3rd Prize Rs.3500/-
06115 20106 25561 41821 44544
47031 59147 65554 82604 85817
4th Prize Rs.200/-
1400 1868 1875 1936 4799 5818 6398
7701 8019 9082
5th Prize Rs.100/-
2439 2708 2858 2957 3971 4064 4634
6343 6481 6775
6th Prize Rs.50/-
0181 1337 2923 4942 6562 7897 9187
0363 1430 3002 5054 6600 8012 9548
0426 1687 3057 5165 6827 8137 9589
0731 1847 3611 5343 6874 8252 9608
0766 1935 3689 5468 6953 8258 9665
0777 2047 3743 5488 6978 8289 9692
0831 2211 3817 5503 6984 8330 9771
0854 2214 3834 5636 7120 8367 9975
0879 2405 4167 5639 7136 8463 9979
0918 2468 4168 5697 7325 8503 9991
1079 2589 4192 5808 7362 8529
1144 2658 4398 6091 7474 8604
1162 2789 4702 6171 7489 8674
1291 2804 4712 6361 7518 8752
1300 2888 4810 6483 7696 8895

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:27/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 678931
2nd Prize Rs.7000/- 55237
3rd Prize Rs.3500/-
04654 17555 27818 35131 45418
47775 48922 50466 73973 88839
4th Prize Rs.200/-
0989 2677 3199 4469 4874 5570 5732
6234 7769 8980
5th Prize Rs.100/-
0104 0416 1149 1892 2870 3798 5788
7913 8626 9546
6th Prize Rs.50/-
0038 1821 3621 4676 6255 7411 8797
0174 1829 3675 4679 6303 7428 8886
0218 1878 3778 4875 6447 7434 9005
0533 1889 3847 4927 6579 7724 9025
0728 1922 3903 5053 6736 7936 9062
0800 2247 3935 5114 6853 8009 9197
0897 2377 4032 5308 6858 8025 9526
1031 2932 4044 5317 6861 8323 9572
1085 2942 4093 5340 6994 8458 9712
1332 3096 4194 5423 7032 8501 9743
1440 3229 4261 5552 7100 8539
1522 3342 4327 5654 7145 8684
1533 3408 4348 5660 7219 8734
1560 3537 4363 5902 7315 8747
1664 3545 4386 6116 7392 8780

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 836659
2nd Prize Rs.7000/- 42749
3rd Prize Rs.3500/-
03986 14205 39079 49302 57814
63927 67294 93945 96165 99472
4th Prize Rs.200/-
0051 0139 1530 2503 3333 3557 6638
6758 7372 8273
5th Prize Rs.100/-
0319 0347 0949 2498 3024 3368 7402
7884 8812 9912
6th Prize Rs.50/-
0104 1976 2849 4040 5289 7088 8644
0235 2065 2891 4073 5537 7094 8894
0323 2083 3131 4220 5546 7137 9028
0476 2134 3151 4284 5624 7172 9083
0755 2177 3224 4413 5625 7210 9109
1106 2197 3227 4484 5632 7303 9149
1343 2209 3263 4642 5799 7577 9235
1379 2296 3274 4714 5973 7669 9548
1431 2414 3561 4813 5986 7785 9744
1466 2423 3566 4921 6152 7793 9885
1502 2461 3743 4966 6216 8066
1784 2621 3872 5037 6353 8084
1828 2651 3921 5172 6666 8323
1923 2673 3987 5180 6737 8326
1935 2678 4023 5222 6764 8602

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:27/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 893517
2nd Prize Rs.7000/- 82301
3rd Prize Rs.3500/-
14948 25510 36204 36512 36788
58138 58587 69240 69917 71401
4th Prize Rs.200/-
0786 1782 1937 2041 3879 4742 4894
6222 7448 7824
5th Prize Rs.100/-
0265 0898 1377 1695 2525 2761 6681
7611 9726 9990
6th Prize Rs.50/-
0018 1781 3200 4552 6080 7667 9412
0091 1836 3300 4805 6147 7683 9461
0229 1959 3343 4861 6174 7871 9598
0231 2021 3391 4862 6210 7904 9614
0700 2146 3427 4949 6212 7993 9630
0830 2262 3484 4993 6256 8051 9780
0878 2318 3702 5037 6395 8187 9785
0891 2343 3725 5210 6503 8330 9837
0915 2492 3793 5261 6578 8363 9873
1009 2577 3823 5504 6815 8378 9993
1055 2685 3842 5594 6942 8650
1104 2744 4142 5659 7007 8807
1304 2788 4197 5705 7234 9156
1357 2973 4312 5899 7318 9309
1666 3172 4357 6003 7666 9345

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 946513
2nd Prize Rs.7000/- 68227
3rd Prize Rs.3500/-
13852 24711 35154 46966 57356
68663 79209 79758 81269 92732
4th Prize Rs.200/-
0569 1150 2662 3718 3720 5353 5696
5924 7504 8461
5th Prize Rs.100/-
1970 3060 3618 5431 5822 6480 7171
8376 9022 9780
6th Prize Rs.50/-
0032 1384 2890 4367 5524 7096 9245
0093 1417 2895 4376 5540 7137 9251
0106 1574 2937 4595 5705 7159 9264
0175 1891 2989 4647 5905 7220 9294
0253 1899 3002 4815 5963 7357 9385
0453 2084 3266 4897 6286 7584 9448
0536 2177 3317 4911 6393 8033 9585
0628 2304 3357 4976 6501 8063 9718
0863 2305 3577 4988 6567 8198 9747
1027 2308 3619 5051 6588 8369 9773
1131 2352 3693 5159 6685 8414
1166 2418 3875 5195 6730 8450
1169 2620 4010 5284 6764 8630
1216 2687 4046 5441 6918 8682
1223 2841 4185 5455 7025 8717

# పశువులకు బీమా సౌకర్యం

నిర్వాహణకు నెలకు రూ.1.90 లక్షల చొప్పున మొత్తం రెండేళ్లకు గాను దాదాపు రూ.155కోట్ల నిధులను కేటాయించడం జరిగింది. సంచార పశువైద్యశాలల ద్వారా పశు ఆరోగ్య సేవలతో పాటు అనారోగ్య పశువు ఉన్న చోటనే సత్వరమే పశువ్యాధి నిర్ధారణ చేసి, ఖచ్చితమైన నాణ్యమైన పశువైద్యం అందించడంతో పాటు, ఆయా ప్రాంతాల్లో పశువ్యాధులు వ్యాప్తి, నిర్మూలన వంటి అంశాలను అంచనా వేయడంతో పాటు కృత్రిమ గర్భోత్పత్తి సేవలు అందించడం జరుగుతుంది. ఈ వాహనంలో 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు, 15 రకాల రక్త సంబంధిత పరీక్షలు నిర్వహించేందుకు గాను మైక్రోస్కోప్ సౌకర్యము ఉన్న చిన్న ప్రయోగశాల, అవసరమైన మందులు, కృత్రిమ గర్భధారణ సేవలు మరియు పశువును వాహనంలోకి ఎక్కించేందుకు హైడ్రాలిక్ సౌకర్యం ఉండేలా తీర్చిదిద్దారు. రాష్ట్రాన్ని పశుగణ రంగంలో దేశములోనే ప్రథమ స్థానంలో ఉంచాలని, పశుపోషణను మరింత లాభసాటిగా మార్చాలని పశుపోషకులకు మరింత చేరువగా అత్యుత్తమ పశువైద్య సేవలు అందించాలని టోల్ ఫ్రీ నెంబర్ 1962తో పశువైద్య టెలి మెడిసిన్ సౌకర్యం ఏర్పాటు చేశారు. మనిషి ఆపదలో ఉన్నాడని ఫోన్ చేయగానే కుయ్.. కుయ్.. అంటూ 108 మరియు 104 అంబులెన్స్ ఎలా వాలిపోతాయో అలాగే పశువు అనారోగ్యానికి గురైనపుడు కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్ 1962కు ఫోన్ చేయగానే మారుమూల ప్రాంతాలలోని పశుపోషకులు గుమ్మవద్దకే నేరుగా సంచార పశువైద్యశాల వాహనం సిబ్బందితో వచ్చి వైద్యం అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. "డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ" పథకం అమలు ద్వారా మన రాష్ట్రములోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న పశు పోషకులకు సైతం రైతుకు గుమ్మం వద్దనే సత్వర, ఖచ్చితమైన, నాణ్యమైన పశువైద్యం అంది మూగజీవాలతో మరణాల శాతం తగ్గుతుంది. తద్వారా పశువుల యొక్క ఆరోగ్య స్థితి మెరుగుపడి పశు సంవర్ధక శాఖ అమలు చేసే వివిధ సంక్షేమ పథకాల ద్వారా పశుపోషణ అవసరాలను అధిగమించి పశువులలో ఉత్పాదక శక్తి మరియు ఉత్పత్తి పెరుగుతుంది. పశు ఉత్పత్తులైన పాలు, గ్రుడ్లు, మాంస ఉత్పత్తులు పెరిగి పశుపోషకుల సగటు ఆదాయం పెరిగి వారి జీవనస్థాయి మెరుగు పడటమే కాకుండా జాతీయ స్థూల సంపద పెరుగుదలకు కూడా తోడ్పడే విధంగా.. మనుషుల ఆరోగ్యానికే కాక పశువుల ఆరోగ్యానికి సైతం భద్రత, భరోసా కల్పించేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక కార్యక్రమాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకాన్ని రైతుకు లాభసాటిగా తీర్చిదిద్దు తుంది. పాడి సమృద్ధిగా ఉంటే వ్యవసాయదారుని చేదోడుగా ఉంటుందని భావిస్తోంది. అందుకే పశు వుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కన్పరుస్తోంది. రైతు భరోసా కేంద్రాల్లో పశుసంవర్ధకసేవలను అందు బాటులోకి తెచ్చింది. ఆరోగ్యవంతమైన పశుగణాంగం కోసంమూగజీవాల ఆరోగ్య పరిరక్షణ కోసం 108, 104 తరహాలో వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ రథాలు. తీసుకుని వచ్చింది. మండలాన్ని ఒక యూనిట్‌ను తీసుకుని పశువైద్య ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రానికి అనుసంధానంగా పశువైద్యసేవలు బలోపేతం కావాలన్నారు.

108 అంబెలెన్స్ తరహాలోనే ఇప్పుడు పశువులకు కూడా సేవలం దించడానికి, పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం అత్యాధునిక సౌకర్యాలతో ప్రభుత్వం తీసుకొచ్చిన "డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ" పథకం అమలులోకి వచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా దాదాపు రూ.278 కోట్ల వ్యయంతో మొత్తం 340 సంచార పశు వైద్యశాల వాహనాలు కొనుగోలుతో పాటు వాటి నిర్వాహణకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసారు..ఇందుకుగాను రూ.143 కోట్లతో కొనుగోలు చేసిన 175 నియోజకవర్గాల్లో పశువుల అంబులెన్స్‌లు అందుబాటులోకి వస్తాయి. రెండో దశలో రూ.135కోట్లతో మరో 165 అంబులెన్స్‌లను కొనుగోలు చేస్తారు. వాహనాల్లో 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు,15 రకాలు రక్తపరీక్షలు చేసే ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఏ చిన్న ఆపద వచ్చినా ఒక ఫోన్ కాల్‌తో నిముషాల్లో ఆపద్బాంధవుడిలా వచ్చి సేవలందిస్తున్న "డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ" పథకం ద్వారా ప్రస్తుతం మొదటి దశలో అసెంబ్లీ నియోజక వర్గానికి ఒకటి చొప్పున రూ.142.90 కోట్ల వ్యయంతోఓ 175 వాహనాలు, రెండవ దశలో రూ.134.74 కోట్ల వ్యయంతో మిగిలిన 165 వాహనాలు కొనుగోలుతో పాటు నిర్వాహణ చేయనున్నారు.

# భద్రతా వ్యవస్థ!

చక్కర్లు కొట్టడంతో తిరుమల ఆలయంలో సెల్‌ఫోన్‌చిత్రీకరణ జరిగిందనే వాస్తవాన్ని టిటిడి నిఘాభద్రత వ్యవస్థ, తిరుమల పోలీసువ్యవస్థ నిర్ధారించారు. ఆ తరువాత వీడియోచిత్రీకరించిన భక్తుడిని గుర్తించి పట్టుకోవడం, సెల్‌ఫోన్‌లోని వీడియోలను తొలగించడం జరిగింది. ఓ భక్తుడు ఏకంగా నిశిత భద్రతా వ్యవస్థను దాటుకుని సెల్ ఫోన్‌తో ఆలయంలోనికి చేరుకోవడం భద్రత వర్గాలను కలవరపరిచింది. నిజంగా ఆలయంలోపల సెల్‌ఫోన్‌తో చిత్రీకరించినా పసిగట్ట లేని టిటిడి నిఘాభద్రత విభాగం పనితీరు నిర్లిప్తత కొట్టొచ్చినట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, ఇంటెలిజెన్స్ వర్గాలు మరింత అప్రమత్తమయ్యాయి. ఈ తరహాలో రానున్న రోజుల్లో అసాంఘిక శక్తులు, కరడుగట్టిన నేరస్థులు ఆలయంలోపలకు జొరబడితే పరిస్థితి ఏంటనే ఆందోళన వ్యక్తంచేశారు.

**భద్రతా సవాళ్లను ఎదుర్కొనేలా నూతన ప్రక్రియ!:**

ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భద్రతకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిఘావర్గాలు పలు మార్లు హెచ్చరికలు జారీచేశాయి. ఈ నేపథ్యంలో తిరుమల ఆలయానికి భద్రత కల్పించే విషయంలో మారుతున్న కాలానుగుణంగా ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలుతో టెక్నాలజీ సహాయంతో భద్రతా వ్యవస్థ ఏర్పాటుపై ఇటీవల వరుసగా రెండురోజులు ఆంధ్రప్రదేశ్ హోంశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హారీష్‌కుమార్‌గుప్తా, ఐఎస్‌డబ్ల్యు ఐజి శశిధర్‌రెడ్డి, అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఇంటెలిజెన్స్ ఎస్‌పి సుమిత్, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వర రెడ్డి సంయుక్తంగా తనిఖీలు చేశారు. తిరుమలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని అనుసంధానిస్తూ సిసి కెమెరాలు మరింత అధునాతనవి, దృఢమైన భౌతిక భద్రత, సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ ఏర్పాటుచేసే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు.

## వారం - వర్జ్యం

**28-5-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి
అష్టమి ఉ.06-59; పుబ్బ రా.11-50
వర్జ్యం ఉ.06-14 ల 07-59
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ప్రశాంతంగా గడుస్తుంది.

**వృషభం:** వృత్తి వ్యవహారాలు సానుకూలం. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు తీరుస్తారు.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**సింహం:** సమస్యలు తీరి ప్రశాంతత ఏర్పడుతుంది. విద్యార్థులకు విజయం.

**కన్య:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో పై చేయి.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ఆకస్మిక సంఘటనలు జరిగే ఆస్కారం. సామాన్యంగా ఉంటుంది.

**ధనుస్సు:** ధన లాభం క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలు. ధర్మ రక్షణకై పాటుపడతారు.


**కుంభం:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. రుణాలు చేస్తారు.

**మీనం:** మిత్రులతో మనస్పర్థలు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



కొత్త పార్లమెంటు భవనంలోని ప్రధాన సభా మందిరం



స్పీకర్ ఆసనం



పార్లమెంటు భవనంలోని ఎంపీల విశ్రాంతి మందిరం

# కొత్త పార్లమెంటు ఆవిష్కరణ నేడే

**న్యూఢిల్లీ,మే 27:** కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి అన్ని హంగులు సిద్ధం అయ్యాయి. ఏర్పాట్లను ప్రపంచవ్యాప్తంగా వీక్షించేందుకువీలుగా రెండునిమిషాలపాటు విడియోను కూడా రూపొందించారు. ప్రధాని నరేంద్రమోడీ ఉదయం 7గంటలకు పార్లమెంటు కొత్తభవనాన్ని పూజాకార్యక్రమాలు అనంతరం ప్రారంభిస్తారు. ముందుగా హవనం అనంతరం విభిన్న మతాల ప్రార్థనలు కూడా నిర్వహిస్తారు. పార్లమెంటు గాంధీ విగ్రహం వద్ద ఈప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ ఇతర సీనియర్ మంత్రులు ప్రభుత్వప్రతినిదులు ఈ వేడుకల్లో పాల్గొంటారు. పూజల అనంతరం మొత్తం ప్రముఖులు అందరూ లోక్‌సభ ఛాంబర్, రాజ్యసభ ఛాంబర్‌లను సందర్శిస్తారు. అలాగే ఉత్తరప్రదేశ్ పురావస్తుశాలలోభద్రపరిచిన సెంగాల్ అంటే రాజదండాన్ని కూడా లోక్‌సభ స్పీకర్ ఆసనానికి కుడివైపున ఏర్పాటు చేయనున్నారు. కొన్ని వేదపారాయణాల అనంతరం తమిళనాడునుంచి వచ్చిన మఠాధిపతులు, ఈ రాజదండాన్ని తయారుచేసిన ఆభరణాల వ్యాపారి ఉమ్మిడిబంగారుశెట్టి వారసులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని రాజదండాన్ని మోడీకి అలందచేస్తారు. మొదటిదశ పూజా కార్యక్రమాలు మొత్తం ఉదయం 9.30 గంటలకల్లాపూర్తి అవుతాయి. రెండోవిడతగా మధ్యాహ్నం ప్రారంభం అవుతాయి. ప్రధానితోపాటు ప్రముఖులు అందరూ లోక్‌సభ ఛాంబర్‌లో జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. రాజ్యసభ డిప్యూటిఛైర్మన్ హరివంశ్ ప్రసంగంతోపాటు ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్ పంపించిన సందేశంతోపాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశాలను చదివి వినిపిస్తారు. ఈ కొత్తపార్లమెంటుభవన సముదాయం నిర్మాణక్రమాన్ని వివరిస్తూఉన్న లఘు విడియోను కూడా ఈ సందర్భంగా ప్రదర్శిస్తారు. ప్రారంభోత్సవం సందర్భంగానే ప్రధానిమోడీ రూ.75 నాణెం, ఒక పోస్టల్ స్టాంపును కూడా విడుదలచేయనున్నారు.

ఆ తర్వాతనే లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఈ కార్యక్రమంలో వందనమర్పణచేయడంతో ఈకార్యక్రమం ముగుస్తుంది. 20 ప్రతిపక్షాలు ఈ కార్యక్రమాన్ని బాయ్‌కాట్‌చేస్తామని ప్రకటిస్తే బిజెపనితోపాటు ఇతర అనేకపార్టీలు ఎఐఎడిఎంకె, అప్నాదళ్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, శివసేన షిండేవర్గం, ఎన్‌పిపి, ఎన్‌పిఎఫ్ వంటి పార్టీలు హాజరవుతున్నట్లు ప్రకటించాయి. అనేక తటస్థపార్టీలు బిజు జనతాదళ్, టిడిపి, వైఎస్‌ఆర్‌సిపి పార్టీలుకూడా ఈకార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ప్రకటించాయి. విపక్షపార్టీలపరంగాచూస్తే శిరోమణి అకాలిదళ్ పార్టీ, బహుజన్ సమాజ్‌వాదిపార్టీ, జనతాదళ్ సెక్యూలర్‌పార్టీలు కూడా హాజరుకానున్నట్లు వెల్లడించాయి. కొత్తపార్లమెంటుభవనం ప్రారంబోత్సవం ఆహ్వానాలను డిజిటల్‌గాను, ప్రత్యక్షంగాను కూడా పార్లమెంటు అధికారులు అందచేసారు. ఈ: ఇన్విటేషన్‌ప్రక్రియను వినియోగించారు. మాజీ లోక్‌సభ స్పీకర్లు, మాజీ రాజ్యభ ఛైర్మన్, అందరూ ముఖ్యమంత్రులకు ఆహ్వానాలువెళ్లాయి. కేంద్ర ప్రభుత్వపరిధిలోని అన్నిశాఖల కార్యదర్శులకు ఆహ్వానాలుపంపించినట్లు లోక్‌సభ సెక్రటరీజనరల కార్యాలయం ప్రకటించింది. పార్లమెంటుభవనం ముఖ్య రూపశిల్పి బిమల్‌పటేల్, నిర్మాణంసంస్థ టాటాకన్‌స్ట్రక్షన్స్‌తో పాటు టాటా అధినేత రతన్



రాజదండం

టాటాకు కూడా ప్రత్యేక ఆహ్వానాలు పంపించారు.

**అధునాతన వసతులతో కొత్త కాంప్లెక్స్**

కొత్తపార్లమెంటు భవనం రికార్డు వ్యవధిలో పూర్తి చేసారు. మొత్తం 888 మంది సభ్యులు లోక్‌సభలో ఆశీనులు కావచ్చు. ప్రస్తుతభవనంలో 543 మందికి మాత్రమే అవకాశం ఉంది. రాజ్యసభలో 250 మందికి మాత్రమే సరిపోతుంది. భవిష్యత్తు అవసరాలదృష్ట్యా మొత్తం 888 మందిసభ్యులు ఆశీనులయ్యేవిధంగా నిర్మించారు. 384 మంది సభ్యులు రాజ్యసభలోను ఆశీనులుకావచ్చు. ఉభయ సభల సంయుక్త సమావేశాలు లోక్‌సభ ఛాంబర్‌లో నిర్వహిస్తారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ విస్టాప్లాన్‌లోభాగంగానే కొత్త పార్లమెంటు భవన సముదాయం నిర్మించారు.

సెంట్రల్ విస్టాకు 20వేల కోట్లప్రణాళికను రూపొందించారు. 1927లో నిర్మించిన పాతభవనం కాలపరిమితి ముగుస్తున్నందున అవసరాలుకూడా పెరుగుతున్నందున సెంట్రల్ విస్టాప్లాన్‌ను రూపొందించారు. ప్రభుత్వ మౌలికవసరులను రాజధాని ప్రాంతంలో మెరుగుపరచాలని ఈప్రాజెక్టుపరిధిలో చేర్చారు. ఈ ప్రాజెక్టు మాస్టర్‌ప్లాన్‌ను కూడా 2019 సెప్టెంబరులో ఆమోదించారు. ప్రాథమికంగా టాటా గ్రూప్ ఈప్రాజెక్టును సాధించింది. అప్పట్లో మొత్తం 862 కోట్లరూపాయలు ప్రాథమిక అంచనాగా వెల్లడించారు. ఆ తర్వాత ప్రాజెక్టు వ్యయం 971 కోట్లకు పెరిగింది. గత ఏడాదినాటికి ఈవ్యయం కాస్తా 1250 కోట్లకు చేరుకున్నట్లు ప్రభుత్వమే ప్రకటించింది. సుమారు పదివేలమంది నిపుణులు, రోజువారి కార్మికులు, సిబ్బంది మొత్తం పనిచేసారు. 24.12 లక్షల పనిదినాలను కల్పించినట్లు టాటా సంస్థప్రకటించింది. ఉపరాష్ట్రపతి, ప్రధాని మోడీ, మరో పదిభవనాలను కేంద్ర ప్రభుత్వ సచివాలయాలు, ఇతర సెక్యూరిటీపరంగా ఈ భవంతులను నిర్మించారు. ఈ మొత్తంప్రాజెక్టు దశలవారీగా 2026 లోపు పూర్తిచేయాల్సి ఉంటుందని సెంట్రల్ విస్టా ప్రాజెక్టునిర్దేశిస్తోంది. ప్రస్తుత పార్లమెంటు భవన సముదాయాన్ని 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలోనిర్మించారు. 2020 డిసెంబరులో ప్రారంభం అయిన ఈప్రాజెక్టు రికార్డు వ్యవధిలో పూర్తి కావడం నిర్మాణసంస్థ సామర్థ్యం, ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని చెపుతున్నారు. కొత్త పార్లమెంటు భవనానికి ప్లాటినమ్ రేటెడ్ గ్రీన్ బిల్డింగ్‌గా రేటింగ్‌లభించింది. దివ్యాంగులుసైతం ఈ భవనంలోకి సులువుగా ప్రవేశించేవిధంగా ఏర్పాట్లుచేసారు. మంత్రులకోసం మొత్తం 92 గదులు నిర్మించారు.

**వేదమంత్రాల మధ్యరాజదండం అందజేత**

చోళరాజుల కాలంలో అధికార బదలీకి వినియోగించిన సాంప్రదాయంప్రకారం బ్రిటిష్ రాజ్యంలోని చివరి గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్‌బాటన్ ఆనాడు పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూకు అందచేసిన రాజదండాన్ని ఇపుడు లోక్‌సభ స్పీకర్ ఆసనానికి కుడివైపున అమర్చుతున్నారు. బంగారు వర్ణంతో రూపొందించిన ఈ రాజదండాన్ని తమిళనాడు నుంచి వచ్చిన శివమఠాధిపతులు ప్రధానిమోడీకి వేదమంత్రోఛ్ఛారణల మధ్య అందచేస్తారు. అంతకు ముందు ప్రధాని నివాసంలో ఈమఠాధిపతులు మోడీకి ఆశీస్సులందచేస్తారు. ఇందుకోసం తమిళనాడులోని తిరువావదుతురై సంస్థానాధీశులు మఠాధిపతులు ఇప్పటికే న్యూఢిల్లీకి చేరుకున్నారు. స్పీకర్ ఆసనంముందు ఏర్పాటుచేయడంలో ప్రధాని మోడీకి ఈ మఠాధిపతులు మార్గనిర్దేశనం చేస్తారు.

## 31నుంచి పిసెట్ పరీక్షలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే27, ప్రభాతవార్త:** ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీసెట్-2023) దేహదారుడ్య, క్రీడా నైపుణ్య పరీక్షలు ఈనెల 31వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పి.పి.ఎస్.పాల్‌కుమార్ తెలిపారు. పీసెట్‌కు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు వారివారి హాల్‌టికెట్‌లను ఉన్నతవిద్యామండలి వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పీసెట్‌లో అర్హత సాధించిన వారికి బి.పిఇడి, యూజి.డి.పి.ఇడి కోర్సులలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యాయామ విద్య ప్రభుత్వ, ప్రవేట్ అనుబంధ కళాశాలల్లో, యూనివర్సిటీలలో ప్రవేశాలు కల్పిస్తారన్నారు. పీసెట్ పరీక్షలు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో నిర్వహించేందుకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్లు పాల్‌కుమార్ వివరించారు.

### వేసవి సెలవులు, వారాంతంలో

## భక్తజనసంద్రం

### శిలాతోరణం చేరిన క్యూలైన్లు

**తిరుమల,మే 27 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులకు తోడు వారాంతం శని, ఆదివారాలు సెలవులు రావడంతో కలియుగవైకుంఠం తిరుమల శనివారం ఉదయానికి భక్తజనసంద్రంగా మారింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. సాధారణ సర్వదర్శనం (టోకెన్ లేని భక్తులు) అనుమతినిస్తుండటంతో వేలాదిగా భక్తులు దేశం నలుమూలల నుంచి తరలివస్తున్నారు. శనివారం ఉదయానికి భక్తుల క్యూలైన్లు శిలాతోరణం చేరాయి. వైకుంఠమ్ 1,2లోని అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. ఓ వైపు పెరిగిన భక్తులతో ఏడుకొండలవాడా నీ దర్శనం ఎప్పుడు స్వామీ అంటూ నిరీక్షిస్తుండగా టిటిడి వర్గాలు మాత్రం సర్వదర్శనం భక్తులు సంయమనంతో క్యూలైన్లలో నిరీక్షించి స్వామివారి దర్శన సమయం వరకు వేచివుండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వేసవి సెలవుల రద్దీతో తిరుమల ఆలయంలో సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిచ్చేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కొన్ని నిర్ణయాలు తీసుకుని అమలుచేస్తుండటతో సుప్రభాత సేవ కూడా సిఫార్సు కోటాను రద్దుచేశారు. తిరుమలేశునికి ఎంతోముఖ్యమైన శనివారం రోజు స్వామివారిని దర్శించుకుంటే రెట్టింపు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులు భారీగా తిరుమలకు చేరుకోవ డంతో గదుల కోసం సామాన్యభక్తులు నిరీక్షిస్తున్నారు.

# మరో జిఎస్‌ఎల్‌వి ప్రయోగానికి రెడీ

### నేటి ఉదయం 7.12 గంటల నుంచి షార్‌లో కౌంట్‌డౌన్

### రేపు అంతరిక్షంలోకి నావిక్ ఉపగ్రహ ప్రయోగం

### ఇటువంటి శాటిలైట్లు మరిన్ని వదులుతాం: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్



షార్‌లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్‌పై ప్రయోగానికి సిద్ధంగా జిఎస్‌ఎల్‌వి ఎఫ్12 రాకెట్

**శ్రీహరికోట (తడ), మే 27 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో శాస్త్రవేత్తలకు అప్పుడప్పుడు చుక్కలు చూపిస్తున్న జిఎస్‌ఎల్‌వి సిరీస్‌లో మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 15వ రాకెట్‌ను సోమవారం ఉదయం 10.42 గంటలకు షార్ నుంచి ప్రయోగించనున్నారు. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి 420 టన్నుల బరువు ఉన్న ఈ రాకెట్ నింగికి గురిపెట్టి ఉంది. మూడు దశల నిర్మాణం కలిగిన జిఎస్‌ఎల్‌వి ఎఫ్ 12 రాకెట్ ప్రయోగ సమయంలో 51.7 మీటర్ల పొడవు కలిగి ఉంది. ఇందులో మూడవ క్రయోజనిక్ దశ అత్యంత సంక్లిష్టమైనది. భారత శాస్త్రవేత్తలు స్వయంగా క్రయోజనిక్ ఇంధనాన్ని తయారు చేసుకోవడం ప్రారంభించిన తర్వాత ఇది తొమ్మిదవ ప్రయోగం. ఈసారి పేలోడ్ ఫైరింగ్‌ను కూడా నాలుగు మీటర్ల వెడల్పుతో సిద్ధం చేశారు. మొదటి దశకు నాలుగు శక్తివంతమైన స్ట్రాపాన్ బూస్టర్లను అమర్చిన ఈ రాకెట్ రెండవ దశలో ద్రవ ఇంధనాన్ని కలిగి ఉంది. 2232 కిలోల బరువు ఉన్న ఎన్‌విఎస్ 01 అనే నావిక్ ఉపగ్రహాన్ని ఈ రాకెట్ అంతరిక్షంలో ప్రవేశపెట్టాల్సి ఉంది. భూమికి అతి దగ్గరదూరం పెరిజి 170 కిలోమీటర్లు, భూమికి అతి ఎక్కువ దూరం అపోజి 36 వేల 568 కిలోమీటర్ల జియో సింక్రనస్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టేలా ఇస్రో శాస్త్రవేత్తలు ప్రణాళికలురూపొందించారు. ఈ ఉపగ్రహం నిర్ణీత కక్ష్యలో ప్రవేశించిన తర్వాత భూకేంద్రాల నుంచి దీన్ని శాస్త్రవేత్తలు నియంత్రిస్తారు. 1120 సెకన్లకు అంటే 18 నిమిషాల 40 సెకన్లకు ఉపగ్రహాన్ని మూడుదశల రాకెట్ మోసుకెళ్లనుంది. రాకెట్ చివరిక్షణాన ఒక్క సెకనుకు ఏకంగా 9750 మీటర్ల వేగంతో దూసుకెళుతుందని ఇస్రో ప్రకటించింది.

**మరిన్ని రీప్లేస్‌మెంట్ ఉపగ్రహాలు**

నావిగేషన్ ఉపగ్రహాలలో కొన్ని కాలం తీరిపోవడంతో మరిన్ని ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ శనివారం ప్రకటించారు. ఆయన సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయంలో మీడియాతో మాట్లాడారు. జిఎస్‌ఎల్‌వి ఎఫ్12 ద్వారా ప్రయోగించనున్న ఎన్‌విఎస్ 01 ఉపగ్రహ ప్రయోగానికి అంతా సవ్యంగా జరుగుతోందన్నారు. ఈ తరహా ఉపగ్రహాలన్నీ ఒకే శ్రేణిలో చేరి దేశానికి నావిగేషన్ సేవలు అందించాల్సి ఉందన్నారు. ఇటువంటి ఉపగ్రహాలను మరో నాలుగు తయారు చేసి ప్రతి ఆరునెలలకు ఓసారి శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తామని సోమనాథ్ చెప్పారు.

**ఏది ముందో చెప్పలేము**



మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

శ్రీహరికోట నుంచి త్వరలో జరగనున్న చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1 రాకెట్లలో ఏది ముందు ప్రయోగిస్తామన్నది ఇప్పుడు చెప్పలేమని ఇస్రో ఛైర్మన్ వెల్లడించారు. ఏ రాకెట్ ముందు సిద్ధమైతే దాన్ని ప్రయోగిస్తామని, మొత్తం మీద ఈ రెండు ప్రయోగాలు అతి త్వరలోనే ఉంటాయన్నారు. గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి పూర్తి స్థాయిలో పరీక్షలు జరగాల్సి ఉందని, దానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు.





## చిన్నశేష వాహానంపై గోవిందరాజుని రాజసం

**తిరుపతి,మే 27 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో మొదలైన బ్రహ్మోత్సవాలలో రెండవరోజు శనివారం ఉదయం స్వామి వారు చిన్న శేషవాహనంపై అధిరోహించి భక్తులను అనుగ్రహించారు. చిన్నశేషవాహనం స్వామివారి వ్యక్తరూపమైన పాంచభౌతికప్రకృతికి సంకేతం. ఈవాహనం పంచభూతాత్మకమైన విశ్వానికి, అందులో నివసించే జీవునికి వరాలిస్తుంది. శేషవాహనోత్సవాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్పలాలు తొలిగి సుఖశాంతులతో వర్థిల్లుతారని ప్రతీతి. గజరాజులు ముందు నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వాహనసేవ అనంతరం ఆలయంలోపల శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణ భట్టార్ ఏపి శ్రీనివాస దీక్షితులు,ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

## అభయ వెంకటేశ్వరునికి విశేషాలంకారాలు

**శ్రీకాళహస్తి, మే 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతోపునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేషసంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లును దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది.

అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగా షోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు.

### నేడు రాయలసీమ

## మహాకవి సమ్మేళనం

**అనంతపురం, మే 27 ప్రభాతవార్త బ్యూరో :** రాయలసీమ కీలక సమస్యలు-భవితవ్యంపై వివిధ ప్రాంతాల నుంచి 52 మంది కవుల కవితాగానం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీమ మహాకవి సమ్మేళనం సమన్వయకర్త, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఆదివారం తొమ్మిదిన్నరకు అంతర్జాల వేదికన ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి వేదికపై కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

జూమ్ లింక్ తదితర కార్యక్రమ వివరాల కోసం 9963917187 నెంబర్‌కు సంప్రదించాలని సభ్యులు వాసంతి, రవికుమార్, నిర్మల తదితరులు పేర్కొన్నారు.

# దొంగ దెబ్బతీసిన వారే దండలు వేయడమా?



### మంత్రి జోగి రమేష్

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత మహానేత ఎన్టీఆర్‌ను రాజకీయంగా దొంగ దెబ్బతీసి, పరోక్షంగా ఆయన మరణానికి కారణమైన వారు,ఇప్పుడు దండలు వేసి నివాళులర్పిస్తున్నారని గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు.వారి కపట ప్రేమకు ఎన్టీఆర్ ఆత్మ తీవ్రంగా క్షోభిస్తుందన్నారు. టిడిపి మహానాడు వేదిక తెలుగుదేశం పార్టీ నేతలు ప్రభుత్వంపైన, సిఎం జగన్‌పై చేస్తున్న విమర్శలను జోగి రమేష్ తీవ్ర స్థాయిలో తిప్పికొట్టారు.శనివారం వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జోగి రమేష్ మాట్లాడుతూ రాజమండ్రి మహనాడు వేదికపై ఎన్టీఆర్ విగ్రహానికి ప్రాణం పోస్తే వెన్నుపోటు పోడిచిన చంద్రబాబును రాజకీయంగా సమాధి చేయమని దేవున్ని కోరుకుంటారన్నారు.తామే చెప్పులు వేసి, చిత్రవధ చేసి చంపిన వ్యక్తికి శత జయంతి పేరుతో వాళ్లే దండలు వేసి,దండాలు పెడుతున్నారన్నారు. మనుషులేనా వీళ్లని ప్రశ్నించారు. బిసిలకు మేలు చేసానని చంద్రబాబు చెబుతున్నాడన్నారు.ఎన్నికల సమయంలోనే చంద్రబాబుకు బిసిలు గుర్తుకు వస్తారన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలను అమరావతిలో ఇస్తే అందులో సెంటు స్థలం తాను పడుకోవడానికి చాలదని అచ్చెన్న మాట్లాడటం చూస్తుంటే ఎంత అహంకారంతో వ్యవహరిస్తున్నారో అర్థమవుతుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు టిడిపి పేదలకు సెంటు భూమి ఇవ్వలేదన్నారు.జగన్ పేదల మనిషి కాబట్టే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని న్యాయసమస్యలు సృష్టించినా 32లక్షలమంది వరకు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,అగ్రవర్ణ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. వాటిలో ఇళ్లు కట్టించి ఇస్తున్నారన్నారు. అయిదు లక్షల వరకు ఇళ్ల నిర్మాణం పూర్తయితే, 8లక్షల వరకు ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు రాకుండా చంద్రబాబు బినామీలు అమరావతి రైతుల ముసుగులో అడ్డుకున్నారన్నారు. అయినప్పటికి సిఎం జగన్ హైకోర్టు, సుప్రీం కోర్టు దాకా వెళ్లి న్యాయపోరాటం చేసారన్నారు. నిన్నటి రోజున వారికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారన్నారు.సామాజిక అమరావతిని ఆవిర్భవం చేసారన్నారు.జూలై 8 నాటికి ఆ స్థలాల్లో ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. టిడిపి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలను చూసి అసూయతో అల్లాడిపోతుందన్నారు.

ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చంద్ర బాబు ఎన్ని కపట వాగ్దానాలు చేసినా జనం నమ్మరన్నారు. టిడిపి మోసపు వాగ్దానాలను, పొత్తులను నమ్ముకుని ఎన్నికల్లో గెలవాలనుకుం టుందన్నారు.అది జరిగే పని కాదన్నారు.సిఎం జగన్‌ను జనం నమ్మారు.ఆయన జనాన్ని విశ్వసిస్తున్నారు.వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు.

ఇక రోడ్డు ప్రమాదాలు పెరగడానికి మరో కారణం ప్రమాదకర మలుపులు. ఇందులో జాతీయ రహదారుల విషయానికివస్తే బెంగళూరు, విజయవాడ,నిజామాబాద్, ముంబాయి రహదారులు,అవుటర్ రింగురోడ్డుపై ప్రమాదకర మలుపులు పెద్దసంఖ్యలో వున్నాయి.ప్రమాదకర మలుపుల వద్ద ఎక్కడా హెచ్చరికల బోర్డులు లేక పోవడం ఒక ఎత్తుకాగా ఈ మార్గాలలో రోడ్ల వెడల్పు అంతంత మాత్రంగానే వుండడం మరో ఎత్తు. కామారెడ్డి జిల్లా టేక్రియాల్ వద్ద ఏడేళ్ల క్రితం జరిగిన ఘోర ప్రమాదంలోరెండు లారీల మధ్య ఓ కారు నలిగిపోయి అందులోని ఆరుగురు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదం జరగడానికి కారణం ఎవరనేదానిపై పలు విభాగాలు చాలాకాలం పాటు పరిశీలించినా చివరకు ఏ విషయాన్ని తేల్చకుండాపోవడం గమనార్హం. ఒకే ప్రాంతంలో నాలుగు వైపులా వాహనాలు వెళ్లేందుకు వీలున్న ఈ చౌరస్తా వద్ద ఎలాంటి భద్రతాప్రమాణాలు లేకపోవడం పెద్ద వెలితిగా చెప్పాలి. ఈ కారణంగానే ఇక్కడ జరిగిన కారు ప్రమాదంలో ఆరుగురు అసువులుబాశారు. ఇక చాలా వరకు ప్రాంతాలలో రోడ్లపై చాలా చోట్ల విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, హైటెన్షన్ విద్యుత్తు తీగలున్న స్తంభాలు, టవర్లువుండడం ఇంకో ఎత్తుగా చెప్పాలి. జాతీయ రహదారులపై ఇది పెద్దసమస్యగా మారింది. అనేక మలుపుల వద్ద కచ్చితంగా విద్యుత్ స్తంభాలతోపాటు టవర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, అక్రమంగా వాహనాల పార్కింగ్ వుంటుండడంతో ఈ మార్గాలలో ప్రయాణిస్తున్న వాహనదారులు ఏమరపాటుగావున్నా ప్రమాదాలకు లోనవుతున్నారు.ప్రమాదకరమలుపుల వద్ద భద్రతాచర్యలను మరింత పటిష్టం చేస్తే ఇక్కడజరిగే ప్రమాదాలసంఖ్య చాలావరకు తగ్గేవీలుంది.ఈ ప్రాంతాలలో హెచ్చరికల బోర్డులను ఏర్పాటుచేయడంతో పాటురోడ్లను వెడల్పు చేయాలని, వాహనాల వేగాన్ని నియంత్రించే విధంగా చిన్నపాటి స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుచేయాలని నిపుణులు సూచిస్తున్నారు.అక్రమ పార్కింగ్‌లను తొలగించాలని, ఫుట్‌పాత్‌ల ఆక్రమణల దారులపై చర్యలు తీసుకోవాలనిచెబుతున్నారు.

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న రోడ్డు ప్రమాదాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

రాష్ట్రంలో ఆ మాటకు వస్తే దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు ప్రమాదఘంటికలు మోగిస్తున్నాయి. అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, మైనర్లు వాహనాలు నడపడం,మద్యంమత్తులో వాహనాలను నడపడం, రోడ్డు పక్కన వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపి వుంచడం, రోడ్డు ఇంజినీరింగ్ సవ్యంగా లేకపోవడం, ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరికల బోర్డులు లేకపోవడం వీటన్నింటిని పర్యవేక్షించాల్సిన సర్కారీ విభాగాల అధికారులు సవ్యంగా వ్యవహరించకపోవడం వంటి కారణాల వల్ల దేశంలో రోడ్డుప్రమాదాల సంఖ్య ఏయేటికాయేడు పెరిగిపోతూనే వున్నాయి.గణాంకాల ప్రకారం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతున్నట్లు పుస్తకాల్లో కనిపిస్తున్నా వాస్తవంలో మాత్రం దీనికి భిన్నంగా వుండడం గమనార్హం. గత ఏడాది అంటే 2022లో దేశవ్యాప్తంగా జరిగిన రోడ్డు ప్రమాదాలలో లక్షా 55వేల 622 మంది మృత్యువాతపడగా సుమారు ఐదు లక్షల మందివరకు గాయపడ్డారు. తెలంగాణలో రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారిసంఖ్య 6690గా వుంది. ఎపిలోఈ సంఖ్య ఐదున్నర వేలవరకు వుంది. వాస్తవానికి నిపుణుల సూచనల ప్రకారం కొద్దిపాటి జాగ్రత్తలతో 80 నుంచి 90 శాతం రోడ్డు ప్రమాదాలను నివారించేవీలున్నా ఈ విషయంలో అటు సర్కారీ విభాగాలు కానీ ఇటు వాహనదారులు కానీ క్రమశిక్షణతో మెలగకపోవడం వల్ల ప్రమాదాల నివారణ కాగితాలకే పరిమితమవుతోంది.ఆశ్యర్యకరమైన అంశం ఏమిటంటే ఆర్టీసీ బస్సులవల్ల కూడా ఇటీవల ప్రమాదాలు పెరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే వాహనాలను నడుపుతున్న డ్రైవర్లు వాటిపైనియంత్రణ కోల్పోతుండడం ప్రమాదకర పరిణామంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. రోడ్డుప్రమాదాలలో మరణిస్తున్న వారికంటే ఆయా దేశాల్లో జరుగుతున్న యుద్ధాల్లో చనిపోతున్న వారి సంఖ్యే తక్కువగా వుండడం మరో ముఖ్యమైన విషయంగా చెప్పాలి. హైదరాబాద్ శివార్లలోని ఖానాపూర్ వద్ద ఇటీవల రోడ్డు పక్కన ఆగివున్న లారిని వెనుక నుంచి వచ్చిన కారు వేగంగా ఢీకొనడంతో ఇద్దరు అమ్మాయిలతో పాటు మరో ముగ్గురు కుర్రాళ్లు దుర్మరణం చెందడం నాలుగు కుటుంబాల్లో విషాదం నింపింది. కేవలం ఏడుగురు మాత్రమే ప్రయాణించే వీలున్న కారులో 12 మంది కలిసి వెళ్లడంతోపాటు కారు నడిపిన 19 ఏళ్ల యువకుడు వంద కిలోమీటర్లకు పైగా వేగంతో వెళుతూ ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేయబోయి రోడ్డు పక్కన ఆగివున్న లారీని ఢీకొనగా ఘటనా స్థలంలోనే నలుగురు, ఆ తరువాత ఆసుపత్రిలో మరొకరు మరణించాడు. ఈ ప్రమాదానికి కారును నడిపిన 19ఏళ్ల కుర్రాడు మితిమీరిన వేగంతో వాహనాన్ని నడపం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తేలింది.



ఒక్క ఖానాపూర్ ఘటనేకాదు దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో రోడ్డు పక్కన ఆగివున్న లారీలు లేదా ఇతర వాహనాలను వెనకాల నుంచి వచ్చిన వాహనాలు ఢీకొంటున్న ఘటనలు పెరిగిపోసాగాయి. ఈతరహా ఘటనలో నలుగురు లేదా అంతకు ఎక్కువ సంఖ్యలో మరణిస్తున్నారు. దేశవ్యాప్తంగా రహదారుల విస్తరణ చేబట్టడం, ఇందుకోసం భారీగా నిధులు వెచ్చిస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలోనే రహదారుల వైశాల్యం, విస్తరణ పెరిగి వాహనాల రాకపోకలు మరింతగా పెరగడంతోపాటు వీటివేగం కూడా పెరిగాయి. గతంలో వీటి వేగం సగటున 40 నుంచి 50 కిలో మీటర్లు వుండగా నేడు రమారమి వంద అంతకు ఎక్కువగా వుందంటే రహదారుల వైశాల్యం, విస్తరణ ఎంతగా పెరిగిందో ఊహించుకోవచ్చు. అయితే సరిగ్గా ఈ సమయంలోనే రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిపోవడం గమనార్హం. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తుండగా మరెన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతోంది. దేశవ్యాప్తంగా లక్షలాది కిలోమీటర్ల మేరకు రహదారులను అభివృద్ధి పరుస్తున్నారు. ఈ క్రమంలోనే అనేకచోట్ల కొత్తగా మెరుగైన రహదారులు ఏర్పడ్డాయి. తెలంగాణ వరకు వస్తే 4714కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారులు వుండగా ఇందులో 2418కిలోమీటర్ల మేరకు రహదారులను జాతీయ రహదారుల సంస్థ, 2422 కిలోమీటర్ల మేరకు రాష్ట్ర పిడబ్ల్యుడి నిర్వహిస్తోంది. ఇదే సమయంలో రాష్ట్రంలో మరో 2712 కిలోమీటర్ల మేరకు రాష్ట్ర హైవేలు, 2301 కిలోమీటర్ల మేరకు జిల్లాల రహదారులు వున్నాయి. వీటిని సర్కారు నిర్వహిస్తోంది. రాష్ట్రంలో గతంతో పోలిస్తే జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర, జిల్లాల రహదారులు భారీగా పెరిగాయి. ఇదే సమయంలో అనేక రహదారులు విమానాశ్రయాల రన్‌వేలను తలపించే విధంగా ఉన్నాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ క్రమంలోనే వాహనాల సగటు వేగం ఎక్కువగా వుంటోంది. ఒకప్పుడు హైదరాబాద్ నుంచి విజయవాడ, కర్నూలుకు వెళ్లాలంటే ఆరు నుంచి ఎనిమిది గంటల సమయం పట్టేది. కానీ నేడునాలుగు గంటల వ్యవధిలోనే చేరుకుంటున్నారంటే అతిశయోక్తి కాదు.అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలకు ఈ రహదారి వారధిగా మారడంతో నిత్యం ఈ మార్గం వాహనాల రాకపోకలతో కిక్కిరిసిపోతోంది. ఇదే సమయంలో శివార్లలో అనేక విద్యా సంస్థలు, ఐటి కంపెనీలు, వ్యాపార సంస్థలు రావడంతో ఇక్కడకు రాకపోకలు సాగించే వారితో వాహనాల సంఖ్య మరింత పెరిగింది. ఇంతవరకు బాగానే వున్నా వాహనాలను నడిపే డ్రైవర్లలో చాలామందికి డ్రైవింగ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం,వాహనాలపై నియంత్రణ కరువవడం,ఎంతసేపు వేగంగా వెళ్లాలనే ఆతృతవుండడం, రహదారులపై ఆగివున్న వాహనాలను గమనించకపోవడం, ఓవర్‌టేకింగ్ సమయంలో సరిగ్గా వ్యవహరించకపోవడంతో ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది. ఇక రాష్ట్రంలో జరుగుతున్న మొత్తం ప్రమాదాలలో 44 శాతం హైదరాబాద్, సైబరాబాద్,రాచకొండ కమిషనరేట్లలోనే వుంటుండడం గమనార్హం. గత ఏడాది రాష్ట్రంలో 7559 ప్రమాదాలు జరగగా ఇందులో 44 శాతం ఈ మూడు కమిషనరేట్ల పరిధిలోనే జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో హైదరాబాద్ కమిషనరేట్ వాటా 12 శాతం అయితే రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల వాటా 32 శాతంగా వుంది. ఇక ప్రమాదాల కారణంగా సంభవించే మరణాలలో రాచకొండ పరిధిలో 10శాతం, సైబరాబాద్‌లో 12 శాతం, సంగారెడ్డి పరిధిలో ఆరుశాతంగా వున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డుప్రమాదాలలో మరణిస్తున్న వారిసంఖ్య ఈమూడు ప్రాంతాలలోనే ఎక్కువగా వుంటున్నాయి. మొత్తం మరణాలలో 28శాతం ఈ ప్రాంతాలలోనే వున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఏడాది క్రితం తెలంగాణ రవాణా శాఖ అధికారులు బెంగళూరు, విజయవాడ జాతీయ రహదారిపై పలుచోట్ల ఉదయం ఏడు గంటల ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా సుదూర ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో ప్రయాణీకులను బస్సులో తరలిస్తున్న పది మంది డ్రైవర్లు మద్యం మత్తులో వున్నట్లు తేలింది. వీరిని వెంటనే అదుపులోకి తీసుకున్న రవాణాశాఖ అధికారులు వారిపై కేసులు నమోదు చేసి, బస్సుల యజమానులకు తాఖీదులు జారీ చేశారు. అంతకు ముందు రోజు రాత్రే వీరు మద్యం సేవించినట్లు తేలింది.అంతకు ముందు విజయవాడ జాతీయ రహదారిపై పెద్ద అంబర్‌పేట్ వద్ద ఇలాంటి తనిఖీలు జరగగా విజయవాడ, వైజాగ్ నుంచివస్తున్న ప్రైవేటు బస్సులకు సంబంధించి మరో పది మంది డ్రైవర్లు మద్యంమత్తులోపట్టుబడ్డారు. జాతీయ రహదారిపై వెళుతున్న పలు బస్సులు రాత్రివేళ అడ్డదిడ్డంగా వెళుతున్న విషయాన్ని గుర్తించారు. ఇలాఎందుకు వెళుతున్నాయనే దానిపై ఆరాతీసిన రవాణా శాఖ అధికారులు చాలా బస్సుల డ్రైవర్లు నిద్రలేమితో బాధపడుతూ డ్రైవింగ్ చేస్తున్నారని, ఇంకొందరు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని తేలింది. ఇది అత్యంత ప్రమాదకరమని తేల్చిన అధికారులు దీనిపై సర్కారుకు నివేదిక కూడా ఇచ్చారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న డ్రైవర్లను అదుపులోకి తీసుకుంటున్నారు. అయితే డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఆపలేకపోవడం గమనార్హం. ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు బస్సుల డ్రైవర్లకు స్టార్టింగ్ పాయింట్‌తో పాటు మధ్యలో ఒకసారి,ఎండింగ్ పాయింట్‌వద్ద రైల్వేశాఖ నిర్వహించినట్లు డ్రంకన్‌డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించాలని రవాణా శాఖ ఎప్పటినుంచో చెబుతున్నా ఇది ఆచరణలో అమలవడం లేదు. ఈ కారణంగానే ఈతరహా ప్రమాదాలు పెరిగిపోతున్నాయి.●

ఢిల్లీ

# మళ్లీ పోరుబాట..

**ఎ.వి.వి ప్రసాద్**

కేజ్రివాల్ మళ్లీ పోరుబాట పట్టారు. ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఆయనకు అనుకూలంగా రావడం, దానికి వ్యతిరేకంగా కేంద్రం ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేయడంతో నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని సవాల్ ఏస్తూ దేశవ్యాప్తంగా బిజెపియేతర విపక్షాల మద్దతు కూడగట్టుకొనే పనిలోకి ఆయన దిగారు. ఒకవంక లోక్‌సభ ఎన్నికలు దగ్గరకు వస్తున్న తరుణంలో కేజ్రివాల్ ఇటువంటి 'ఉద్యమం' ఆరంభించడంతో అది సహజంగానే రాజకీయవాదులందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సుప్రీం కోర్టు ఒక తీర్పు చెప్పిన తర్వాత ప్రభుత్వంలో ఎవరు ఉన్నా వారు సాధారణంగా దానిని అమలు చేయడానికే ప్రయత్నిస్తారు. కానీ వ్యతిరేకించారంటే దానికి బలమైన కారణాలు ఉంటాయనే అనుకోవాలి. ఢిల్లీలోని అన్ని అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులపైనా తనదే పెత్తనం అంటూ అధికారంలోకి వచ్చిన యేడాదిలోగానే మోడీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అప్పట్లో అది తీవ్ర విమర్శలకు గురయింది కూడా. కేంద్రం ఆదేశాలను సవాల్ చేస్తూ కేజ్రివాల్ ప్రభుత్వం హైకోర్టుకు, తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఈ మధ్యలో, ద్విసభ్య ధర్మాసనంలో ఒకరైన అశోక్ భూషణ్ అడ్మిని స్ట్రేటివ్ సర్వీసులపై ఢిల్లీ ప్రభుత్వానికి పెత్తనం లేదనే తీర్పును ఇచ్చారు. అదికూడా తీవ్ర విమర్శలకు గురయింది. తర్వాత విచారణ కొనసాగుతూ వచ్చింది. చివరికి సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం ఇటీవల ఢిల్లీ ప్రభుత్వానికే అధికారాలు కట్టబెట్టింది. అయితే దానిని అంగీకరించని కేంద్రం ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేస్తూ గతంలో కేంద్రానికి ఏ అధికారాలైతే ఉన్నాయో అవి కొనసాగుతాయంటూ పేర్కొంది. ఆ ఆర్డినెన్స్ బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందితే కథ మళ్లీ మొదటికి వస్తుంది. అది కేజ్రివాల్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ అనేచెప్పాలి. అందుకే ఆ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందకుండా అడ్డుకొనడానికి అన్ని రాజకీయ పక్షాల మద్దతును సాధించాలనే లక్ష్యంతో ఇప్పుడు ఒక్కొక్క పార్టీ అధినేతను ఆయన కలుసుకొంటూ వస్తున్నారు. గతవారం తొలుత నితీష్‌తో ఆయన భేటీ అయ్యారు. తర్వాత మమతాబెనర్జీ, ఆ తర్వాత ఉద్ధవ్ థాకరే, శరద్‌పవార్, ఆ వరుసలోనే కాంగ్రెస్ అగ్రనేతలు, కెసిఆర్‌తో ఆయన భేటీ అయి విస్తృతంగా చర్చలు జరిపారు. వారందరు కూడా ఆయనకు మద్దతుగానే మాట్లా డారు. ఇంతవరకు బాగానే ఉంది. ఈయన కలవడం, వారు మద్దతు ఇవ్వడం మామూలే. కేజ్రివాల్ ఇప్పటికే కొన్నికష్టాల్లో ఉన్నారు. ఆయన మంత్రివర్గ సభ్యులలో కొందరిపై అవినీతి ఆరోపణలు పెరిగిపోతున్నాయి. మాజీ మంత్రులు సత్యేంద్రజైన్, సిసోడియా వివిధ అవినీతి ఆరోపణల కింద ఇప్పటికే జైలుపాలయ్యారు. కేజ్రివాల్‌పై కూడా కొన్నిఆరో పణలున్నాయి. ఆయన ప్రభుత్వంలోని చాలా మంది మంత్రులు, ఎమ్మెల్యేలు ఇడినిఘాలో ఉన్నారు. లిక్కర్ స్కాంలో సిసోడియా చిక్కుకొనడంతో కేజ్రివాల్ చాలా ఇరుకునపడ్డారు. ఎందుకంటే కేజ్రివాల్‌కు సిసోడియ కుడిభుజంలాఉండేవారు. ఇద్దరి మధ్యన దాపరికం ఉండదనీ, అందువల్ల సిసోడియా ఏం చేసినా కేజ్రివాల్‌కు తెలియకుండా, ఉండదనీ, అందువల్లే లిక్కర్ స్కాం గురించి ఆయనకూ తెలిసే ఉండొచ్చనీ అంటూంటారు.ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు ఆయనకు అనుకూలంగా రావడంతో తెరపినపడ్డట్లనుకొన్నారు గానీ, అంతలోనే కేంద్రం దానిని వమ్ము చేస్తూ ఆర్డినెన్స్ జారీచేయడంతో దానిపై ఆయన మళ్లీ యుద్ధం ప్రకటించవలసి వచ్చింది. ఇప్పటివరకు ఆయన కలిసిన విపక్ష నేతలందరు పైకి మద్దతు ప్రకటించినా, ఎవరి అజెండా వారికి ఉండనే ఉంటుంది. వారి అజెండా పరిధిలో కేజ్రివాల్‌కు మద్దతు ఇవ్వవలసి ఉంటుంది. సభలోకి వచ్చేసరికి అవి ఎంతవరకు ఫలిస్తాయన్నది అందుకే పెద్ద సందేహం. బీహార్ సిఎం నితీశ్‌కుమార్ కూడా విపక్షాల మద్దతు కూడగట్టే పనిలోనే ప్రస్తుతం ఉన్నారు. ఆయనకూడా పెద్దనేతలు చాలా మందిని ఇప్పటికే కలిసి హామీలు పుచ్చుకున్నారు కూడా. ఆయన ప్రయత్నమంతా మోడీ ప్రభుత్వాన్ని పడగొట్టే విపక్ష ఫ్రంట్ తయారు చేయడం కోసమే. ఆ ఫ్రంట్ ఏర్పాటు విషయంలో మళ్లీ ఎవరి రిజర్వేషన్లు వారికి ఉన్నాయి. అయినా ఒక వేదిక మీదకు రావాలనే ఉద్దేశంతో నితీశ్ ప్రయత్నాలకు వారు కూడా వంత పలుకుతున్నారు. ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ వంటివారు నితీశ్‌బాటలోకి రాబో మని నిష్కర్షగా చెప్పేశారు. ఇంకా కొందరు అటువంటి వారున్నారు. అంటే బిజెపియేతర పక్షాలలో కొన్ని విపక్ష ఫ్రంట్ ఆలోచన పరిధిలోకి రావనే అనుకోవాలి. దానిని బట్టి ఆఫ్రంట్ కూడా పాక్షికమే. నితీశ్ విషయంలో కూడా చాలా మందికి సానుకూలత లేదు. బెంగాల్ సిఎం మమతాబెనర్జీ నితీశ్‌కు కూడా గతంలో మద్దతు ప్రకటించినా ఆమె సొంత అజెండా ఆమెకు ఉంది. తన నాయకత్వంలో ఫ్రంట్ ఏర్పడాలనే కాంక్ష కూడా ఉంది. ముందు నితీశ్ కలిసినా, తర్వాత కేజ్రివాల్ వచ్చినా ఇద్దరికీ ఆమె మద్దతు ప్రకటించి హామీలైతే ఇచ్చేశారు. పవార్ కూడా అంతే. విపక్ష నాయకత్వం తనకే దక్కాలనే ఆలోచన ఆయనది. అన్ని విపక్షాల మద్దతు లభించి, కేంద్ర ఆర్డినెన్స్ బిల్లును రాజ్యసభలో ఓడించడం జరిగితే, తర్వాత కేజ్రివాల్ హీరో అయిపోతారు. ఆయన అలా కావడాన్ని, ఇప్పుడు ఆయనకు మద్దతునిచ్చే నేతలు అంగీకరిస్తారా? చెప్పలేం. బిల్లునెగ్గితే, కేజ్రివాల్ మరింత బలహీనమవుతారు. అప్పుడు విపక్ష ఫ్రంట్ కూడా బలహీనమవుతుంది. ఇదంతా పెద్దగేమ్. ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ కేజ్రివాల్ సమస్యల్లో చిక్కుకోవడం, వాటిపై ఆయన పోరుబాటపట్టడం ఎంతవరకు అనుకూల ఫలితాలను ఇవ్వగలదో చూడాలి. తాను బలపడడం కంటె విపక్షాలను బలహీనపరచడం బిజెపికి తేలికైన పని. ఏం జరుగుతుందో మరి! ●




కేజ్రివాల్

అమెరికా

# అధ్యక్షరేసులో పెరుగుతున్న పోటీ

**గన్ని మోహన్**

అగ్రరాజ్యం అధ్యక్ష పదవికి రానున్న ఎన్నికల్లో జరిగే పోటీ తీవ్రతరంగా మారుతోంది. ప్రత్యేకించి ప్రస్తుత డెమొక్రాట్లకంటే ప్రత్యర్థులు రిపబ్లికన్లలోనే ఈపోటీ ఎక్కువ ఉందని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికిప్పుడు చూస్తే మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాన పోటీదారుగా తనకుతాను ప్రకటించుకున్నారు. ఆయనపై నమోదవుతున్న లెక్కలేనన్ని కేసులు, క్యాపిటల్ హిల్స్ భవనంపై దాడికి కుట్రలు వంటికేసులు ఆయన్ని ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయి. ఆయన పదవీకాలంలో రెండుపర్యాయాలు అభిశంసన తీర్మానం కూడా ఎదుర్కొన్నారు. ఈసారి రిపబ్లికన్లపరంగా ఆయనకు ఛాన్స్ రాకపోవచ్చన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అదే పార్టీనుంచి మరి కొందరు ప్రముఖులు రేసులోకి వచ్చారు. వీరిలో అధ్యక్షపదవి రేసులోకి ఫ్లోరిడా గవర్నర్ రాన్‌డిశాంటిస్ హఠాత్తుగా తెరపైకి వచ్చారు. 2024లో జరిగే ఈ అధ్యక్ష ఎన్నికలకు పోటీకి ఈ ఫ్లోరిడాగవర్నర్ చాలా కాలం నుంచి ప్రయత్నిస్తున్నారు. ఈసారి ఆయన ట్విట్టర్‌లోని లైవ్ ఈవెంట్‌లో పాల్గొని తాను రేసులో ఉన్నట్లు ప్రకటించాలని భావించారు. అయితే ఈ లైవ్ ఈవెంట్ సక్రమంగా జరక్కపోవడంతో ఆయనకు నిరాశకలిగింది. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రాన్‌డిశాంటిస్ 1.5 మిలియన్ ఓట్లతో మళ్లీ గెలిచారు.అమెరికా చరిత్రలో గడచిన నాలుగుదశాబ్దాల్లో ఇంత భారీ ఎత్తున గెలిచిన అభ్యర్థి ఈయనే అని చెప్పాలి. మీడియా ముఘల్ రూపర్ట్ మర్డోక్‌పేరు కూడా ఒక దశలో బయటకు వచ్చింది. అయితే ఆయనస్వయంగా తన మద్దతును రాన్‌డిశాంటిస్‌కే అందిస్తానని రిపబ్లికన్ అభ్యర్థి అయితే రాన్‌డిశాంటిస్‌కే గెలిచేఅవకాశాలు మెండుగా ఉన్నాయంటూ కితాబునిచ్చారు. ప్రస్తుతం 44 ఏళ్ల డిశాంటిస్ రిపబ్లికన్ల తరపునే ఆయన కొనసాగుతున్నారు. యేల్ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ చేసిన డిశాంటిస్ వర్సిటీలో బేస్‌బాల్‌టీమ్ కెప్టెన్‌గా కూడా కొనసాగాడు.ఆ తర్వాత ఒక స్కూలులో చరిత్ర, క్రీడలు పాఠ్యాంశాలపై బోధనచేసారు. హార్వర్డ్ లా స్కూలులో చదువుకుని 2005లో జ్యూరిస్ డాక్టర్ కమ్ లాడ్ సాధించారు. అమెరికా నౌకాదళానికి చెందిన న్యాయ విభాగంలో జెఎజి అధికారిగా చేరారు. 2010లో విధుల నుంచి బయటికి వచ్చి రాజకీయాల్లోకి అరంగేట్రం చేసారు. 1978 సెప్టెంబరు 14న ఫ్లోరిడాలోని జాక్సన్ విల్లేలో జన్మించిన రాన్‌డిశాంటిస్‌కు ఇటాలియన్ మూలాలున్నాయి. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన డిశాంటిస్ ఉన్నతవిద్యతోపాటు రాజకీయాలవైపు కూడా ఎక్కువ ఆసక్తిని చూపించారు. 2012లో ప్రతినిధుల సభకు ఎన్నికయ్యారు. 2018లో గవర్నర్‌గా ఎన్నికయిన డిశాంటిస్ గత ఎన్నికల్లో ట్రంప్‌కు ఎన్నికల ప్రచారంలో మద్దతుగా నిలిచారు. 2022లో ఫ్లోరిడాకు గవర్నర్‌గా మళ్లీఎన్నికయ్యారు. డెమొక్రాట్ల నామినీ ఛార్లి క్రిస్ట్‌ను 19.6శాతం ఓట్ల మెజార్టీతో ఓడించి గవర్నర్‌గా ఎన్నికయ్యారు. చివరివరకూ ఉత్కంఠగా జరిగిన ఫ్లోరిడా ఎన్నికలు ఆద్యంతం ఉత్కంఠగా సాగాయి. రాన్‌డిశాంటిస్‌కు 59.4శాతం ఓట్లు లభిస్తే డెమొక్రాట్ చార్లీ క్రిస్ట్ అభ్యర్థికి 40శాతం ఓట్లు రాగా ఇతరులకు 0.6శాతం ఓట్లు లభించాయి. అబార్షన్‌బిల్లుపైనా,ఎల్జీబిటిక్యూల హక్కులపైనా తన ధృఢమైన వైఖరితో కొనసాగారు. ఇపుడు రిపబ్లికన్ల తరపున అభ్యర్థిగా వస్తుండటంవల్ల అన్ని రాష్ట్రాల్లో ఆయన భారీ ఎత్తున ప్రచారం నిర్వహించడంతోపాటు చర్చలు, ముఖాముఖీల్లో పాల్గొని తాను చేపట్టే కార్యాచరణను కూడా తెలియజేసేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో సిద్ధం అవుతున్నారు. తనకు పోటీగా డిశాంటిస్ వస్తున్నట్లు తెలియడంతోనే మాజీ అధ్యక్షుడు ట్రంప్ అప్పుడే ఆయనపై విమర్శలు పతాకస్థాయికి తీసుకెళుతున్నారు. పోటీకి వస్తే అతడే భారీ స్థాయిలో ప్రతిష్ట కోల్పోతాడని, దెబ్బతింటాడంటూ ఎందుకు నీకు శ్రమ అన్నట్లు ఎద్దేవా చేస్తున్నారు. పెన్సిల్వేనియాలో జరిగిన ర్యాలీలో ఇదే తరహా వ్యాఖ్యలు చేసారు. వాస్తవానికి రిపబ్లికన్ పార్టీలో ట్రంప్ లాంటి వారిని అధిగమించి అధ్యక్షరేసులోకి రావడం అంత తేలికకాదు. ట్రంప్‌కి మొండి పట్టుదల ఎక్కువ. తన మాటే నెగ్గాలన్న స్వభావం ఆయనది. గత18 నెలలుగా డిశాంటిస్ ట్రంప్ అడుగుజాడల్లోనే నడుస్తూ ట్రంప్ స్వయంగా రేసు నుంచి తప్పుకునే విధంగా ఆయన వ్యూహాలు మారుస్తున్నారు. ఇపుడు ట్రంప్‌తో డిశాంటిస్ బుజ్జగింపుల పర్వానికి తన సన్నిహితులను వినియోగించారు.అధ్యక్ష అభ్యర్థిగా నన్ను నామినేట్ చేస్తే 2025 జనవరి 20వ తేదీ యుఎస్ క్యాపిటల్ హిల్‌లోకు చరిత్ర ఏర్పడుతుందని, 47వ అధ్యక్షుడుగా ఎలాంటి జంకులేకుండా తాను అధ్యక్షుడిగా ప్రమాణం చేస్తానని డిశాంటిస్ స్పష్టంగా చెపుతున్న తీరును చూస్తుంటే ఆయనకే రిపబ్లికన్లు మొగ్గుచూపిస్తారాఅన్నంత ధీమా ప్రజల్లో వచ్చేటట్లు కనిపిస్తోంది. ఇప్పటికే అమెరికా జాతీయ మీడియాల్లో ఎక్కువ కనిపిస్తున్న డిశాంటిస్ అధికార డెమొక్రటిక్ నేతలు, వ్యాపార వేత్తలు, ప్రొఫెసర్లపై తన పదునైన విమర్శలతో విరుచుకుపడుతున్నారు. తమ భావజాలాన్ని అమెరికన్లపై డెమొక్రాట్లు బలవంతంగా రుద్దుతున్నారని విమర్శలు తీవ్రస్థాయిలో చేస్తున్నారు. ఇదే తీరుతో ఆయన అధ్యక్షపదవికి నామినేట్ కాగలరా? మాజీ అధ్యక్షుడు ట్రంప్ నుంచి ఆయనకు ఎదురయ్యే సవాళ్లు ఎలా ఉంటాయి? అన్న అంశాలే ఇపుడు అమెరికా అధ్యక్ష ఎన్నికల రాజకీయాల్లో హల్‌చల్ చేస్తున్నాయి. ఇక డెమొక్రాట్లపరంగా ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్, కమలాహ్యారిస్‌లు మళ్లీ పోటీచేసే ఆలోచనలో ఉన్న సంగతి తెలిసిందే.. డెమొక్రాట్లకంటే ఇపుడు ప్రత్యర్థి పార్టీ రిపబ్లికన్ అభ్యర్థులపైనే ఉత్కంఠ ఎక్కువ నెలకొన్నది. అమెరికా పౌరుల్లోకూడా రిపబ్లికన్ల అభ్యర్థిపైనే ఎక్కువ చర్చలు కొనసాగుతున్నాయని ప్రస్తుత రాజకీయాలు చెప్పకనే చెపుతున్నాయి. ●




రాన్‌డిశాంటిస్

# ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే!

**డాక్టర్ తిరునవారి శేషు**

ఒకనాడు దేశంలో రెండు లోక్‌సభ స్థానాలకు మాత్రమే పరిమితమైన భారతీయ జనతాపార్టీ నేడు 303 లోక్‌సభ స్థానాలు గెలిచి కేంద్రంలో వరుసగా రెండోసారి సొంత బలంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశంలోనే కాదు ప్రపంచంలోనే 13 కోట్ల సభ్యత్వాలు కల అత్యంత బలమైన పార్టీగా బిజెపి ఎదగడానికి వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీలు పునాదులు వేస్తే మోడీ అమిత్‌షాల ఆధ్వర్యంలో ఒక బలమైన పార్టీగా రూపుదిద్దుకుంది. ఒక వర్గం పార్టీగా రాష్ట్రీయ స్వయం సేవక్ భావజాల నీడలో కేంద్రంతోపాటు 11 రాష్ట్రాలలో అధికారంలో ఉండి ఒకబలమైన పార్టీగా ఎదగటం అంత తేలికైన విషయంకాదు. 1990లో ఎల్‌కె అద్వానీ రథయాత్ర చేపట్టిన తరువాత బలం పెంచుకోవడం ప్రారంభించిన బిజెపి 2019 లోక్‌సభ ఎన్నికల నాటికి దేశంలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగింది. 2024లో జరిగే 18వ లోక్‌సభ ఎన్నికలలో జయకేతనం ఎగరవేసి వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని బిజెపి అడుగులు వేస్తుంటే ఎలాగైనా బిజెపి విజయాన్ని అడ్డుకోవాలని కాంగ్రెస్‌తోపాటు దేశంలో వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బలమైన రాజకీయ పక్షాలు కూడా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఈసారి కూడా భారతీయ జనతాపార్టీ అప్రతిహత విజయాన్ని నమోదు చేస్తే బిజెపి దేశంలో ఒక అజేయశక్తిగా ఎదగటమే కాదు విపక్షాలు భవిష్యత్తులో రాజకీయ ఉనికి కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి నితీష్‌కుమార్, మమతాబెనర్జీ, చంద్రశేఖర్ రావులు బిజెపిని ఓడించడానికి విపక్షాల ఐక్యతకోసం రాజకీయ వ్యూహాలు రూపొందించే ప్రయత్నాలు చేస్తున్నారు. బిజెపి వ్యతిరేకంగా విపక్షాలను ఐక్యం చేయడానికి కార్యాచరణ రూపొందిస్తామని నితీష్‌కుమార్ ఇప్పటికే ప్రకటించారు. కాంగ్రెస్ ముక్తభారత్ మోడీ, అమిత్‌షాల స్వప్నానికి కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాలు అడ్డుకట్ట వేశాయనే చెప్పాలి. ఈరెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ముఖ్యంగా కర్ణాటక ఎన్నికల ఫలితాలు మూడు విషయాలను స్పష్టం చేశాయి. ఒకటి అంపశయ్యపై ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఊపిరిపోశాయి. రెండోది దక్షిణాదిలో విస్తరించి దేశంలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదగాలనే బిజెపి కాంక్షను దెబ్బ కొట్టింది. మూడోది గట్టిగా పోరాడితే బిజెపిని ఓడించడం అసాధ్యమేమికాదనే ఆత్మవిశ్వాసం విపక్షాలకి కల్పించిందనే చెప్పాలి. కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపు రాజకీయంగా ఎంత ప్రతిష్టాత్మకమో భారతీయ జనతా పార్టీకి మోడీకి తెలుసు. కాబట్టి ఎన్నికలకు ముందే ఓటమి సంకేతాలు కనపడినా ఓటమిని అంత తేలికగా స్వీకరించడానికి సిద్ధపడని భారతీయ జనతాపార్టీ గెలుపు కోసం సర్వశక్తులొడ్డి పోరాడింది. స్వయంగా ప్రధానమంత్రి రంగంలోకిదిగి ఎన్నికలను వంటిచేత్తో నడిపించినా కర్ణాటక బిజెపి పాలనా నిర్వాకంతో మోడీ ఇమేజ్ కూడా భారతీయ జనతాపార్టీని కాపాడలేక గెలుపు ముంగిట చతికిలబడింది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు బిజెపికి తీవ్ర నిరాశ కలిగించాయి. 2019లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రం నుండి 25లోక్‌సభ స్థానాలు గెలిచిన పార్టీ ప్రస్తుత రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో ఓటమిపాలవడం రాబోయే లోక్‌సభ ఎన్నికల పైన దక్షిణాది రాష్ట్రాలపైన పడటమే కాదు, కర్ణాటకలో వచ్చిన గెలుపుతో ఆత్మవిశ్వాసం నింపుకున్న కాంగ్రెస్ రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కూడా గెలుపు సాధిస్తే కాంగ్రెస్ కూడా 100 లోక్‌సభ స్థానాలను గెలిచే అవకాశం ఆ పార్టీకి లభిస్తుంది. కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో కాంగ్రెస్‌కి బిజెపికి ముఖాముఖి పోరు జరగబోతుంది. కాబట్టి ఈ నాలుగు రాష్ట్రాలలో 93 లోక్‌సభ స్థానాలు ఉంటే 2019 లోక్‌సభ ఎన్నికలలో బిజెపి దాని మిత్ర పక్షాలు 89 స్థానాలు గెలిస్తే కాంగ్రెస్ కేవలం నాలుగు లోక్‌సభ స్థానాలలో మాత్రమే గెలిచింది. ఇప్పుడు ఈ నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పుంజుకుంటే బిజెపికి పెద్దఎత్తున నష్టం జరగటమేకాదు కేంద్రంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావలసిన మెజార్టీని సాధించలేకపోవచ్చు. బిజెపిని మూడోసారి అధికారానికి దూరం చేయాలంటే కర్ణాటక గెలుపు ఇచ్చిన జోష్‌తో కాంగ్రెస్ మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికలలో కూడా గెలిచి తీరాలి.2024 లోక్‌సభ ఎన్నికల నాటికి భారతీయ జనతా పార్టీకి వ్యతిరేక పక్షాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి జాతీయ స్థాయిలో అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా ఏర్పాటైన నేషనల్ ఫ్రంట్, యునైటెడ్‌ఫ్రంట్ తరహాలో అంత బలంగా బిజెపి వ్యతిరేకంగా ఇప్పటివరకు జాతీయ స్థాయిలో ఎలాంటి ఫ్రంట్ ఏర్పాటు కాలేదు. కానీ బలమైన జాతీయ ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసేక్రమంలో కాంగ్రెస్‌పాత్ర ఏమిటనే దానిపై విపక్షాలలో ఏకాభిప్రాయం లేకపోవడమే గందరగోళానికి దారితీస్తుంది. నితీష్‌కుమార్ కాంగ్రెస్‌తో కలిసి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని భావిస్తుంటే కె.చంద్రశేఖర్ రావు కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్‌లు ఆ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నారు.కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఏలో లేని బిజెపి వ్యతిరేకపక్షాలు మూడో ప్రత్యామ్నాయంగా ఏర్పడినా ఎన్నికల తరువాత ప్రభుత్వ ఏర్పాటుకి యూపిఏతో మూడవ ప్రత్యామ్నాయం కలవాల్సిన అనివార్యత ఏర్పడుతుంది. ఎన్నికలకు ముందు కె. చంద్రశేఖర్‌రావు, కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్‌లు కాంగ్రెస్‌తో కలిసి ప్రయాణించడానికి ఇష్టపడటం లేదు. వీరు బలంగా ఉన్న రాష్ట్రాలలో వీరికి కాంగ్రెస్‌తో పెద్దగాపనిలేదు. కాబట్టి చంద్రశేఖర్ రావు కేజ్రీవాల్, మమతాబెనర్జీ అఖిలేష్ యాదవ్,దేవగౌడ, ఓం ప్రకాశ్ చౌతాల, జయంత్‌సింగ్ వామపక్షాలు ఒక కూటమిగా ఏర్పడే అవకాశం లేకపోలేదు. మరొకవైపు కాంగ్రెస్ నితీష్ కుమార్, తేజస్వియాదవ్, శరత్‌యాదవ్, ఉద్ధవ్ ఠాక్రే, హేమంత సోరన్, స్టాలిన్‌లతో యూపిఏ కూటమి కూడా బలంగానే కనిపిస్తుంది.యూపిఏ పక్షాలతోపాటు మిగతా బిజెపి వ్యతిరేక పార్టీలు జట్టుకడితే బిజెపికి బలమైన ప్రత్యర్థిగా నిలబడే అవకాశం ఉంది. బిజెపి మరొకసారి గెలిచి కేంద్రంలో అధికారంలోకి వస్తే విపక్షాల ఉనికికే ప్రమాదమని వారికి కూడా తెలుసు. కాబట్టి కాంగ్రెస్‌తో సహా ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న విపక్షాలు బిజెపిని ఓడించడానికి సర్వశక్తులొడ్డుతున్నాయి. యూపిఏ పక్షాలు అధికారంలో ఉన్న ఏడు రాష్ట్రాలలోని 157 లోక్‌సభ స్థానాలలో బిజెపి వ్యతిరేక పక్షాలు అధికారంలో ఉన్న ఐదురాష్ట్రాలలోని 98 లోక్‌సభస్థానాలలో అంటే మొత్తం 255 లోక్‌సభ స్థానాలతోపాటు మహారాష్ట్రలో మహారాష్ట్ర అగాడి, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ గట్టిగా పోరాడగలిగితే బిజెపిని మూడోసారి అధికారంలోకి రాకుండా నిలువరించే అవకాశం ఉంది. భారతీయ జనతాపార్టీ అధికారంలో ఉన్న 11రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌లే పెద్ద రాష్ట్రాలు. ఈ రాష్ట్రాలలో కూడా యూపి గుజరాత్‌లో మాత్రమే బిజెపి ప్రతిపక్షాల కంటే బలంగా కనపడుతుంది. ఈ రెండు రాష్ట్రాలలో మినహా మిగతా అన్ని రాష్ట్రాలలో బిజెపిని ఓడించే సత్తా విపక్షాలకి ఉందనే విషయాన్ని గమనించాలి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలో అత్యధిక లోక్‌సభ స్థానాలు గెలిచే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజూ జనతాదళ్ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాలకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. కాబట్టి రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా ఏ పార్టీతోనైనా ఏ కూటమితోనైనా కలిసి నడిచే అవకాశాలు ఎక్కువ. అందుకే బిజెపిని ఓడించగల శక్తి ఆయా రాష్ట్రంలోని విపక్షాలకి కూడా ఉందనేది వాస్తవం. గుజరాత్‌లో కాంగ్రెస్ యూపిలో ఎస్పీ పుంజుకుంటే బిజెపిని అధికారానికి దూరం చేసే అవకాశం దక్కుతుంది. ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా మోడీ ఎదిగారని మార్నింగ్ కన్సల్ట్ అత్యంత బలమైన పార్టీగా బిజెపి ఎదిగిందని వాల్‌స్ట్రీట్ జనరల్ లాంటి సంస్థలు చెబుతున్న నేపథ్యంలో మోడీ ప్రధాన మంత్రి కావాలని దేశంలో 64 శాతం మంది కోరుకుంటున్న సందర్భంలో మోడీ ఇమేజ్ చరిష్మా బిజెపిని మరొకసారి గద్దెనెక్కిస్తుందా లేక బెంగాల్ కర్ణాటక రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో ఎదురైన ఓటమి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో కూడా పునరావృతం అవుతుందా అనే సందేహాలకి 2024 లోక్‌సభ ఎన్నికలు సమాధానం చెప్పబోతున్నాయి. ఇప్పటికైతే మోడీకి సరితూగే వ్యక్తిని విపక్షాలు చూపెట్టలేకపోతున్నాయి. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ తనకు అలవాటు లేని త్యాగాలకు సిద్ధపడి నితీష్‌కుమార్ లేదా స్టాలిన్ లాంటి వాళ్లను మోడీకి ప్రత్యామ్నాయంగా తెరపైకి తెస్తే కొంతమేరకు ఆశావాద ఫలితాలు రాబట్టవచ్చు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బిజెపికి సీట్లు తగ్గినా మెజార్టీకి కావలసిన272 లోక్‌సభ స్థానాలు గెలవగలుగుతుందని అనేక జాతీయ ఎన్నికల సర్వే సంస్థలు చెప్తున్నాయి.కానీ ఎంత బలమైన వ్యక్తులైనా పార్టీలైనా ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయానికి తలవంచక తప్పదు. అంతిమ నిర్ణేతలు ప్రజలే. అదే ప్రజాస్వామ్యానికి ఉన్న బలం. 10 సంవత్సరాల ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను తట్టుకొని మరొకసారి మోడీ అధికారంలోకి వస్తే అది మోడీ ప్రభుత్వానికి దక్కిన డిపాజిట్ ఓటుగానే భావించాలి. అలాకాకుండా ప్రజలు కర్ణాటకలోలాగా మార్పును కోరుకుంటే మరొక సంవత్సరంలో కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరే అవకాశం లేకపోలేదు. ●



28-5Pg4 :Layout 1 5/28/23 12:25 AM Page 1

## నూతన పార్లమెంట్ భవనంతో భారత ప్రజాస్వామ్యానికి కొత్త బలం



విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో 2023 మే 28 ఆదివారం సుదినం మరచిపోలేని రోజు. 1927 నుంచి ఉపయోగిస్తున్న ప్రస్తుత పార్లమెంటు భవనం పక్కనే నిర్మించిన కొత్త సన్సద్ భవన్ ప్రారంభమౌతున్న సందర్భం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆహ్వానంపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తున్న ఈ కొత్త విశాల, అధునాతన భవంతి భావి తరాలు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మించారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 2020 డిసెంబర్ 10న మొదలైన ఈ త్రిభుజాకార భవనం నిర్మాణం 2023 మే 20న పూర్తయింది. ఆదివారం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. బ్రిటిష్ వారి హయాంలో పాత సన్సద్ భవన్ నిర్మాణానికి దాదాపు ఆరేళ్ల పట్టింది. కొత్త నిర్మాణం రికార్డు స్థాయిలో మూడేళ్ల లోపే పూర్తయింది. సెంట్రల్ విస్టా రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా 65 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో కొత్త భవనం నిర్మించారు. గతంలో చేసిన రాజ్యాంగ సవరణ చట్టం వల్ల 2026 తర్వాత జరిగే జనాభా లెక్కల సేకరణ ప్రాతిపదికగా దేశంలో నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. అప్పుడు పెరిగే పార్లమెంట్ సభ్యుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని కొత్త భవనాన్ని ఎక్కువ మంది కూర్చుని విధులు నిర్వర్తించే విధంగా మరింత విశాలంగా తీర్చిదిద్దారు. కొత్త భవనంలోని లోక్‌సభ సభ్యులు సమావేశమయ్యే చాంబర్లో 888 మంది, రాజ్యసభ చాంబర్లో 384 మంది సభ్యులు కూర్చోవడానికి అనువుగా ఏర్పాట్లు చేశారు. ఇంకా లోక్ సభ చంబర్లో ఉభయ సభల సంయుక్త సమావేశం నిర్వహిస్తే మొత్తం 1272 మంది సభ్యులు కూర్చుని మిగతా 7లో

## రైల్వే ఆధ్వర్యంలో
## ఉచిత రక్తదాన శిబిరం






7లో

# చంద్రబాబు ఇక నీ డ్రామాలు కట్టిపెట్టు...

### -నీపేరు చెప్తే గుర్తుండే ఒక్క పథకమైనా చెప్పగలవా..? - ఆనాడు రాష్ట్రం ఇప్పుడే పుట్టిన పసిబిడ్డ అన్నావ్... మరి రాష్ట్రానికి నువ్వేం చేశావ్..? - నిత్యం జగన్‌ని ఆడిపోసుకోవడమే మీ పనా...? : మంత్రి బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు పాలన కరువు కాటకాలకు చిరునామా బాబు హమాంలో జీఎస్‌డీపీలో మన స్థానం 22 అని, జగన్ హయాంలో రాష్ట్రానికి ఫస్ట్ ర్యాంక్ అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఇక నీ డ్రామాలు కట్టిపెట్టు, ఇక వాస్తవాల్లోకి రా... సినిమాల్లో ఎన్టీఆర్ నటుడు అయితే నీవు రాజకీయాల్లో మహానటుడువి. చంద్రబాబు ఏది చేసినా అన్నీ పబ్లిసిటీ కోసం..పత్రికల కోసం మాత్రమే ఊకదంపుడు ఉపన్యాసాలు వద్దు ఏదైనా నేరుగా మాట్లాడు అని ఎద్దేవా చేశారు. నువ్వు అధికారంలో ఉన్నకాలంలో చెప్పుకోవడానికి ఏదైనా ఉంటే చెప్పు అని సవాలు విసిరారు. ఎన్టీఆర్, వైఎస్సార్ లాంటి వారి పేరు చెబితే అనేక పథకాలు ప్రజల గుండెల్లో ఉండిపోయాయి. అలాంటిది నీపేర చెప్తే గురు_ండే ఒక కార్యక్రమం చెప్పగలవా అని ప్రశ్నించారు. గంటలు గంటలు ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పుకుని వెళితే లాభంలేదు అని అన్నారు. ఎంతసేపూ జగన్ ని ఆడిపోసుకోవడం తప్ప నీవు చేస్తుంది ఏమీ లేదు. జగన్ ధనవంతుడు అయ్యాడట పేదల నిరుపేదలు అయ్యారట...ప్రజలు నిరుపేదలుగా కావడానికి కారణం నువ్వు కాదా అని , సామాన్యులు ఇంకా ఆధోపాతాళానికి వెళ్లింది. కరువు వచ్చి ప్రజలు అల్లాడింగి నీ హాయంలో కాదా...? బడుగు బలహీన వర్గాలు నీవద్దకు వస్తే నువ్వు ఎంత హేళనగా మాట్లాడావో నీకు మళ్లీ చెప్పాలా ఏపీ జీఎస్‌డీపీలో మొదటి స్థానంలో ఉన్నది నిజం కాదా..? చంద్రబాబు పరిపాలనలో జీఎస్డఈపీ 6.3 శాతంగా ఉండేది జగన్ ఆధికారంలోకి వచ్చాక జీఎస్‌డీపీ 7.5 శాతానికి పెరిగింది. రాష్ట్ర అభివృద్ధి కాదా అని తెలిపారు. బాబు హాయంలో రాష్ట్రం 22వ స్థానంలో ఉంటే ఈ రోజు జీఎస్డఈపీలో ఏపీ మొదటిస్థనంలో ఉంది.ఎందుకు అన్ని అబద్దాలు మాట్లాడుతావు ప్రజలు వవాస్తవాలు తెలియని అమాయకులు అనుకుంటున్నావా..? అని అన్నారు. నువ్వున్నప్పుడు వ్యవసాయం మైనస్ గ్రోత్‌లో ఉండటం అబద్ధమా...?. జగన్ హాయంలో వ్యవసాయం 8శాతం అభివృద్ధ నమోదైంది. ఆరోజు చంద్రబాబును ఎరువులు అడిగిన రైతులు లేరు.. పంటలను కొనుగోలు చేయండి అని అడిగివారే లేరు. కారణం ఆయన కాలం అంతా కరువు కాటకాలు మయం అని అన్నారు. వ్యవసాయం దండగ అన్న వ్యక్తి పాలనలో రైతులు, రైతు కూలీలు ఈ రాష్ట్రం విడిచి పారిపోయారు. జగన్ పరిపాలనలో పుష్కలంగా వర్షాలు పడ్డాయి. పంటలు కళకళలాడుతున్నాయి అని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల నుంచి అనే సంక్షేమ కార్యక్రమాలు రైతులకు అండగా నిలుస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక ఏం చేశామన్నది ముఖ్యం అబద్దాలు చెప్పి అధికారంలోకి రావడం ముఖ్యం కాదు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ రాష్ట్రానికి ప్రజలకు ఏం చేశామన్నది ముఖ్యం. నీ హాయాంలో విద్యారంగంపై కేవలం రూ. 19వేల కోట్లు ఖర్చు చేస్తే ఇప్పుడు మేం రూ. 40వేల కోట్ల వరకూ ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. రేపు స్కూళ్లు తెరిచే లోపు డిజిటల్ విద్యా బోధనకు సర్వం సిద్ధం చేస్తున్నాం అని తెలిపారు. మన విద్యార్థి గ్లోబల్ కాంపిటీషన్లో ఉండాలంటే ఇంగ్లీషు మీడియం విద్య అవసరం అని భావించి ప్రవేశపెట్టాం అని చంద్రబాబు హాయాంలో రాష్ట్రం విద్యారంగంలో 24స్థానంలో ఉంటే జగన్ హాయాంలో 7వ



స్థానానికి చేరాం మొదటి స్థానానికి వెళ్లానలి ప్రయత్నం చేస్తున్నాం. జిల్లాకో మెడికల్ కాలేజీ ఆలోచన ఎప్పుడైనా వచ్చిందా బాబూ...? ఎంతసేపు ఆడిపోసుకోవడం తప్ప చంద్రబాబు తానేం చేశాడో చెప్పడం లేదు. జిల్లాకో మెడికల్‌కాలేజీ తీసుకురావాలనే ఆలోచన చంద్రబాబుకు ఎప్పుడైనా వచ్చిందా? ఇప్పుడు జగన్‌గారు 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నారు.రాష్ట్రంలో ప్రజలూనందంగా ఆరోగ్యంగా ఉండాలని బావించి వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఈజ్‌ఆఫ్ డూయింగ్‌బిజినెస్ తీసుకుంటే దేశంటనే మన రాష్ట్రం గత మూడేళ్ళుగా నంబర్1 స్థానంలో ఉంది. సచివాలయవ్యవస్థాలోలక్షా వేల మదినిఒకేసారి రిక్రూట్‌చేసాం. పరిపాలనను ప్రతిగుమ్మం ముందకు తీసుకెళ్లాం.అవినీతి లేకుండా డిబిటి, నాన్ డిబిటి ద్వారా రూ.3 లక్షల కోట్లవరకు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి వెళ్ళింది. నీహయాంలో ఈ డబ్బంతా ఏమైంది? ఈ డబ్బంతా పెత్తందార్లకు దోచిపెట్టలేదా, నిత్యం అబద్దాలుచెప్తేజనం నమ్ముతారు అనుకోవద్దు.

### రాష్ట్రం ఇప్పుడే పుట్టిన పసిబిడ్డా అన్నావ్ మరి ఏంచేశావ్?

నాకు పేద్పజల అండ, రాష్ట్ర ప్రజల ఆశీస్సులు ఉంటేచాలని జగన్ అంటున్నారు. మీ అండతోనే మళ్లీ నేను సేవచేసే అవకాశంలోకివస్తానని ధైర్యంగా చెప్తున్నాడు.నువ్వు ఎప ్పుడూనా ఇలా చెప్పావా చంద్బాబు? ఇప్పుడు మళ్లీ వస్తే ఏదో రిపేరు చేస్తాడట, గతంలో ఆంధ్రా ఇప్పుడే పుట్టిన పసిపాప...నాకు అనుభవం ఉంది అంటే ప్రజలు అవకాశం ఇచా ్చరుకదా...అప్పుడు ఏంచేశావ్,నీతాబేదార్లు, నీ సమాజాఇక వర్గాయులకే దోచిపెట్టారు జన్మభూమికమిటీలుపెట్టి దోచుకున్నది మర్చిపోయావా చంద్రబాబూ, ఆనాడు ఫిఛన్‌ఆవాలంటేఎవరుచచ్చిపోతారా అని వేచిచూడాల్సిన పరిస్థితిని మర్చిపోయావా? చంద్రబాబు తానేదో బ్రహ్మావాక్కు చెప్తున్నట్టు దాన్నంతరా ష్ట్ర ప్రజలంతా నమ్ముతున్న ఫీలవుతున్నాడు. మీరు ఎన్ని మాట్లాడిన ఎన్ని చేసినా ఈ రాష్ట్రాన్ని మిగతా 7లో

## నాణ్యమైన నిత్యావసర సరుకులు సరఫరా చేయండి

### - జూన్ 12 నాటికి పంపిణీ - 19 కెజీబివిలకు టెండర్ ఖరారు
### - అవినీతికి తావులేకుండా బిల్లులు చెల్లింపులు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



12లో



## గబ్బంగి పైయిన్ ట్రీ తోటల్లో స్పై షూటింగ్

### - పాన్ ఇండియా హీరో నిఖిల్ సిద్ధార్థ
### - హీరోయిన్ ఐశ్వర్య మీనన్‌పై పలు యాక్షన్ సన్నివేషాలు చిత్రీకరణ





పాడేరు, మే 27,ప్రభాతవార్త


కార్తీకేయ-2 ప్రముఖ పాన్ ఇండియా హీరో నిఖిల్ సిద్ధార్థ, హీరోయిన్ ఐశ్వర్య మీనన్ ముఖ్యతారాగణంతో పాడేరు అల్లూరి జిల్లా పాడేరు మండలం గబ్బంగి పైయిన్ ట్రీ తోటల్లో పలు యాక్షన్ సన్నివేషాలను స్పై దర్శకుడు ధయానంద్‌రెడ్డి చిత్రీకరించారు. గబ్బంగి తోటల్లో హీరోహీరోయిన్ నికిల్ సిద్ధార్థ, ఐశ్వర్యమీనన్, ముఖ్యతారామణం ఆర్యన్ రాజేష్, మకర ంధ్, దేశపాండేలపై యాక్షన్ సన్నివేషాలను చిత్రీకరించారు. ఈ చిత్రీకరణ తిలకించేందుకు ప్రజలు తండోప తండాలుగా షూటింగ్ ప్రదేశానికి చేరుకున్నారు. హీరోహీరోయిన్‌లతో పాటు ప్రముఖ తారాగణంతో యుద్ధసన్నివేషాలను చిత్రీకరించారు. హీరో నిఖిల్ సిద్ధార్థ,హీరోయిన్ ఐశ్వర్యమీనన్ తదితరులు బ్లాక్ యూనిఫామ్ ధరించి ఎకె47 గన్ పట్టుకొని ఉండగా మరి కొంత మంది కళాకారులు ఖాకీ డ్రస్‌ల్లో తుపాకీలు పట్టుకొని నడుస్తూ ఉన్న సన్నివేషాలను దర్శకుడు ధయానందరెడ్డి చిత్రీకరించారు.ఈ స్పై సినిమాను పాన్ ఇండియా స్థాయిలో చిత్రీకరణ చేస్తున్నారు. ఈ సినిమాలను జూన్ 23వ తేదీన తెలుగు, కర్నడ,హిందీ,తమిళ్,మళయాళం భాషల్లో దేశ వ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది.స్పై చిత్రానికి నిర్మతగా కె.రాజశేఖర్‌రెడ్డి, సంగీత దర్శకుడుగా శ్రీచరణ్‌పాకల, విశాల్ చంద్రశేఖర్,నిర్మతగా ఈడి ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవమారిస్తున్నారు. హీరో నిఖిల్ సిద్ధార్ధ కార్తికేయ సినిమా సూపర్ సెక్సెస్ అయి పాన్‌ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడంతో ఈ సినిమాపై భారీ అంచనాలతో సినిమా విడుదలకు ప్రయత్నాలు చేస్తున్నారు.స్పై 90 శాతం షూటింగ్ పూర్తి కాగా మిగిలిన 10 శాతం చివరిదశలో పాడేరు, అరకు ద్రేశాల్లో యాక్షన్ సిన్నవేషాలు చిత్రీకరణ పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధం చేస్తున్నారు.

## నేడు 73 మండలాల్లో వడగాల్పులు - రేపు 12 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం

### -మరోవైపు ద్రోణి ప్రభావంతో పిడుగుపాటు వర్షాలు - చెట్ల కింద నిలబడరాదు
### -డా.బి.ఆర్ అంబేద్కర్ మేనేజింగ్ డైరెక్టర్ విపత్తుల నిర్వహణ సంస్థ

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త

ఆదివారం 73 మండలాల్లో వడగాల్పులు, ఎల్లుండి 12 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం వుంది. ఆదివారం వడగాల్పులే అధికంగా వుంటాయి అల్లూరి 3, బాపట్ల 1, తూర్పుగోదావరి 11, ఏలూరు 5, గుంటూరు 15, కాకినాడ 8, కృష్ణా 9, ఎన్టీఆర్ 10 పల్నాడు 5, మన్యం 4, వైఎస్సార్ జిల్లాలోని 2 మండలంలో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. మిగిలిన చోట్ల ఎండ ప్రభావం చూపనుంది. ప్రజలు ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి. శనివారం తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లెలో 44.9సి, తిరుపతి జిల్లా గూడూరులో



44.6సి బాపట్ల జిల్లా చెరుకుపల్లి ఏలూరు జిల్లా పెదవేగి మండలంలో 44.5సి అధిక ఉష్ణోగ్రతలు నమోదైనవి 35మండలాల్లో వడగాల్పులు వీచాయి. మరోవైపు ద్రోణి ప్రభావంతో అల్లూరి చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్, శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాలో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పిడుగుపాటు వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని హెచ్చరించారు. చెట్ల కింద నిలబడరాదు అని డా.బి ఆర్ అంబేద్కర్ మేనేజింగ్ డైరెక్టర్ విపత్తుల నిర్వహణ సంస్థ ఒక ప్రకటనలో తెలిపారు.

## హత్య కేసును ఛేదించిన జీకేవీధి పోలీసులు

### పరారీలో ఉన్న నిందితులను పట్టుకొని దర్యాప్తు చేపట్టగా బట్టబయలైన నిజాలు
### అక్రమ సంబంధమే హత్యకు దారి తీసిందని మీడియాకు వెల్లడించిన జీకేవీధి సిఐ అశోక్ కుమార్



12లో

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించండి

### సిడిఎంఏ, జిల్లా ప్రత్యేక అధికారి పి.కోటేశ్వరరావు



7లో

## స్వచ్ఛ సర్వేక్షన్ 2023పై
## సమీక్ష నిర్వహించిన జివిఎంసి కమిషనర్



7లో

## 29న కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను జయప్రదం చేయండి



నక్కపల్లి, మే 27 ప్రభాతవార్త

కూలీల సమస్యలు పరిష్కారానికి ఈనెల 29వతేదీన అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని నీలకుండీలు, జానకయ్యపేట గ్రామాల్లో ఉపాధికూలీలతో ఎపి రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఅప్పలరాజు ప్రచారం నిర్వహించారు. ఈసంధర్భంగా అప్పలరాజు తెలియచేస్తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయగ్రామీణ ఉపాధిపధకాన్ని నిర్వీర్యం చేసే విధంగా చట్టంలోని అన్నిసదుపాయాలను తగ్గించేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. గత బడ్జెట్‌లో 1లక్షకోట్లు కేటాయించారని ప్రస్తుతం కూలీలసంఖ్య పెరిగిందని పనిడిమాండ్ కూడా పెరిగినట్లు తెలిపారు. కూలి పెంచాల్సి ఉందని అలాంటిది ఈఏడాది 30వేల కోట్లు తగ్గించి 70వేల కోట్లు మాత్రమే కేటాయించి కూలీల నోటికాడ కూడు కొట్టారని దీన్ని కూలీలు అందరూ వ్యతిరేకించాలని కోరారు. ఉపాధిపథకంలో బడ్జెట్‌లో రెండులక్షల కోట్లు నిదులు పెంచాలని, సంవత్సరానికి 200రోజుల పని, రోజువేతనం రూ600 చెల్లించాలని డిమాండ్‌చేసారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లాఅధ్యక్షులు ఎంరాజేష్, సిఐటియు జిల్లాకమిటీసభ్యులు ఎంనానాజీ, నాయకులు మనబాల కొండబాబు, మనబాలశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో వైకుంఠపాలి ఆటలపోటీలు

నక్కపల్లి, మే 27 ప్రభాతవార్త



విద్యార్థులు చదువులతో పాటు ఆటలు ఆడటంవల్ల మెదడుకు ఉల్లాసంతోపాటు విజ్ఞానం కలుగుతుందని గ్రంధాలయఅధికారి జనార్ధన్ అన్నారు. నక్కపల్లిమండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో శనివారం గ్రంధాలయఅధికారి జనార్ధన్ ఆధ్వర్యంలో చిన్నారులకు వైకుంఠపాలిలో పాము, నిచ్చెన ఆటలు ఆడించారు. అలాగే విద్యార్థులతో అష్టాచెమ్మా మూడురాళ్ళుఆట ఆడించారు. విద్యార్థులు ఈఆటలు ఆడేందుకు పోటీపడ్డారు. ఈఆటలలో షేక్‌తలీష్, షేక్‌వల్లి, గాలిరేష్మాంబిక, గాలిలోకేష్, బద్దిచిన్ని విజేతలుగా ఎంపికయ్యారు. వీరికి బహుమతులు జూన్ 11వతేదీన ముగింపుసమావేశంలో ఇవ్వనున్నట్లు గ్రంధాలయఅధికారి జనార్ధన్ తెలియచేసారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రంధాలయఅభివృద్ధి కమిటీచైర్మన్ ఎఅప్పలరాజు, సిబ్బంది రమణమ్మ పాల్గొన్నారు.

## రాజారాంపురం గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాలి

మాకవరపాలెం మే 27 ప్రభాతవార్త



సర్పానది వంతెన నిర్మించి తూటిపాల శివారు రాజారాంపురం గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాలని నర్సీపట్నం జనసేన ఇన్‌చార్జి రాజానా సూర్యచంద్ర డిమాండ్ చేసారు. ఈమేరకు శనివారం మండలంలోని తూటిపాల శివారు గ్రామం రాజారాంపురంలో జనంకోసం-జనసేన కార్యక్రమం నిర్వహించారు. పైలకొండబాబు రాజాన శేషు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సూర్యచంద్రం అక్కడ ప్రజలతో సమస్యలు అగిడి తెలుసుకున్నారు. ప్రదానంగా రాజాంపురం సర్పానది అవతలు ఉండంతో రవాణా సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నట్లు ప్రజలు తెలియజేసారు. ఈసందర్భంగా రాజారాంపురం గ్రామస్తులతో కలిసి సర్పానదిలో నిరసన కార్యక్రమం చేపట్టాకరు. ఈసందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ రాజాంపురం గ్రామం వెళ్లేందుకు ఎటువంటి సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఇక్కడ ప్రజలకు ఎటువంటి అనారోగ్య పరిస్థితులు ఎదురైనా ప్రజలు నానాఅస్థలు పడుతున్నట్లు తెలిపారు. ప్రధానంగా మహిళలు ప్రసవం సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా ప్రజలు అంధోళన చెందవలసిన అవసరం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా రాజాంపురం ప్రజలు రవాణా సౌకర ్యం మెరుగుపరచేందుకు సర్పానదిపై వంతెన నిర్మించాలని సూర్యచంద్ర డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మావరపాలెం జనసేన నాయకులు కర్రి సంతోష్ నర్సీపట్నం నాయకులు అంకంరెడ్డి యామేష్ పలుపర్తి సూరిబాబు మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

మాకవరపాలెం మే 27 ప్రభాతవార్త



జగనన్న గృహాలు పనులు వేగవంతం చేయాలని ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ తెలిపారు. ఈమేరకు శనివారం మండలంలోని గిడుతూరు గ్రామంలో నిర్మాణం జరుగుతున్న జగనన్న కాలనీ హౌసింగ్ ఎఇ కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా అమె గృహనిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా చేయవలసిన సహకం వెంటనే అందిస్తామని తెలిపారు. లబ్ధిదారులు తమ ఇళ్ళను వేగంగా నిర్మాణం చేసుకోవాలని ఎంపిడిఓ తెలియజేసారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్ వైసిపి సీనియర్ నాయకులు మూకల బాలకృష్ణ పంచాయితీ కార్యదర్శి రాజారావు గిడుతూరు గృహనిర్మాణ అబ్ధిదారులు పాల్గొన్నారు.

## సృజనాత్మక శక్తిని పిన్నవయస్సులోనే వెలికి తీయడానికి దోహదపడుతుంది



మాకవరపాలెం మే 27 ప్రభాతవార్త

చిన్నారులకు ఆటపాటల ద్వారా అక్షరాలు నేర్పడం వలన వారిలో సృజనాత్మక శక్తిని పిన్నవయస్సులోనే వెలికి తీయడానికి దోహదపడుతుందని ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ అన్నారు. ఈమేరకు శనివారం మండలంలోని గిడుతూరు ఎస్సీ కాలనీలోని అంగనవాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా అంగనవాడి చిన్నారులు వారికి నేర్పిస్తున్న పాఠ్యాంశాలను ఎంపిడిఓ పరిశీలించి, చిన్నారులతో ముచ్చటించారు. ఈసందర్భంగా అంగనవాడి కార్యకర్తకు పలు సూచనలు చేసారు. చిన్నారుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారికి చిన్నవయస్సునుండే చదువుతోపాటు పరిశుభ్రత పట్ల అవగాహన కల్పిలేలా వారికి తర్ఫీదు ఇవ్వాలన్నారు. అనంతరం అంగనవాడి పిల్లలకు తయారుచేసిన మధ్యాహ్నాభోజనం నాణ్యతను పరిశీలించి



చిన్నారులు భోజనం చేసేవరకూ అక్కడే ఉండి అక్కడ పరిస్థితులు పరిశీలించారు. అంగనవాడిలో మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలసత్వం వహించరాదని తెలిపారు. అంగనవాడీలపై ఇక నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ఎంపిడిఓ అరుణశ్రీ తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజారావు సచివాలయ మహిళా పోలీస్ పాల్గొన్నారు.

## మహానాడుకు సెపరేట్‌గా వెళ్ళిన టిడిపి నాయకులు

### అనితపై సంతృప్తి-స్థానిక న్యాయకత్వంపై అసంతృప్తి

పాయకరావుపేట, మే 27 ప్రభాతవార్త



శని, ఆది వారాలలో రాజమండ్రిలో జరగనున్న టిడిపి మహానాడుసభకు పాయకరావుపేటనుండి స్థానిక న్యాయకత్వంపై అసంతృప్తితో ఉన్న నేతలు వేరేవర్గంగా ఏర్పడి మహానాడుసభకు బయలుదేరివెళ్ళారు. స్థానిక వైజంక్షన్ వద్దగల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం అనేక కార్లలో రాజమండ్రి బయలుదేరి వెళ్లారు. టిడిపినేతలు యాళ్ల వరహాలబాబు, దేవవరపువెంకటరమణ జెండా ఊపడంతో వాహనాలు బయలుదేరాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగానూ అలాగే అనిత ఎమ్మెల్యేగా గెలుపుసాధించాలన్నదే లక్ష్యంతో తాముతా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కురందాసు శేషు, దిక్కాల శ్రీనివాస్, బత్తిన అబ్బిరాజు, పద్దు, శంతమ్మ, దొర, సన్యాసమ్మ, పెన్నింటి సూరిబాబు, దాసరి అప్పారావు, కట్టాకేశు ఉన్నారు.

## రెండు సారాబట్టీలపై పోలీసుల దాడులు

### 100 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం : 15 లీటర్ల నాటుసారాతో ఇద్దరు అరెస్టు

రాజవొమ్మంగి, మే 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి, జెడ్డంగి పోలీస్‌స్టేషన్ల పరిధిలో శనివారం రెండు సారా బట్టీలపై పోలీసులు దాడులను చేసి 100 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, 15 లీటర్ల నాటుసారాతో ఇద్దరిని పట్టుకుని అరెస్టు చేసి అద్దతీగల కోర్టుకు తరలించినట్లు రాజవొమ్మంగి అడిషినల్ ఎస్ఐ వి.జానకుమార్, జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ లు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో దోనెలపాలెం అటవీప్రాంతంలో అక్రమంగా సారా బట్టీ నిర్వహిస్తున్న దోనెలపాలెం గ్రామానికి చెందిన ఒక్కక్తి పట్టుకుని 5 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, 50 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగిందని జెడ్డంగి ఎస్ఐ షరీఫ్ తెలిపారు. రాజవొమ్మంగి గ్రామశివారున పాతపోచమ్మద్ద షుగర్ ఫ్యాక్టరీ వద్ద పొదలలో సారా బట్టీపై మద్యపురము సమక్షంలో రాజవొమ్మంగి పోలీసులు దాడి చేసి 50 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 10 లీటర్ల నాటుసారాతో రాజవొమ్మంగి గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసి అద్దతీగల కోర్టుకు తరలించినట్లు రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ అడిషినల్ ఎస్ఐ వి.జానకుమార్ తెలిపారు.

## మహానాడులో అనిత

పాయకరావుపేట రూరల్, మే 27 ప్రభాతవార్త



రాజమండ్రిలో మే 27, 28వ తేదీల్లో వైభవంగా కొనసాగుతున్న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు మహానాడు వేడుకల్లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు పేట మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి వంగలపూడి అనిత.

## ఫారెస్ట్ స్క్వాడ్ అధికారుల తనిఖీలు

### అక్రమ కలప స్వాధీనం - లక్ష రూపాయలు ఫైన్

పాయకరావుపేట, మే 27 ప్రభాతవార్త



వార్త ప్రభావం

పాయకరావుపేటలో చెక్కల మిల్లుల్లో అక్రమంగా ఫారెస్టు పర్మిట్ లేకుండా చెక్కలు కోస్తున్నట్లు అలాగే అక్రమంగా పర్మిట్‌లు లేని చెక్కలు అమ్ముతున్నట్లు ప్రభాతవార్త మే 25వ తేదీన ఫారెస్టు అధికారుల కనుసైగల్లో అక్రమ కలపవ్యాపారం అనే శీర్షికన ప్రచురించిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన ఫారెస్టు ఉన్నతస్థాయిఅధికారుల ఆదేశాలమేరకు పాయకరావుపేట సెక్షన్ ఫారెస్టర్ విజయకుమార్ మూడుజిల్లాల స్క్వాడ్ ఆఫీసర్ సోమసుందరం పాయకరావుపేటలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు రూ1లక్ష రుపాయలు విలువచేసే కలప పట్టుకుని ఫైన్ విదించారు. చెక్కల మిల్లుల వ్యాపారులు టింబర్ ఢిపోల వ్యాపారులు ఫారెస్టు పర్మిషన్ లేకుండా ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వ్యాపారులను హెచ్చరించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామని తనిఖీల్లో పర్మిషన్ లేని కర్రకోస్తున్నట్లుగా గాని అమ్ముతున్నట్లుగానూ తేలితే చట్టప్రకారం చర్యలు తప్పవని ఫారెస్టుఅధికారి విజయ్‌కుమార్ అన్నారు. చట్టవిరుద్దంగా చేసే వ్యాపారాలను తాము ప్రోత్సహించమని భారీఎత్తున అక్రమకలప నిల్వలు ఉన్న, పర్మిట్‌లేకుండా అక్రమకోతలు కోసినట్లు కొంతమంది చేస్తున్న ఆరోపణలు కల్పితాలని తెలిపారు.

## మహానాడుకు బయలుదేరిన టిడిపి నాయకులు

పాయకరావుపేట, మే 27 ప్రభాతవార్త



రాజమండ్రిలో మే 27, 28 తేదీలలో జరుగుతున్న తెలుగుదేశం మహానాడు సభకు శనివారం పాయకరావుపేట టిడిపి మండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీకి చెందిన నాయకులు తరలివెళ్ళారు. టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాలమేరకు పార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు సారధ్యంలో స్థానిక మంగవరం రోడ్ వద్దఉన్న పార్టీ కార్యాలయం వద్దనుంచి పలుకార్లపై వీరంతా మహానాడుకు ప్రయాణమయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పల్లా విలియంకేరి, చింతకాయల రాంబాబు, బొంది కాశీవిశ్వనాదం, జూరెడ్డిప్రసాద్, రమాకుమారి, గుల్లా నాగరాజు. గొడవర్తి భాస్కర్‌చౌదరి, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు, గిరిధర్, ఆది, గంపల చినరాజు, ముంజూలూరి దుర్గాప్రసాద్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## నెంబర్-2 సచివాలయంలో నెలాఖరులో సర్టిఫికెట్లు ఇవ్వని సిబ్బంది... ఇబ్బందిపడుతున్న ప్రజలు

పాయకరావుపేట, మే 27 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలో దాదాపు 90 శాతం సచివాలయాల్లో సెలవు దినాలులేని అన్ని రోజులు సర్టిఫికెట్లు ఇస్తుండగా పాయకరావుపేట-2 సచివాలయంలో మాత్రం ప్రతినెల చివరలో వచ్చే శుక్రవారాలలో అధికారుల ఆదేశాల ప్రకారం ఫీల్డువిజిట్ చేయాలని అందువల్ల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని చెబుతున్నారు. అన్ని సచివాలయాల సిబ్బంది ప్రభుత్వ నిభందనల ప్రకారం ఫీల్డు విజిట్ చేస్తున్నారు. ఫీల్డువిజిట్ చేసినప్పటికీ ఏమైనా కుల, ఆదాయ తదితర సర్టిఫికెట్లు అవసరమైతే యధావిదిగా ఇచ్చేస్తున్నారు. కానీ స్థానిక నెంబర్-2 సచివాలయంలో సర్టిఫికెట్ల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు పట్టించుకోవడంలేదు. మండుటెండలో కొంతమంది అవసరమైన కుల, ఆదాయాల సర్టిఫికెట్ల నమోదుకోసం వస్తుంటే కుదరదు సోమవారం రండని చెబుతున్నారు. దీనిపై కొంతమంది ప్రభాతవార్త దృష్టికి తీసుకురాగా ఈ విషయంపై నెంబర్-2 సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంటు శ్యామలను సంప్రదించగా నెలాఖరున ప్రభుత్వఆదేశాల ప్రకారం తమ సచివాలయం పరిధిలో ఫీల్డువిజిట్‌కు వెళుతున్నామని శుక్ర, శనివారాల్లో ఫీల్డు విజిట్ ఉంటుందని అందువల్ల రెండు రోజులు ఫీల్డ్ విజిట్ కారణంగా సర్టిఫికెట్లు ఇవ్వలేమని చెప్పిన మాట వాస్తవమేనని అన్నారు. నిజానికి ఎంత ఫీల్డు విజిట్ ఉన్నా చాలా సచివాలయాల్లో ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు ఇస్తున్నారు. సీఎం జగన్ సచివాలయాలు పెట్టింది ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండటంకోసం అలాంటిది సచివాలయాలు వచ్చిన తర్వాత కూడా ప్రజలను ఇబ్బందిపెడితే ఇక సచివాలయాలు ఎందుకని కొంతమంది నిలదీస్తున్నారు. సచివాలయాల్లో ఉన్న సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి ప్రజల కష్టాలకు అనుగుణంగా సేవచేయాలని కోరుతున్నారు. అధికారులు కూడా ఈ సచివాలయ సిబ్బంది పనితీరుపై దృష్టిపెట్టాలని కోరుతున్నారు. సచివాలయ సిబ్బందిని ఇటీవల ప్రభుత్వం పర్మినెంట్ చేసిన నేఫద్యంలో కొంతమందిలో మాటతీరు పనితీరులో కొంతమార్పు వచ్చిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై ఎంపీడీఓ సాంబశివరావును వివరణ కోరగా నెలాఖరున సర్వేచేయడంతో పాటు అవసరమైన వారికి కుల ఆదాయ ధృవపత్రాలు పాటు అవసరమైన ఇతర సర్టిఫికెట్లు నమోదు ఇచ్చే ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. సచివాలయంలో మళ్ళీ ఈ సమస్య రాకుండా చూసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు.

## చోద్యం ఉప సర్పంచ్‌కు 41ఏ నోటీసు

గొలుగొండ మే 27, ప్రభాతవార్త

బెదిరించి డబ్బులు వసూలుకు పాల్పడిన చోద్యం ఉప సర్పంచ్ నాతిరెడ్డి వెంకటరమణకు 41ఏ సిఆర్‌పిసి నోటీసు అమలుపరిచినట్లు కృష్ణాదేవిపేట ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. మండలంలో గాదంపాలెం గ్రామానికి చెందిన విశ్రాంతి ఉద్యోగి సామిరెడ్డి వెంకటరమణ ఫిర్యాదు వివరాలు వెల్లడించారు. చోద్యం హైస్కూల్లో ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సమయంలో నాడు నేడు పనుల్లో అవకతవకలు జరిగాయని ఉపసర్పంచ్ ఫోన్ బెదిరింపులు చేసారని అన్నారు. అప్పటిలో లక్షా పదివేలు రూపాయిలు ఫోన్ ఫే ద్వారా ఇచ్చియున్నారు. మిగిలిన డబ్బులు ఇవ్వమని వెంటకరమణ బెదిరంచడంతో విశ్రాంతి ఉపాధ్యాయుడు పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమెదుచేసి ధర్యప్తు ప్రారంభిచామన్నారు. ధర్యప్తు సమయంలో వెంకటరమణ డిల్లీలో ఉండటం వలన కేసు దర్యాప్తులో ఉందని తెలుసుకోని ముదస్తు ఏంటిస్పెట్రీ బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించాని తెలిపారు. హైకోర్టు ముద్దాయికి 41 ఏ సిఆర్‌పిసి నోటీసును అమలు పర్చాలని అదేశాలు ఇచ్చారన్నారు. దీంతో మద్ధాయికి 41 ఏ నోటీసు అమలుపరిచినట్లు తెలిపారు. అలాగే నాటిరెడ్డి వెంకటరమణ నుండి జాగ్రత్త వహించాలని అదేవిదంగా ఏవరైనా బెదించినా,డబ్బులు వసూలుకు పాల్పుడినా తక్షణం పోలీసులకు సమాచారం అందిచాలని ఈ సందర్భంగా తెలియజేసారు.

## వేసవి విజ్ఞాన శిభిరంలో విద్యార్థులు అట పాటలు

గొలుగొండ మే 27, ప్రభాతవార్త



గ్రందాలయంలో కోనసాగుతున్న వేసవి విజ్ఞాన శిభిరంలో విధ్యార్డులు అట పాటలతో అలరిస్తున్నారు. విధ్యతో పాలు ఉత్సాహం నింపేదుకు అధికారి రాజుబాబు విధ్యార్డులచే అటలు పాటలు అడిస్తున్నారు. పుస్తక పఠనంలో భాగంగా కోంత ఉపసమనం కల్గించే విదంగా ఇటువంటి కార్యక్రమాలు అలవర్చుతున్నామని అన్నారు. బుక్ రీడింగ్,క్విజ్,వ్యాసరచన,డిబేట్ రోజులో కోన్ని గంటలు నిర్వహించి అనతరం విధ్యార్థుల్లో టాలెంట్‌ను ప్రదర్సించే విదంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కారక్రమంకు రిసోర్సు పర్సనన్‌గా సిఆర్పి రామకృష్ణ పాల్గోని విధ్యార్థులచే ప్రదర్సనలు చేయించాని అన్నారు.

## అమ్మవార్ల ఆలయ ప్రారంభోత్సవానికి గ్రామస్థులు మాలధారణ



గాజువాక, మే27, ప్రభాతవార్త.

జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో ఈనెల 29, 30, 31వ తేదీలలో శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ, కుంచాలమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల ఆలయ ప్రారంభోత్సవ మహోత్సవాల్లో భాగంగా గ్రామస్థులు సుమారు 80మంది శనివారం అమ్మవారి మాలధారణ చేశారు. ఈ ఐదు రోజుల పాటూ ఎంతో నియమ నిష్టలతో అమ్మవారి ఆలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాలను స్వయంగా చూసుకుంటారని ఆ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి తెలిపారు.

## గాజువాక కుర్రాడుకి దక్కిన అరుదైన గౌరవం



గాజువాక, మే27, ప్రభాతవార్త

గాజువాక యువకుడికి అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇటీవల తెలంగాణా రాష్ట్రం నార్సింగిలో ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో జరిగిన



బైకు రేసులో గాజువాక యువకుడు పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు రేసులలో పాల్గొన్న అవినాష్‌కు తృతీయ స్థానం సాధించారు. ఈ బైకు రేసులో 850-1050సీసీ కేటగిరిలో 400మీటర్ల విభాగంలో విజేతగా తృతీయ స్థానం దక్కించుకున్నారు. మొదటి, ద్వితీయ స్థానం ముంబాయ్ దక్కించుకోగా తృతీయ స్థానం మన విశాఖ జిల్లా గాజువాక వాసి అయిన అవినాష్‌కు దక్కడం ఎంతో ఆనందంగా ఉందని తల్లిదండ్రులు, స్నేహితులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఛలో రాజమహేంద్రవరం

### మహానాడుకు తరలివెళ్లిన టీడీపీ నేతలు

గాజువాక, మే27, ప్రభాతవార్త



రాజమండ్రిలో ఈనెల 27, 28 తేదీలలో జరగబోవు మహానాడు కార్యక్రమానికి టీడీపీ నేతలు శనివారం తరలివెళ్లారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ 87వ వార్డు పార్టీ కార్యాలయం నుండి బయలుదేరిన బస్సును జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో రాజన్‌రాజు, సత్తిబాబు, కళ్లేపల్లి శ్రీనివాస్‌వర్మ, సూరిశెట్టి పెంటారావు, డీవీ



అప్పారావు, ప్రగడ దానయ్య, రమణమూర్తి, జీవీ రమణ, శిరసపల్లి అప్పలరాజు, పోతల కృష్ణ, సీహెచ్ నూకరాజు, గండేపల్లి రాము, కాకా రామకృష్ణ, సాయి వర్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. 65వ వార్డు నుండి రట్టి వాసు ఆధ్వర్యంలో నాయకులు, మహిళలు, యువత పార్టీ అభిమానులు విశాఖ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మహానాడు కార్యక్రమానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జి బైపిల్లి గాంధీ, వార్డు వైస్ ప్రెసిడెంట్ దాట్ల శ్రీనివాసరావు, నాయకులు పోతిన వెంకటేశ్వరరావు, దారా విజయ్, కోరిబిల్లి రవణమ్మ, కర్ణం పార్వతి, ముడిసి శబనమ్మ, మల్లేటి లక్ష్మీ, ప్రమోదు వార్డు నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కొబ్బరితోట పట్టణ ఆరోగ్య కేంద్రంను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

పీఎం పాలెం, మే 27, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం జిల్లాకు నియమించిన ప్రత్యేక అధికారి పి.కోటేశ్వరరావు, కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆంధ్రప్రదేశ్ ఐఎఎస్ వారితో కొబ్బరితోట పట్టణ ఆరోగ్య కేంద్రంను సందర్శించి ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకుని సేవలపై సంతృప్తి చెందారు. ఈ పర్యవేక్షణలో విశాఖపట్నం మున్సిపల్ కమిషనర్ సాయికాంత్ వర్మ, ఐఎఎస్ వారు, అడిషినల్ కమిషనర్ సన్యాసిరావు, శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ నాగ ప్రసాద్, సిబ్బంది సమీక్ష నిర్వహించారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

పీఎం పాలెం, మే 27, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, ఫిషర్‌మెన్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా ఓపి నిర్వహించి దీనికి సంబంధించిన సేవలను యాప్‌లో అప్లోడ్ చేయాలని, జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం అమలు చేసి అవావ్వ తాత కార్యక్రమాన్ని సఫలీకృతం చేయాలని ఆదేశించారు. అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా అందజేయాలని ఆదేశించారు. పట్టణ ఆరోగ్య సిబ్బంది ఈ కంటి వెలుగు కార్యక్రమంలో సహకరించాలని తెలిపారు. పట్టణ ఆరోగ్య సిబ్బంది అందరికి ఎన్‌సిడి సర్వే, గర్భిణులను గుర్తించి టిటి అందజేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్టు ప్రోత్సహించాలని, కుటుంబ డాక్టర్ విధానం గురించి అందరికి తెలియజేసే వైద్యులను, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని, ఎఫ్ఆర్ఎస్ హాజరు వేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది, నాగభూషణం పాల్గొన్నారు.

## ప్రతీ గడపలోనూ సంక్షేమ కాంతులు : ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

ముంచంగిపుట్టు, మే 27, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతీ గడపలోనూ సంక్షేమ కాంతులు నెలకొన్నాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ విధంగా పాలనను చేస్తున్నారని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. మండలంలో గల కిలగాడ పంచాయితీ పడాల్‌పుట్టు, తాడిగిరి, కోపరిమామిడి గ్రామాల్లో శనివారం ఉదయం 7గం. నుంచే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ



గ్రామాలకు వెళ్లిన వెంటనే జై జగన్, జై ఫాల్గుణ అంటూ గిరిజనులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఫాల్గుణ 164 గడపలకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిపై ఆరా తీశారు. ప్రతీ ఇంట్లో సంక్షేమ పథకాలు అందుతున్నాయని గ్రామాల్లో గిరిజన మహిళలు ఎమ్మెల్యే ఎదుట సంతోషం వెల్లిబుచ్చారు. గిరిజనుల నుంచి గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై వినతులు స్వీకరించి, పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి జగనన్న పాలనలో జరుగుతుందని అన్నారు. సచివాలయం వ్యవస్థ, ఆర్‌బికేల నిర్వహణ దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అన్ని రాష్ట్రాలు ఏపీ వైపు చూసేలా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో మళ్లీ వైసీపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ప్రజలంతా వైసీపీ పాలననే కోరుకుంటున్నారన్నారు. మధ్యాహ్నం కొత్తులబైలు గ్రామానికి గడపగడప కార్యక్రమానికి ఎమ్మెల్యే ఫాల్గుణ వెళ్లగా తాగునీటి సమస్య పరిష్కరించే గ్రామంలోకి రావాలని గ్రామస్తులు తెలపడంతో ఎమ్మెల్యే వెంటనే పరిష్కారం ఎలా అవుతుందని రానున్న రోజుల్లో నీటి సమస్య పరిష్కరిస్తానని ఎంత చెప్పిన వినకపోవడంతో గడప గడప కార్యక్రమం నిర్వహించకుండానే ఎమ్మెల్యే ఫాల్గుణ వెనుదిరిగారు.

## గర్భిణుల ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలి : ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

ముంచంగిపుట్టు, మే 27, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులకు అవసరమైన పోషకాహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యే దృష్టి సారించాలని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. మండలంలో గల కిలగాడ పంచాయితీ పడాల్ పుట్టు గ్రామంలో అంగన్వాడీలో శనివారం గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ సరుకుల పంపిణీ కార్యక్రమం ఐసీడీఎస్ అధికారులు నిర్వహించారు. అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఈ కార్యక్రమంలో పాల్గొని సంపూర్ణ పోషణ సరుకులను పంపిణీ చేశారు. గర్భిణులు, చిన్నారులతో మాట్లాడి ప్రభుత్వం అందించే పోషకాహార సరుకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫాల్గుణ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో గర్భిణులకు పోషక విలువల కొరకు ప్రభుత్వం అందించే సంపూర్ణ పోషణ సరుకులు అందించి గ్రామాల్లో తల్లులకు న్యూట్రిషన్ పోషక పదార్థాలు అందే విధంగా చూడాలని అన్నారు. గిరిజన ప్రాంతంలో హిమోగ్లోబిన్ హీనత ఉన్న గర్భిణులపై అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. గ్రామాల్లో సిబ్బంది విధిగా పర్యటించి పౌష్టికాహారం ప్రాముఖ్యతపై మహిళలకు వివరించి చైతన్య పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, సర్పంచ్‌లు శివశంకర్, నరసింగరావు, సీడీపీవో వరహాలమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, వైసీపీ మండల నేతలు మూర్తి, జయదేవ్, కొండలరావు, తిరుపతిరావు, రామకృష్ణ, బాబూరావు, సన్యాసిరావు, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.



మాధవధార, మే 27 ప్రభాతవార్త
మహానాడు కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం మాజీ మంత్రి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఇన్‌చార్జి చిక్కాల విజయబాబు 51వ వార్డు సనపుల కీర్తి ఎస్ఎస్ఎల్ సెక్రటరీ జయరాజు జిల్లా కార్యదర్శి బొడ్డేపల్లి లలిత వార్డు మహిళా అధ్యక్షురాలు ధవళకుమారి ఉత్తర నియోజకవర్గ మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో 55 మంది చేరిక

జగదాంబ, మే 27, ప్రభాతవార్త



జనసేన పార్టీ వ్యవహారాల కమిటి చైర్మన్ నాదేండ్ల మనోహార్ సమక్షంలో 31వ వార్డులో నూతనంగా జాయిన్ అయిన రేలంగి నరేంద్ర ఆధ్వర్యంలో వార్డు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి 55 మంది పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీదక్షిణ నియోజకవర్గం నాయకులు శివప్రసాదరెడ్డి, జనసేన ఫ్లోర్ లీడర్ వసంతలక్ష్మి, రాష్ట్ర మత్స్యకార ప్రధానకార్యదర్శి డాక్టర్ మూగి శ్రీనివాస్‌రావు, 32వ వార్డు కార్పొరేటర్ కందులనాగరాజు, రూప, గరికిన రవి, చీకటి రమేష్, అంగటిశ్రావణ్, త్రినాధ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో నష్టపోయిన చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయ చర్యలు

## గిడ్డిఈశ్వరి అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి-పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు, మే 27, ప్రభాతవార్త



పాడేరు పట్టణంలో జరిగిన రోడ్డు విస్తరణను రాజకీయం చేయాలనే ఉద్దేశ్యంతోనే మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆమె చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ మాటలను వెనక్కి తీసుకోవాలని పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. శనివారం పాడేరు తలారిసింగి తన నివాసంలో ఏర్పాటు చేసిన అత్యవసర పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా పార్టీ ఆదేశాలు మేరకు చింతపల్లి, జికెవీధి మండలాల్లో నెట్‌వర్క్ కవరేజ్ లేని ఏరియాలో ఉన్న సమయం అందుబాటులో లేని సమయంలో పాడేరు పట్టణంలో రోడ్డు విస్తర్ణ నిమిత్తం షాపులు, బడ్డీలను, దుకాణాలను తొలగించిన సంఘటలు జరిగాయని ఎమ్మెల్యే తెలిపారు. అయితే చిరు వ్యాపారులంతా తన నివాసానికి వచ్చి తన భర్త డాక్టర్ తమర్భ నరసింగరావుకు తెలియజేయడంతో వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి మూడు రోజులు సమయం ఇవ్వాలని అభ్యర్ధించడంతో రోడ్డు విస్తరణ అనుమతి ఇచ్చారని ఈ విషయాన్ని వర్తకులు గమనించాలన్నారు. అభివృద్ది జరగాలంటే రోడ్డు విస్తరణ అవసరం అని అయితే చిన్న చిన్న చిరు వ్యాపారులకు సర్దుబాటు చేసుకునే అవకాశం కల్పించాలని కలెక్టర్‌ను కోరడంతో సోమవారం వరకూ గడువు ఇచ్చారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. రోడ్డు విస్తరణలో పూర్తిగా ధ్వంసం అయిన చిరు వ్యాపారులు బ్రతుకు తురువు కోసం సొంత గ్రామాలను వదిలి దశాబ్దాలుగా ఉంటున్న చిరు వ్యాపారులు కలెక్టర్ ప్రత్యామ్నాయ సహాయక చర్యలు తీసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు చేయవలసిన పనులను కొంత మంది రాజకీయ కుట్రతో రాజకీయ మనుగడను కోల్పోతున్నామనే అభద్రతా భావంతో మళ్లీ అధికారంలోకి రావాలనే ఉద్దేశ్యంతో ఆ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గిడ్డి ఈశ్వరి అనుచరుడు వందేమాతరం శ్రీను అనే యువకుడు ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తూ ప్రభుత్వ జీతం తీసుకుంటున్నాడన్నారు. అలాంటి వ్యక్తి ఆదేశాలు జారీ చేస్తే సిఐ షాపులను కూల్చడం ఎవరు ఆదేశాలతో చేస్తున్నారని? ఎవరిపై కక్ష సాదింపు చర్యలకు పాల్పడుతున్నారంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. గిడ్డి ఈశ్వరి మద్దతుదారుడు వందేమాతరం శ్రీను అని దీనిని ప్రజలు గమనించాలన్నారు. ఇటీవల ఆర్టీసి స్థలాలకు టెండర్ వేస్తే మాజీ సర్పంచ్ కుమారుడు, టిడిపి మద్దతుదారుడైన కిల్లో రమేష్‌నాయుడు అధిక టెండర్ వేసి టెండర్ దక్కించుకున్నారని అలాగే సాయి లాడ్జి ప్రక్కన, చింతపల్లి లో గోవిందమాస్టార్ అయిన టెండర్ దక్కించుకున్నారన్నారు. వీళ్ల వ్యాపారాలు బాగుపడాలనే చిరువ్యాపారులు రోడ్డుపై ఉంటే వ్యాపారాల్లో అభివృద్ది చెందలేమని అంతేకాకుండా జిల్లా కేంద్రం రోడ్డు ప్రక్కనే షిపింగ్ నిర్మాణం చేసి డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో చిరు వ్యాపారులను రోడ్డున పడేసారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. వెనకుండి పేద ప్రజలపై ప్రేమ ఉన్నట్లు గిడ్డి ఈశ్వరి చూపిస్తున్నారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. నష్టపోయిన చిరు వ్యాపారులు తన వద్దకు వస్తే ఎమ్మెల్యేగా తన బాధ్యత జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి మూడు రోజులు గడువు ఇప్పించడం జరిగిందన్నారు. వారి సొంత వ్యాపార లబ్ధికోసమే ఈ కుట్రలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. వందేమాతరం శ్రీను పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు అలాగే విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లానని చర్యలు తీసుకునే వరకూ ఊపేక్షించేది లేదని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి స్పష్టం చేసారు. భారతదేశంలో ఎవరైనా బ్రతికే స్వేచ్ఛ ఉంటున్నారు. రోడ్డున పడ్డ చిరు వ్యాపారులకు దేయాశ నివ్వడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి హామీ ఇచ్చారు. వర్తకులు రాజకీయ ఉచ్చులో పడవద్దని విజ్ఞప్తి చేసారు. ప్రజల్లో భాగ్యలక్ష్మికి ఆదరణ పెరుగుతుందనే అసహనంతో గిడ్డి ఈశ్వరి తనపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని లేక పోతే ప్రజలే బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే అన్నారు. పార్టీ కోసం 2 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి నిబంధనలు ప్రకారం ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసామని ఆ భూమి సాగులో లేదని రైతు సాగులో ఉన్న భూమి అని నిరూపిస్తే స్వచ్ఛందంగా భూమిని వదిలేస్తామని సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు సూరిబాబు, వైసిపి నాయకులు బాబూరావు, కొట్టగుళ్ళి నాగేంద్ర, అల్లానాగేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో స్థానిక న్యాయకత్వంలో వర్గపోరు

## మాజీ ఎమ్మెల్యే అనితకు రెండు వర్గాల మద్దతు - స్థానిక న్యాయకత్వంపై వ్యతిరేకత

పాయకరావుపేట, మే 27 ప్రభాతవార్త

పాయకరావుపేట మండల తెలుగుదేశం పార్టీలో వర్గపోరు మొదలైంది. గతంలో మాజీ ఎమ్మెల్యే అనితకు వ్యతిరేకంగా పనిచేసిన వర్గం అకస్మాత్తుగా అనిత టికెట్‌పై వత్తాసు కోల్పోయింది. ఈసారి మండలంలో వర్గపోరు డిఫరెంట్‌గా ఉంది. మాజీ ఎమ్మెల్యే అనితపై వ్యతిరేకత లేనప్పటికీ స్థానిక న్యాయకత్వంపై కొంతమంది నాయకులు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. తమను పిలువకుండా తమకు తెలియకుండా తమను గౌరవించకుండా తమ ఇష్టానుసారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొంతమంది టిడిపి నాయకులు ప్రస్తుత టిడిపి న్యాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నారన్న ఆరోపణలు వినబడుతున్నాయి. ప్రస్తుతం మాజీఎమ్మెల్యే అనితపై వ్యతిరేకత లేనప్పటికీ అనిత స్థానిక న్యాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నవారిని సానుభూతిగా వ్యవహరించి వారిని వీరిని కలిపి ఒక్క తాటిపై న్యాయకత్వాన్ని నడిపిస్తే అన్నివిధాలా తెలుగుదేశం పార్టీకి బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అలాకాకుండా స్థానిక న్యాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్న వారిపట్ల మాజీ ఎమ్మెల్యే అనిత తెలివిగా వ్యవహరించకపోతే మళ్ళీవిరంతా సహనం కోల్పోయి వ్యతిరేకంగా తయారయ్యే అవకాశాలు లేకపోలేదని విశ్లేషకులు అభిప్రాయం. మరికొంతమంది వేచిచూసే ధోరణిలో వున్నారు. ఇది ఇలా ఉంటే 2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపు అంత ఈజీకాదు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ బాగా బలంగా ఉంది. ఈనేపధ్యంలో అనిత గెలవాలంటే అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే చివరకు నష్టపోయేది మాజీఎమ్మెల్యే అనితేనన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మండలంలో ఉన్న ఒకప్రధాన జనసేన నాయకుడు మాజీఎమ్మెల్యే న్యాయకత్వంపై పూర్తిఅసంతృప్తితో ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే అనితకు టికెట్ ఇస్తే జనసేన టిడిపికి సపోర్టు చేసినప్పటికీ ఆయన టిడిపికి మద్దత్తు ఇచ్చే అవకాశాలు కనిపించడంలేదు. ఇవన్నీ టిడిపి గెలుపుకను ఆఢంకిగా నిలబడే అంశాలే. 2019 ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి అన్నిపార్టీలు కలిసి కుప్పిపడితే తెలుగుదేశం పార్టీగాలిలో అనిత 2700 మెజార్టీ సాధించారు. నియోజకవర్గ పునర్విభజన జరిగిన తర్వాత ఒకే ఒక్కసారి తెలుగుదేశం పార్టీ గెలిచింది. మిగిలిన మూడుసార్లు ఒకసారి కాంగ్రెస్, అతితక్కువ మెజార్టీతో రెండుసార్లు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ భారీ మెజార్టీతో గెలిచాయి. రాజుపెద్దింట్లో జరుగుతున్న మహానాడుతో తెలుగుదేశం పార్టీ రెండువర్గాలు ఉన్న విషయం బయటపడింది. ఈ రెండు వర్గాలు మాజీ ఎమ్మెల్యే అనితకు మద్దతుగా ఉన్నప్పటికీ స్థానిక న్యాయకత్వంపట్ల వ్యతిరేకతతో ఒకవర్గం అలాగే ప్రస్తుతం ఉన్న టిడిపి మండల పట్టణ న్యాయకత్వంలో మరో కొంతమంది స్థానిక నాయకులతో కలిసి వేరే మరోవర్గంగా రాజమండ్రి మహానాడుసభకు బయలుదేరివెళ్లారు. ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే మహనాడుకు వెళ్లిన రెండువర్గాలు మాజీ ఎమ్మెల్యే అనిత న్యాయకత్వాన్ని కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న స్థానిక న్యాయకత్వాన్ని మాత్రం పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే అనిత కార్యకర్తలు మధ్య ఏర్పడిన దూరాన్ని సరిచేసి ఒకతాటిపై నడిపించాల్సిన బాధ్యత అనితపై ఉంది. లేకపోతే 2024 ఎన్నికల్లో స్థానిక న్యాయకత్వంపై అసంతృప్తితో మాజీ ఎమ్మెల్యేకు కూడా వ్యతిరేకించేవారు ఉండకపోరని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# వినియోగదారుల రక్షణచట్టంపై అవగాహన

ఎలమంచిలి, మే 27 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా ఎలమంచిలి వాగ్దేవిజూనియర్ కాలేజీలో శనివారం వినియోగదారుల రక్షణచట్టం (2019) పట్ల అవగాహనకల్పించేందుకు జిల్లా వినియోగదారుల సంఘాలసమైఖ్య చైర్మన్ మర్రిసత్యనారాయణ జిల్లాలో ఉన్న వినియోగదారుల సంఘాలకు పిలుపుఇచ్చారు. ఎలమంచిలి వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో సభను ఏర్పాటుచేసారు. వినియోగదారుల వివాదాల కమీషన్ 11 జివెంకటేశ్వరి ఈసంధర్భంగా మాట్లాడుతూ వినియోగదారుల సంఘాలు అవగాహనా సదస్సులు ఏర్పాటుచేయడం ద్వారా ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారని అన్నారు. వినియోగదారుల రక్షణచట్టం 1986ఏడాదిలో వచ్చినప్పటికీ 2019లో మార్పులుచేసి ఇంకావినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని అలాగే వినియోగదారుల కమీషన్‌లో కేసులు ఎలా ఫైల్‌చేయాలని వినియోగదారులను మోసం చేస్తే వారు సమస్యలను ఎలాపరిష్కరించుకోవాలన్న అనేక విషయాలను వివరించారు. ఆహారపదార్ధాలతో కల్తీలు కలిపి అనారోగ్యాలకు కారుకులైన వారికి జరిమానాతోపాటు జైలుశిక్షవిదించవచ్చునన్న అంశాలను కూలంకుశంగా తెలియచేసారు. అలాగే వస్తువు కొన్నచోటనే వినియోగదారులు వివాదాలకమీషన్ కేసులో గతంలో వేసేవారని ప్రస్తుతం ప్రపంచంలో నచ్చిన వస్తువును ఆర్డర్‌చేసుకుని నివశించే చోటునుండి కమీషన్‌లో ఆన్లైన్‌ద్వారా నేరుగా కమీషన్లో కేసువేసుకుని పరిహారం పొందవచ్చునని తెలిపారు. జిల్లాకమీషన్‌లో రూ50లక్షలలోపు రాష్ట్రకమీషన్‌లో రూ10కోట్లలోపే జాతీయకమీషన్‌లో రూ10కోట్ల పైబడి న్యాయం పొందవచ్చునని అన్నారు. వినియోగదారుడు పిర్యాదు చేసిన తరువాత ప్రతివాది నోటీసు అందుకున్న 90రోజులలో పరిష్కారం జరిగేలా పరీక్షలకు పంపినట్లైతే 150రోజులలో పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని చట్టంలో మార్పులు చేసినట్లు చెప్పారు. అలాగే వినియోగదారుల కమీషన్ మెంబర్ డాక్టర్ రమణబాయి తెలియచేస్తూ వినియోగదారుల వివాదాల కమీషన్‌లో ఏదైనా వస్తువు కొన్నప్పుడు గ్యారంటీ వారంటీ వీడియో వాయిస్ రికార్డులతో జాగ్రత్తపరచాలని అసెంట్ జోషఫ్ విద్యార్దులు విశాఖపట్నంనుండి వచ్చి గ్రామీణప్రాంతాలలో వినియోగదారులకు ఎటువంటి సేవలు అందుతున్నాయో అనేవాటిపై సంస్థలపై సర్వేచేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల వినియోగదారులకు ఇంకా మెరుగైన సేవలు అందుతాయన్నారు. ఈసదస్సు విజయవంతం చేసిన ఎలమంచిలి యువవినియోగదారుల సంఘం అధ్యక్షులు నక్కావెంకటరమణ, సెక్రటరీ భవానీలకు అభినందనలు తెలియచేసారు. ఈకార్యక్రమంలో అనకాపల్లి వినియోగదారుల సంఘంవారు పాల్గొన్నారు.

# పాడేరులో పంచాయితీ వ్యవస్థ ఉందా లేదా

## గ్రామ సర్పంచ్‌కు తెలియకుండా రోడ్డు విస్తరణ-షాపులు తొలగింపులో అధికారులు ఒంటెద్దు పోకడలు



పాడేరు, మే 27, ప్రభాతవార్త

పాడేరు పట్టణంలో రోడ్డు విస్తరణలో జరిగిన అన్యాయంపై అలాగే పంచాయితీ వ్యవస్థ ఉందా లేదా అనేదానిపై ఉన్నతధికారులను వ్యవహరించిన ఒంటెద్దు పోకడలుపై పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి అధ్యక్షతన జరిగిన వర్తకుల సమావేశంలో తీవ్రంగా చిర్చించారు. శనివారం పాడేరు మేజర్ పంచాయితీ కార్యాలయంలో వార్డు మెంబర్లు, పాడేరు పట్టణ వర్తకులతో సర్పంచ్ ఉషారాణి అధ్యక్షతన అత్యవపర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టణంలో పాడేరు పట్టణంలో రెండు రోజులుగా జరిగిన రోడ్డు విస్తరణ పై సుధీర్ఘంగా చర్చించారు. పాడేరు మేజర్ పంచాయితీలో రోడ్డు విస్తరణ చేస్తున్నట్టు పంచాయితీ సర్పంచ్ దృష్టికి అధికారులు తీసుకురావపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. రోడ్డు విస్తరణలో సర్పంచ్, వైస్ సర్పంచ్, వార్డు మెంబర్లు పంచాయితీ వ్యవస్థ లేదా అనేది మాకే అగమ్యగోచరంగా అయోమయంగా ఉందని సర్పంచులు, వార్డు మెంబర్లు అభిప్రాయం వ్యక్తం చేసారు. పోలీసులకు పండగలకు, పబ్బాలకి రాజకీయనాయుడు, వర్తకులు కావాలి రోడ్డు విస్తరణలో రెండు నిమిషాలు కూడా సమయం ఇవ్వకుండా పోలీసులు వ్యవహరించిన తీరు చాలా దారుణంగా ఉందని సర్పంచ్ వర్తకులు ఆవేధన వ్యక్తం చేసారు. మాజీ సర్పంచ్ కూర్చునా గౌరం ఇవ్వకుండా గోడను కూల్చేసారన్నారు. రాజ్యాంగం ఉన్నా అధికారులు ఒంటెత్తు పోకడలతో ఎందుకు వెళ్లిపోతున్నారో అర్థం కావటం లేదన్నారు. ప్రజా స్వామ్యంలో ఎన్నుకోబడిన నాయకులు ఉన్నారని దానిని తీర్చిదిద్దటానికి వ్యవస్థ ఉందన్నారు. ప్రజా స్వామ్యంలో ఎన్నుకోబడిన సర్పంచులు ఎందుకు, వార్డు మెంబర్లు ఎందు, ఎంపిటిసిలు, జెడ్పీటిసిలు, ఎంపిలు, ఎమ్మెల్యే ఎందుకున్నారని అర్ధంకావటంలేదని వాపోయారు. రాజకీయాలకు కులాలకు అతీతంగా వ్యవహిరించాల్సిన సమయమన్నారు. జిల్లా అభివృద్ది కి సహకరిస్తామని అయితే దానికి ఒక పద్ధతి ఉంటుందని షాపు తొలగించే ముందు సమయం ఇవ్వకు ఒడా పడగొడితే ఎలా అంటూ వర్తకులు ప్రశ్నించారు. దారణంగా తొలగింపులు చేసారన్నారు. పంచాయితీ వ్యవస్థ ఉందా లేదా అనే దానిపై జిల్లా కలెక్టర్‌ను, పిఒను ఉన్నతధికారులను అడగాలని పంచాయితీ పాలక వర్తం తీర్మాణం చేసింది. ఈ సమావేశంలో సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర, గ్రామ పెద్ద కొట్టగుల్లి సుబ్బారావు, వార్డు మెంబర్లు, పాడేరు పట్టణ వర్తకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఇక నీ డ్రామాలు కట్టిపెట్టు...

5వ పేజి తరువాయి

ప్రతి రంగంలో కూడా 2018-19 లో దానికంటే మిన్నగా తీర్చిదిద్దుతాం. అట్టడుగున ఉన్న రాష్ట్రాన్ని మళ్లీ అందరూ ఎపివైపు చూసేటట్టు చేస్తాం పేదవానికి ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ ఫలాలు అందాలనేది ఈ ప్రభుత్వం విధానం. ఎవరెన్ని అన్నా ఇదే విధానాన్ని కొనసాగిస్తాం. దానితోనేరాబోయే కాలంలో ప్రజల్ని మెప్పిస్తాం. మళ్ళీజగన్‌గారు అధికారంలోకి రావడం ఖాయం... ఖాయం. చంద్రబాబుచెప్తే మాయమాటలు నమ్మొద్దు.

# నూతన పార్లమెంట్ భవనంతో భారత ప్రజాస్వామ్యానికి కొత్త బలం

5వ పేజీ తరువాయి

విధులు నిర్వర్తించడానికి వీలు కల్పించారు. ఇదివరకు సంయుక్త సమావేశాలు పాత భవనంలోని సెంట్రల్ హాలులో నిర్వహించేవారు గాని అక్కడ కేవలం 440 మంది కూర్చోవడానికే అవకాశముండేది. రూ. 862 కోట్ల వ్యవంతో 4 అంతస్తులు, 39.6 మీటర్ల ఎత్తులో ఈ కొత్త భవంతిని కేంద్ర ప్రజాపరుల శాఖ నిర్మించింది. కొత్త సహస్రాబ్ది, శతాబ్ది మొదలి పాతికేళ్ల చివరిలో ప్రారంభమౌతున్న నూతన పార్లమెంటు భవనం భారత ప్రజాతంత్ర వ్యవస్థ మరింత సుస్థిరం, బలోపేతం కావడానికి దోహదం చేస్తుందనడంలో ఎలాంటి సందేశం లేదు. గోడలు, పైకలప్పు పగుళ్లతో అత్యవసర పరిస్థితికి అవసరమైన ఏర్పాట్లు లేక పార్లమెంట్ హౌస్ (పాతదా) మౌనంగా రోధిస్తోంది, అంటూ 2012 లో నాలి లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ బాధపడిన పదేళ్లకే నూతన భవనలోకి ఉభయసభలు తరలిపోవడం నిజంగా సంతోషదాయకం.

## ప్రజాస్వామ్యానికి ఆలయం పార్లమెంటు :-

ప్రజాస్వామ్యానికి ఆలయమైన పార్లమెంటు మన జాతి ఆత్మకు ప్రతిరూపం. ఇది భారత ప్రజలందరికీ, అన్ని రాజకీయ పక్షాలకు చెందుతుంది, అని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు చెప్పిన మాటలు అక్షరసత్యాలు. అత్యంత సుందరమైన, విశాలమైన నూతన పార్లమెంటు భంనం ప్రార ంభోత్సవాన్ని కొన్ని పార్టీలు బహిష్కరించడం సబబు కాదనీ, ఈ పవిత్ర కార్యక్రమానికి అందరూ హాజరుకావాలన్న జగన్ గారి సలహా సర్వజరులూ పాలించాల్సినంత ముఖ్యమైనది. నూతన సన్సద్ భవన్ ప్రారంభం కావడం భారత ప్రజలందరికీ గర్వకారణం. ప్రజాతంత్ర పంధాలో పయనిస్తున్న 140 కోట్ల ప్రజలకు ఇది ఒక కొత్త పండగ. నూరేళ్లకు ఆనందదాయకం. 1950 జనవరి 26ల అమలులోకి వచ్చిన రాజ్యాంగం పరిధిలో పయనించే భారత ప్రజాస్వామ్య వ్యవస్థ అసలు పట్టుమని పదేళ్లయినా కొనసాగుతుందా. అంటూ కొందరు పాశ్చాత్య మేధావులు వెలిబుచ్చిన అనుమానాలను భారత ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు నిరూపించారు. డా. రాజేంద్రప్రసాద్, పండిత నెహ్రూ, డా. బీఆర్ అంబేడ్కర్ సహ రాజ్యాంగకర్తల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా భారతీయులు నడుచుకుంటూ ఈ 73 ఏళ్లలో ప్రజాస్వామ్యాన్ని తమ జీవన విధానంగా మార్చుకున్నారు. నూతనోత్సాహంతో పరుగులు తీస్తున్న భారత ప్రజాస్వామ్యానికి కొత్త పార్తమెంటు భవనం వాహకంగా, ఆలయంగా నిలుస్తుంది. ప్రజాస్వామం కలకాలం పచ్చగా వర్ధిల్లడానికి సువిశాల భారతం సారుకూలమైన, సారవంతమైన నేల అని భారత పౌరులు నిరూపించారు. నూతన ప్లామెంటు భవనం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత ముందుకు నడిపించడంలో తన వంతు పాత్ర పోషిస్తుందని మనం ధైర్యంగా చెప్పవచ్చు.

# రైల్వే ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త

వాల్టెయిర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్, అనుప్ సత్పతి ఆధ్వర్యంలో డివిజనల్ రైల్వే హాస్పిటల్‌లో ఉచిత వైద్య అవగాహన, ఆరోగ్య తనిఖీ శిబిరాన్ని నిర్వహించారు. ఈ అవగాహన, ఆరోగ్య పరీక్ష శిబిరం పక్కనే స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ప్రజలతో పాటు రైల్వే సిబ్బందికి వారి శారీరక సమస్యలపై అవగాహన, నాణ్యమైన చికిత్స కోసం శిబిరం నిర్వహించారు. వాల్టెయిర్ వైద్య విభాగం, ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా ఉచిత ఆరోగ్య పరీక్షలు, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. డివిజనల్ రైల్వే ఆసుపత్రి చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.జోతి సమక్షంలో వాల్టెయిర్ డివిజనల్ రైల్వే మేనేజర్ అనుప్ సత్పతి ముఖ్య అతిథిగా హాజరైన ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమం ప్రారంభమైంది. సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కో-ఆర్డినేషన్) ఎకె మోహరానా, డివిజనల్ ఇంజనీర్ (వెస్ట్) అభిషేక్, జోనల్ సివిల్ ఇంజినీరింగ్ ట్రైనింగ్ స్కూల్‌లోని ట్రైనీలతో సహా వాలంటీర్లు 50 యూనిట్లకు పైగా రక్తాన్ని దానం చేశారు. 200 మందికి పైగా వ్యక్తులు ఉచిత ఆరోగ్య పరీక్ష కోసం ఈ సదుపాయాన్ని ఉపయోగించారు. డిఆర్ఎం అనూప్ సత్పతి చేతుల మీదుగా సిబ్బందికి, వైద్యులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. రానున్న కాలంలో ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించనున్నారని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాఠి తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

## సిడిఎంఏ, జిల్లా ప్రత్యేక అధికారి పి.కోటేశ్వరరావు

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిడిఎంఏ, జిల్లా ప్రత్యేక అధికారి పి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఆయన 4వ జోన్, 34వ వార్డు కొబ్బరితోట వద్ద పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మతో కలిసి సందర్శించారు. హాస్పటలలో గల మౌళిక వసతుల వివరాలను డిఏంఓహెచ్‌ను అడిగి తెలుసుకున్నారు. హాస్పటలకు ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని, పడకలు ఎన్ని ఉన్నాయి, మందుల వివరాలు, చికిత్స అందించే విధానం, ఎంతమంది వైద్యులు, ఇతర ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో తాగునీటి కొరకు ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 33వ వార్డు వెంకటేశ్వర మెట్ట సచివాలయం నెంబర్ 218ని సందర్శించి కార్యదర్శుల హాజరు, మూమెంట్ రిజిస్టర్, డైరీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను స్థాపించి ప్రజలకు దగ్గరగా సేవలు అందిస్తున్నారని, అటువంటి సచివాలయ వ్యవస్థను నిర్వర్యం చేయకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ సచివాలయ పరిధిలో ఎంత మంది వాలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారని, వాలంటీర్ల పోస్టులు ఏమైనా ఖాళీలు ఉన్నాయా అని ఆరా తీశారు. సర్వీస్ రిక్వెస్టు ఆలసత్వం వహించకుండా నిర్ణీత సమయానికే పరిష్కరించాలని, ప్రతి నెల వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానం, డోర్ టు డోర్ చెత్త సేకరించే విధానం, సర్వీస్ ఛార్జీలు వివరాలను కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, వర్మ, డాక్టర్ వి.సన్యాసిరావు, డిఏంఓహెచ్ జగదీశ్వరరావు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, డిపిఓ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్-2023పై సమీక్ష నిర్వహించిన జివిఎంసి కమీషనర్

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త

స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో విశాఖ నగరానికి మెరుగైన స్థానం పొందేటట్లు కావలసిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శనివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో స్వచ్ఛ సర్వేక్షణ్-2023కు సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో 2023కు సంబంధించిన స్వచ్ఛ సర్వేక్షణ్ యొక్క సర్వే బృందం త్వరలో నగరంలో పర్యటిస్తున్నందున, జివిఎంసి యంత్రాంగం సంసిద్ధం కావాలని, గత సంవత్సరం కంటే స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో విశాఖ నగరానికి మెరుగైన స్థానం పొందేలా దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా ప్రజల్లో స్వచ్ఛ సర్వేక్షణపై అవగాహన కల్పించాలని, ప్రతి ఇంట్లో తడి చెత్త నుండి సేంద్రియ ఎరువు తయారు చేసే విధంగా ప్రజలను అప్రమత్తం చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) పాపునాయుడును ఆదేశించారు. అలాగే ప్రజా, సామాజిక మరుగుదొడ్లలో అన్ని సదుపాయాలు ఉండే విధంగా చూడాలని ప్రధాని ఇంజనీర్‌ను ఆదేశించారు. ప్రతి ఇంట్లో శతశాతం వ్యర్ధాలను విభజించి జివిఎంసి వాహనాలకు అందించేటట్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జివిఎంసి చేపడుతున్న అభివృద్ధి పనులు, అవగాహన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వినూత్నమైన ఆకారాలతో వస్తువులను తయారు చేసి పలు పార్కులలో ఏర్పాటు చేయాలన్నారు. ప్లాస్టిక్ వేస్ట్‌తో బిటి రోడ్లను వేయుటకు పలు రోడ్లను గుర్తించాలని ప్రధాన ఇంజనీరును కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) పాపు నాయుడు, డిడిహెచ్ దామోదర్ రావు, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, డిపిఓ చంద్రిక, ఎపిఆర్ఓ నాగేశ్వర రావు, సిఓసి, ఎస్‌బిఎం, పీఎంయు బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌తో జాగ్రత్త

విశాఖపట్నం, ప్రభాతవార్త

కీలెరిగి వాతపెట్టమన్నారు. ఎందుకంటే మన ప్రతికదలికకూ కీలే కీలకం. జాయింట్లు మృధువుగా, సజావుగా, సున్నితంగా కదులుతుంటేనే మనిషి జీవితం హాయిగా, సుఖంగా, సౌకర్యవంతంగా సాగుతుంటుంది. అవి చేతి వేళ్ళు జాయింట్లుకావచ్చు, మణికట్టు జాయింట్లు కావచ్చు, భుజం జాయింట్లుకవచ్చు, చివరికి పాదాల వేళ్ళ జాయింట్లు కవచ్చు. దేనికైనా, ఏకదలికకైనా ఈకీళ్ళే కీలకం. మరి మన శరీరంలో ఈకీళ్ళు ఉగ్రరూపందాల్చి సమస్యలను సృష్టించడం మొదలుపెడితే? కాలు, కదపాలన్నా కష్టం, చేయి మెదపాలన్నా కష్టం, సంకెళ్ళు వేసినట్లు, జీవితం అడుగడుగునా సమస్యల్లా తయారవుతుంది. అందుకే జాయింట్లకు అంతప్రాధాన్యం. అటువంటి ఈకీళ్ళకు వచ్చే అతిపెద్ద సమస్యే అర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతి వాచిపోయి, కదపాలంటే తీవ్రమైన నొప్పి, బాధతో, జాయింటులో ఓ విపత్తు తలెత్తటమన్నమాట. ఇది కీలు అరిగి పోయి రావచ్చు, దాన్ని అస్టియో అర్థ్రైటిస్ అంటారు. ఇపుడు ఎక్కువమంది అనుభవిస్తున్న మోకాళ్ళ నొప్పులబాధ ఇదే. ఇక ఒంట్లో ఏదైనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్ళనొప్పిరావచ్చు. దీనిని ఇన్ఫెక్టివ్‌అర్థ్రైటిస్ అంటారు. సొరియాసిస్ వంటి చర్మవ్యాధుల్లో కూడా కీళ్ళనొప్పి పలకరించవచ్చు. దానిని సొరియాటిక్ అర్థ్రైటిస్ అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, నీళ్ళ విరేచనాలు వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కీళ్ళ వాపురావచ్చు. దానిని రియాక్టివ్ అర్థ్రైటిస్ అంటారు. చికెన్‌గున్యా వంటి వైరస్‌వ్యాధుల్లో కూడా కీళ్ళ వాపులు రావచ్చు. వీటిని వైరల్ రియాక్టివ్ అర్థ్రైటిస్ అంటారు. ఇలా కీళ్ళ వాపుల్లో ఎన్నోరకాలున్నాయి. అయితే ఇవన్నీకూడా ఏదోఒక ప్రత్యేమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ళ నొప్పులు. వీటికి భిన్నంగా స్పష్టమైన కారణమేదీ తెలియకుండానే అరంభమయ్యే అతి పెద్ద సమస్య రుమటాయిడ్ అర్థ్రైటిస్(కీళ్ళవాతం). ఇది ఎవరికి, ఎందుకు వస్తుందో స్పష్టమైన కారణం ఇప్పటి వరకూ ఎవరూ కనుగోలేకపోయారు. కాని ప్రతివందమందిలో ఒకరిని ఇది పట్టిపీడిస్తోంది. ఒకసారి దీనిబారిన పడ్డారంటే, కీళ్ళు ఎర్రగా వాచిపోతాయి. ఉదయం లేస్తూనే జాయింట్లు సహకరించవు. తీవ్రమైన నొప్పితో జీవితం నరకప్రాయమవుతుంది. పైగా వేళ్ళు, మణికట్టువంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టిపీడించే ఈకీళ్ళవాతం, దీర్ఘకాలం ఉండిపోయే సమస్యే. దీన్ని నిర్లక్ష్యంచేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ళ వంటి ఇతరత్రా అవయవాలు ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకునివచ్చి తారిగి హాయిగా జీవితం గడిపేలా తీడ్పాటునిచ్చే అత్యాధునిక చికిత్సా విధానాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. రోజురోజుకీ కీళ్ళనొప్పులతో ప్రభుత్వ, ప్రయివేటు అసుపత్రులను అశ్రయిస్తున్న వేళ ఈకీళ్ళవాతానికి సంబంధించిన సమగ్రవివరాలను ప్రభాతవార్త మీముందుకు తెస్తోంది.

అద్భుతమైన రక్షణ వ్యవస్థ: మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణవ్యవస్థ ఉంది. దీని పేరు రోగనిరోధకవ్యవస్థ. మనం వ్యాధుల బారినపడకుండా ఎటువంటి సూక్ష్మక్రిములు మనపై దాడి చెయ్యకుండా నిరంతరం పహారాకాస్తుందీ వ్యవస్థ. రేయింబవళ్ళు ఈబాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వహిస్తుంది. కాని ఒక్కోసారి ఇది పొరబడుతుంది. ఎవరు శత్రువులో, ఎవరు మిత్రులో తెలుసుకోలేని సందిగ్ధంలో పడిపోతూ, ఏకంగా మనశరీర భాగాలమీదే దాడిచేస్తోంది. ఫలితమే రకరకాల అటో ఇమ్యూన్ సమస్యలు. కీళ్ళవాతం (రుమటాయిడ్ అర్థ్రైటిస్) కూడా ఇలా తలెత్తే సమస్యే. ఇది ఎలావస్తుంది: ఇది మనకీళ్ళలో ఎముకలమధ్య ఉండే మృధువైన సైనోవియం పొరను చూసి, దాన్ని హానికారక శత్రువుగా పొరబడి, దానిపై దాడిచేసి దెబ్బతీయటం అరంభిస్తుంది. దీంతో కీళ్ళు ఎర్రగా వాచిపోవటం, నొప్పులువంటి బాధలన్నీ అరంభమవుతాయి. అయితే ఇది ఎందుకిలా ప్రవర్తిస్తోందో, ఎవరిలో ఇటువంటి సమస్యలు తెచ్చిపెడుతుందో చెప్పటంకష్టం. ఇప్పుడిప్పుడే దీనివెనుక ఉన్న జన్యుపరమైన, జీవనశైలిపరమైన కారణాలను అర్ధంచేసుకుంటున్నారు. మొత్తానికి దీన్ని ఎంత త్వరగా, వీలైతే ఇంకాముందుగానే గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభిస్తే కీళ్ళు దెబ్బతినకుండా రక్షించుకోవటం, సాధారణ జీవితంగడపటం సాధ్యమవుతుంది. నిర్ధారణ ఎలా: రుమటాయిడ్ అర్థ్రైటిస్ విషయంలో రక్తపరీక్షలు వంటివాటి కంటే కూడా వైద్యులు విచక్షణకి ప్రాధాన్యత ఎక్కువ. లక్షణాలతీరు, కొన్ని పరీక్షల సహాయంతో వైద్యులు ఖచ్చితంగా నిర్ధారిస్తారు. కీళ్ళవాతం లక్షణాలు: కీళ్ళ వాతం లక్షణాలు చాలా రూపాలలో కనిపిస్తాయి. జాయింట్లు ఎర్రగా వాచిపోయి నొప్పి కలిగి ఉండడం, వాటిని ముట్టుకుని చూస్తే వేడిగా ఉండడం, కీలు కదలికలు కష్టంగా తయారవటం, ఉదయం లేస్తూనే కీళ్ళ కదలికలు బాధాకరంగా ఉండడం, వాపు, నొప్పి తీవ్రత ఎపుడూ పెరుగుతూ, తగ్గుతూ ఉండడం ప్రధానమైనవి. ఇవేకాక చాలామందిలో రక్తహీనత, అకలి సరిగా లేకపోవడం, నిస్సత్తువ, బరువు తగ్గిపోతుండడం, బాధలు ఉన్నపుడు కొద్దిపాటి జ్వరం, మోచేయి, మణికట్టు ప్రాంతములో చిన్న బుడిపెలు(వీటినే రుమాటాయిడ్ నాడ్యూల్స్ అంటారు)ఉండొచ్చు. ఇవి ఉన్నవారిలో వ్యాధితీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ కీళ్ళు వాయడం, రెండువైపులా ఒకేరకం కీళ్ల ప్రభావితం కావటం, నొప్పి తదితర లక్షణాలు 6వారాలుకన్నా ఎక్కువ కాలం ఉంటే దాన్ని కీళ్ళవాతంంగా భావించవచ్చు.


## పబ్లిక్ ప్రకటన

నా క్లయింట్ అనకాపల్లి జిల్లా ఎస్‌రాయవరం మండలం తిమ్మా పురము గ్రామ కాపురస్తురాలున్న దంతులూరి వెంకట శ్రీరమ రాయపురాజు తండ్రి సూర్య నారాయణగారు నాకిచ్చిన భోగట్టాపైని ఈ పబ్లిక్ ప్రకటన మూలముగా ప్రజలు యావన్మందికి తెలియచేయడమేమనగా నాక్లయింట్ తాలూకు డాక్యుమెంటు నెంబర్ 58/2011 డాక్యుమెంట్ ఒరిజినల్ కాఫీ 07-04-2023 తేదీన పాయకరావుపేటలో తన యొక్క మోటారు సైకిల్‌పై వెళుతుండగా జారిపోయినది. సదరు డాక్యుమెంటు ప్రజలు ఎవరికైనా దొరికిన ఎడల నాకుగాని నాక్లయింట్‌కుగాని అప్పగించవలసిందిగా కోరుచున్నాము. అందులకు భిన్నంగా వ్యవహరించినచో నాక్లయింట్ తీసుకునే సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందు మూలంగా తెలియచేయడమైనది.

పాయకరావుపేట
తేదీ 27-5-2023
పార్టీ ఫోన్ నెంబర్ 9290552525

కీర్తి కొండలరావు
అడ్వకేట్ ఎంకామ్ బిఎల్
జివిఆర్ నగర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్
పాయకరావుపేట అనకాపల్లి జిల్లా
సెల్‌నెంబర్ 9848795958

## ఆలయాలకు పడాల విరాళం



మాడుగుల, మే 27, ప్రభాతవార్త

మాడుగుల మండలం పెంకుదూరు గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ పసలమ్మ తల్లి భూలోకమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు రూ.5వేలు విరాళంగా అందజేశారు. శనివారం ఆయన జన్మదిన సందర్భంగా ఈ విరాళాన్ని కమిటీ ప్రతినిధులకు అందజేసినట్టు చెప్పారు. గ్రామానికి చెందిన వాలంటరీ సోదే భారతి తండ్రి మృతి చెందడంతో ఖర్చుల నిమిత్తం వేయి రూపాయల నగదు, బియ్యం అందజేసినట్టు చెప్పారు.

## నరసాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం



చోడవరం, మే 27, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శనివారం చోడవరం మండలం నర్సాపురం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో మరల వాటిని పొందాలన్నా మరిన్ని సంక్షేమాలు అందుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్తున్న వాలంటీర్లను ఆయన అభినందించారు. అలాగే గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు తగిన నిధులు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావుతో పాటు అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో సంప్రోక్షణ, శాంతి హోమం



మాడుగుల, మే 27, ప్రభాతవార్త

మాడుగుల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఈనెల 30, 31 తేదీల్లో సంప్రోక్షణ శాంతి హోమం కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ జాగాని పద్మలీల, కార్య నిర్వహణ అధికారి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరుతున్నారు.

## బుచ్చయ్యపేట మండలంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం



చోడవరం, మే 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శనివారం బుచ్చయ్యపేట మండలంలో ఉన్న వాలంటీర్లందరిని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సన్మానించి సేవ వజ్రా, సేవా మిత్ర, సేవా రత్న అవార్డులు వాలంటీర్లకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు సేవ దృక్పథంతో పనిచేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా ఉంటున్నారని వారి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్ వారికి మంచి భవిష్యత్తు అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మండుటెండలో సాగిన గడపగడపకు

### సీఎం జగన్ ఆశయాలే వాలంటీర్ల సేవలు : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు




మాడుగుల, మే 27, ప్రభాతవార్త

మండుటెండను కూడా లెక్కచేయకుండా ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొని ప్రజల మన్ననలు పొందుతున్నారు. మాడుగుల మండలంలోని కే.జే.పురం సచివాలయం 2 పరిధిలో రెండో రోజైనా శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు. గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా గ్రామ వార్డు వాలంటీర్లు పనిచేస్తూ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల చెంతకు తీసుకెళుతున్నారు అతి ముఖ్యమైన వ్యవస్థ అంటూ కొనియాడారు. రెండు రోజులలో సుమారు 800 నివాసాలను సందర్శించి ప్రభుత్వం అందించిన కరపత్రాలను అందించి, ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గూర్చి వివరిస్తూ 3,669 మంది లబ్ధి దారులకు 18 రకాలైన సంక్షేమం పథకాల ద్వారా రూ.9,16,45,858 కోట్ల లబ్ధి చేకూరిందని మంత్రి తెలిపారు. అంగన్వాడీ కేంద్రానికి పిల్లలు వెళ్లడం వల్లన తమ పిల్లలు సరైన పౌష్టిక ఆహారం మెరుగ్గా లభిస్తుందని, సీఎం జగన్ పాలనలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పని తీరు బాగున్నాయని చిన్నారుల తల్లులు మంత్రికి తెలిపారు. అనంతరం మంత్రి చిన్నారులతో ముచ్చటించి వారితో కేంద్రంలో ఆయా వండిన అన్నం బాగుందా.. ఇంట్లో అమ్మ వండిన అన్నం రుచిగా ఉందా అని అడుగగా చిన్నారులు అంగన్వాడీ ఆయా వండిన అన్నం బాగుందని మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా జెసిఎస్ వారు ఏర్పాటు చేసిన శ్రీమంత కార్యక్రమంలో పాల్గొని గర్భిణులను ఆశీర్వదించారు. గ్రామ పర్యటనలో మంత్రి స్వయంగా ప్రజల సమస్యలను గ్రహించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. విద్యుత్ స్తంభాలు, అపాయకరంగా ఉన్న వైర్లు,సిసిరోడ్లు, డ్రైనేజీ సమస్యలను పై అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు సూచనలు చేశారు. గ్రామ పర్యటనలో పలువురు వృద్ధులు, వికలాంగుల దీన స్థితిని చూసి చలించిన మంత్రి వారికి ఆర్థిక సహాయం అందజేసి మరో సారి తన దయ గుణాన్ని చాటుకున్నారు. ఉదయం 7.30గం.లకు మొదలైన కార్యక్రమంలో మధ్యాహ్నం 12.30 వరకు ఏకధాటిన వందల గృహాలను దర్శించారు. తీవ్ర ఎండను సైతం లెక్క చేయకుండా ఉప ముఖ్యమంత్రి సహ అధికారులు గడప గడపకు వెళ్లి సంయుక్తంగా సమస్యలను పరిష్కరించారు. వాలంటీర్ సేవాలపై గ్రామస్తులను మంత్రి ఆరా తీయగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు. తమ ఇక్కట్టు ప్రతి నెల మొదటి తారీఖునే తెల్లవారు జామునే వచ్చి పింఛను అందిస్తున్నారని, ప్రభుత్వ పరంగా అందవలసిన లబ్ధిని వాలంటీర్స్ తన మన భేదా లేకుండా అందిస్తున్నారని మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి వి.రాము ధర్మజ, వైస్ ఎంపిపి కే.శ్రీనివాస్, ఎంపిడిఒ పి.వీనాకుమారి, మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### కోరుకొండ సైనిక్ స్కూల్లో జరుగుతున్న ఎన్.సి.సి క్యాంపును సందర్శించిన


## సత్యా విద్యాసంస్థల డైరెక్టర్ మజ్జి శశిభూషణ్ రావు



విజయనగరం, మే 27, ప్రభాతవార్త

కోరుకొండ సైనిక్ స్కూల్లో మే 25 నుంచి జూన్ 3 వరకు నిర్వహిస్తున్న యాక్ట్-4 ఎన్.సి.సి క్యాంపులో మూడవ రోజులో భాగంగా సత్యా విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ఎన్.సి.సి క్యాడెట్స్ కు జాతీయ సమైక్యత అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. ఆయన ఎన్.సి.సి క్యాడెట్స్ కు కొన్ని కృత్యాల ద్వారా జాతీయ సమైక్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కమాండర్ ఆఫీసర్ కల్నల్ ఏ.కె.నౌటియాల్, క్యాంప్ కమాండెంట్ కెప్టెన్ ఎమ్.సత్యవేణి, సుబేదార్ మేజర్ రామ్‌దత్, సుబేదార్ మేజర్ డి.ఎస్.బౌడెల్, పి.ఐ.స్టాఫ్, 500 మంది ఎన్.సి.సి క్యాడెట్స్ పాల్గొన్నారు.

## పైప్‌లైన్ల అనుమతులను రద్దు చేయాలి.. తలక్రిందులుగా మత్స్యకారులు ప్రదర్శన...



నక్కపల్లి, మే 27, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు. మత్స్యకారులు చేస్తున్న మహా శాంతియుత ధర్నా నేటితో 542 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మత్స్యకారులు తలక్రిందులుగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ధర్నా ను ఉద్దేశించి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారులు చేస్తున్న జీవన పోరాటంలో ధర్మం ఉందని దీనిపై వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పైపులైన్ వేసుకోవడానికి ఔషధ పరిశ్రమకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వేసిన పైపులైన్ వలన ఉపాధి కోల్పోయి వలసలు పోతుంటే, రెండో అతి పెద్ద పైపులైను వేస్తే పూర్తిగా ఉపాధి కోల్పోయి గ్రామాలు ఖాళీ చేసి వెళ్ళిపోవలసిన పరిస్థితులు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో ఈ విధంగా మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసి వారి జీవితాలను నాశనం చేయడం ఎంతో వరకు సమంజసం అని ప్రశ్నించారు. అభివృద్ధి అంటే మందులు కంపెనీలు ఏర్పాటు, వారు వాడిన వ్యర్థ రసాయన జలాలను యదేచ్ఛగా సముద్రంలోకి వదలడానికి పైపు లైన్లు వేసుకోవడానికి అనుమతులు ఇవ్వడం కాదని, భావి భారత పౌరులు ఆరోగ్యాలు, పర్యావరణం కాపాడటం, సహజ వనరులు కాపాడటం కూడా ముఖ్యమే అని తెలిపారు. ముందు రోజు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. నాయకులు మామిడి నానాజీ, గోసల స్వామి, చేపల సోమేష్, వాసుపల్లి అప్పారావు, బొంది నూకరాజు, మైలపల్లి దాల్రాజు, కొత్తపల్లి కాశీ, వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం



యలమంచిలి, మే 27, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఎంపీపీ బోదుపు గోవింద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎంపీపీ బోదుపు గోవింద్ మాట్లాడుతూ మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు ఆయా గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు అడగవచ్చునని వాటికి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవచ్చునని తెలియజేశారు. మండల సర్వసభ్య సమావేశాలకు తప్పనిసరిగా ఆ శాఖకు సంబంధించిన అధికారి హాజరవ్వాలని లేని పక్షంలో పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయవలసి వస్తుందని ఎంపీపీ గోవింద్ అన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ శేషు మాట్లాడుతూ బయ్యవరం రెవెన్యూ పరిధిలో సాగునీటి కాలువ పైపులైను పై అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారంటూ ఆ ప్రాంతంలో ప్రైవేటు పరిశ్రమ వస్తుందంటూ ఎవరి అనుమతులతో ఈ పనులు చేపడుతున్నారని గతంలో ఈ పరిశ్రమకు వ్యతిరేకంగా చుట్టుపక్క గ్రామస్తులు పోరాటం చేయడంతో అప్పటి ప్రభుత్వంలోనే ఈ పరిశ్రమ స్థాపించకుండా వెనక్కి వెళ్లిందని కానీ ఇప్పుడు మళ్ల అదే ప్రాంతంలో పనులు జరుగుతున్నాయని ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. చుట్టుపక్క గ్రామాల వారికి సంబంధించిన వ్యవసాయ భూములు ఉన్నాయని వాటికి మీరు దీని ద్వారానే వెళ్తుందని అన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో సమాచారం తమకు తెలియజేయాలని ఆదేశించారు. చుట్టుపక్క గ్రామాలు వద్దంటే పరిశ్రమను ఎలా స్థాపిస్తారని ఆ పరిశ్రమల వల్ల చాలా ఇబ్బందులు కలుగుతాయని దీనిపై సమగ్ర విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని తెలియజేశారు. అనంతరం సమావేశంలో కొన్ని సమస్యలపై అధికారులతో చర్చించారు అధికారులను సర్పంచ్ సమక్షంలోనే ఆ సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ గోవింద్ ఆదేశించారు. కొంతమంది సర్పంచులు సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారు. అంటూ ప్రధానంగా ఉన్న సమస్యలపై అధికారులు లేకుండా ఈ సమావేశాలు ఎందుకని ఎంపీడీవో ప్రశ్నించారు తదుపరి సమావేశంలో ఏ శాఖకు చెందిన అధికారి తప్పనిసరిగా సమావేశంలో పాల్గొనే లాగా చూడాలని తెలియజేశారు. మండల సమావేశాలకు అధికారులు విధిగా హాజరవ్వాలని దిగు సాయి సిబ్బందిని సమావేశాలకు పంపించరాదని మండల అధ్యక్షుడు గోవిందు ఎంపీడీవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి. వైస్ ఎంపీపీ శిలపరిశెట్టి ఉమా ఎంపీడీవో దేవి ప్రసాద్ వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు మండలంలో గల పంచాయితీ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఎక్స్‌ప్రెస్ సర్వీస్ బస్సులను పట్టణంలో నిలుపుదల చేయాలి

యలమంచిలి, మే 27, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణం నుండి రాజమండ్రి విజయవాడ వైపు వెళ్ళు ప్రయాణీకులు అధికంగా ఉంటారు. ఎన్నో సంవత్సరాల నుండి యలమంచిలి పట్టణంలోకి ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సర్వీస్ బస్సులు పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లోకి రావడం లేదని దీంతో ప్రయాణీకులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని యలమంచిలి నుండి తుని గాని, కాకినాడ గాని, రాజమండ్రి, విజయవాడ వెళ్లాలంటే ప్రయాణీకులకు నరకంతో కూడుకున్న పనిగా కనబడుతోందని ఇక్కడ నుండి నేరుగా ఎక్కడికి వెళ్లడానికైనా ఆర్టిసి బస్సులు పట్టణంలోకి రాకుండా జాతీయ రహదారి మీద నుంచే వెళ్లిపోవడంతో ప్రయాణీకులు నానా అవస్థలో పడుతున్నారని గత ఎన్నో సంవత్సరాలు నుండి పాలకులకు అధికారులకు ఎన్ని విన్నపాలు వినిపించినా ఎవరూ పట్టించుకున్న పాపానికి పోక పోవడంతో ప్రయాణీకుల బాధలు వర్ణనాతీతమని అధికారులు స్పందించాలని కోరుకుంటున్నారు. ఫ్లైఓవర్ మొదలైన నుంచి యలమంచిలి పట్టణంలోకి ఎక్స్‌ప్రెస్ బస్సులు రాకపోవడంతో ఒకటి రెండు బస్సులు సాయంత్రం కానీ ఉదయం కానీ హైదరాబాద్ వెళ్లే బస్సు మాత్రమే పట్టణంలోకి వస్తుండడం, అది కూడా ప్రయాణీకులు ఆన్లైన్లో టికెట్ రిజర్వేషన్ చేయించుకున్నప్పుడు మాత్రమే పట్టణంలోకి ఎక్స్‌ప్రెస్ సర్వీసులు రావడంతో ప్రయాణీకులు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు అంటున్నారు. ప్రతిరోజు విశాఖపట్నం నుండి కాకినాడ రాజమండ్రి విజయవాడ వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులు 14సం.ల క్రితం యలమంచిలి పట్టణం మీదుగా వెళుతూ ఉండేవి ఈ ఫ్లైఓవర్ మొదలైన 14సం.ల నుండి యలమంచిలి పట్టణంలోకి ఒక్క ఎక్స్‌ప్రెస్ సర్వీస్ కూడా రాక పోవడంతో ప్రయాణీకులు ఎన్నిసార్లు రాజకీయ నాయకులకు అధికారులకు వినతులు సమ ర్పించిన ఎవరు పట్టించుకోవటం లేదని ఇప్పటికైనా అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి పట్ట ణంలోకి ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లో వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు. యల మంచిలి పట్టణానికి ప్రధానంగా రైల్వే గేట్ వలన ఎక్స్‌ప్రెస్ సర్వీస్ పట్టణంలోకి రాకుండా హైవే మీదు గా వెళ్ళిపోవడంతో యలమంచిలి పట్టణానికి చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలకు ప్రధాన ఆర్టీసీ కాంప్లెక్స్‌గా యలమంచిలి పట్టణంలో ఉండేదని దీని ద్వారా నిత్యం రాకపోకలు ఎక్కువగా జరుగుతూ ఉండేవని ఇప్పుడు ఎవరైనా రాజమండ్రి వైపు వెళ్లాలంటే జాతీయ రహదారి కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద గంటల తరబడి బస్సు కోసం వేచి ఉండవలసిన పరిస్థితి నెలకొందని కనీసం ఆర్టిసి అధికారులు జాతీయ రహదారి కొక్కిరాపల్లి జంక్షన్ వద్దనైనా రిక్వెస్ట్ ఆఫ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. రాజమండ్రి వైపు ప్రయాణం చేయాలంటే అడ్డరోడ్డు, నక్కపలి వెళ్లి అక్కడ నుండి బస్సులు ఎక్కవలసిన పరిస్థితి నెలకొంది. యలమంచిలి పట్టణంలోకి పాసింజర్ బస్సులు మెట్రో బస్సులకే పరిమితమైన యలమంచిలి ఆర్టీసీ బస్టాండ్. అధికారులు ఆర్టీసీ స్థలంలో షాపులు నిర్మించి ఆదాయాన్ని పెంచుకోవడానికి చూస్తున్నారే తప్ప అత్యవసరంగా ప్రయాణం చేసే వారికి ఎక్స్‌ప్రెస్ సర్వీసులను యలమంచిలి పట్టణంలోకి వెసులుబాటు కల్పించే విధంగా చర్యలు చేపట్టడం లేదని విమర్శలు అధికంగా వినబడుతున్నాయి. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి పట్టణంలోకి ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లను వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## చిన్నారి అనీషాకు ఘన సత్కారం



పీఎం పాలెం, మే 27, ప్రభాతవార్త

కరాటే విభాగంలో ఏసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించిన పితాని అనిషాకు ఘన సత్కారం లభించింది. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో ఉన్న వైభవ్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం సాయంత్రం డ్రాగన్ ఫిట్నెస్ సెంటర్ కోచ్ పెదిరెడ్ల కనకారావు ఆధ్వర్యంలో ఘనంగా అభినందన సభను నిర్వహించారు. పీఎం పాలెం ప్రాంతానికి చెందిన డ్రాగన్ ఫిట్నెస్ సెంటర్‌కి చెందిన పితాని అనీషా కరాటేలో ఏసియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా డ్రాగన్ ఫిట్నెస్ సెంటర్ కోచ్ పెదిరెడ్ల కనకారావు శిక్షణలో ఫిబ్రవరి నెలలో పితాని అనీషాతో నిమిషానికి 370 కరాటే పంచ్ స్ట్రైక్స్‌ను చేసింది. దీనికిగాను ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం సాధించి మెడల్స్ ప్రశంసా పత్రాలు దక్కించుకుంది. శుక్రవారం అనిషాను అభినందిస్తూ వైభవ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త డా.సందీప్ పంచకర్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ పంచకర్ల మాట్లాడుతూ ఏసియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించిన చిన్నారి అనీషను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులను కైవసం చేసుకుని ఉన్నత స్థాయిలు నిలవాలని కోరారు. ఈమెకు ప్రోత్సాహాన్నిచ్చిన తల్లిదండ్రులకు డ్రాగన్ ఫిట్నెస్ సెంటర్ మాస్టర్ పెదిరెడ్ల కనకారావును అభినందించారు. అనీష్ అభినందిస్తూ జగదభిరామ కన్స్ట్రక్షన్స్ అధినేత, జనసేన నాయకులు మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ నక్కా శ్రీధర్ పదివేల రూపాయల చెక్కును చిన్నారికి అందించారు. అలాగే తదితర నాయకులు ప్రోత్సాహాన్ని అందించారు. అనంతరం అనూష తల్లిదండ్రులు పితాని మోహన్ శ్రీనివాసరావు, శాంతి మీనా దేవిలను కోచ్ పెదిరెడ్ల కనకారావును చిన్నారితో కలిపి సన్మానించారు. అలాగే డ్రాగన్ ఫిట్నెస్ సంస్థ తరపున కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు బి.వి కృష్ణయ్య, ఈఎన్ఎస్ చంద్రరావు, నక్కా శ్రీధర్, శాఖరి శ్రీను, పోతన అనురాధ, సంతోష్ నాయుడు, వివిఎస్ఆర్ రమేష్, వాండ్రాసి శ్రీను, టివి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



హుకుంపేట, మే 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మేలు రకమైన సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూకురు పంచాయితీ సర్పంచ్ దంనసాని సత్యవతి అన్నారు. శనివారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో 90శాతం సబ్సిడీతో ఆర్‌జిఎల్ 2537 రకం ధాన్యం విత్తనాలను సర్పంచ్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి విత్తనాలు కొనుగోలు చేసి రైతులకు ఒక ధాన్యం బస్తతో పాటు వరి తెగులు రాకుండా సూడోమోనస్ 500 గ్రాములు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. మొదటి దపలో సూకురు, తాడిపుట్టు, కొట్నాపల్లి గ్రామపంచాయితీలకు కలిపి 250 బస్తాలు ధాన్యం సుకూరు రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉందని ఆమె తెలిపారు. ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసు కోవాలని ఆమె కోరారు. స్థానిక వైసీపీ నాయకులు ధనసాని మురళి, పోతురాజు, చిన్నేశ్వరావు, వెంకటేశ్వర్లు సచివాలయం ఆర్టికల్చర్ అసిస్టెంట్ కృష, అగ్రికల్చర్ అసిస్టెంట్ జ్యోతి, మహిళ పోలీస్ కళావతి, వార్డ్ మెంబర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యశాలలో ఎండిఓ దెందుకూరికి వైద్య పరీక్షలు



నక్కపల్లి, మే 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ ఆరోగ్యం కోసం నిర్వహి స్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం గుడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతుంది. ప్రతిరోజు కొన్ని గ్రామాల్లో వేదికగా తీసుకొని వైద్య సిబ్బంది సహకారంతో పలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరాల మందులను అందజేస్తున్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని న్యాయంపూడి గ్రామంలో పలు ప్రభుత్వ పథకాలను పరిశీలించడానికి వచ్చిన ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సెంటర్ నందు బిపి, షుగర్ తదితర పరీక్షలను చేయించుకున్నారు. అవసరాన్ని మందులను వైద్యశాల అధికారి అందజేశారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంపై వైద్యులతో పాటు గుడిచర్ల పిహెచ్‌సీకి చెందిన ఉప్మాక శ్రీనివాసరావు తెలియజేశారు. ఎండిఓతో పాటు ఈవోపీఆర్డి వెంకట్ నారాయణ, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ఉన్నారు.

## వేంపాడులో ఎన్టీఆర్ శతజయంతోత్సవాలు



నక్కపల్లి, మే 27, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని వేంపాడు గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు వేంపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు పల్లా రాంబాబు, కమ్మిళ శివరామకృష్ణన్ రాజు, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, ఎంపీటీసీ కుంచే మధుల ఆధ్వర్యంలో ఘనంగా శనివారం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలో ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎంపీటీసీ కుంచే మధు మాట్లాడుతూ ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ఈ మేరకు వేంపాడు శివారులో పనిచేస్తున్న గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఆహార పొట్లాలు, మజ్జిగ, శీతల పానీయాలు అయినంపూడి అప్పలరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్త కల్లేపల్లి రాము రాజు (వరహాల రాజు కుమారుడు), కల్లేపల్లి వెంకటపతి రాజు, కల్లెపల్లి వరహాలరాజు(బుజ్జి), దేనుముకొండ సూరిబాబు రాజు, అయినంపూడి రవి, కల్లెపల్లి అప్పలరాజు, పిట్టా శ్రీను, పల్లా నాగరాజు, కమిడి వెంకట రమణ (శ్రీను), గుడాల దావీదు, ఇసరపు పాపారావు, యాదగిరి నూకరాజు, పిట్టా నాగేశ్వరరావు, కరక శివ, చందనాడ కొండయ్య, దారబాల అప్పారావు, కమిడి మంగ, అల్లు సత్యవతి, దారబల బంగారమ్మ, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీకార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగనన్న లేఔట్లను పరిశీలించిన ఎండిఓ దెందుకూరి



నక్కపల్లి, మే 27, ప్రభాతవార్త

మండలంలోని న్యాయంపూడి గ్రామంలో ప్రతిష్టాత్మక నిర్మిస్తున్న జగనన్న లేఔట్‌లో గృహ నిర్మాణాలపై శనివారం ఎండిఓ దెందుకూరు సీతారామరాజు క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడున్న లబ్ధిదారులతో మాట్లాడారు. వారి నిర్మాణాలకు సంబంధించి ఎటువంటి ఆటంకాలు లేకుండా అధికారులు మీకు అందుబాటులో ఉంటారని త్వరితగతంగా నిర్మించుకోవాలని సూచించారు. ప్రధానంగా రహదారుల సమస్యను లబ్ధిదారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎన్ని గృహ నిర్మాణాలకు బిల్లులు అయ్యాయి అవన్నీ వాటికి ప్రత్యేకంగా పూర్తి చేయాలని, ఇంజనీరింగ్ సిబ్బందికి హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. ఆయనతోపాటు ఈవోపీఆర్డి వెంకట్ నారాయణ పంచాయితీ కార్యదర్శి నరసింహారాజు, రెవెన్యూ కార్యదర్శి శ్రీను, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ నాయుడులు ఉన్నారు.

## ఆ ..అంగన్వాడీ సెంటర్లు బాగున్నాయి ...

### కేంద్రాలను తనిఖీ చేసిన మండల స్థాయి అధికారులు.... రక్తహీనత ఉండకూడదు.. చైతన్య పరచండి..



నక్కపల్లి, మే 27, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లిలో ఉన్న అన్ని అంగన్వాడీ సెంటర్లను శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి ఆ పరిస్థితి నుంచి వారిని బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకునే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు గ్రామాల్లో రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి అవసరమైన మందులను అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ కార్యక్రమాంగా గ్రామాల పర్యటిస్తున్నామని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు తెలిపారు. ఈ మేరకు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవో పిఓపిఆర్డి వెంకటనారాయణ పిఓ శ్రీవిద్య, సెక్టర్ సూపర్వైజర్లు హైమావతి, సత్యవతిలు కలసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఇప్పటికే మండలంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు దాదాపు అన్ని అంగన్వాడీ సెంటర్లను నిశ్చితంగా పరిశీలించారు. అందులో భాగంగా నక్కపల్లి సెంటర్లను తనిఖీ చేయగా కేంద్రాల నిర్వహణ చిన్నారులు ముచ్చట్లు పలు ప్రశ్నలకు సమాధానాలు చూసి సంతోషం వ్యక్తం చేశారు. పలు రికార్డులను పరిశీలించి బాలింతల గర్భిణులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల పై వారికి అందిస్తున్న పోషకాహార పదార్థాలు అందుతున్నాయా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత బాధపడుతున్న వారికి మందులను పంపిణీ చేయాలని సూచించారు. నిశితంగా పరిశీలించిన వారు కేంద్రాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ కేంద్రాల టీచర్ల జయలక్ష్మి, దుర్గారాణి, కె.నాగమణి, ఎన్.లక్ష్మి, అపర్ణలను అభినందించారు. చిన్నారుల ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సూచించారు.

## మహానాడుకు హాజరైన తెలుగు తమ్ములు



నక్కపల్లి, మే 27, ప్రభాతవార్త

రాజమహేంద్రవరంలో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ మహానాడుకు నక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పలువురు పార్టీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ మహానాడు ఫుల్‌జోష్ నింపిందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనప్పటికీ 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును కూర్చుండబెడతామని, అందుకోసం ఇదే స్ఫూర్తితో ముందడుగు వేస్తామని రాష్ట్ర టిడిపి రైతు సంఘం సమన్వయ కర్త మాజీ జడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజులతోపాటు, నానేపల్లి రాఘవులు, వైబోయిన రమణ, గోసల చిన్న తాతారావు, శ్రీకాంత్ కొప్పిశెట్టి బుజ్జి, కర్రీ ఆంజనేయులు, గింజల శ్రీనివాసరావు, కొప్పిశెట్టి జగదీష్, వంగలపూడి శ్రీను అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు తదితరులు అభిప్రాయపడ్డారు.

## అక్కడ సిగ్నల్స్ లేవు.... ఆ యువకులు పడుతున్న ఆరాటం చూడండి ...



నక్కపల్లి, మే 27, ప్రభాతవార్త

సెల్‌ఫోన్‌కు సిగ్నల్స్ పోయాయి అంతే ఒక్కసారిగా ఆ గ్రామం అంతా ఉలిక్కి పడింది. మండలంలోని మత్స్యకార గ్రామీణమైన బంగారమ్మ పేటలో ఈ పరిస్థితి చోటుచేసుకుంది. గత రెండు రోజుల నుంచి ఏ ఫోన్‌కి సిగ్నల్స్ రాక పోవడంతో అన్ని కార్యక్రమాలు నిలిచిపోయే యువకులైతే సిగ్నల్ కోసం మండుటెండను కూడా లెక్క చేయకుండా ఎత్తైన ప్రదేశంలోకి వెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారు. అయినప్పటికీ ఎటువంటి ఉపయోగం లేకుండా పోయింది సెల్‌ఫోన్ సిగ్నల్ కోసం ఆ యువకులు పడుతున్న పరిస్థితులు చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. సెల్‌ఫోన్ లేకపోతే ఇన్ని కష్టాల అంటూ పెద్ద ఎత్తున చర్చించుకున్నారు.

## శ్రీవారి సేవలో అల్లాడ కుటుంబీకులు



నక్కపల్లి, మే 27, ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రతిరోజు జరిగే సేవలో భాగంగా నక్కపల్లి పట్టణానికి చెందిన అల్లాడ కొండబాబు కుటుంబీకులు పదిమంది శ్రీవారి సేవ పాల్గొన్నారు. పది రోజులు పాటు అక్కడే ఉండి ఈ కుటుంబ సభ్యులు స్వామివారి సేవలో ఉంటారు. కొద్ది సంవత్సరాల క్రితం శ్రీవారి సేవ చేయాలని మొక్కుకున్న కారణంగా ఆ మొక్కలు తీర్చుకోవడానికి శ్రీవారి సేవలో నిమగ్నం అయ్యామని అల్లాడ కొండబాబు తెలిపారు.

## ఏపీ వెలుగు వివోఏ కాల పరిమితి రద్దు చేయాలని వినతి




అరకులోయ, మే 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండలం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏపీ వెలుగు వివోఏ కాల పరిమితి రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పిం చాలని వెలుగు ఏపీఎం అప్పయమ్మ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలపరిమితి సర్కులర్ రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, 10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వివోల మార్ఫ్ ఆపాలని అన్ని రకాల బకాయిలు చెల్లించాలని లోకో యాప్ వర్క్ కోసం ఫైవ్‌జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలని 15 సంఘాల లోపు ఉన్న వివోఏలకు వేతనాలు చెల్లించాలని వివో లా మార్ఫ్ వలన ఉపాధి కోల్పోయిన వివోలకు నష్టపరి హారం ఇవ్వాలని వయసు చదువు జెండర్ పేరుతో వివోలా తొలగింపు ఆపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జై భగత్ రాం వెలుగు వివో ఏ సభ్యులు రాజ్‌కుమార్ మధు ఆనంద్ రత్నమని జమున సభ్యులు కలవడం జరిగిందని తెలిపారు.

# ప్రశాంతంగా అంగన్వాడీ ఇంటర్వ్యూలు



**పార్వతీపురం, మే 27 ప్రభాతవార్త :** కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల ఇంటర్వ్యూలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకటరావు అధ్యక్షతన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా, బగాది జగన్నాథ రావు, ఐసి డి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కేతిరెడ్డి విజయ గౌరీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పార్వతీపురం,పాలకొండ రెవెన్యూ డివిజన్ల లోని మైదాన ప్రాంత మూడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఖాళీగా ఉన్న 12 పోస్టుల భర్తీకిగాను 3 అంగన్వాడి కార్యకర్తలు, 9 అంగన్వాడి సహాయకులకు నియామకాల కొరకు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు చేశారు.అంగన్వాడి కార్యకర్తలు పోస్టుకు 15 మంది అభ్యర్థులు హాజరు కాగా, అంగన్వాడి సహాయకులకు 18 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కొమరాడ, పాలకొండ సిడిపిఓలు జి.సుగుణ కుమారి, ఎస్.గీత పాల్గొన్నారు.

# మహానాడులో లోకేష్‌బాబుతో గొంప



**శృంగవరపుకోట, మే 27 ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి వేమగిరిలో ఈనెల 27,28 రెండు రోజులు పాటు నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శనివారం జరిగిన కార్యక్రమంలో టీడీపీ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి యువనేత లోకేష్ బాబును ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈసందర్భంగా ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ స్థితిగతులు గురించి అలాగే పార్టీ బలోపేతానికి గట్టిగా కృషి చేయాలని లోకేష్ బాబు గొంపక్రిష్ణకు సూచించినట్లు సమాచారం.

# సామాజిక చైతన్యం కోసం ప్రజానాట్య మండలి



**సాలూరు, మే 27 ప్రభాతవార్త :** మండలంలో బాగువలస గ్రామంలో శనివారం ఉదయం ప్రజానాట్య మండలి కళాకారుడు భాస్కరరావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజానా ట్యమండలి జిల్లా కన్వీనర్ కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ కల కోసం కాదు కళా ప్రగతి కోసం ప్రజల కోసం సామాజిక చైతన్యం కోసం అని ప్రజానాట్యమండలి ద్వారా ప్రజలను చైతన్యం చేస్తు న్న మన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా అనేక కళారూపాలను తయా రు చేస్తూ శాస్త్రీయమైనటువంటి అవగాహన కల్పిస్తోందని అన్నారు. పూర్వం నుండి అనేక జానపద కళాకారు లు కళాకారులకు ఎటువంటి ప్రోత్సా హం లేకపోవడం వల్ల కలలు జానపద కళలు కళారూపాలు మరుగున పడిపోతున్నాయని అన్నారు. అలాగే అర్హులైనటువంటి కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రజానాట్యమండలి భవిష్యత్తులో శాస్త్రీ యమైన కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తోందన్నారు.

# ఉపాది హామీ ఎపిఓను సస్పెండ్ చేయాలి



**బొబ్బిలి, మే 27 ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల ఏపిఓను వెంటనే విధులనుంచి తప్పించాలని సిపిం పార్టీ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. శనివారం స్థానిక మండలపరిషత్ కార్యాలయం ముందు ఇటీవల దిబ్బగుడ్డివలస గ్రామ క్షేత్ర సహాయకులు రాలు శ్రీదేవిపై అవకతవకల ఆరోపనులు ఎదుర్కోంటున్న దరిమిలా జిల్లా డ్వామా పీడీ శ్రీదేవిని విచారణ చేసి విదులనుంచి తప్పించారు. ఇంకా లోతైన విచారణ చేసి ఎపిఓ జనార్ధన రావును టెన్నికల్ సిబ్బందిని వెంటనే తొలగించాలని కార్యాలయం ముందు ధర్నాచేసారు. అనంతరం ఎంపిడిఓకు వినతి పత్రం అందజేసారు. ఈకార్యక్రమంలో మండంగి ఎండుదొర, ఒమ్మిరమణ, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# మీరు గ్రామాలకు దిశా నిర్దేశంగా ఉండాలి

**– సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిరుమలరావు**



**రామభద్రపురం, మే 27 ప్రభాతవార్త :** మండలంలో పోలీస్‌స్టేషన్‌లో శనివారం మండలంలో గల మహిళా సచివాలయ పోలీస్‌లకు సిఐ తిరుమలరావు సమీక్ష నిర్వహించారు. ఇందుకై 12 మంది ఎమ్‌ఎస్‌పిలు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. సిఐ మాట్లాడుతూ ఇటు పోలీస్ శాఖ అటు పరిపాలన శాఖకు ప్రజలకు మధ్య వరదులుగా పని చేస్తున్న మీరు గ్రామానికి దిశా, నిర్దేశంగా ఉండాలని హితవు పలికారు. గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు, గృహ హింస, భూతగదాలు జరగనీయరాదని ఆరోగ్యం పోషణ విద్య క్రమంగా జరిగేటట్టు చూడాలని, మీరు గురుతర భాద్యతతో ఉండాలని చెప్పారు. సమావేశంలో పోలీసు అధికారులు పాపారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

### రాజాం తోటపల్లి నిర్వహిత ప్రభుత్వ భూమిలో

# అక్రమంగా కట్టిన శ్రీరామ మందిరం



**రాజాం, మే 27 ప్రభాతవార్త :** తోటపల్లి నిర్వహిత కార్యాలయానికి, నిర్వహిత కాలనీ వాసులకు అప్పటి ప్రభుత్వం సుమారుగా 10 ఎకరాలు స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఆ ప్రభుత్వ స్థలాల్లో కొందరు అక్రమదారులు, తప్పుడు రిజిస్ట్రేషన్లు సృష్టించి కొన్ని నిర్మాణాలు చేపట్టడం కూడా జరిగింది. ఇప్పుడు సుమారుగా మూడు ఎకరాల్లో కొత్తగా శ్రీరామ మందిరం కూడా నిర్మించారు. ఈ మందిరం నిర్మించాలంటే తప్పనిసరిగాపై అధికారులు అనుమతులు తీసుకోవాలి కానీ అవేమీ చేయకుండా ఇక్కడున్న అధికారులు వాళ్ళకు ఇష్టం వచ్చినట్లుగా అడ్డగోలుగా నిర్మాణం చేపట్టారు. ఇక్కడున్న కొందరు స్థానికులు సమాచార హక్కు చట్టాన్ని ఆశ్రయించగా ఆయా శాఖ అధికారుల నుండి ఎటువంటి సమాధానం లేకపోవడంతో, కోర్టును ఆశ్రమిస్తామని తెలుస్తుంది. తక్షణమే ఆ మందిర నిర్మాణాలపై కలెక్టర్ చర్య తీసుకోవాల్సి ఉందిగా, స్థానికులు నుండి ఎక్కువగా డిమాండ్ వినిపిస్తున్నాయి.

### ప్రజా సంక్షేమం కోసమే

# వాలెంటీర్ వ్యవస్థ తెచ్చిన ముఖ్యమంత్రి జగన్



**గుర్ల, మే27 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిపిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రధాని కార్యదర్శి కె.వి సూర్య నారాయణరాజు, ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు పేర్కొన్నారు. వాలంటీర్లు వందన కార్యక్రమంలో భాగంగా శనివారం చింతలపేట, నడుపూరు, ఆనందపురం, గరికవలస సచివాలయంలో వాలంటీర్లకు సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. సేవా మిత్ర అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తున్న వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చిన ఘనత కూడా జగన్‌కే దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయం వ్యవస్థతో పాటు వాలంటరీ వ్యవస్థ ను ఏర్పాటు చేసి. ప్రభుత్వ పాలన ప్రజలు ముంగిటికీ తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఆయన ఆశయాలను నెరవేర్చి గ్రామ వార్డు వాలంటీర్లు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎల్ డిఎ చైర్మెన్ బెళ్లాన బంగారు నాయుడు, బోర్ల మణి, సర్పంచ్ పతివాడ భాస్కర రావు, బెళ్ళానా జగన్నాధం, తదితర ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ నిబలోపేతం చేయాలి

### పార్టీ అధ్యక్షుడు చప్పా అప్పారావు



**దత్తిరాజేరు, మే 27 ప్రభాతవార్త :** గ్రామస్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు చప్ప అప్పారావు అన్నారు శనివారం మండల కమిటీ మరియు గ్రామ కమిటీ లీడర్లను.వి క్రిష్ణాపురం గ్రామంలో ఎంపిక చేయడం జరిగింది అన్నారు ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ జనసేన పార్టీ మరియు పవన్ కళ్యాణ్ గారు మీద ప్రజలకు మంచి నమ్మకం ఉందని జనసేన పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని గ్రామ స్థాయి లీడర్లు కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా కార్య నిర్వాహక కమిటి సభ్యులు మామిడి దుర్గాప్రసాద్ మండల నాయకులు మార్పిన అప్పలనాయుడు, సారికి మురళి, బెజవాడ అనిల్. రామచంద్రరావు, చరణ్ జన సైనికులు క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్లకు అటవీ అనుమతులు మంజూరు



**పార్వతీపురం, మే 27 ప్రభాతవార్త :** జిల్లా అటవీ హక్కుల కమిటి మరో తొమ్మిది రోడ్లకు అటవీ అనుమతులు (ఫారెస్ట్ క్లియరెన్స్) మంజూరు చేసింది. జిల్లా అటవీ హక్కుల కమిటి జిల్లా కలెక్టర్ నిశాంత్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సమావేశం అయ్యింది. ఈ సమావేశంలో విస్తృతంగా సమీక్షించి ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడం కోసం ఆవస్యమని భావించి తొమ్మిది రోడ్లకు అనుమతులు జారీ చేశారు. ఇందులో భామిని మండలం మనిగ నుండి అంటిజోల వరకు (శ్రీకాకుళం జిల్లా వరకు), నడిమిగూడ కాలనీ నుండి గేదెలగూడ వరకు, కొత్తగూడం నుండి నడిమిగూడ వరకు, దిమ్మిడిజోల నుండి కొత్తగూడం వరకు, డోకులగూడ కాలనీ నుండి శ్రీకాకుళం జిల్లా సరిహద్దు వరకు., సీతంపేట మండలంలో రేగులగూడ నుండి పాతపెద్దగూడ, పాతరంగంవలస నుండి రంగంవలస వరకు, పెద్దగూడ నుండి పాతరంగంవలస వరకు రహదారులకు అటవీ అనుమతులు మంజూరు చేశారు. ఈ రహదారులను పి.ఎం.జి.ఎస్.వై ఆర్.సి.పి.ఎల్.డబ్ల్యూ.ఇ గ్రాంటు రూ.17.06 కోట్లతో 21.50 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్నారు. ఇందులో 8.55 హెక్టార్ల అటవీ ప్రాంతం ఉంది. 1277 మంది గిరిజన ప్రజానీకం ప్రయోజనం పొందనున్నారు. ఈ సమావేశంలో సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కల్పనా కుమారి, జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన, పంచాయతీరాజ్ కార్యనిర్వహణ ఇంజినీర్ ఎస్. రాధారాణి, అటవీ రేంజ్ అధికారి జె.తవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్యంపై అవగాహన అవసరం



**విజయనగరం టౌన్, మే 27 ప్రభాతవార్త :** ప్రమాద బాధితులను కాపాడే అత్యవసర వైద్యంపై ప్రతి ఒక్కరు అవగాహన ఏర్పరచుకోవాలని ట్రాఫిక్ డిఎస్పి డి.విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు. ఎమర్జెన్సీ మెడిసిన్ దినోత్సవం సందర్భంగా తిరుమల మెడికవర్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది శనివారం కోట వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ డిఎస్పి డి.విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఎక్కువగా రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీటు బెల్టు పెట్టుకోకపోడం, వేగవంతమైన ప్రయాణం, మైనర్లు వాహనాలు నడపడం, ఇరుకు రోడ్లలో వాహనాలు నడపడం వంటి కారణాలవల్ల రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయని వివరించారు. బాధితులను కాపాడేందుకు వినియోగించే అత్యవసర వైద్యం పై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించు కోవడం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనకరమైన సదస్సులు నిర్వహిస్తున్న తిరుమల యాజమాన్యానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ పద్మకుమార్, డాక్టర్ పి.ఎస్.వి.రామారావు, డాక్టర్ మహేష్, డాక్టర్ శివవరప్రసాద్, డాక్టర్ వెంకటేష్, ఏ.ఓ నారాయణ, ఆసుపత్రి, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతికి తావులేకుండా వాలంటీర్ వ్యవస్థ

**– ఎమ్మెల్సీ రఘురాజు**



**శృంగవరపుకోట, మే 27 ప్రభాతవార్త :** రాజకీయలకతీతంగా అవినీతికి తావు లేకుండా సీఎం జగన్ వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శనివారం మండలంలోని బొడ్డవర రామ కోవెల వద్ద మూలబొడ్డవర,దారపర్తి సచివాలయాలకు సంబంధించి వాలంటీర్లుకు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో లంచాలు లేని వ్యవస్థను తీసుకురావాలని ఎంతో ముందుచూపుతో సీఎం జగన్ వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారని తెలిపారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా 33 రకాల సేవలను ప్రతీ ఇంటికి అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం వాలంటీర్లుకు సాలువా కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్‌ఎంపీపీ సుధారాజు, ఎంపీడీవో శేషుబాబు,బొడ్డవర సర్పంచ్ డి.మీనా,దారపర్తి సర్పంచ్ సన్యాసి, ఎంపీటీసీ ఎల్.లక్ష్మి, వైసీపీ నాయకులు బి.మురళీ మోహన్ రాజు,డి.దేముడు, కేత వీరన్న, ఈశ్వరావు, పి.రామకృష్ణ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# టిడిపి శ్రేణుల్లో ఉరకలు వేస్తున్న ఉత్సాహం

### – టిడిపి సీనియర్ నాయకుడు రవిశేఖర్



**నెల్లిమర్ల, మే 27 ప్రభాతవార్త :** రాజమండ్రిలో జరుగుతున్న తెలుగు దేశం పార్టీ మహానాడుకు నెల్లిమర్ల మండలం నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు.పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ఆధ్వర్యంలో బస్సులు, కార్లలో కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా తరలి వెళ్లారు. మూడు బస్సులు, 15 కార్లలో తరలి వెళ్లారు. సువ్వాడ రవిశేఖర్, వనజాక్షి దంపతుల స్వగృహం నుంచి బయలుదేరిన ఈ ప్రత్యేక వాహనాలకు రవిశేఖర్ పార్టీ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రవిశేఖర్ మాట్లాడుతూ మహానాడు అంటే పసుపు సైనికుల పండుగ అని అభివర్ణించారు. గత ఏడాది కంటే ఎక్కువగా ఈ ఏడాది రాజమండ్రి మహానాడుకు రాష్ట్ర నలుమూలల నుంచి బయలు దేరి వెళ్తున్నారని అన్నారు. టిడిపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం ఉరకలు వేస్తున్నదని రవిశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వనజాక్షి, కడగల ఆనంద్ కుమార్, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు,అవనాపు సత్యనారాయణ, గురాన అసిరినాయుడు, పోతల రాజప్పన్న, దన్నాన రామ్మూర్తి, నల్లం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు పరిశీలన



**గజపతినగరం, మే 27 ప్రభాతవార్త :** మండలంలోని పిడిశీల గ్రామంలో శనివారం మరుపల్లి పిహెచ్‌సి వైద్య సిబ్బంది చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ వైద్యసేవలను మండల అధికారి బృందం పరిశీలించింది. మండల ప్రత్యేక అధికారి రమేష్ తహశీల్దార్ ఎం.అరుణకుమారి, ఎంపిడిఓ పప్పు సుదర్శన్ బృందం గ్రామంలో వైద్యులు అందిస్తున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు ఏ ఏ రకమైన వైద్యసేవలు అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. వైద్యసేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సాయికృష్ణ రెడ్డి, డాక్టర్ సుష్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 28 మే 2023

# రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన వైసీపీ శ్రేణులు



**విజయనగరం టౌన్, మే 27 ప్రభాతవార్త :** రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి జన్మదినోత్సవం నేపథ్యంలో నగరంలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు కావడం సంతోషదాయకమని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ కొనియాడారు. ఆదివారం కోలగట్ల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు రోజులు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు నిర్ణయించాయి. ఈ మేరకు శనివారం ఉదయం నగరంలో పలుచోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. వైసీపీ శ్రేణులు, యువజన విభాగం ఆధ్వర్యంలో ఏడు చోట్ల రక్తదాన శిబిరాలను నిర్వహించి 1,030 మంది రక్తదాతల నుండి 1,030 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ముందుగా కోలగట్ల నివాసం వద్ద రక్తదాన శిబిరాన్ని పార్లమెంట్ సభ్యులు బెల్లన చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరి ఆదరాభిమానాలను చూరగొని, అభిమాన పాత్రుడిగా, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి కాకుండా పూర్తి సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలను జరపడం హర్షదాయకమన్నారు. ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకునే విధంగా యువకులు, విద్యార్థి విభాగం, వైసీపీ శ్రేణులు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం పండగ వాతావరణం లో కోలగట్ల జన్మదినోత్సవాలు జరుపుకోవడం, వాటిలో తాము కూడా భాగస్వామ్యులు కావడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలను మరింత ఘనంగా జరుపుకోవాలని అందుకు భగవంతుడు కోలగట్లకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, రేవతి దేవి, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ సంగం రెడ్డి బంగారు నాయుడు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, జోనల్ ఇన్చార్జులు, విద్యార్థి విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 31న క్రైస్తవ సోదరుల కార్యాలయం ప్రారంభం



**విజయనగరం టౌన్, మే 27 ప్రభాతవార్త :** జిల్లాలో క్రైస్తవ సోదరుల సమస్యల పరిష్కారానికై జిల్లా కేంద్రమైన విజయనగరంలో ఈనెల 31న కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా పాస్టర్ల ఫెడరేషన్ అధ్యక్షులు రెవరెండ్ ఎం.యేసు రత్నం తెలిపారు. ఈమేరకు కె.ఎల్.పురంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి ఏసు ఆరాధకులు, పాస్టర్లు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎ.పి.పి.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఏసు ప్రేమాలయం పాస్టర్ అలజంగి రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక కార్యాలయం ఉండడం వల్ల సమస్యల పరిష్కారానికై సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. జిల్లా కేంద్ర కార్యాలయాన్ని క్రైస్తవ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘ ప్రతినిధులు జి.ఈశ్వరరావు, ఎ.రవికుమార్, ఎం.దీవెనరాజు, టి.తాతారావు, యు.సాల్మన్ రాజు, కె.తిమోతి, పి.సంతోష్, చౌదరిలు పాల్గొన్నారు.

# మహిళలు పౌష్టికాహారంతో పాటు పరిశుభ్రత పాటించాలి



**గరివిడి, మే 27 ప్రభాతవార్త :** మహిళలు నెలసరి సమయంలో పౌష్టికాహారం తీసుకోపోవడంతో పాటు పరిశుభ్రత పాటించాలని గరివిడి సిడిపిఒ ఎన్.ఆరుద్ర పేర్కొన్నారు. ప్రతీ మహిళా ఆరోగ్య పరిరక్షణకు పాటు పడాలని ఆమె కోరారు. ప్రపంచ మహిళా నెలసరి పరిశుభ్రత అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కోడూరు గ్రామంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆరుద్ర మాట్లాడుతూ మహిళలు నెలసరి సమయంలో రక్తస్రావం వల్ల బలహీనతకు లోనయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా బలవర్ధమైన ఆహారం తీసుకోవాలన్నారు. కోశోర్ బాలికలు ప్యాడ్‌లు వినియోగించి, ఐరన్ మాత్రలు వాడాలన్నారు. మహిళల్లో అక్షరాస్యత పెంపొందించేందుకు విద్యాధికులైన మహిళలు చొరవ చూపాలన్నారు. విద్యతోనే ఆరోగ్యం, వ్యక్తిత్వం పెంపొందుతుందని ఆమె స్పష్టీకరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు మంగమ్మ, జయలక్ష్మి, మహిళా సంరక్షణ అధికారిణి కృష్ణవేని, కుప్పిలి జగన్మోని తదితరులు పాల్గొని మహిళలు ఆరోగ్యంపై ప్రసంగించారు.

# ఆటో ఢీకొని వృద్ధుడు మృతి



**నెల్లిమర్ల, మే 27 ప్రభాతవార్త :** మండలంలోని కొండవెలగాడ – విజయనగరం రోడ్డులో ఆటో ఢీకొన్న సంఘటనలో ఎదురుగా ద్విచక్ర వాహనం వెళ్తున్న బెల్లాన రాము నాయుడు (59) అనే వృద్ధుడు మృతి చెందాడు. ఈయనది మండలంలోని చినబూరాడపేట అని పోలీసులు తెలిపారు. విజయనగరం నుంచి కొండవెలగాడ వైపునకు వస్తున్న ద్విచక్రవాహనాన్ని విజయనగరం వైపు వెళ్తున్న ఆటో బలంగా ఢీకొట్టడంతో ద్విచక్రవాహనానికి వెనుక వైపున కూర్చున్న రాము నాయుడు రోడ్డుపైకి తుళ్లి తీవ్రగాయాలపాలయ్యాడు.వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికి ప్రయోజనం లేకపోయింది. నెల్లిమర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోస్టర్ విడుదల



**కురుపాం, మే 27 ప్రభాతవార్త :** మండలంలోని నీలకంఠపురంలో గిరిజన సంఘం జిల్లా మహాసభలు పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కె.అవినాష్, ఎం.రమణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులు పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులు కల రాస్తున్నాయన్నారు. జివో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దు చేసిందని, 1/70 చట్టాన్ని ఎత్తివేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. అటవీ సంరక్షణ చట్టానికి సవరణలు తీసుకొచ్చి గిరిజనులను అడవి నుంచి గిరిజనులను వెళ్లగొట్టడానికి చూస్తున్నారని, గిరిజనులకు చదువు అందకుండా చేయడానికి నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చి గిరిజనులకు అన్యాయం చేస్తున్నారన్నారు. జీడి పంటకు మద్దతు ధర లేదని, చింతపండు కొనుగోలు చేయడం లేదన్నారు. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. ఈ గిరిజన విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అటువంటి పోరాటాలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.శ్రీను, కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, వాసు పాల్గొన్నారు.

## కొత్తపేట నీళ్ళ ట్యాంకు వద్ద 6వ ఫుడ్ బ్యాంక్ ఏర్పాటు



**విజయనగరం టౌన్, మే 27 ప్రభాతవార్త :**
ఈనెల 28వ తేదీన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కొత్తపేట నీళ్ళ ట్యాంకు వద్ద ఆరవ ఫుడ్ బ్యాంక్‌ను ప్రారంభించ నున్నట్లు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి వెల్లడించారు. శనివారం నగరంలో ఏర్పాటైన రక్తదాన శిబిరాలను ఆమె సందర్శించారు. రక్త దాతలను అభినందించారు. నగరంలో ఏడు ప్రాంతాలలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. కాకతీయ కళ్యాణమండపం, కంటోన్మెంట్ పార్టీ కార్యాలయం, రోటరీ క్లబ్, సిటీ క్లబ్, రాజీవ్ క్రీడా ప్రాంగణం, కోలగట్ల నివాసం, శుభమస్తు కల్యాణ మండపాలలో రక్తదాన శిబిరాలలో పలువురు యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తాన్ని దానమిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పై అభిమానంతో పలువురు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తాన్ని దానమివ్వడం అభినందనీయమన్నారు. వేసవికాలంలో రక్త నిల్వ కేంద్రాల్లో రక్తం కొరత తీవ్రంగా ఉంటున్న దృష్ట్యా ఆయన జన్మదినోత్సవం రోజున పెద్ద ఎత్తున యువత రక్తాన్ని దానం ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు. రక్తదాతలే ప్రాణదాతలన్న విషయాన్ని గమనించాలన్నారు. మనిషి ప్రాణాపాయ స్థితిలో రక్తాన్ని అందించడం అంటే వేరొకరికి ప్రాణాన్ని దానం చేసినట్లే అవుతుందని అన్నారు. ఆదివారం కోలగట్ల వీరభద్రస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నగరం, మండలంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను పార్టీ శ్రేణులు నిర్వహిస్తున్నాయన్నారు. విరివిగా అన్నదాన కార్యక్రమాలు, దేవాలయాలలో పూజలు, కొన్నిచోట్ల పేదలకు గొడుగులు,చెప్పులు పంపిణీ, దంత వైద్య శిబిరాలు వంటివి నిర్వహించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా కొత్తపేట నీళ్ళ ట్యాంకు వద్ద పేద ప్రజల ఆకలి బాధలను తీర్చే ఫుడ్ బ్యాంకును ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్పొరేటర్ బండారు ఆనందరావు మాట్లాడుతూ కోలగట్లపై ఉన్న అభిమానంతో యువత పెద్ద ఎత్తున రక్తాన్ని దానిని ఇచ్చారన్నారు. అలాగే పలు సేవా కార్యక్రమాలలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోలగట్ల తమన్న శెట్టి, ఎస్‌వివి రాజేష్, ఆసపు వేణు, అల్లు చాణక్య, గుజ్జల నారాయణరావు, కడియాల రామకృష్ణ, కనకన నాగవల్లి, పట్నాన పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి



### ఎస్ఈబి సీఐ ధర్మరావు

**శృంగవరపుకోట, మే 27 ప్రభాతవార్త :**
మత్తు పదార్ధాలు, మాధక ద్రవ్యాలు, నాటుసారా వినియోగానికి ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని ఎస్.కోట ఎస్ఈబి సీఐ ఎస్.ధర్మరావు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని దబ్బగుంట గ్రామంలో 'పరివర్తన' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎస్ఈబి ఎస్ఐ ఎన్. రమ్యశ్రీ ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యం, నాటుసారా, గంజాయి మొదలగు వంటి మత్తు పధార్ధాలను ప్రతీ ఒక్కరూ విడనాడాలని సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అలాగే వాటివలన జరిగే అనర్ధాలు గురించి గ్రామస్థులకు వివరించారు. ఎవరైనా నాటుసారా, గంజాయి, మత్తు పధార్ధాలను రవాణా చేసినా సహయ సహకారాలు అందించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా బొడ్డవరతాటిపూడి ప్రాంతాల ప్రధాన రహదారిలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు విశృతంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా గంజాయి, నాటుసారా, మత్తు పధార్ధాలు రవాణా చేసినట్లు అయితే టోల్ ఫ్రీనెంబర్ 14500కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఎండీ ఇబ్రహీం, ఎస్ఈబి సిబ్బంది సత్తార్, రాము, కూర్మారావు పాల్గొన్నారు.

## క్షేత్ర సహాకులు తప్పుచేస్తే ఉపేక్షించేది లేదు



**బొబ్బిలి, మే 27 ప్రభాతవార్త :**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ క్షేత్రసహాకులు తప్పు చేస్తే ఉపేక్షించేది లేదని ఎంపిపి ప్రతినిధి శంబంగి వేణు గోపాలనాయుడు హెచ్చరించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసారు. ఈసమావేశం ఎంపిడిఓ అల్లు భాస్కరరావు, ఏపిఓ జనార్ధణరావు, ఇసి శ్రీకాంత్ పాల్గొన్నారు.ఉపాది హామీ సిబ్బందిపై తరుచుగా వస్తున్న ఆరోపణలు రుజువైయితే విధులనుంచి తొలగించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఎంపిడిఓ అల్లు బాస్కరరావు మాట్లాడుతు మచ్చ లేని నాకు చెడ్డపేరు తెప్పించారని జిల్లా కలెక్టర్ ముందు నేను తలవంచవసి వచ్చిందని ఉద్వేగ భరింతా మాట్లాడుతూ కంటతడి పెట్టుకొన్నారు. వేణుగోపాలనాయుడు సముదాయించి అందరు చక్కగా పనిచేసి ఉన్నఅధికార్లులకు, ప్రజా ప్రతినిధులకు మంచిపేరు తేవాలని కోరారు.

## జగనన్న కాలనీ పనులను పూర్తి చేయాలి



**నెల్లిమర్ల, మే 27 ప్రభాతవార్త :**
జగనన్న ఇళ్ల కాలనీ నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరిత గతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి రమణమూర్తి ఆదేశించారు. మండలంలోని కొండవెలగాడలో శనివారం హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మండల ప్రత్యేక అధికారితో పాటు మండల స్థాయి అధికారులు గ్రామంలో పర్యటించారు. జగనన్న ఇళ్ల లేఅవుట్‌ను సందర్శించి పనుల స్థాయిపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్దిదారులతో మాట్లాడారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.గిరిబాల, ఇఓపిఆర్‌డి హెచ్.భానోజీరావు,హౌసింగ్ డిఇ మురళీమోహన్. ఎఇ పవన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి యర్ర రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కిషోర బాలికలకు సఖీపై అవగాహన కార్యక్రమం



**దత్తిరాజేరు, మే 27 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కె.కొత్తవలస అంగన్వాడీ కేంద్రంలో తాత్కాలిక సూపర్‌వైజర్ అపర్ణ రాణి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు సెక్టార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపొ నాగమణి హాజరయ్యారు. అందులో భాగంగా కిశోర్‌బాలికలకు సఖిపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం అందరికీ విద్య అనే నినాదంతో కిశోర్ బాలికలు ముందుకెళ్ళాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచి బుద్ధులను అలవరుచుకోవాలని సమాజంలో స్త్రీలు అన్నీ రంగాలలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

## భానుడు భగభగ... కొక్కొరోకో విలవిల



**వీరఘట్టం, మే27 (ప్రభాత వార్త) :**
భానుడు భగభగ మండుతూ తన ప్రచండ రూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. గతంలో మే నెలలో ఎన్నడూ లేనంతగా ఉష్ణోగ్రతలు ఆసాధారణంగా నమోదవుతున్నాయి. ఈ ఎండ వేడిమికి మనుషులే రోడ్డుపైకి రావడానికి సాహసించలేక పోతున్నారు. అలాంటిది మూగజీవాల సంగతి చెప్పనక్కర్లేదు. శనివారం కూరాకులవీధిలో కొక్కొరోకో (కోడి) దాహం తీర్చుకునేందుకు అల్లాడి పోయింది. నీటి కోసం వెతుకులాట ప్రారంభించింది. దగ్గరలో ఒక బిందె కనిపించింది. అటువైపు పరుగులు తీసింది. దాహం తీర్చుకునేందుకు ఇదిగో ఇలా సాహసించింది. ఎండా మజాకా అంటూ చూసిన వారంతా కోడిపుంజు ఆరాటాన్ని చూసి నవ్వుకుంటూ కొక్కొరోకో తెలివితేటలని కాసింతగా మెచ్చుకోవడం వారి వంతమైంది.

## ఉచిత కృత్రిమ అవయవాలు పంపిణీ



**కొత్తవలస, మే 27 ప్రభాతవార్త :**
మండలంలో మంగలపాలెం గ్రామానికి చెందిన శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచిత కృత్రిమ అవయవాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా అజ్టేక్ ప్రెసిడెంట్ రూప్‌కుమార్, కె.వి.సుబ్బారావు విచ్చేసారు. వీరు ముందుగా శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్‌ను, శ్రీ గురుదేవ హాస్పిటల్ భవనాన్ని సందర్శించారు. ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీశ్ కుమార్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమము లో అతిధులు మాట్లాడుతూ చైర్మన్ జగదీష్ బాబూ ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఎలాంటి సహాయం కావాలన్నా తమ వంతు సహాయం చేస్తాం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 100 మంది వృద్ధులకు రేషన్, 50 మంది దివ్యంగులకు పింఛన్ మరో 100 మంది వికలాంగులకు కృత్రిమ కాళ్ళు, చేతులు చెవిటి మెషిన్స్, బ్లైండ్ స్టిక్స్ చంక కర్రలు. వాకర్స్, వీల్ చైర్స్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమములో ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీశ్ కుమార్, ట్రస్ట్ వైస్ చైర్మన్ ఫణింద్ర ఆసుపత్రి వైద్యులు ట్రస్ట్ టెక్నీషియన్‌లు పాల్గొన్నారు.

### వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో

## పేపర్ క్రాఫ్ట్ మెలకువలను నేర్పిస్తున్న వేదవల్లిక



**లక్కవరపుకోట, మే 27 ప్రభాతవార్త :**
మండల కేంద్రం లోని ప్రభుత్వ శాఖా గ్రంధాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో విశ్వనాధు వేదవల్లిక విద్యార్థుల పేపర్ క్రాఫ్ట్‌పై అద్భుత శిక్షణ ఇస్తూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపి ఎక్కువ మంది ఈ శిబిరంలో పాల్గొనేలా చేయడంతో ఈమె ప్రతిభను పలువురు ప్రశంసిస్తున్నారు. గత ఏడాది నుంచి ఈమె విద్యార్థులకు పేపర్ క్రాఫ్ట్‌లో శిక్షణ ఇవ్వడంతో విద్యార్థులు పాఠశాలలో జరిగే పలు పోటీలలో ఇక్కడ నేర్చుకున్న పేపర్ క్రాఫ్ట్‌ను ప్రారంభిస్తున్నారని గ్రంధాలయ అధికారి డి.శ్రీధర్ తెలిపారు. ఈమెతో పాటు సంగీతం ఇంగ్లీష్ తదితర అంశాలపై నిపుణులచే మెళుకువలు నేర్పిస్తున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా పేపర్ క్రాఫ్ట్‌తో విద్యార్థులు పలు డిసైన్‌లు తయారు చేస్తున్నారని దీనికి కారణం వేదవల్లిక అని ఆమెను అభినందించారు.

### మల్లివీడు సచివాలయంలో

## వాంటీర్లకు వందన కార్యక్రమం



**లక్కవరపుకోట, మే 27 ప్రభాతవార్త :**
మండలంలోని మల్లివీడు సచివాలయంలో మల్లివీడు, గనివాడ గ్రామాలకు చెందిన గ్రామ వార్డు, వలంటీర్‌లను శనివారం వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన వలంటీర్స్‌ను ఘనంగా అధికారులు, నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి గేదెల శ్రీనివాసరావు, వలంటీర్లకు అవార్డ్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన కుల, మత, రాజకీయ బేదాలు చూపకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆడించడంలో వలంటీర్ల పాత్ర మెచ్చుకోదగిందన్నారు. లంచం అనే మాట లేకుండా వారి ఇంటి వద్దకే వెళ్ళి వారి సమస్యను తీరుస్తున్నారన్నారు. జగనన్న సైనికులుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వలంటీర్లు నిలిచారని వారిని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జ్ఞానేశ్వర్‌రావు, స్థానిక సర్పంచ్‌లు ఆదిరెడి అర్జున్, రవ్వ శివశంకర్, మాజీ ఎంపిటిసి గేదెల సూర్యనాయుడు, బాదిరెడ్డి సత్తిబాబు, కాటపల్లి శ్రీను, కసిరెడ్డి కృష్ణ, వైస్ సర్పంచ్ అవనాపు శ్రీనివాసరావు, జి.సూర్యనారాయణ, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## గడపగడపకు తిరిగే దమ్ము ప్రతిపక్షాలకు ఉందా

### – డిప్యూటీ సీఎం పీడక రాజన్నదొర




**మెంటాడ, మే 27 ప్రభాతవార్త :**
మండలంలోని పోరాం గ్రామ పంచాయతీలో రెండోరోజు డిప్యూటీ సిఎం పీడక రాజన్నదొర మాట్లాడుతూ మంలంలోని 19 సచివాయాలతో సందర్శించుకుంటూ ప్రతి పంచాయతీ ప్రతి గ్రామం గడపగడపకు ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే సమస్యను పరిష్కరించేం దిశగా అధికారులకు ఆదేశించారు. మన జగనన్న ప్రభుత్వ కార్యక్రమంలో ఆదరణ చూసి ప్రతి పక్ష వారు ఓర్వలేక లేనిపోని కాకమ్మ కథ చెబుతున్నారని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొరకు ఆరోపణ చేశారు. ప్రతిపక్షం గడపగడపకు తిరిగే దమ్ము ఉందా అని సభలో ప్రశ్నించారు. 95 శాతం ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుబాటులోకి వచ్చాయని ఇంకా ఐదు శాతం టెక్నికల్ ప్రాబ్లం వల్ల చేరు కాలేదని అన్నారు. ఈ సమస్యను కూడా వందశాతం అందుబాటులోకి తెస్తామని చెప్పారు.కొన్ని పత్రికలు అభివృద్ధి చూసి ఓర్వలేకనే విష ప్రచారం చేస్తున్నారని ఖరాఖండిగా చెప్పారు. దమ్ముంటే గడపగడపకు వెళ్ళి మీరు 14 సంవత్సరాల్లో సిఎంగా చేసిన ఏమిటో చెప్పాలని సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెంటాడ మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, జడ్పీటీసీ వైస్ ఎంపిపిలు మెంటాడ సచివాలయ కన్వీనర్ కనిమెరక తిరునాద్, ఎంపిడివో, తహశీల్దార్, హౌసింగ్ జె.ఇ డేవిడ్ రాజు, పలు అధికారులు ఎంపిటిసి సర్పంచ్‌లు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర, అవయవ దానానికి గదబవలస ప్రజలు అంగీకారం



**గరివిడి, మే 27 ప్రభాతవార్త :**
మండలంలోని గదబవలస గ్రామ ఉపాది పథకం శ్రమజీవులు తాము మరణానంతరం నేత్ర, అవయవ దానానికి అంగీకారం తెలిపారు. మానవీయ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బల్లా గోవింద రాజులు, ఉపాధి కూలీలకు నేత్ర, అవయదానంపై అవగాహన కల్గించిన నేపథ్యంలో శ్రమజీవులు నేత్ర అవయవ దానానికి అంగీకారం తెలిపారు. 90 మంది వాగ్దానం చేశారు. గ్రామీణుల్లో నేత్ర, అవయవదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు పట్ల చైతన్యం కలగడం ముదావహమని గోవిందరాజులు పేర్కొన్నారు.

## వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



**రామభద్రపురం, మే 27 ప్రభాతవార్త :**
శాఖా గ్రంధాలయం రామభద్ర పురంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం విద్యార్థినీ, విద్యా ర్థులకు ముందుగా అధితిగా వచ్చిన తారాపురం బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ వారికి దేశ నాయకుల గురించి, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అనంతరం విద్యార్థినులకు దేశభక్తి గీతాలపై పోటీని నిర్వహించడం జరిగింది. తరువాత కాసేపు క్యారెమ్స్ ఆడటం జరిగింది. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్యూలు

**బొబ్బిలి, మే27 ప్రభాత వార్త :**
స్థానిక ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలోజూన్ నెల 1న క్యాంఫస్ ఇంటర్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రన్సిపాల్ వాసుదేవరావు తెలియజేసారు. ఈఇంటర్యూలు హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ఎన్ లేబరేటరీకు చెందిన ప్రవేట్‌లిమి టెడ్ కంపెనీ వారు బిఎస్సీ కెమిస్ట్రీ2020నుంచి 23వరకు పాస్ అయిన అర్హులన్నారు.ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉదయం 10గంటలకు ఇంటర్యూలు నిర్వహిస్తారని అన్నారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ బొబ్బిలి నందు జరుగుతుందన్నారు.

## ఇకపై వేగవంతంగా పనులకు బిల్లుల చెల్లింపులు

### ప్రతివారం చేసిన పనులు రికార్డు చేయండి – కన్వెర్జన్స్ పనులపై మంత్రి బొత్స ఆదేశాలు



**విజయనగరం, మే27 (ప్రభాత వార్త) :**
ఉపాధిహామీ కన్వెర్జెన్స్, గడప గడపకు మన ప్రభుత్వం వంటి కార్యక్రమాల కింద మంజూరైన పనులకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లుల చెల్లింపును వేగవంతం చేస్తోందని అందువల్ల ఈ కార్యక్రమాల కింద చేపట్టిన పనులను రికార్డు చేయడం, బిల్లులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం తదితర ప్రక్రియ తక్షణం పూర్తిచేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వచ్చే నాలుగు నెలల కాలంలో ఈ కార్యక్రమాల కింద చేపట్టిన పనులకు బిల్లుల చెల్లింపులో సమస్యలు వుండబోవని, అందువల్ల జిల్లాలో చేపట్టిన పనులన్నీ పూర్తిచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇంజనీరింగ్ పనులపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉపాధిహామీ కన్వర్జెన్స్ నిధులతో చేపట్టిన పనులను ఇకపై ప్రతివారం రికార్డుచేసి, శనివారం నాటికి ఆన్‌లైన్‌లో బిల్లులు అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ పనులను నమోదు చేయడం, బిల్లులను అప్‌లోడ్ చేయడం వంటి అంశాల్లో ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగాల మధ్య సమన్వయం అవసరమని చెప్పారు. జిల్లాలో ఫస్ట్ సిగ్నెటరీ కింద అప్‌లోడ్ చేసిన రూ.38 కోట్లు, రెండో సిగ్నటరీ కింద అప్‌లోడ్ చేసిన బిల్లులు మరో రూ.12 కోట్లు పెండింగ్‌లో వున్నాయని వాటిని త్వరగా చెల్లించేలా చర్యలు చేపట్టాలని మంత్రి పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర స్థాయి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సూచించారు. ఈ పనులకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి గాని, జిల్లా కలెక్టర్ దృష్టికి గాని ఇంజనీరింగ్ అధికారులు తీసుకువస్తే పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జిల్లాలో మంజూరైన పనులన్నీ వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. మునిసిపల్ ప్రాంతాలు, విద్యుత్ ప్రాంత పంపిణీ సంస్థకు సంబంధించిన పనులకు నిధులు మంజూరు కాలేదని సిపిఓ బాలాజీ తెలిపారు. విద్యుత్ పనులకు సంబంధించి ఇపిడిసిఎల్ సి.ఎం.డి.పృథ్వీతేజతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వమే బిల్లులు చెల్లిస్తున్నందున ముందస్తుగా నిధుల కోసం కోరకుండా మంజూరైన పనులు వెంటనే చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ విషయమై రాష్ట్ర స్థాయిలో అధికారులతో మాట్లాడతామన్నారు. గడపగడపకు కార్యక్రమంలో పనులు చేపట్టేందుకు అవసరమైన సిమెంటు కోసం పనులు చేపట్టేవారితో డిడిలు తీయించాలని చెప్పారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం పనులకు బిల్లుల చెల్లింపుపై కూడా మంత్రి సమీక్షించారు. దీనిపై రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడారు. జిల్లాలో గడపగడపకు మన ప్రభుత్వం కింద 1055 పనులు మంజూరు చేయగా 858 ప్రారంభించడం జరిగిందని పంచాయతీరాజ్ ఎస్ఇ గుప్తా వివరించారు. 83 బిల్లులు అప్‌లోడ్ చేశామన్నారు. ఉపాధిహామీ, గడపగడపకు మన ప్రభుత్వం కింద చేపట్టిన పనులు ఎలా జరుగుతున్నాయో తరచుగా మండలాల్లో పర్యవేక్షించాలని డిపిఓ శ్రీధర్‌రాజా, జిల్లాపరిషత్ డిప్యూటీ సిఇఓ రాజ్‌కుమార్‌లను మంత్రి ఆదేశించారు. జిల్లాలో ధాన్యం సేకరణ పరిస్థితిపై మంత్రి పౌరసరఫరాల అధికారులు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌తో చర్చించారు. రబీ సీజనులో జిల్లాలో పెద్దగా లక్ష్యాలేమీ నిర్దేశించలేదని జెసి పేర్కొన్నారు.

**ఉపాధి హామీలో మొదటి స్థానంలో నిలిచినందుకు అభినందన :**
ఉపాధిహామీ పనుల్లో జిల్లా జాతీయ స్థాయిలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని మంత్రి పేర్కొంటూ అధికారులను అభినందించారు. ఉపాధి పనుల్లో మన జిల్లా ప్రతిఏటా ఉత్తమ పనితీరును కనబరుస్తోందని, అదే పంథాను కొనసాగిస్తూ ఈ ఏడాది జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, సిపిఓ బాలాజీ, పంచాయతీరాజ్ ఎస్.ఇ. గుప్తా, గ్రామీణనీటి సరఫరా ఎస్.ఇ. ఉమాశంకర్, ఇపిడిసిఎల్ ఎస్.ఇ. నాగేశ్వరరావు, డ్వామా పి.డి. ఉమాపరమేశ్వరి, మునిసిపల్ సహాయ కమిషనర్ ప్రసాదరావు, మునిసిపల్ ఇంజనీర్ శ్రీనివాసరావు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ మీనాకుమారి, డి.ఎస్.ఓ. మధుసూదనరావు, డిప్యూటీ సిఇఓ రాజ్‌కుమార్, డిపిఓ శ్రీధర్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### – ఎమ్మెల్యే కళావతి




**వీరఘట్టం, మే 27 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. శనివారం మండలంలోని కిమ్మి గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఉన్న 300 కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి వివరించారు. అమ్మఒడి, వైఎస్సార్ పింఛన్ కానుక, విద్యాదీవెన, వసతిదీవెన, వైఎస్సార్ ఆసరా, డ్వాక్రా అక్కచెల్లెళ్లకు ఇస్తున్న సున్నా వడ్డీ రుణాలు, గ్రామంలో ఏప కుటుంబానికి ఎంతెంత ప్రభుత్వం నుంచి ఈ నాలుగేళ్లలో అందిందో క్షుణ్ణంగా వివరించారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో పేదల అభివృద్ధిని అడ్డుకుంటున్న టీడీపీని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో దుష్ట చతుష్టయముతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒంటరి పోరాటం చేస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్నారని అన్నారు. కిమ్మి, రుషింగి వంతెనను ఎమ్మెల్యే పరిశీలించారు. మరికొద్ది రోజుల్లో కిమ్మి–రుషింగి వంతెనను ప్రారంభించి వీరఘట్టం–వంగర మండల చిరకాల కోరికను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, సర్పంచ్ గురాన రామ్మోహన్‌రావు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి, ఎఎంసి వైస్‌చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్రి లీలాప్రసాద్, కిమ్మి మాజీ సర్పంచ్ గురాన వెంకటరమణ, యు.వెంకంపేట సర్పంచ్ శొంఠ్యాన సింహాచలం, నడిమికెళ్ల సర్పంచ్ దోకల సుజాత శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో ఎల్.కోట విద్యార్థుల ప్రతిభ

**ఎల్.కోట మే27 (ప్రభాత వార్త) :**
మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఏడో తరగతి చదివి 8లోకి వస్తున్న బి.రిషేంద్రకుమార్, జి.భర ద్వాజ్ ఇండోనేపాల్ జాతీయస్థాయి కరాటే పోటీలలో పాల్గొని ప్రతిభ కన బరిచారు. విశాఖలో గల స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో గత మూడు రోజులుగా జాతీయ కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 30 కేజీల విభాగంలో రిషేంద్ర కుమార్‌కు సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. 40 కేజీల విభాగంలో భరద్వాజ్ కూడా సిల్వర్ మెడలను దక్కించుకున్నాడు. ఎస్.కోట కోముది ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఒకటో తరగతి చదువుతున్న గోవిందు తపస్య శర్మ కాటా విభాగంలో బ్రాంజ్ మెడల్, విశాఖ బోయపాలెం యస్ఆర్ స్కూల్‌లో ఎల్‌కేజి చదువుతున్న టి.సాత్విక్‌కు కాటా విభాగంలో గోల్డ్ మెడల్, కుమితి (ఫైటింగ్) యందు కూడా గోల్డ్ మెడల్ గెలుచుకోవడంతో టోర్నమెంట్‌కు వీళ్ళిద్దరూ ప్రత్యేక ఆకర్షకులుగా మిగిలారు. రిషేంద్రకుమార్, భరద్వాజులకు కుమితి (ఫైటింగ్) కొనసాగుతుంది. విజేతలతో పాటు వారికి తర్ఫీదు ఇస్తున్న సీనియర్ శిక్షకులు రాజు మాస్టర్‌ను విక్టరీ షుటోకాన్ కరాటే అసోసియేషన్ పౌండర్, ఆల్ ఇండియా చీఫ్ ఎగ్జామినర్ ఆర్.మల్లికార్జునగౌడ్ ఈ సందర్భంగా అభినందించారు. ఆర్గనైజర్ సి.హెచ్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఇండోనేపాల్ అంతర్జాతీయ కరాటే పోటీలలో ఆ అసోసియేషన్ ముఖ్య శిక్షకులు (కియో సభ్యులు) ఎం.సంజయ్ (సింగం), ఎం.వెంకటేష్, టి.సాయికుమార్, తులసిరావు, కె.సాయికిరణ్ అరుణకుమార్, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

## మహానాడుకు బయలుదేరిన వంగర దేశం నాయకులు




**వంగర, మే27 (ప్రభాత వార్త) :**
రాజమండ్రిలో జరుగబోతున్న మహానాడుకు వంగర దేశం నాయకులు భారీగా బయలు దేరారు. ఉదయం బస్సుతో బయలు దేరిన తెలుగుదేశం సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసీ మాజీ చైర్మన్ పైల వెంకటరమణ, పార్టీ అధ్యక్షులు బెజ్జిపురపు త్రినాధులు, రాష్ట్ర టీడీపీ నాగ వంశ సాధికారత సభ్యులు మద్దిల రమణి, రాజాం నియోజక వర్గ బీసీ సెల్ ఉపద్యాక్షురాలు గంట పద్మ, తెలుగు దేశం నాయకులు, రాంబాబు, లెంక సింహాలు, ఎలకల దుర్గాప్రసాద్‌రావు, ఆలుబిల్లి వెంకటనాయుడు, ఈశ్వరరావు, బుచ్చిన్నాయుడు, అలుబిల్లి కిషోర్, బెనర్జీ తదితరులు వెళ్లినవారిలో ఉన్నారు.

# సంతోషం మన చేతల్లోనే ఉంటుంది

## ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

ఏయూ, మే 27, ప్రభాతవార్త




సంతోషం మనిషి చేతల్లోనే ఉంటుందని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. శనివారం ఉదయం సైకాలజీ విభాగంలో హ్యూమన్ హాపీనెస్ (కాగ్నిటివ్ బిహేవియర్ థెరఫి) అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమస్య ఉత్పన్నం అయినప్పుడు చికిత్స చేయడం కంటే సమస్య ఎదురవకుండా చూడటం ప్రధానమన్నారు. ఈ దిశగా పాఠశాల స్థాయి నుంచి చిన్నారులను సిద్ధం చేయాలన్నారు. మానసిక నిపుణులు దీనికి అసరమైన శిక్షణ కల్పించాలని సూచించారు. తద్వారా మంచి పౌరులను తీర్చిదిద్దడం మానవ ఆనందం ఆరోగ్యం సంరక్షించడం సాధ్యపడుతుందన్నారు. ఇతరులతో పోల్చుకుంటూ మనం మన సంతోషాన్ని కోల్పోతున్నామన్నారు. సంతోషానికి అంతర్గత ప్రేరణే ప్రధానమన్నారు. చిన్న కుటుంబాలతో సంతోషం కొంత తగ్గిపోతోందన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య ఎం విఆర్ రాజు మాట్లాడుతూ ఒత్తిడి కారణంగా బి.పి, షుగర్ వంటి వ్యాధులు పెరిగిపోతున్నాయన్నారు. మంచి మానవ సంబంధాలను కలిగి ఉండటం ఎంతో ప్రధానమన్నారు. వైద్యంతో పాటు కాగ్నిటివ్ బిహేవియర్ థెరపి అందిస్తే మంచి ఫలితాలు సాధ్యపడుతాయన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె శ్రీనివాసరావు మానసిక సమస్యలు ఉత్పన్నం అయినపుడు చికిత్స కు వెళ్లడానికి వెనుకంజ వేయడం సరికాదన్నారు. మంచిగా ఆలోచించడం మంచిగా పనిచేయడం సంతోషాన్ని ఇస్తుందన్నారు. నిపుణుల ప్రసంగాలు ఎంతో ఉపయుక్తగా నిలుస్తాయన్నారు. ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల విభాగాధిపతి డాక్టర్ సి.రాధకాంత్ మాట్లాడుతూ నేడు టెలి సెక్రియార్టీ అందు బాటులోకి వచ్చిందన్నారు. ఆలోచనలు, మనస్సు, ప్రవర్తన సక్రమంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ మానసిక ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రామిరెడ్డి తదితరులు ప్రసంగించారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

# దుక్క కుటుంబ ప్రార్ధన కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలో దుక్కవానిపాలెం గ్రామంలో దుక్క వారి కుటుంబ ప్రార్ధన కార్యక్రమంలో విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో భాగంగా పాలు కొలత, పాలల్లో బియ్యం కలుపుట వంటి అనేక దేవుని కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దుక్క వారి కుటుంబ సభ్యులు ఆయనకు శాలువా వేసి వంశీకృష్ణ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, దుక్కవారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధికి మంత్రి కారుమురి నాగేశ్వరరావు విరాళం



ఆరిలోవ, మే 27, ప్రభాతవార్త

జీవీయంసీ 12వ వార్డు పరిధిలోగల తోటగరువు ప్రాంతంలో నేడు ప్రారంభంకానున్న శ్రీకృష్ణా ఆలయాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు కారుమురి నాగేశ్వరరావు శనివారం సందర్శించారు. అనంతరం ఆలయం అభివృద్ధికి తన వంతుగా రూ. 1.50 లక్షలు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ ఆయనతో పాటు సందర్శించారు.

# ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఐఐటి, నీట్ అకాడమీలలో అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పీఎం పాలెం, మే 27 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్న డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో ఐఐటి/నీట్ అకాడమీలలో అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, విశాఖపట్నం, అనకాపల్లి ఉమ్మడి జిల్లాల సమన్వయ కర్త ఎస్.రూపవతి శనివారం తెలిపారు. కృష్ణా జిల్లాలో ఈడుపుగల్లు, గుంటూరు జిల్లాలో అడవితక్కెళ్లపాడు, కర్నూలు జిల్లాలో చిన్నటేకూరి, విశాఖపట్నం జిల్లాలో సిఓఈ మధురవాడ ఐఐటి, నీట్ అకాడమీలలో వివిధ సబ్జెక్టుల్లో అధ్యాపకులు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు జూన్ 6వ తేదీన వాక్ ఇన్ ఇంటర్వ్యూకు కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, తాడేపల్లి, గుంటూరు జిల్లా నందు హాజరు కావాలని కోరారు. దరఖాస్తు చేసుకోవాలనుకునేవారు వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్://జ్ఞానభూమి.ఏపి.జివోవి.ఇన్‌ను సందర్శించి దరఖాస్తును సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీస్వామి వివేకానంద సంస్థలో అన్నదానం



జగదాంబ, మే 27, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వైఎస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నదా కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండ ప్రసన్నదేవి పుట్టినరోజు సందర్భంగా కొండా రాజీవ్‌గాంధీ, సంజనదేవి పేదప్రజలు 200 మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ మాట్లాడుతూ అన్ని దానల్లోకి అన్నదానం చాలా గొప్పదని, పేద ప్రజల కడపునింపడంలోనే చాలా ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, కొండా రాజీవ్‌గాంధీ సంజన దేవి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# అలరించిన దేవి సుస్వరాలు

జగదాంబ, మే 27, ప్రభాతవార్త



దేవీ సుస్వరాలు సాంస్కృతిక సంగీత సేవా సంస్థ వేణుమాధవా శీర్షికన డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం సాయంత్రం నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం సంగీతప్రియులను అలరించింది. గాయకులు రమేష్‌పట్నాయక్, గాయనీ శ్రీదేవి పాడిన ప్రేమ బృందావనం, బొమ్మిడి సత్యనారాయణ, లయ పాడిన ఒక లైలా కోసం, సూర్యప్రకాష్, మాధురిపాడిన జిల్లాయిలే జిల్లాయిలే, ఎమెస్మాధవ్, సాత్వీక పాడిన పంచదార బొమ్మ,నర్సింగ్, శ్రీదేవి పాడిన మధురమైన రేయిలో, మహమ్మద్‌ఖాన్, శ్రీదేవి పాడిన ముద్దిమ్మంది ఓ చామంతి, హేమంత్‌కుమార్, లత పాడిన ప్రియతమా నను... తదితర చక్కని గీతాలు ఆలపించి స హృదయాలను రంజింపచేసారు. ముందుగా సంగీత కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్‌ఖాన్, సోసల్ మీడియా రాష్ట్ర అద్యక్షులు సన్‌మూర్తి, ఘంటసాల స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి చెన్నా తిరుమలరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# జిల్లాలో 301 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ప్రతిపాదనలకు ఆమోదం

## జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త



జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో విధులు నిర్వహించుచున్న 301మంది జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్ ప్రతిపాదనలను ఆమోదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ డా. ఎ.మల్లిఖార్జున తెలిపారు. కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం ఉదయం జిల్లా కలెక్టర చైర్మన్ డిఎంఎసి, అధ్యక్షతన జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సంబంధించి విషయాలను చర్చించడం జరిగిందని అందులో భాగంగా త్వరలో అక్రిడిటేడ్ జర్నలిస్టులకు వైద్యశిబిరాన్ని నిర్వహించడానికి చర్యలు చేపట్టవలసినదిగా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.రాజేష్‌ను ఆదేశించారు. ఇప్పటివరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ప్రభుత్వ ఉత్తర్వులు 38, తేది 30 తేదీ మార్చి ననుసరించి దరఖాస్తు చేసుకొని సదరు దరఖాస్తులను జిల్లా పౌర సంబంధాల కార్యాలయానికి అందజేయాలని అన్నారు. అంతకుముందు జిల్లాలో నూతనంగా ఏర్పాటు కాబడిన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కె రాఘవేంద్రరెడ్డి ఎన్ఎస్ఆర్ కె బాబురావు, ఎమ్ చిట్టిబాబు, ఎస్ అనురాధ, డి రాణి, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ మోహనలక్ష్మీ, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ కెవివిఎస్ఎన్ రాజేశ్, ఆర్‌టిసి డిప్యూటీ ఈసిటిఎమ్ జి.సత్యనారాయణ, కన్వీనర్ మెంబర్ వి.మణిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో పి.హెచ్.డి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రుషికొండ, మే 27, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగుళూరు ప్రాంగణాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు గీతం రీసెర్చి అండ్ కన్సల్టెన్సి డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మశీ, మేనేజ్‌మెంట్, లా సామాజిక శాస్త్ర విభాగాలలో పిహెచ్‌డి ఫుల్‌టైమ్ ప్రవేశాలకు రీసెర్చి ఎంట్రన్స్ టెస్ట్ (ఆర్‌సెట్)ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలో లభించే మార్కుల ఆధారంగా వ్యక్తిగత ఇంటర్వ్యూలను నిర్వహించి అర్హులైన వారికి ప్రవేశం కల్పిస్తామన్నారు. ఆసక్తి గల వారు గీతం వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకుని జూన్ 10వ తేదీలోగా ఆన్‌లైన్ లో దరకాస్తులు సమర్పించాల్సిందిగా సూచించారు.

### ఎమ్.వి.వి.ఎస్.మూర్తి రీసెర్చి ఫెలోషిప్

గీతం పిహెచ్‌డి ప్రవేశాలు పొందిన వారిలో ప్రతిభ గల వారిని ఎంపిక చేసి వారికి నెలకు రూ. 40వేల చొప్పున డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి ఎక్సలెన్స్ రీసెర్చి ఫెలోషిప్‌ను మూడేళ్ళ పాటు అందజేస్తామని తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త



దిబ్బపాలెం (తలారివానిపాలెం) శ్మశాన వాటికలో 30 లక్షల రూపాయల నిధులతో మౌలిక సదుపాయాలు కల్పనకు గాను గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. శ్మశాన వాటిక చుట్టూ ప్రహారీ, అస్తవ్యస్తంగా ఉన్న భూమిని చదును చేసి దహనం చేసేందుకు షెడ్డు ప్రజలు సేద తీరేందుకు విశ్రాంతి భవనం తాగునీటి సదుపాయం కల్పించేందుకు ఈ నిధులను వినియోగించనున్నారు. జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి నిర్వాసిత కాలనీ దిబ్బపాలెం సచివాలయ పరిధిలోని దిబ్బపాలెం సచివాలయ పరిధిలోని దిబ్బపాలెం (తలారివానిపాలెం) శ్మశాన వాటికలో 85వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఇళ్లపు వరలక్ష్మి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో సమస్యలను గుర్తించి ప్రాధన్యత క్రమంలో క్రమంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతుందని అన్నారు. ఇప్పటికే 80శాతం వసతులను కల్పించడం జరిగిందని మిగిలిన అరకొర సమస్యలను కూడా కొద్ది నెలలో పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఎటువంటి సమస్యనైనా పరిష్కరించే ధ్యేయంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఎటువంటి సమస్యనైనా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఇళ్లపు వరలక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ వార్డు పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు గాను ఎమ్మెల్యే నాగిరెడ్డి ఎంతగానో సహకారం అందజేస్తున్నారని కొనియాడారు. ప్రతి సమస్య పరిష్కర దిశగా ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాదు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యలమంచిలి అప్పారావు సీనియర్ నాయకులు నక్క రమణ బాబు, ఇల్లపు కొండలరావు, యలమంచిలి కృష్ణప్రసాద్, జి రామారావు, జీవీఎంసీ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిచ్చగాడికి విశేష ఆదరణ

## హీరో విజయ్ ఆంటోనీ

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త



తాను నటించిన బిచ్చగాడు-2 సినిమాను విశేషంగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు అభినందనలు అని తమిళహీరో విజయ్ ఆంటోనీ అన్నారు. విశాఖలో జరిగిన సక్సెస్ టూర్‌లో భాగంగా ఆయన శనివారం జగదాంబ థియేటర్ ఓ మేట్నీ షో విరామ సమయంలో ప్రేక్షకులతో మాట్లాడారు బిచ్చగాడు నీ మించి బిచ్చగాడు-2 విజయవంతం అవ్వడం సంతోషంగా వుంది అన్నారు. ఈ రెండు సినిమాలు తెలుగులో సూపర్‌హిట్స్ కావడం ఆనందంగా వుంది అన్నారు. ఆర్‌కే బీచ్‌లో సాయంత్రం జరిగే సక్సెస్ మీట్‌లో విశాఖ ప్రజలు పాల్గొనాలి అని ఆయన కోరారు. డిస్ట్రిబ్యూటర్ ప్రతినిధి సురేష్, పూర్వి పిక్చర్స్ ఆధినేత నాయుడు మాట్లాడుతూ ఆంధ్రాలోనే అతి పెద్ద థియేటర్ అయిన జగదాంబలో బిచ్చగాడు-2 సినిమా విజయవంతంగా హౌస్‌ఫుల్ అవుతున్నాయి అని అన్నారు. కథ బాగుంటే హీరో ఎవరు అయినా సరే సినిమా హిట్ అవుతుంది. ఈ కార్యక్రమంలో థియేటర్ అధినేత వేగి జగదీష్‌కుమార్, థియేటర యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తమ సమస్యలు పరిష్కరించని ప్రభుత్వంపై పోరాటమే శరణ్యం

## ఎపి ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి జి.అస్కార్‌రావు


జగదాంబ, మే 27, ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కరించని ప్రభుత్వంపై పోరాటమే శరణ్యం అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఆస్కార్‌రావు హెచ్చరించారు. శనివారం ఉదయం జివిఎంసి మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన రిలే నిరాహారదీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.అప్పారావు మాట్లాడుతూ ఉద్యోగుల విషయంలో మాట తప్పిన ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కేశారన్నారు. జిపిఎఫ్ సొమ్మును దొంగిలించారని, జిపిఎఫ్‌కి వడ్డీలు కడుతున్నామన్నారు. ఇదేమి ప్రభుత్వం ఇదేమి పాలన, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ పై నోరు విప్పని సిఎం, తక్షణమే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, జిపిఎఫ్ ఖాతాలో సొమ్ము జమచేయాలని, డిఎలను వెంటనే విడుదల చేయాలని, డిఎలు పెండింగ్ పెట్టకుండా ఇవ్వాలని, ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. తమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దశలవారి ఆందోళనలో అక్టోబర్ 31 వరకు కొనసాగిస్తామన్నారు. అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే పోరాటానికి సిద్ధమవుతామన్నారు. నవంబర్ నెల నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామన్నారు. 160 ఉద్యోగ సంఘాల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నాయన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎస్.వి.రమణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దృష్టి సారించాలన్నారు. జీతంకోసం ఎదురుచూసే పరిస్థితిలో ఉద్యోగులు దిగజారడం బాధాకరమన్నారు. ఉద్యోగుల సంక్షేమం వారి భద్రతపై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నగర అధ్యక్షుడు కుసుమంచి కృష్ణాజి, వివిధ శాఖల గ్రూప్‌వన్ అధికారుల నుంచి నాల్గోతరగతి ఉద్యోగుల వరకు పాల్గొన్నారు.

# వాడపల్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త



జగన్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలని వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి (స్కిల్ ట్రైనింగ్ జాబ్ ఫెయిర్) కుటుంబ సభ్యులతో శనివారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం చైర్మన్ ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల మనస్సును గెలిచారన్నారు. ఈ నేపథ్యంలో నే మళ్ళీ సీఎంగా జగన్మోహన్‌రెడ్డి చూడాలని స్వామివారిని కుటుంబ సభ్యులతో దర్శించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి నియోజకవర్గంలో స్కిల్‌ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. అదేవిధంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం ప్రతి పార్లమెంట నియోజకవర్గం పరిధిలో జాబ్ మేళాలు నిర్వహించనున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు భార్య, మిలీనియం సాఫ్ట్ వేర్ సొల్యూషన్ డైరెక్టర్ నల్లమల్లి శ్రీవిద్య, కుమార్తె కాజలి, దేవస్థాన చైర్మన్ డైరెక్టర్లు సూపరిండెంట్ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు కాదు.... మహానటుల నాడు!

## ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి




విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త

చంద్రబాబు ఆధ్వర్యంలో జరుగుతున్నది మహానాడు కాదని అది మహానటుల నాడు అని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణీ దుయ్యపట్టారు. నాకంటే చంద్రబాబు గొప్ప నటుడు అని ఏనాడో ఎన్టీఆర్ చెప్పారని ఆమె గుర్తు చేశారు. మ్యానిఫేష్టో గురించి మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబునాయుడుకు లేదని ఎన్టీఆర్ పై చెప్పులు వేసిన చంద్రబాబు మహానాడులో ఎలా శతజయంతి వేడుకలు చేస్తారని ప్రశ్నించారు. ఆమె విశాఖలోని వైసీపీ కారా ్యలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ మహానాడులో ఎన్టీఆర్‌కు క్షమాపణ కోరుతూ తీర్మానం పెట్టాలని నిరుద్యోగులు, డ్వాక్రా మహిళలకు క్షమాపణలు పెట్టాలని వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు. ఓట్ల కోసం ఎన్ని కుట్రలు దొంగ తీర్మానాలు పెట్టినా జనం టీడీపీని నమ్మరని ఆమె తేల్చి చెప్పారు. సీఎం జగన్ పాలనలో వ్యవసాయం, విద్య వైద్యంలో ముందుందని స్పష్టం చేశారు. మ్యానిఫెస్టోను పవిత్ర గ్రంధంగా భావించిన నాయకుడు జగనేనన్నారు. అమరావతిలో జరిగిన ఇళ్ల పట్టాల పండగలో సీఎంగా ఆయన మరో విజయం సాధించారని వరుదు కళ్యాణీ అభిప్రాయపడ్డారు. పార్టీలకతీతంగా అక్కడ పేదలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ జరిగిందని, నిన్నటి సభతో అమరావతిలో కూడా టీడీపీ తుడుచు పెట్టుకుపోయినట్టేనని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్‌లో వరల్డ్ ఎమర్జెన్సీ మెడిసిన్ డే

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త




వరల్డ్ ఎమర్జెన్సీ మెడిసిన్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ (ఈఆర్) వైద్యులు అత్యవసర సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యమ్రంలో కాళీమాత టెంపులు, బీచ్ రోడ్డులో ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా సూరినాయుడు ఎమర్జెన్సీ, ట్రామా అవేర్‌నెస్ ప్రాముఖ్యతపై లోతైన సందేశాన్ని అందించారు. భద్రత అనేది ప్రతి వ్యక్తితో మొదలయ్యే సమిష్టి బాధ్యత దాని గురించి మనకు అవగాహన కల్పించడం ద్వారా ఎమర్జెన్సీ రెస్పాన్స్ మన స్వంత జీవితాలను మాత్రమే కాకుండా మన తోటి వారి ప్రాణాలను కూడా మనం రక్షించగలం అత్యవసర సమయాల్లో ప్రతి సెకను గణించబడుతుందని ఎమర్జెన్సీ హెడ్స్ డాక్టర్ హేమేంత్ కుమార్ బూర ఎమెర్జెన్సీ కేసలు గురించి అవగాహన పెంపొ ందించడంలో అత్యవసర పరిస్థితులు వివక్ష చూపవు అవి ఎవరినైనా ఎప్పుడైనా ఎక్కడైనా ప్రభావితం చేయగలవు సంసిద్ధత మనస్తత్వాన్ని స్వీకరించడం ద్వారా అత్యవసర ప్రతిస్పందనపై చురుకుగా జ్ఞానాన్ని వెతకడం ద్వారామనమందరం మనలో మొదటి ప్రతిస్పందనదారులుగా మారగలముసొంత జీవితాలు అని అన్నారు. ఎమెర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ చిత్రంజన్ నాయుడు మాట్లాడుతూ ఆకస్మిక గుండెపోటు బ్రెయిన్ స్ట్రోక్, సెప్సిస్ పాలీట్రామా అనేది ఎవరికైనా మొదటి గంటలో జరిగే చికిత్స గోల్డెన్ ఆవర్. ప్రపంచ ఎమర్జెన్సీ డే వంటి కార్యక్రమాల ద్వారా అత్యవసర సమయాల్లో చురుకైన ప్రతి స్పందనదారులుగా మారడానికి ఈ కార్యక్రమం నిర్వహించారు. హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సోధన్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా సెంటర్ హెడ్ డా.శ్రీధర్ ఆర్థోపెడిక్ సర్జన్స్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ వినయ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ 26వ వార్షికోత్సవ వేడుకలు

విశాఖపట్నం, మే 27, ప్రభాతవార్త

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ తమ 26వ వార్షికోత్సవం సందర్భంగా వినియోగదారులకు ఆకర్షనీయమైన ఆఫర్లను ప్రకటించింది. తమ ఉత్పత్తులను కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారునికి ప్రతిరోజు, వారంతాపూ లక్కీ డ్రా ప్రవేశపెట్టి అందులో గెలుపొందిన వారికి ఎల్‌జీ ఉత్పత్తులను బహుమతిగా ఇస్తుంది. ఈ సందర్భంగా సంస్థ రీజినల్ మేనేజర్ కృష్ణ, బ్రాంచ్ మేనేజర్ యుగంధర్ మాట్లాడుతూ ఈ వేడుకలు జూన్ 30వ తేదీ వరకు జరుగుతాయని, గెలుపొందిన ప్రతి వినియోగదారునికి కృతజ్ఞతలు తెలిపారు.

# అపోలో వైద్యులు డా॥ అబ్దుల్‌ఖాన్‌కు అరుదైన గౌరవం

ఆరిలోవ, మే 27, ప్రభాతవార్త



అపోలో సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు అండ్ హెచ్‌ఓడీ డాక్టర్ అబ్దుల్ ఖాన్‌కు ఎహెచ్‌ఈఆర్ఎఫ్ న్యూఢిల్లీ ద్వారా ప్రొఫెసర్ బిరుదును ప్రదానం చేయడంతో ఆయనకు అరుదైన గౌరవం దక్కింది. మన రాష్ట్రంలో అపోలో ఆసుపత్రికి చెందిన వైద్యులుకి ఈ గౌరవం లభించడం ఇదే తొలిసారి. డాక్టర్ ఖాన్ యుకె లోని ఆర్థోపెడిక్ శిక్షణను పొందారు, తద్వారా 4 పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు సాధించారు. ప్రపంచ వ్యాప్తంగా జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో 60కిపైగా మౌఖిక అండ్ ఇ-పోస్టర్ ప్రెజెంటేషన్లు ఇచ్చారు. బ్రిటిష్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ అండ్ ఎఓ, స్విట్జర్లాండ్తో సహా 14 జాతీయ అండ్ అంతర్జాతీయ వృత్తిపరమైన సంస్థలలో సభ్యుడుగా ఉన్నారు. సుమారు 2 దశాబ్దాలు పాటు విదేశాలలో నైపుణ్యం సాధించి 4సంవత్సరాల క్రితం భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత మన రాష్ట్రంలో మొదటిసారిగా 20 అరుదైన శస్త్ర చికిత్సలు కూడా చేశారు. ప్రొఫసర్ బిరుదుపొందిన డా॥ అబ్దుల్ ఖాన్‌కు అపోలో హాస్పటల్స్ వైజాగ్ యాజమాన్యం మరియు వైద్య సిబ్బంది అభినందనలు తెలిపారు.


CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, V VENKATARAJA LAKSHMI (Old Name) W/o Galla Ramakrishna Prasad resident of 3-199,Old Dairy Farm,Vizag. Change my name from V Venkataraja Lakshmi (Old Name) to Galla Rajya Lakshmi (New Name) hence forth I am being called as Galla Rajya Lakshmi (New Name) W/o GALLA RAMAKRISHNA PRASAD for all purposes.

(Ro.No.8982)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఆశాకార్యకర్త మృతికి సంతాపం



హుకుంపేట, మే 27, ప్రభాతవార్త

మండలంలోని గన్నేరుపుట్టు పంచాయితీ దొంకినివలస గ్రామానికి చెందిన ఆశాకార్యకర్త మజ్జి ఈశ్వరమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు స్థానిక జడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం స్థానిక నాయకులతో కలిసి గన్నేరుపుట్టు గ్రామానికి చేరుకుని మృతురాలి పార్థివ దేహానికి పూలమాలతో నివాళిలు అర్పించారు. అనంతరం కుటుంబానికి పరామర్శించారు. ఆమెకు భర్తతో పాటు ఇద్దరు చిన్నపిల్లలు ఉండడంతో ఆవేదన వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని జడ్పీటీసీ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నైని సతిబాలు, వైస్ఎంపిపి ఎస్.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం

మాధవధార, మే 27, ప్రభాతవార్త



మిషన్ లైఫ్ కార్యక్రమంలో కార్యాచరణ ప్రణాళిక ప్రకారం రవాణా కమీషనర్, ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు వాహనాలను వినియోగించే సమయంలో పర్యావరణాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకంగా వాహనాలను సిగ్నల్ పాయింట్ల వద్ద నిలిపినప్పుడు వాహనం ఇంజిన్‌ను ఆపడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ఇంధనం అనవసరమైన దహనం ఆపడం వలన పర్యావరణాన్ని కాపాడవచ్చునని డి.టి.సి రాజారత్నం తెలియజేశారు. మద్దిలపాలెం కూడలిలో మోటారు వాహన తనిఖీ అధికారులు ప్లకార్డులతో వాహనదారులకు ప్రత్యేకంగా సిగ్నల్ పాయింట్ల వద్ద నిలిపినప్పుడు వాహనం, ఇంజిన్‌ను ఆపాలని ప్రచార కార్యాక్రమం చేపట్టడం జరిగింది. అలాగే రోడ్డు మీద ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, మద్యం త్రాగి వాహనాన్ని నడుపరాదని, తప్పుడు మార్గంలో వాహానాన్ని నడపకూడదని, రహదారి భద్రత నిభంధనలపై కూడా ప్లకార్డులతో వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఆర్.టి.ఓ ఐ.వేణుగోపాలరావు, మోటారు వాహన తనిఖీ అధికారులు ఎం.బుచ్చిరాజు, బి.బాలాజీ రావు, ఆర్ సుదీర్, మోటారు. వాహన తనిఖీదారులు శ్రీనివాస్ యాదవ్, పి.శిరీష, శిరీష దేవి, లలితా పాల్గొన్నారు. మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా తేదీ 27 నుండి 28 వరకు అవగాహన కార్యక్రమాలు, 30 నుండి 31వ తేదీ వరకు పోల్యుషన్ లేని వాహానాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేస్తామని ఉప రవాణా కమిషనర్ రాజా రత్నం తెలిపారు.

## సీతం విద్యార్థినికి ధీరా ఫౌండేషన్ లాప్‌టాప్ బహూకరణ



మాధవధార, మే 27, ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కాలేజ్ బిటెక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని మండల త్రివేణి క్యాంపస్‌లో అత్యధిక మార్కులు సాధించినందుకు అభినందిస్తూ ధీరా ఫౌండేషన్ అధినేత డాక్టర్ బొత్స సందీప్ సమకూర్చిన లాప్ టాప్‌ను మాజీ ఎంపీ డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి విద్యార్థినికి అందజేశారు. ఈ సందర్భంలో ధీరా ఫౌండేషన్ గ్రామీణ విద్యార్థుల ఉన్నతికి పాటుపడుతోందన్నారు. కార్యక్రమంలో సీతం డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు, సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్మూర్తి, కళాశాల సీఎస్ఓ సత్యనారాయణ రెడ్‌క్రాస్ రాము పాల్గొన్నారు.

## జగనన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

### -మండల ప్రత్యేక అధికారిని ఉదయశ్రీ

కోటవురట్ల, మే 27, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం టీ.జగ్గంపేట గ్రామంలో జగనన్న గృహ నిర్మాణ పనులను మండల ప్రత్యేక అధికారిని ఉదయశ్రీ, ఎంపీడీవో చంద్రశేఖర్ పరిశీలించారు. గృహ నిర్మాణం పనులు ప్రతి లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆమె కోరారు. లబ్ధిదారులకు సకాలంలో ఇంటి బిల్లులు అందేలా చూడాలని హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు ఆదేశించారు. ప్రతిరోజు హౌసింగ్ సిబ్బంది జగనన్న గృహ నిర్మాణ పనులను పర్యవేక్షించి లబ్ధిదారులకు ఇబ్బంది కలక్కుంటా సకాలంలో బిల్లులు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, మండల ప్రత్యేక అధికారిని ఉద యశ్రీ, టీ జగ్గంపేట సర్పంచ్ గొర్ల రమణ, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

### మద్ది గ్రామంలో కీ.శే.కంటుబోతు రాంబాబు జ్ఞాపకార్థం

## నాలుగు సిమెంట్ బల్లలు వితరణ



పద్మనాభం, మే 27, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం మద్ది గ్రామపంచాయితీలో ఇటుక బట్టి నిర్వాహకుడు కంటుబోతు పైడిరాజు తన తమ్ముడు కీర్తిశేషులు కంటూ బోతు రాంబాబు జ్ఞాపకార్థం మద్ది గ్రావ ంలో మరిడమ్మ గుడి దగ్గర 2, స్మశానం వద్ద 2 సిమెంట్ బల్లలు రూ.15వేలు విలువ చేసే బెంచ్‌లను వితరణగా కంటుబోతు పైడిరాజు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పద్మనాభ ఎంపీపీ కే.రాంబాబు కంటుబోతు పైడిరాజును అభినందించారు.

## మహానాడుకు తరలివెళ్లిన పద్మనాభం తెలుగు తమ్ముళ్లు



పద్మనాభం, మే 27, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో పద్మనాభం మండలం నుండి పది కార్లలో నాయకులు కార్యకర్తలు శనివారం రాజమండ్రిలో జరిగే మహా నాడుకు వెళ్లారు. సీనియర్ నాయ కులైన మాజీ ఎంపీపీ కేలీలావతి మాజీ జడ్పిటిసి కేదాము వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు రాజమండ్రి మహానాడుకు వెళ్లిన వారిలో ఉన్నారు.

### నేడు పద్మనాభం మండల తెలుగు యువత అధ్యక్షులు కెవి సత్యనారాయణ ఆధ్వర్యంలో

## స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



పద్మనాభం, మే 27, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆ మహనీయుని జన్మదిన వేడుకలు ఆదివారం 10గం.కు జరుగుతాయని పద్మనాభం మండల తెలుగు యువత అధ్యక్షులు కెవి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయితీల నుండి నాయకులు టిడిపి కార్యకర్తలు హాజరై జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.

## నాణ్యమైన నిత్యావసర సరుకులు సరఫరా చేయండి

### జూన్ 12 నాటికి పంపిణీ -19 కెజీబివిలకు టెండరు ఖరారు -అవినీతికి తావులేకుండా బిల్లులు చెల్లింపులు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మే 27, ప్రభాతవార్త

కెజిబివి పాఠశాలలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో జిల్లాలోని 19 కెజిబివి పాఠశాలలకు నిత్యావసర సరుకుల సరఫరాకు టెండర్ల ద్వారా ధరలను నిర్ణయించారు. జంబ్లింగ్ విధానంలో టెండరు ప్రక్రియలో పాల్గొన్న ఏజెన్సీలకు పాఠశాలలను కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12 నాటికి నిత్యావసర సరుకులు, కూరగాయలు, గుడ్లు, పాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. అవినీతికి తావు లేకుండా బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. మూడు నెలలకు మాత్రమే టెండరు ఖరారు చేశామని పేర్కొన్నారు. మూడు నెలల అనంతరం మార్కెట్ ధరలను పరిశీలించి తిరిగి టెండరు నిర్వహిస్తామన్నారు. సరుకుల పంపిణీ పారదర్శకంగా ఉండాలని, నాణ్యమైన సరుకులు పంపిణీ చేస్తే రెండవ సారి అవకాశం కల్పిస్తామని అన్నారు. నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన రెండు రోజుల్లో కెజిబివి స్పెషల్ ఆఫీసర్లు బిల్లులు సమర్పించాలని, అందుబాటులో ఉన్న నిధులను పరిశీలించి వేగంగా బిల్లులు చెల్లిస్తామన్నారు. మిరియాలను స్థానిక రైతుల నుండి కిలో రూ.525 లకు కొనుగోలు చేసి సరఫరా చేస్తే ఆమేరకు బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. కాఫీ, మిరియాలు సాగు చేస్తున్న గిరిజన రైతులను ప్రోత్సహించి గిట్టుబాటు ధరలు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సలీం భాషా, పౌర సరఫరాల శాఖ డిఎం, బి.గణేష్, విశాఖపట్నం సూపర్ బజారు లిమిటెడ్, పివి ఆర్ ట్రేడర్స్, క్లాసిక్ ఎంటర్ ప్రైజెస్, డిసిఎం ఎస్.విజయనగరం, వినాయక ఎంటర్ ప్రైజెస్, ఎన్‌సిసిఎఫ్ వైజాగ్ తదితర ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు బజారును వినియోగంలోకి తీసుకురండి : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్



పాడేరు, మే 27, ప్రభాతవార్త

స్థానిక రైతు బజారును వినియోగంలోకి తీసుకురావాలని ఇన్‌చార్జి సబ్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఆదేశించారు. అంబే ద్కర్ కూడలిలో ఉన్న రైతు బజా రును, రహదారులు భవనాల శాఖ నివాస సముదాయంలో ఉన్న ఖాళీ స్థలాన్ని రెవెన్యూ అధికారులు, ఎంపిడిఓ, సచివాలయం సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. చిరు వ్యాపారులకు మార్కెట్ సదుపాయాలు కల్పించడానికి అనుకూలతలు పరిశీలించి నివేదించాలని సూచించారు. స్థానికంగా మార్కెట్ ఏర్పాటు చేయడానికి సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు తహశీల్దార్ వి.త్రినాధరావు నాయుడు, ఎంపిడిఓ, పంచాయితీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన జీకేవీధి పోలీసులు

గూడెంకొత్తవీధి, మే 27, ప్రభాతవార్త

మండలంలో జెర్రిల పంచాయితీ కొండకించంగి గ్రామంలో జరిగిన హత్య కేసును ఎట్టకేలకే జీకేవీధి పోలీసులు ఛేధించారు. ఈ సందర్భంగా శనివారం జీకేవీధి పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్య కేసు వివరాలను సీఐ అశోక్‌కుమార్ వివరించారు. జెర్రిల పంచాయితీ కొండకించంగి గ్రామానికి చెందిన పూజారి మల్లన్న తన భార్య అనూషకు మధ్య తరచు చిన్న చిన్న ఘర్షణలు జరిగేవి పక్కింటిలో ఉన్న చిన్నారావుతో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో చిన్నారావు కొండపల్లి గ్రామానికి చెందిన సత్య అనే యువతిని వివాహం చేసుకోవడానికి సిద్ధమయ్యాడు. అయితే చిన్నారావు వివాహంతో తనకు ఎక్కడ దూరకమైపోతాడనే అక్కసుతో సత్యను పెళ్లి చేసుకోవద్దని చిన్నారావును అనూష ఒత్తిడి తీసుకురావడంతో తరుచూ ఈ విషయమై సత్య చిన్నారావు, చిన్నరావు తల్లి సీతమ్మతో గొడవలు జరిగేవి అయినప్పటికీ అనూష చెప్పినట్టు వినడం లేదని పెళ్లిచేసుకుంటే నిన్ను గానీ, నీవు చేసుకోబోయే అమ్మాయిని హత్య చేస్తానని పలుమార్లు బెదిరించే ప్రయత్నం చేసింది. ఈ నేపద్యంలో ఈ నెల 25న చిన్నారావుకు సత్యను గిరిజన సాంప్రదాయంలో వివాహం చేసుకోవడానికి బందువులను చిన్నారావు ఆహ్వానించారు. దీంతో కోపంతో ఒక్కసారిగా రగిలిపోయిన అనూష ఈ నెల 24న గ్రామంలో ఉన్నటువంటి బావి వద్ద చిన్నరావు తల్లితో గొడవపడి పెళ్లి చేస్తే నీ కుమారున్ని హత్య చేస్తానని హెచ్చరించింది. దీంతో అదే రోజు సాయంత్రం తన కుటుంబ సభ్యులు ఎందుకు బెదిరిస్తున్న అంటూ చిన్నారావు అనూషను నిలదీశాడు. అయితే సత్యను పెళ్లి చేసుకుంటే నిన్ను చంపేస్తానని మరలా హెచ్చరించింది. దీంతో చిన్నారావు నేను సత్య అనే పెళ్లి చేసుకుంటాను అనడంతో అనూష అతన్ని కొట్టింది. దీంతో చిన్నారావు ఆమె జుట్టు పట్టుకున్నాడు. ఇంతలో అనూష భర్త పూజారి మల్లన్న అక్కడికి రాగానే నన్ను శారీరకంగా లోపర్చుకోవడానికి ఒత్తిడి చేస్తున్నాడని ఒప్పుకోకపోయే సరికి తన జుట్టు పట్టుకున్నాడని భర్తను నమ్మ బలికింది చిన్నారావునుని చంపేద్దామని భర్తను రెచ్చగొట్టడంతో కోపద్రేకుడైన పూజారి మల్లన్న ఒక్కసారి ఇంటిపై ఉన్న కత్తిని తీసుకొని చిన్నారావు మెడపై బలంగా దాడికి చేశాడు. గాయాల పాలైన చిన్నారావు తనను మల్లన్న చంపేస్తున్నాడంటే కేకలు వేశాడు దీంతో అక్కడ పెళ్లి పనులు చేస్తున్న చిన్నారావు బంధువులు పరుగున వచ్చేసరికి మల్లన్న అతను భార్య అనూష అక్కడి నుంచి పారిపోయారు. తీవ్ర గాయాల పాలైన చిన్నరావుని చింతపల్లి ప్రధమ చికిత్స అనంతరం నర్సీపట్నం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా సీఐ అశోక్ కుమార్ కు వచ్చిన సమాచారం మేరకు జి.మాడుగుల పారిపోవడానికి ప్రయత్నిస్తున్న నిందితులు జెర్రిల జంక్షన్ వద్ద పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ అప్పలసూరి వారిని అదుపులో తీసుకొని విచారించగా హత్యకు గల పూర్వపరాలు బయటపడ్డాయి నిందితుని వద్ద హత్యాయుధం కత్తి, రక్తపు మరకలు ఉన్న బట్టలను స్వాధీనం చేసుకుని వీరిద్దరిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు సిఐ అశోక్ కుమార్ మీడియాకు తెలిపారు.

## 29న వైసీపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నర్సీపట్నం, మే 27, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం పార్టీ నాయకులతో శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం గౌరవంగా తలెత్తుకుని జీవించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఇల్లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించి విజయవంతంగా నిర్మించి అందిస్తోందని అయితే, టీడీపీ అధినేత పేదల ఇళ్ల స్థలాలను శ్మశాన వాటికలతో పోల్చడం వారిని దారుణంగా అగౌరవపరిచారని, టీడీపీ దుర్మార్గపు వైఖరిని నిరసిస్తూ వైఎస్సార్ సీపీ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాల్లో భాగంగా నర్సీపట్నంలో ఈనెల 29న ఉదయం 10గం.కు బి.ఎ కాంపౌండ్ నుండి. సిఎంఆర్ షాపింగ్ మాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## తహశీల్దార్ కార్యాలయం అధికారుల తీరు బ్రిటిష్ కాలం నాటి అధికారులను తలపిస్తోంది



నర్సీపట్నం, మే 27, ప్రభాతవార్త

నర్సీపట్నంలో గల తహశీల్దార్ కార్యాలయం బ్రిటిష్ కాలం నాటి కట్టడము మాత్రమే కాదు, పౌరుల అర్జీలపట్ల అక్కడ అధికారుల వైఖరి కూడా బ్రిటిష్ కాలం నాటి అధికారులను తలపిస్తోంది అని, ఆ వైఖరి మార్చుకోవాల్సిన అవసరం ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతైనా అవసరమని లేనియెడల పౌరుల విశ్వాసాన్ని కోల్పోతారని బహుజన ఐక్య వేదిక నాయకులు ఎం.చిట్టియ్య, దేముడు తెలిపారు. శనివారం నర్సీపట్నం మండల కేంద్రంలో మండల తహశీల్దార్ కార్యాలయంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సర్వేయర్ దగ్గరున్నటువంటి ఫైల్ గురించి ఇన్‌చార్జిగా ఉన్నటువంటి డిప్యూటీ తహశీల్దార్, నర్సీపట్నం వారిని కలిసి గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్నటువంటి ఒక చిన్న పని మన ఆఫీసులో ఎందుకు పూర్తి కావడం లేదు? దానికి గల కారణాలు ఏమిటి? అని అడగడం జరిగింది. అదేవిధంగా భారతదేశంలో పౌరులు ఎవరైనా ఒక కార్యాలయానికి వచ్చినప్పుడు కార్యాలయంలో జరగవలసినటువంటి పౌర సేవలు ఏవైతే ఉన్నాయో ఆ సేవలకు ప్రతి ఆఫీసులోని ఒక టైం లిమిట్ అనేది. పెట్టి సకాలంలో అవినీతికి ఆస్కారం లేకుండా లంచాలకు తావు లేకుండా పనిచేసి పెట్టడం అనేది అధికారులుగా ప్రథమ కర్తవ్యం అనీ, ప్రతి ఆఫీసులోను ఆ పారదర్శకత, జవాబు దారీతనంతో కూడిన పౌర సేవల పత్రం ప్రదర్శించబడి ఉండాలి. కానీ దానికి విరుద్ధంగా నర్సీపట్నం తహశీల్దార్ కార్యాలయంలో పౌర సేవల పత్రం ఎక్కడ కూడా లేదు. ఒక పని ఎన్ని రోజుల్లోగా పూర్తి చేయాల్సి ఉందో కూడా తెలుసుకునే హక్కు సాధారణ అర్జీదారులకు కూడా ఉంది. కానీ అధికారులు దాటవేత ధోరణికి అర్జీదారులు కాళ్లు అరిగేటట్లు మండల కార్యాలయానికి తిరగాల్సి వస్తుందన్నారు. సాక్షాత్తు కలెక్టర్ ఆఫీస్ కార్యాలయంలోనే పౌర సేవలు పత్రం ఉంటుంది. కానీ ఇక్కడ లేకపోవడం బాధాకరం. కావున ఇప్పటికైనా ఇటువంటి అవకాశాన్ని ఈ నర్సీపట్నం మండల కేంద్రంలో గల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో పందులు బురదలో దొర్లుతూ మల మూత్రాలు విసర్జిస్తున్నాయి అని పరిసరాల పరిశుభ్రత పాటించే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ బహుజన ఐక్య వేదిక ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగాధర, నాగరాజు, అప్పారావు, నాని, మెలిపాక శివ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ కాలేజీలో ఇంటర్వ్యూలు

నర్సీపట్నం, మే 27, ప్రభాతవార్త

ఈనెల 29న అప్రెంటీస్ మేళా నర్సీపట్నం ఐటిఐలో ఈనెల 29న (సోమవారం) అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ పరమేశ్వర రావు తెలిపారు. ఎలక్ట్రికల్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్ బ్రాంచ్లలో ఉత్తీర్ణత సాధించి 18 నుంచి 23 ఏళ్ల వయసు కలిగిన వారు అర్హులన్నారు. ఎంపికైన వారికి 13,550 చెల్లిస్తారని తెలిపారు. ఆరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3గం.ల వరకు జరిగే ఇంటర్వ్యూలకు అభ్యర్థులు ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరుకావాలని సూచించారు.

## మాడుగుల మోదకొండ అమ్మవారి జాతరను విజయవంతం చేయండి

మాడుగుల, మే 27, ప్రభాతవార్త



ఈ ప్రాంత ఇలవేల్పు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ మాడుగుల అమ్మవారి జాతర మహెూత్సవాన్ని విజయవంతం చేయాలని అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల అప్పలరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు ఎస్.శ్రీనివాసరావు డి.సూర్యా రావు, బిహెచ్ పైడయ్య నాయుడు తదితర సభ్యులతో కలసి ఆయన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వచ్చేనెల ఆరవ తేదీన మాడుగుల అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఎందుకు సంబంధించి ఈనెల 28వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 28న అమ్మవారి ప్రదర్శన, 29న మరో సాంస్కృతి కార్యక్రమం, 30వ తేదీ నుంచి జూన్ ఒకటో తేదీ వరకు నాటక కళా పరిషత్ వారి ఆహ్వానపు నాటక పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు మాడుగుల రాజావారి కోటలో సురభి నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. అలాగే అమ్మవారి జాతర రోజున ఆంధ్ర తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల చెందిన వివిధ జట్లతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నెల వేషాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పండుగ రోజున కూడా వీధి వీధినా కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమ్మవారి తిరువీధి ఉత్సవం, భారీ విద్యుత్ సెట్టింగ్స్, మందు గుండు సామాగ్రి వంటి వాటితో అమ్మవారి జాతర అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు కాబట్టి రాష్ట్ర నలుమూలలో గల అమ్మవారి భక్తులు ప్రజలు జాతరకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## అనకాపల్లి డిఎస్పి ఆధ్వర్యంలో శాంతి సమావేశం

చోడవరం, మే 27, ప్రభాతవార్త



అనకాపల్లి డిఎస్పి సుబ్బరాజు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం చోడవరం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముద్దుర్తి, ఎం.కొత్తపల్లి గ్రామాలు చెందిన పెద్దలు, ముఖ్య నాయకులు, ఇరువర్గాల వారితో సమావేశం నిర్వహించారు గ్రామాల్లో ఏ విధంగా కూడా ఘర్షణలకు తావు లేకుండా చూడాలని ఇరు గ్రామాల ప్రజలకు సూచించారు. చిన్నచిన్న తగాదాలు ఏమైనా చోటు చేసుకుంటే వాటిని గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలి తప్ప వాటిని పెద్దగా చూపవద్దని సూచించారు. ఈనెల 26వ తేదీ రాత్రి ముద్దుర్తి గ్రామంలో జరిగిన సంఘటన, అలాగే ఎం.కొత్తపల్లి గ్రామంలో జరిగిన సంఘటన ఆధారంగా ఆయ గ్రామాల్లో ఎటువంటి ఆందోళన పరిస్థితులు ఎదురవకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త దృష్ట్యా గ్రామాల ప్రజలతో శాంతి సమాసం నిర్వహించి వారిలో అవగాహన కల్పించారు. అయితే ఆ రెండు సంఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ ఇరు వర్గాల మధ్య సఖ్యత కుదిరించేందుకు ఈ సమావేశం నిర్వహించినట్లు చోడవరం సిఐ బి.శ్రీనివాసరావు చెప్పారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

చింతపల్లి, మే 27, ప్రభాతవార్త



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లి మండలం లోతుగెడ్డ గ్రామ సచివాలయం పరిధిలో చౌడురాయి, మేడూరు, రామారావుపాలెం గ్రామాలలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు ఈ కార్యక్రమంలో భాగంగా 245 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల వద్దకు నేరుగా శాసనసభ్యులు వచ్చిన సమయంలో ప్రజలు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఆమెకు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు నేరుగా గడపగడపకు తిరుగుతూ గిరిజన సమస్యలు పరిష్కరించిన సందర్భాలు ఇదివరకు ఎన్నడూ లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ప్రజాప్రతినిధులు ఎవరూ గ్రామాల్లో ఇప్పుడు జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం స్థాయిలో ఇదివరకూ ఎన్నడు తిరగలేదని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా పారదర్శకమైన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలంతా కృతజ్ఞతా భావాన్ని తెలియజేస్తున్నారని ఆ విషయం తాను గడపగడపకు తిరుగుతున్న సమయంలో స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. సంక్షేమ ఫలాలను గాని, ప్రభుత్వం నుంచి రూపాయి కూడా పొందినటువంటి కుటుంబాలు ఈరోజు మూడు నుంచి నాలుగు లక్షల వరకు లబ్ధి పొందుతున్నటువంటి పరిస్థితి కనబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోతురాజు బాలయ్య వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు మోరి రవి, సర్పంచ్ చింతర్ల సునీల్, ఎంపీటీసీ పాంగి బాబురావు, ఉపసర్పంచ్ కొర్ర ప్రసాద్, సర్పంచ్ కొర్ర లలిత కుమారి, ఎంపీటీసీ కోరాబు మీనాకుమారి, నాయకులు శ్రీరాములు, నూకరాజు, బెన్నయ్య, టీ లోవా, వంతల భాస్కరరావు, వంతల సూరిబాబు, సచివాలయ కన్వీనర్ వంతల భాస్కరరావు, లోవరాజు, సీనియర్ నాయకులు సింహాచలం, వీరన్నపడాల్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యంతో పట్టుబడిన వ్యక్తి అరెస్టు

నక్కపల్లి, మే 27, ప్రభాతవార్త



మండలంలోని డొంకాడ గ్రామంలో మద్యం వికరిస్తుండగా ఒక వ్యక్తిని నక్కపల్లి పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై శిరీష ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా డి.కనకా రావు అనే వ్యక్తి ఇంట్లో 19 సీసాలతో పట్టు పడ్డాడు. మద్యం సేసాలతో పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు.



## వివాహిత అదృశ్యం

ఎస్.రాయవరం, మే 27, ప్రభాతవార్త

దార్లపూడి గ్రామానికి చెందిన తన కుమార్తె లాడ మణి కనిపించడం లేదని ఆమె తల్లి మంగి ఎర్రయ్యమ్మ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎర్రయ్యమ్మ తెలిపిన వివరాల ప్రకారం రోలుగుంట మండలం బుచ్చయ్యపేట గ్రామానికి చెందిన తన చిన్న కుమార్తె మణిని ఎస్.రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి చెందిన రాజారావుకి ఇచ్చి వివాహం జరిపించారని మద్యానికి బానిస అయిన తన అల్లుడు రాజారావు తరచూ మద్యం సేవించి తన కుమార్తెను వేధించేవాడని, ఎన్నిమార్లు చెప్పినా తన తీరు మార్చుకోకపోవడంతో రెండు సార్లు తన కుమార్తె ఇల్లు విడిచి వెళ్ళిపోయిందని, మరలా సర్దిచెప్పి తీసుకువచ్చామని, ఐన తన అల్లుడు రాజారావు తీరు మారలేదని తెలిపారు. ఇదే క్రమంలో తన కుమార్తె మణి ఏడు సంవత్సరాలు గల తన మనవరాలును తీసుకుని ఇల్లు విడిచి వెళ్ళిపోయిందని తన అల్లు రాజారావు 24న సుమారు రాత్రి పదిగంటల సమయంలో తెలియపరిచాడని, అప్పటినుండి బందువులకు సమాచారం అందించి చుట్టుపక్కల వెతికినప్పటికి ఎటువంటి ఆచూకీ లభించలేదని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్.రాయవరం పోలీసులు తెలిపారు.


## విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి

### పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు



ఎస్.రాయవరం,మే 27, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ఏర్పాటు చేసిన ప్రజా సంక్షేమ ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని, ఇటువంటి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ నెల 30వ తారీకుకి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభ తరుణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా 29న పాయకరావుపేటలో గల పాండురంగస్వామి గుడి వద్ద నుండి పార్టీ శ్రేణులతో బైక్ ర్యాలీ చేపడుతున్నామని, అలాగే 30న ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు సెంటర్లో ఒక బహిరంగ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. జగనన్న జనరంజక పాలనలో చేస్తున్న అభివృద్ధి పనులు, పలు సంక్షేమ పథకాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తామని, అలాగే తెలుగుదేశం పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలకు తెలియజేస్తామని కావున ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



ఈ సమావేశంలో రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి, మౌళిక సదుపాయాలసంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పాయకరావుపేట వైకాపా అధ్యక్షులు ధనిశెట్టి బాబురావు, సొసైటి అధ్యక్షులు కోవిరి రమణ, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రామరాజు, సర్పంచులు మల్లె లోవరాజు, అప్పన్న, పార్టీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వర్రావు, శ్రీపతి రాజు, మామిడి చంటి, బాబురావు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

### మండల ప్రత్యేక అధికారిని ఉదయశ్రీ

కోటవురట్ల, మే 27 ప్రభాతవార్త



కోటవురట్ల మండలం టీ.జగ్గంపేట గ్రామంలో జగనన్న గృహ నిర్మాణ పను లను మండల ప్రత్యేక అధికారిని ఉద యశ్రీ, ఎంపీడీవో చంద్రశేఖర్ పరిశీలించారు. గృహ నిర్మాణం పనులు ప్రతి లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆమె కోరారు. లబ్ధిదారులకు సకాలంలో ఇంటి బిల్లులు అందేలా చూడాలని హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు ఆదేశించారు. ప్రతిరోజు హౌసింగ్ సిబ్బంది జగనన్న గృహ నిర్మాణ పనులను పర్యవేక్షించి లబ్ధిదారులకు ఇబ్బంది కలక్కుంటా సకాలంలో బిల్లులు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, మండల ప్రత్యేక అధికారిని ఉదయశ్రీ, టీ జగ్గంపేట సర్పంచ్ గొర్ల రమణ, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బ్రిజ్‌భూషణ్ మాటలు అర్థం లేనివి..

## అతన్ని అరెస్టు చేయాలి:

## రెజ్లర్లకు రామ్‌దేవ్ బాబా సపోర్ట్



**న్యూఢిల్లీ, మే 27:** లైంగిక వేధింపుల ఆరోపణలపై భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్) అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌ను అరెస్టు చేయాలంటూ గత కొంతకాలంగా స్టార్ రెజ్లర్లు ఢిల్లీలో నిరసన కొనసాగిస్తున్నారు. తాజాగా దీనిపై ప్రముఖ యోగా గురువు రామ్‌దేవ్ బాబా స్పందించారు. కుస్తీ యోధులకు తన మద్దతు ప్రకటించారు. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ రెజ్లర్లు దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలుపుతున్నారు. ఈ పరిస్థితి రావడం సిగ్గుచేటు. వేధింపులకు పాల్పడే వ్యక్తుల్ని వెంటనే అరెస్టు చేసి, జైల్లో పెట్టాలి. ఆ వ్యక్తి మహిళల గురించి చెత్తగా మాట్లాడుతున్నాడు. అతడి తీరు ఖండించదగినది అని అన్నారు. అలాగే ఢిల్లీ పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ, ఇంకా అరెస్టు చేయకపోవడంపై మీడియా ప్రశ్నించగా, తాను కేవలం ప్రకటనలు మాత్రమే చేయగలనని, అతడిని జైల్లో పెట్టే అధికారం లేదని బదులిచ్చారు. నేను అన్ని ప్రశ్నలకు రాజకీయంగా బదులివ్వగలను, నేనేమీ మానసిక వికలాంగుడిని కాదు. దేశం పట్ల నాకో విజన్ ఉంది. నేను రాజకీయంగా ఏదైనా ప్రకటనలు చేస్తే, అవి ఎన్నో మలుపులు తిరుగుతాయి అని బాబా వ్యాఖ్యానించారు.

## ఉత్తర కొరియాలో రెండేళ్ల చిన్నారికి జీవితఖైదు

**ప్యాంగాంగ్, మే 27:** ఉత్తరకొరియా పేరు వింటేనే అందరిలో ఒకింత భయం పుట్టుకొస్తుంది. ఆ దేశ అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ తీసుకునే నిర్ణయాలు ఊహించడానికి కూడా అందని విధంగా దారుణంగా ఉంటాయి. ఆయనను వ్యతిరేకించేవారు లేకుండా ప్రశ్నించేవారిని, విమర్శించేవారిని ఎలా శిక్షిస్తారో అందరికీ తెలిసిందే. అయితే కిమ్ జోంగ్ ఉన్ తాజాగా తీసుకున్న నిర్ణయం వింటే ఎవరైనా నోరెళ్లబెట్టాల్సిందే. ఎందుకంటే ఉత్తరకొరియాలోని ఓ రెండేళ్ల చిన్నారిని అరెస్టు చేసి జీవితఖైదు విధించారు. ఈ ఘటన ఉత్తరకొరియాలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు సంచలనం రేపుతోంది. ఉత్తరకొరియాలో జరుగుతున్న అకృత్యాలపై అమెరికా విడుదల చేసిన నివేదికలో ఈ విషయం బయటపడింది. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ తీసుకునే నిర్ణయాలు, విధించే శిక్షల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. చిన్న చిన్న నేరాలకే అక్కడ ప్రాణాలు తీసే శిక్షలు విధిస్తారనే విషయం ప్రపంచదేశాలకు తెలుసు. తాజాగా కిమ్ సర్కారు తీసుకున్న అరాచక నిర్ణయం ఒకటి బయటికి వచ్చింది. క్రైస్తవులపై ఉత్తరకొరియా ప్రభుత్వం చేస్తున్న ఆగడాల గురించి అమెరికా విదేశాంగ శాఖ తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. క్రైస్తవులు తమ పవిత్ర గ్రంథంతో కనిపిస్తే అక్కడ కఠిన శిక్షలు విధిస్తున్నారని అందులో తెలిపింది. అందులో భాగంగానే ఓ రెండేళ్ల చిన్నారికి జీవితఖైదు విధించినట్లు ఆ నివేదిక వెల్లడించింది. అమెరికా విదేశాంగ శాఖ ఇటీవల అంతర్జాతీయ మత స్వేచ్ఛ 2022 పేరుతో ఒక నివేదిక విడుదల చేసింది. ఉత్తర కొరియా ప్రభుత్వం అక్కడి ప్రజలపై పాల్పడుతున్న దారుణాలను అందులో వెల్లడించింది. ఇతర మతాల వారి పట్ల కిమ్



ప్రభుత్వం అమానవీయంగా ప్రవర్తిస్తోందని తెలిపింది. ఇప్పటివరకు అక్కడ దాదాపు 70 వేల మంది క్రైస్తవులను జైలుకు పంపినట్లు నివేదిక పేర్కొంది. ఇందులో ఓ రెండేళ్ల చిన్నారి కూడా ఉన్నట్లు తెలపడం ఇప్పుడు అంతర్జాతీయంగా సంచలనంగా మారింది. మత గ్రంథాన్ని కలిగి ఉండటం, మతపరమైన కార్యకలాపాలకు పాల్పడ్డారన్న అభియోగాలతో 2009లో ఆ చిన్నారి కుటుంబాన్ని అరెస్టు చేశారు. ఆ తర్వాత రెండేళ్ల చిన్నారి సహా కుటుంబ సభ్యులందరికి జీవిత ఖైదు విధించినట్లు అమెరికా విదేశాంగశాఖ నివేదిక వెల్లడించింది. మతపరమైన కార్యకలాపాలకు యత్నించినందుకు గాను అనేక మంది క్రైస్తవులను అరెస్టు చేసి పొలిటికల్ జైలు శిబిరాలకు తరలించారని నివేదిక తెలిపింది. అయితే ఆ శిబిరాల్లో ఖైదీల పరిస్థితి అత్యంత దయ నీయంగా ఉందని వెల్లడించింది. అక్కడ ఉన్న ఖైదీలను శారీరకంగా హింసించడం, జీవించే హక్కును తిరస్కరించడం, పారదర్శక విచారణ జరపకపోవడం, లైంగిక వేధింపులకు పాల్పడటం వంటి అకృత్యాలు ఆ శిబిరాల్లో జరుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. 2021 డిసెంబర్‌లో కొరియా ఫ్యూచర్ అనే సంస్థ కూడా కిమ్ ఆగడాలపై ఓ నివేదిక విడుదల చేసింది.

ఉత్తరకొరియాలో మతస్వేచ్ఛను కోరుకునే వారు అత్యంత తీవ్రమైన వేధింపులను ఎదుర్కొంటున్నారని ఆ నివేదిక తెలిపింది.

అత్యాచారం, అవయవాల దోపిడీ, హత్యలు గూఢచర్యానికి పంపించడం వంటి దారుణాలకు ఉత్తరకొరియా అధికారులు పాల్పడుతున్నారని పేర్కొంది.



## అమెరికాలో దీపావళి సెలవు: కాంగ్రెస్‌లో బిల్లు

**వాషింగ్టన్, మే 27:** అగ్రరాజ్యం అమెరికాలో దీపావళి పర్వదినానికి సెలవు ఇచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ వెలుగుల పండుగను సెలవు దినంగా ప్రకటించాలని ప్రతిపాదిస్తూ చట్టసభ్యురాలు గ్రేస్ మెంగ్ యుఎస్ కాంగ్రెస్ దిగువ సభ అయిన ప్రతినిధుల సభలో శుక్రవారం బిల్లును ప్రవేశపెట్టారు.' దీపావళి డే యాక్ట్' పేరుతో తీసుకొచ్చిన ఈ బిల్లును అమెరికా వ్యాప్తంగా పలు కమ్యూనిటీలు స్వాగతించాయి. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి దీపావళి చాలా ముఖ్యమైన రోజు. చీకటిపై వెలుతురు, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను నిర్వహించడం విశేషం. న్యూయార్క్‌లోని క్వీన్స్ ప్రాంతంలో పలు కమ్యూనిటీలు ఈ పండుగను వైభవంగా నిర్వహిస్తాయి. దీపావళిని ఫెడరల్ ప్రభుత్వ సెలవు దినంగా అధికారికంగా ప్రకటిస్తే, కుటుంబాలు కలిసి వేడుకలు చేసుకునేందుకు వీలుంటుంది. అంతేకాకుండా విభిన్న సంస్కృతులకు ప్రభుత్వం ఇచ్చే విలువను చాటుతుంది అని మెంగ్ తన బిల్లులో పేర్కొన్నారు. ఈ బిల్లు కాంగ్రెస్‌లో ఆమోదం పొంది, అధ్యక్షుడు సంతకం చేసిన తర్వాత అగ్రరాజ్యంలో దీపావళి సెవలు దినంగా ప్రకటించేందుకు వీలు లభిస్తుంది. అది జరిగితే, అమెరికాలో ఫెడరల్ గుర్తింపు పొందిన 12వ సెలవుగా దీపావళి నిలువనుంది. ఈ బిల్లును భారత సంతతి చట్టసభ్యులు, పలు కమ్యూనిటీల నేతలు స్వాగతిస్తున్నారు. కాగా దీపావళిని సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ 2021లోనూ యుఎస్ కాంగ్రెస్‌లో ఓ బిల్లును ప్రవేశపెట్టగా, పలు కారణాలతో అది కార్యరూపం దాల్చలేదు.

## మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో

## ఉగ్ర కుట్రను ఛేదించిన ఎన్ఐఎ

### 13 చోట్ల దాడులు.. ముగ్గురు నిందితులు అరెస్టు

**న్యూఢిల్లీ, మే 27:** మధ్యప్రదేశ్‌లో జబల్‌పూర్‌లోని 13 ప్రాంతాల్లో రాత్రివేళ ఎన్ఐఎ దాడులు నిర్వహించి ఐఎస్ఐఎస్‌తో సంబంధం ఉన్న ఓ ఉగ్రవాద వ్యవస్థను బట్టబయలు చేసి ముగ్గురిని అరెస్టు చేసింది. ఈ దాడులను ఉగ్రవాద వ్యతిరేక బృందం (ఏటిఎస్) సహకారంతో ఎన్ఐఎ నిర్వహించింది. ఈ దాడులు శుక్రవారం రాత్రి నిర్వహించారని, ఈ సందర్భంగా అరెస్టు చేసిన నిందితులను సయ్యద్ మమూర్‌అలీ, మహమ్మద్ అదిల్‌ఖాన్, మహమ్మద్ షహీద్‌గా గుర్తించారు. నిందితుల నుంచి అనేక ఆయుధాలు, మందుగుండు సామగ్రి, నేరారోపణ పత్రాలు, డిజిటల్ పరికరాలను జాతీయ విచారణ సంస్థ (ఎన్ఐఎ) స్వాధీనం చేసుకుంది. ఐఎస్ఐఎస్ అనుకూల కార్యకలాపాలకు పాల్పడుతున్న నిందితుడు అదిల్‌ఖాన్‌పై ఈ నెల 24న ఎన్ఐఎ కేసు నమోదు చేసింది. నిందితుడు అదిల్‌ఖాన్, అతడి అనుచరులు సామాజిక మాధ్యమాల ద్వారా ఐఎస్ఐఎస్ ప్రచారాన్ని వ్యాపింపజేస్తున్నారని ఎన్ఐఎ గుర్తించింది. అలాగే వీరంతా స్థానిక మసీదులు, ఇళ్లల్లో సమావేశాలు నిర్వహించడమే కాకుండా, దేశంలో ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడానికి ప్రణాళికలు, కుట్రలు చేస్తున్నారని శనివారం ఎన్ఐఎ ఒక ప్రకటనలో పేర్కొన్నది. ఈ ముగ్గురు నిందితులు తీవ్రమైన ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, జిహాద్ పేరిట హింసాత్మక చర్యలను చేపట్టాలని, వాటిని దేశంలో అమలు చేయాలని నిర్ణయించుకున్నారని ఎన్ఐఎ ఆ ప్రకటనలో పేర్కొన్నది. అంతేకాకుండా నిందితులు ఉగ్రకార్యకలాపాల కోసం నిధులను సమీకరించడం, ఐఎస్ఐఎస్ ప్రచార సమాగ్రిని సామాజిక మాధ్యమాల ద్వారా వ్యాప్తి చేయడం, అందుకు యువతను ఈ ఉచ్చులోకి వారికి దేశానికి వ్యతిరేకంగా పనిచేసేలా ప్రేరేపిస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నది. అంతేకాకుండా ఉగ్రవాద కార్యకలాపాలు చేపట్టడమే లక్ష్యంగా నిందితులు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని సమకూర్చునేందుకు యత్నిస్తున్నట్లు ఎన్ఐఎ గుర్తించిందని ఆ ప్రకటనలో వివరించారు. నిందితుడు మమూర్ అలీ 'ఫిసబిల్లా' పేరుతో తన్‌జీమ్ అనే ఓ గ్రూప్ ఏర్పాటు చేసుకున్నాడు. అదే పేరుతో ఓ వాట్సాప్ గ్రూప్‌ను నిర్వహిస్తూ తన అనుచరులతో కలిసి పిస్టళ్లను సేకరించేందుకు యత్నిస్తున్నట్లు ఎన్ఐఎ పేర్కొన్నది. అలాగే జబల్‌పూర్‌లోని అక్రమంగా ఆయుధాలు సరఫరా చేసే వ్యక్తితో సంబంధాలు కొనసాగిస్తున్నట్లు ఎన్ఐఎ గుర్తించింది. ఐఎస్ఐఎస్‌కు తీవ్ర మద్దదారుడైన అదిల్ భావసారూప్యం కలిగిన జబల్‌పూర్‌కు చెందిన ఓ క్రియాశీలక గ్రూపు ఏర్పాటు చేసి ఆ గ్రూపు ద్వారా తాము లక్ష్యంగా చేసుకున్న వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎన్ఐఎ గుర్తించింది. జిహాద్ పేరిట దేశంలో హింసాత్మక చర్యలు చేపట్టడానికి స్థానికంగా ఓ సంస్థను ఏర్పాటు చేయడానికి అతడి అనుయాలు ప్రయత్నిస్తున్నారని ఎన్ఐఎ తెలిపింది. యువతను తన ఉగ్రమార్గంలోకి మళ్లించడానికి నిందితుడు ఖాన్ యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ చానళ్లను నిర్వహిస్తున్నాడని, అలాగే ఆయుధాలు, పిస్టళ్లు, గ్రెనేడ్లు, ఐఇడిలను సేకరించేందుకు యత్నిస్తూ దేశంలో ఉగ్ర దాడులకు షహీద్ అనే నిందితుడు యత్నిస్తున్నట్లు ఏజెన్సీ తెలిపింది.

## సిద్ధరామయ్య కీలక ఉత్తర్వులు వివాదాస్పదం - బిజెపి ఆందోళన

**బెంగళూరు, మే 27:** కర్ణాటకలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివాదాస్పద నిర్ణయాని తీసుకున్నారు. ఇది కాస్త రాజకీయ రంగు పులుముకొంది. ప్రతిపక్ష భారతీయజనతా పార్టీ విమర్శల దాడి మొదలుపెట్టింది. తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకు సిద్ధరామయ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామంటూ హెచ్చరించింది. గత ఏడాది జులైలో దక్షిణ కన్నడ జిల్లాలోని సుళ్య తాలుకా బెళ్లారపేటెలో దారుణ హత్యకు గురైన బిజెపి యువ మోర్చా నాయకుడు ప్రవీణ్ నెట్టారు భార్య నూతన్ కుమారిక బసవరాజ్ బొమ్మై ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చిన విషయం తెలిసిందే. బెంగళూరులో ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆమెకు గ్రూప్ సి హోదాతో ఉద్యోగాన్ని కల్పించింది. ఇది కాంట్రాక్ట్ ప్రాతిపదికన కల్పించిన ఉద్యోగం. ఈ ఉద్యోగాన్ని రద్దు చేసింది ప్రస్తుత ప్రభుత్వం. బొమ్మై ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న కొన్ని కీలకమైన కాంట్రాక్ట్ ఉద్యోగాలను తొలగించింది. కర్ణాటకలో ఇకపై కాషాయీకరణ ఉండబోదని, మోరల్ పోలిసింగ్ వ్యవస్థను కూడా రద్దు చేస్తున్నామంటూ ఇదివరకే సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే బొమ్మై ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని కీలక శాఖల్లో కాంట్రాక్ట్ ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. ఈ క్రమంలో ప్రవీణ్ నెట్టారు భార్య నూతన్ కుమార్ కూడా ఉద్యోగాన్ని కోల్పోయారు. ఇది కాస్త రాజకీయ రంగు పులుముకొంది. నూతన్‌కుమార్‌ని ప్రభుత్వం అన్యాయం చేసిందని, ఆమెను మళ్లీ ఉద్యోగంలోకి తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తోంది. పిఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభత్వం అండగా నిలుస్తోందంటూ ధ్వజమెత్తింది. ప్రవీణ్ నెట్టారును హత్య చేసిన పిఎఫ్ఐ కార్యకరతల ఒత్తిడితోనే సిద్ధరామయ్య ఈ నిర్ణయాన్ని తీసుకున్నారంటూ ఆరోపిస్తోంది. దక్షిణ కన్నడ జిల్లాలోని సుళ్య తాలూకా బెళ్లారపేటకు చెందిన ప్రవీణ్‌నెట్టార్ గత ఏడాది హత్యకు గురయ్యారు. స్థానికంగా పౌల్ట్రీ షాప్‌ను నిర్వహిస్తోన్న ఆయనను బైక్‌పై వెంటాడి మరీ నరికి చంపారు. అప్పట్లో ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది.

## ౯౬ యేళ్ల పాత పార్లమెంట్‌కు వీడ్కోలు

**న్యూఢిల్లీ, మే 27:** దేశ రాజధానిని 1911లో కోల్‌కతా నుంచి ఢిల్లీకి తరలించాలని బ్రిటిష్ ప్రభుత్వం కొత్త ఢిల్లీని ప్రత్యేకంగా నిర్మించింది. 1913లోనే కొత్త ఢిల్లీ ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఆ సమయానికి పార్లమెంటులాంటి ఆలోచనే ఆంగ్లేయులకు లేదు. గవర్నర్ జనరల్ నివాసంలోనే లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశమందిరం కూడా ఏర్పాటు చేస్తే సరిపోతుందని అనుకున్నారు. ఎందుకంటే కౌన్సిల్ చాలా చిన్నది. వేసవిలోనైతే సిమ్లాలోని వైస్రాయ్ లాడ్జ్‌లో సమావేశం నిర్వహించేవారు. చలికాలంలో ఢిల్లీలోని ప్రభుత్వ సెక్రటేరియట్ భవంతిలో భేటీ అయ్యేవారు. అందుకే పార్లమెంటుకు ప్రత్యేక భవంతి అనే ప్రస్తావన రాలేదు. కానీ 1918 మాంటెగు చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలతో చట్టసభల ప్రాధాన్యంతో పాటు సంఖ్యా పెరిగింది. ఎగువ, దిగువ సభలు అమల్లోకి వచ్చాయి. వీటి నిర్వహణతో పాటు సభ్యులు, పరిపాలన సిబ్బంది పెరిగారు. దీంతో బ్రిటిస్ ప్రభుత్వం రెండు ప్రతిపాదనలతో ముందుకొచ్చింది. ఒకటి షామియానాలో సభను నిర్వహించడం. రెండోది భవంతిని నిర్మించడం. షామియానా కింద నిర్వహిస్తే పరువు పోతుందనే ఉద్దేశంతో రెండో ప్రతిపాదనకే మొగ్గు చూపి 1921లో సెక్రటేరియట్ బిల్డింగ్‌లోనే ఓ భారీ ఛాంబర్ కట్టారు. అదే సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ తొలి భవంతి. ఇంతలో కొత్త ఢిల్లీ రూపశిల్పులైన బ్రిటిష్ ఆర్కిటెక్టులు ఎడ్విన్ ల్యూటెన్, హెర్బర్ట్ బేకర్‌లు ఎగువ, దిగువ చట్టసభలకు శాశ్వత భవన నిర్మాణాలను ప్రతిపాదించారు. ల్యూటన్ వృత్తాకారంలో, బేకర్ త్రికోణాకారంలో ప్రణాళికలు తయారుచేశారు. చివరకు ల్యూటన్ దానికే బ్రిటిష్ సర్కార్ మొగ్గు చూపింది. 1921 ఫిబ్రవరి 12న డ్యూక్ ఆఫ్ కానాట్ ప్రిన్స్ ఆర్థర్ కొత్త పార్లమెంటు భవనానికి శంకుస్థాపన చేశారు. ఆరేళ్లలో తయారైన ఈ భవనాన్ని 1927 జనవరి 19న అప్పటి భారత వైస్రాయ్ లార్డ్ ఇర్విన్ ప్రారంభించారు. ఆరు ఎకరాల విస్తీర్ణంలో 144 పిల్లర్లతో తయారైన ఈ అందమైన భవంతి మధ్యలో సెంట్రల్‌హాల్, దాని పక్కనే మూడు అర్ధవృత్తాకార ఛాంబర్లు, చుట్టూ ఉద్యానవనంతో ఆకట్టుకునేలా నిర్మించారు. ఈ భవంతి ఆకృతికి మధ్యప్రదేశ్‌లోని చౌసత్ యోగిని దేవాలయాకృతి స్ఫూర్తి అంటారు. ఆ కాలంలో ఈ పార్లమెంటు భవనం దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా అందరి దృష్టిని ఆకర్షించింది. సెంట్రల్ హాల్ చుట్టూ ఉండే ఒక ఛాంబర్‌లో సంస్థానాధీశుల సభ, మరోదాంట్లో స్టేట్‌కౌన్సిల్, మూడోదాంట్లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఉండేవి. ఈ లెజిస్లేటివ్ అసెంబ్లీలోనే 1929లో విప్లవకారుడు భగత్‌సింగ్, ఆయన సహచరుడు బతుకేశ్వర్‌దత్‌లు బాంబు విసిరి సంచలనం సృష్టించారు.



స్వాతంత్ర్యానంతరం బ్రిటిస్ నుంచి అధికార మార్పిడి ఈ పార్లమెంటులోనే జరిగింది. అంతేకాదు కొత్త ఏర్పాట్లు జరిగేదాకా సుప్రీంకోర్టు కూడా ఛాంబర్ ఆఫ్‌ప్రిన్సెస్‌నుంచే కార్యకలాపాలు నిర్వహించింది. యూపిఎస్సీ కార్యాలయం కూడా పార్లమెంటులోనే ఉండేది.

స్థలాభావాన్ని అధిగమించటం కోసం 1956లో పాత పార్లమెంటులో మరో రెండు అంతస్తులు నిర్మించారు. అయినా స్థలం సరిపోక అవస్థలు పడేవారు. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమారి ఈ భవనం కన్నీరు కారుస్తోందని వాపోయేవారు. 2001లో పాకిస్థాన్ దన్నుతో లష్కరే తోయిబా తీవ్రవాదుల దాడిని ఎదుర్కొంది భవంతి.

## మరో 24 మందితో కర్ణాటక కేబినెట్ విస్తరణ

## మంత్రులకు శాఖల కేటాయింపు

**బెంగళూరు, మే 27:** కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సారథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ చేపట్టింది. కొత్తగా 24 మంది శాసనసభ్యులు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బెంగళూరులోని రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమం ఆరంభమైంది. గవర్నర్ థాపర్‌చంద్‌గెహ్లాట్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సిద్ధరామయ్య, డికెశివకుమార్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తొలిదశలో వారిద్దరితో పాటు ఎనిమిదిమంది డాక్టర్‌జిపరమేశ్వర, కెహెచ్ మునియప్ప, కెజెజార్జ్, ఎంబిపాటిల్, సతీష్ జార్కిహోళి, ప్రియాంక్ ఖర్గే, రామలింగారెడ్డి, జమీర్ అహ్మద్‌ఖాన్ మంత్రలుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారికి శాఖలు ఇంకా కేటాయించలేదు. ఈ రోజు మంత్రివర్గాన్ని విస్తరించారు సిద్ధరామయ్య. కొత్తగా 24 మందిని తన కేబినెట్‌లోకి తీసుకున్నారు. సిద్ధరామయ్య, డికె శివకుమార్ సహా ఇదివరకే ప్రమాణం చేసిన ఎనిమిది మందిని పరిగణలోకి తీసుకుంటే మొత్తం మంత్రుల సంఖ్య 34కు చేరినట్లయింది.



మంత్రివర్గ విస్తరణలో సిద్ధరామయ్య, డికెశివకుమార్ వర్గానికి చెందిన వారికి ప్రాధాన్యత ఇచ్చారు. ప్రమాణ స్వీకారం ముగిసిన కొద్దిసేపటికే వారికి శాఖలను కేటాయించారు. ఈ మేరకు సాధారణ పరిపాలన మంత్రిత్వశాఖ జిఓ జారీ చేసింది. ఆర్థిక మంత్రిత్వశాఖను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన వద్దే ఉంచుకున్నారు. ఈ శాఖను వేరే వారెవరికీ కేటాయించలేదు. పాలన సంస్కరణలు, సమాచారం, ఇంటెలిజెన్స్ విభాగాలు, ఎవరికీ కేటాయించని శాఖలు ముఖ్యమంత్రి ఆధీనంలోనే ఉంటాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 424, మృతులు ఇద్దరు

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,89,341

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 424 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,89,341కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,52,223మంది కోలుకోగా 5259 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,859కి చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,110కి చేరగా,80,20,185మంది వరకు కోలుకున్నారు.1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,05,740కి చేరింది. అందులో 68,31,785మంది కోలుకున్నారు. 71,924మంది మరణించారు.

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇల్లు వేలం!

**కీవ్, మే 27: రష్యా,** ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై ఏడాదిన్నర కావస్తోంది. ఇప్పటివరకు ఇరు దేశాలు భీకరంగా పోరాటం సాగిస్తున్నాయి. యుద్ధంలో రష్యా బలగాలకు ఉక్రెయిన్ నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురుకావడంతో అలవోకగా విజయం సాధించవచ్చన్న పుతిన్ ఆకాంక్షలు నెరవేరలేదు. దీనికి తోడు యుద్ధాన్ని ఖండిస్తూ ప్రపంచదేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో పుతిన్ ఒంటరి వాడయ్యాడు. ఆర్థికంగానూ రష్యా తీవ్ర ఇబ్బందులు పడుతోంది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రష్యా విరాళాలు సేకరిస్తోంది. ఇందులో భాగంగా ఉక్రెయిన్‌కు చెందిన వారి ఆస్తులను విక్రయించడం ప్రారంభించింది. వీటిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ నివాసం కూడా ఉండటం గమనార్హం. ఉక్రెయిన్ ఆధీనంలో ఉన్న క్రిమియా ప్రాంతాన్ని 2014లో రష్యా దళాలు ఆక్రమించుకున్నాయి. ప్రస్తుతం రష్యా విక్రయించాలని భావిస్తున్న జెలెన్‌స్కీ నివాసం ఈ క్రిమియా ప్రాంతంలోనే ఉంది. అందుకే పుతిన్ ఈ సాహసం చేస్తున్నారు. క్రిమియాను ఆక్రమించుకున్న రష్యా దాన్ని పాలించేందుకు క్రిమియాకు చెందిన నేతను నియమించింది. ప్రస్తుతం ఆ క్రిమియా నేత విడుదల చేసిన వీడియోపై అంతర్జాతీయ మీడియా సంస్థ ఓ కథనాన్ని వెలువరించింది. క్రిమియాలో ఉక్రెయిన్ ఆస్తులను జాతీయ చేయాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ నిర్ణయించినట్లు ఆ కథనంలో పేర్కొంది. ఉక్రెయిన్ వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలకు చెందిన 57 ఆస్తులను జాతీయం చేయాలని స్థానిక ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వీడియోలో వెల్లడించారు. క్రిమియాలో ఉన్న ఆస్తులన్నింటిపైనా స్థానిక ప్రభుత్వానికే హక్కులు ఉంటాయని స్పష్టం చేశారు. క్రిమియాలో రష్యా శత్రువులకు ఆస్తులు ఉండకూడదని పేర్కొన్నారు. 2013లో క్రిమియాలోని తీరప్రాంతమైన లివాడియాలో జెలెన్‌స్కీ ఓ ఇంటిని కొనుగోలు చేశారు. దాన్ని ఆయన భార్య ఒలెనా జెలెన్‌స్కా పేరు మీదరిజిస్ట్రేషన్‌చేయించారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో నివసించే జెలెన్‌స్కీ అప్పుడప్పుడూ విడిది కోసం క్రిమియాలోని ఇంటికి వెళ్లేవారు. క్రిమియాను రష్యా ఆక్రమించిన తర్వాత అక్కడికి వెళ్లడం సాధ్యం కాకపోవడంతో ఆ ఇల్లు ప్రస్తుతం ఖాళీగానే ఉంది. ప్రస్తుతం దాని విలువ రూ.6.5 కోట్లకు పైగా ఉంటుందని అంచనావేశారు. జెలెన్‌స్కీ ఇంటితోపాటు మొత్తం 57 ఆస్తులను వేలం వేయనున్నారు. వాటి విక్రయం ద్వారా వచ్చిన నిధులను రష్యా ప్రారంభించిన ప్రత్యేక సైనిక చర్య కోసం వినియోగించనున్నట్లు తెలిపారు.



## భారత్‌లో కాంబోడియారాజు మూడురోజుల పర్యటన

**న్యూఢిల్లీ, మే 27:** కాంబోడియా రాజు నరోదామ్ సిహమోని భారత్‌లోమూడురోజులపర్యటనకు వస్తున్నారు. ఈనెల 29 నుంచి 31వ తేదీవరకూ ఆయన భారత్‌లోపర్యటిస్తారు. కాంబోడియా, భారత్‌లమధ్య దౌత్యసంబంధాలకు 70ఏళ్ల పూర్తయిన సందర్భంగా జరుపుతున్న ఆయన పర్యటన ఇపుడు అత్యంతప్రాధాన్యతను సంతరించుకుంది.



విదేశాంగశాఖ కార్యదర్శి తూర్పుదేశాల వ్యవహారాల ప్రతినిధి సౌరభ్‌కుమార్‌మాట్లాడుతూ కాంబోడియన్ రాజుతోపాటు 27 మందిసభ్యులున్న ఉన్నతస్థాయి ప్రతినిధులబృందం, రాయల్‌ప్యాలెస్ మంత్రి, వియత్నాం సెనేట్ ఉపాధ్యక్షుడు, విదేశాంగశాఖ మంత్రి తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. 1952నుంచి ఈ రెండుదేశాలమధ్య దౌత్య సంబంధాలు కొనసాగుతున్నాయి. 70 ఏళ్లుపూర్తిచేసుకున్న సందర్భంగా ప్రధాని మోడీతో భేటీ కావడంతోపాటు అనేక కీలక అంశాలపై చర్చలుజరుపుతారని తేలింది. సుమారు 60 సంవత్సరాల తర్వాత మొదటిసారి కాంబోడియా రాజు పర్యటన జరుగుతోంది. ప్రస్తుతరాజు తండ్రి 1963లో భారత్‌ను సందర్శించిన తర్వాత ఆదేశంనుంచి రాజకుటుంబీకులెవరూ భారత్‌లో పర్యటించలేదు. రాష్ట్రపతిభవన్‌లో ఆయనకు అధికారిక లాంఛనాలతో స్వాగతం పలుకుతారు. 30వ తేదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చే విందులో ఆయన పాల్గొంటారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రులతో రాజు సమావేశాల్లో పాల్గొంటారు. ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్, విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్‌లు కూడా కాంబోడియారాజును మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు. రాజ్‌ఘాట్‌లో మహాత్మాగాంధీ స్మృతివనం వద్ద కాంబోడియా రాజు నివాళులర్పిస్తారని విదేశాంగ ప్రతినిధి తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలు, ఆర్థికవనరులపరంగా రెండుదేశాలమధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నాయని విదేశాంగశాఖ వెల్లడించింది. ఆర్థికవృద్ధి, రక్షణ, భద్రత రంగాల్లో పరస్పరసహకారం ఇప్పటికీ కొనసాగుతోందని, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై పరస్పర అవగాహనతో ముందుకు పోతున్నట్లు కేంద్రం ప్రకటించింది. మానవ వనరుల వృద్ధి, సామర్థ్యం పెంపు అంశాలపైనా భారత్ కాండోడియాకు మద్దతిస్తోంది. కాంబోడియా అభివృద్ధి ప్రాజెక్టులకు భారత్ రాయితీతోకూడిన రుణాలు, విద్యార్థులకు ఉపకారవేతనాలు కూడా ఇస్తోంది. ప్రాచీన దేవాలయాలు అంగ్‌కార్‌వాట్, టాప్రోహ్మ్, ప్రీవిహార్ వంటి వాటి పునరుద్ధరణ, ఆధునీకరణకు భారత్ సహకారం అందిస్తోంది. భారత్ 1.5 మిలియన్ డాలర్ల నిధులు మైనింగ్ యంత్రాల కొనుగోలుకు గ్రాంట్ ఇచ్చింది. 50 మిలియన్ డాలర్లను రక్షణరంగ కొనుగోళ్లకుగాను ఎల్‌ఒసి ఇచ్చింది. రెండు దేశాల మధ్య వాణిజ్యం ఈ ఆర్థిక సంవత్సరంలో 366 మిలియన్ డాలర్లుగా ఉందని అంచనా. కాంబోడియాలో పెట్టుబడులుకూడా 11.5 కోట్ల డాలర్లుగా ఉంది. ఫార్మా, ఆటోమొబైల్స్, మైనింగ్ రంగాల్లో పెట్టుబడులు ఎక్కువ ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది.

## రాష్ట్రం మీదుగాహైదరాబాద్-కటక్‌లమధ్య

## వేసవి ప్రత్యేక రైళ్లు

### - మరికొన్నిరైలు సర్వీసులు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 27 ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్– కటక్– హైదరాబాద్‌ల మధ్య వేసవి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి కటక్ వెళ్లే నెంబర్ 07165 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 30, జూన్ 06, 13, 20, 27 తేదీల్లోమంగళ వారం రాత్రి 8:10 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి, బుధవారం సాయంత్రం 5:45 గంటలకు కటక్ చేరు కుంటుంది. తిరుగు ప్రయాణంలో కటక్ నుంచి హైద రాబా ద్‌కు బయల్దేరే నెంబర్ 07166 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 31, జూన్ 07, 14, 21, 28 తేదీల్లో ప్రతి బుధవారం రాత్రి 10:30 గంటలకు కటక్ నుంచి బయల్దేరి, గురువారం రాత్రి 9:00 గంటలకు హైదరాబాద్ చేరుకు టుంది. మార్గమధ్యంలో, సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాల గూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూ రు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దు వ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పల స, బరంపురం, ఖుర్దారోడ్, భువనేశ్వర్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## విపక్షాల బాయ్‌కాట్ నిర్ణయానికి నేను వ్యతిరేకం

## ఆజాద్‌పార్టీ చీఫ్ గులాంనబీ ఆజాద్



**రాజౌరి(కాశ్మీర్), మే 27:** పార్లమెంటునూతన భవన ప్రారంభోత్సవానికి 20 విపక్షాలు హాజరుకాకూడదన్న నిర్ణయం సమంజసం కాదని మాజీ కేంద్ర మంత్రి ప్రగతిశీల ప్రజాస్వామ్య ఆజాద్‌పార్టీ చీఫ్ గులామ్‌నబీ ఆజాద్ పేర్కొన్నారు. తానుకాని ఢిల్లీలో ఉండి ఉంటే కచ్చితంగా ప్రారంభోత్సవానికి హాజరయి ఉండేవాడినని చెప్పారు. ప్రతిపక్షాలు కూడా రికార్డు వ్యవధిలో ఈ పార్లమెంటు భవనం పూర్తిచేయడంపై ప్రభుత్వాన్ని ప్రశంసిం చాల్సింది పోయి బాయ్‌కాట్‌చేయడం సరైన నిర్ణయం కానేకాదని అన్నారు. విపక్షాలు బాయ్‌కాట్‌నిర్ణయానికి తాను పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిగా ఉన్న కాలంనుంచి కూడా పార్లమెంటుకు కొత్త భవనం అవసరమని ప్రతిపాదించామని, 23 ఏళ్లక్రితం తాము కావాలనుకున్న భవనం ఇపుడు తమ కలలు సాకారం అయ్యాయన్నారు. అప్పటిప్రధాన మంత్రి పివి నరసింహారావు, శివరాజ్‌పాటిల్‌లతో చర్చించానని అన్నారు. ఒక మ్యాప్‌ను కూడా రూపొందిం చామని, అయితే పను లు మాత్రం ముం దుకు సాగలేద న్నారు. అతి పెద్ద పార్లమెంటు భవన సముదాయం రికార్డు కాలంలో పూర్తి చేయ డం అందరూ ప్రశంసించాల్సిన విషయమన్నారు. ఎంపిలు కూడా పెరుగుతున్నారని, పాత భవనం ఎటూ సరిపోవడం లేదన్నారు. పార్లమెంటుభవనాలు వంటి వాటి నిర్మాణాలు సహజం గానే సుదీర్ఘ వ్యవధిలో నిర్మాణం అవుతాయని, అటువంటిది రికార్డు కాలంలో నిర్మించారని ఆజాద్ పేర్కొన్నారు. పార్లమెంటుభవనాన్ని ఎవరు ప్రారంభిస్తారన్నది ముఖ్యం కాదని, ప్రజలసమస్యలకు సంబంధించి విపక్షాలు లేవనెత్తాలని పేర్కొన్నారు. బిజెపియే రాష్ట్రపతి అభ్యర్థిగా ద్రౌపదిముర్మును ప్రతిపాదించిందని, విపక్షాలు అంతగౌరవమే ఉంటే ఆమెపై పోటీకి అభ్యర్థిని ఎందుకు దించారని ఆజాద్ ప్రశ్నిం చారు. అర్థం పర్థంలేని అంశాలను విపక్షాలు లేవనెత్తుతున్నాయన్నారు.

28-05Pg6exHMNWJQE:Layout 1 5/28/23 12:30 AM Page 1



# గ్రామ స్వరాజ్య స్థాపనకే రాష్ట్రంలో వలంటీర్ల వ్యవస్థ

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, పక్కన జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

**జగ్గయ్యపేట, మే 27, ప్రభాతవార్త :** మహాత్మాగాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్య స్థాపనకే వాలంటీర్ల వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నూతన సంప్రదాయాన్ని అమలుచేస్తున్నారని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం సాయంత్రం ఏర్పాటుచేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. సభలో విప్ ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణానికి చెందిన 280 మంది వాలంటీర్లకు వందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు. సేవా వజ్ర అందుకున్న దారా వసంత్‌కుమార్, గాదె నాగమణిలను సభలో ఘనంగా సత్కరించారు. అలాగే సేవా మిత్ర అవార్డులు అందుకున్న ఐదుగురు వాలంటీర్లను ప్రశంశించారు. జగ్గయ్యపేట ప్రాంతంలో కన్పించే అభివృద్ధి అంతా తన హయాంలో చేసినదేనని, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం తాతయ్య హయాంలో జరిగిందేమీ లేదని ఉదయభాను విమర్శించారు. తాను ఎంఎల్‌ఏగా ఉన్నప్పుడే మున్సిపల్ కార్యాలయం, ఆర్టీసి బస్టాండ్, ఉక్కుకళా వేదిక, ధనంబోడులో మోడల్ కాలనీ, ప్రభుత్వవైద్యశాలను 30 పడకల నుండి 50 పడకలకు పెంపుదల, ముగ్గురు డాక్టర్ల నుండి 13 మంది డాక్టర్ల పెంపు, రూ.14 కోట్లతో జగ్గయ్యపేట-చిల్లకల్లు ఫోర్‌లైనర్ ప్రధాన రహదారి నిర్మాణం, పర్యాటక కేంద్రంగా రూ.10 కోట్ల నిధులతో ఊరచెర్వు ఆధునీకరణ, అభివృద్ధి, రూ.90 లక్షల వ్యయంతో రెండు అర్బన్‌హెల్త్ సెంటర్లను ఏర్పాటుచేసినట్లు గుర్తుచేశారు. టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, పట్టణంలో రెండు మినీ బైపాస్ రోడ్లను ఏర్పాటుచేశామని అన్నారు. టిటిడి కళ్యాణ మండపం, ఉక్కు కళావేదిక నిర్మించలేని అసమర్థుడు మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం తాతయ్య అంటూ ప్రత్యర్థిని ఎత్తిపొడిచారు. విప్ ఉదయభాను సహకారంతో పట్టణంలో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్స్ తుమ్మల ప్రభాకరరావు, హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, కమిషనర్ నాగమల్లేశ్వరరావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మెపల్లి నరేంద్రరావు, సచివాలయాల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి, వైఎస్‌ఆర్‌సిపి మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పలువురు వైఎస్‌ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

# అరెస్టు చేయొద్దు

≫వివేకానంద రెడ్డి హత్య కేసును సిబిఐ తన పద్దతిలో సాగిస్తుందని, అవినాష్ రెడ్డి కోరుకున్నట్లుగా జరగదని అదనపు సోలిసిటర్ జనరల్ హైకోర్టుకు తెలిపారు. కేసు విచారణను ఆలస్యం చేయడం ద్వారా ఈ కేసులో లబ్ది పొందేందుకు అవినాష్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని ఆయన తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు సిబిఐ అనేక మందిని విచారించిందని, ఇందులో కొందరిని అరెస్టు చేసిందని, ఇందులో ఎవరికి ఎలాంటి ప్రత్యేకతను ఇవ్వలేదని, వీరికి లేని ప్రత్యేకత అవినాష్ రెడ్డికి మాత్రం ఎందుకు ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. హైకోర్టు లో రకరకాల పిటిషన్లు వేస్తూ సిబిఐ విచారణకు ఆటంకాలు కలిగించడమే అవినాష్ రెడ్డి పనిగా పెట్టుకున్నాడని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హైకోర్టు జోక్యం చేసుకుంటూ వివేకా హత్య విషయం అలావుంచితే సామాన్యుల విషయంలోనూ సిబిఐ ఇలాగే చేస్తుందా...? అని ప్రశ్నించింది. వివేకా హత్యకు అనేక ఉద్దేశాలే చెబుతు న్నారని, ఇందులో ప్రధాన కారణం ఏమిటని ప్రశ్నించింది. దీనికి సిబిఐ అదనపు సోలిసిటర్ జవాబిస్తూ రాజకీయ ఉద్దేశాలవల్లే వివేకా హత్య జరిగిందని తెలిపారు. హత్యకు నెలరోజుల ముందుగానే కుట్ర ప్రారంభమయ్యిందని ఆయన హైకోర్టుకు తెలిపారు. వివేకానంద రెడ్డితో అవినాష్ రెడ్డి కుటుంబానికి విబేధాలున్నాయని, అప్పట్లో కడప ఎంపి టికెట్ విజయమ్మ లేదా షర్మిలకు ఇవ్వాలని వివేకానంద రెడ్డి అడిగారని, అయితే వివేకానంద రెడ్డిపై రాజకీయంగా పైచేయి సాధించాలని అవినాష్ రెడ్డి భా వించారని సిబిఐ అదనపు సోలిసిటర్ తెలిపారు. ఎంఎల్‌ఏసి ఎన్నికల్లో వివేకానంద రెడ్డి ఓటమి వెనుక కుట్ర జరిగిందని, ఒకవేళ అవినాష్ రెడ్డి రాజకీయంగా శక్తిమం తుడే అయితే వివేకాను చంపాల్సి న అవసరం ఏమిటని సిబిఐ అదనపు సోలిసిటర్ ప్రశ్నించారు. ఇదే సమయంలో హైకోర్టు మరోసారి జోక్యం చేసుకుని వివేకా హత్య కే సులో అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డితో పాటు ఉదయ్‌కుమార్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేశారని, వీరి నుంచి ఎలాంటి సమాచారం తెలుసుకున్నారని ప్రశ్నించింది. దీనికి సిబిఐ అదనపు సోలిసిటర్ జవాబిస్తూ కుట్రలో ప్రమేయం దృష్ట్యా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడిడ్లను అరెస్టు చేయడం జరిగిందని, అయితే వీరిద్దరు కస్టడీ విచారణకు సహకరించడం లేదని ఆయన తెలిపారు. శివశంకర్ రెడ్డి, గంగిరెడ్డిల ద్వారా అవినాష్ రెడ్డి ఈ కుట్రను అమలు చేశారని సిబిఐ అదనపు సోలిసిటర్ తెలిపారు. వివేకానంద రెడ్డిపై కోపం వున్న వారిని గంగిరెడ్డి కుట్రలో లాగి ఆయను హత్య చేయించాడని ఆయన తెలిపారు. శత్రువుకు శత్రువు మిత్రుడనే విధానంలో భాగంగా కొం దరు కుమ్మక్కయ్యారని సిబిఐ అదనపు సోలిసిటర్ హైకోర్టుకు వివరించారు. అవినాష్ రెడ్డి నుంచే డబ్బులు వచ్చాయని, దస్తగిరి చెప్పాడని, అవినాష్ రెడ్డి డబ్బులు శివ శంకర్ రెడ్డికి ఇస్తే అతను గంగిరెడ్డి ఇచ్చాడని ఆయన తెలిపారు. నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి న అవసరం శివ శంకర్ రెడ్డికి ఏమి అవసరమని ఆయన ప్రశ్నించారు. అసలు శివశంకర్ రెడ్డి స్తోమత కూడా అంతకాదని సిబిఐ అదనపు సోలిసిటర్ వాదించారు. వివేకనంద రెడ్డి హత్య జరిగిన తరువాత ఆయన గదిని శుభ్రం చేశారని, సాక్ష్యాలు చెరిపేశారని ఆయన తెలిపారు. ఆ గదిలో రక్తాన్ని తుడిచివేసి, వివేకా ఒంటిపై గాయాలకు కట్లు కట్టారని ఆయన తెలిపారు. గాయాలు చూస్తే ఎవ రైనా హత్య అని చెబుతారని హైకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. కాగా ఈ కేసులో సహ నిందితుడుగా చెబుతున్న అవినాష్ రెడ్డి ఫోన్ ను స్వాధీనం చేసుకు న్నారా...? అని హైకోర్టు సిబిఐని ప్రశ్నించింది. హత్య జరిగిన రోజున తెల్లవారుజామున అవినాష్ రెడ్డి ఎవరితో మాట్లాడారు...? అవినాష్ వాట్సాప్‌లో వున్న సమయ ంలో గంగిరెడ్డి వాట్సాప్ కూడా బిజీగా వుందా...? అని హైకోర్టు ప్రశ్నించిం ది. అవినాష్ రెడ్డి ఫోన్‌ను ఎందుకు స్వాధీనం చేసుకోలేదు. విచారణ ఇంత నత్తనడకన ఎం దుకు సాగుతోందని హైకోర్టు ప్రశ్నించింది. దీనికి సిబిఐ సిబిఐ అదనపు సోలిసిటర్ జవాబిస్తూ అవినాష్ వాట్సాప్ వాడినట్లు మాత్రమే గుర్తించమని, ఇందులోని నిజాల ను వెలికితీసేందుకు ఆయనను విచారించాలని అనుకుంటున్నట్లు సిబిఐ అదనపు సోలిసిటర్ తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు అవినాష్ రెడ్డి ముందస్తు బె యిల్‌పై ఈ నెల 31వ తేదీన తీర్పును ఇస్తామని, అప్పటి వరకు అవినాష్ రెడ్డిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని సిబిఐని ఆదేశించింది.

# విషం చిమ్మిన కెమికల్ ఫ్యాక్టరీ

≫ఇన్‌స్పెక్టర్ రాజు, పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ప్రసాద్ ఆటోనగర్‌లోని ఎస్ఎల్ ఫార్మాసిటికల్ కెమికల్ ఫ్యాక్టరీని పరిశీలించారు. తహసీల్దార్ నాగరాజు, పోలీస్ సిఐ జానకీరామ్, ఏఎస్ఐ శంకర్‌బాబు అధికారులకు తమ పరిశీలనలోని పలు అంశాల గురించి తెలియపర్చారు. అనంతరం ఆర్‌డిఓ రవీంద్రరావు, డిప్యూటి ఫ్యాక్టరీస్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ ప్రమాదకరమైన క్లోరిన్ వాయువును ట్రయల్ రన్ పేరుతో వినియోగిస్తుండా ఈప్రమాదం జరిగిందన్నారు. అధిక మోతాదులో గ్యాస్ లీక్ కావటంతో కార్మికులు అస్వస్థతతకు ప్రమాదానికి గురయ్యారన్నారు. అగ్నిమాపక అనుమతులు, ఫ్యాక్టరీస్‌కు సంబంధించిన అనుమతులు తీసుకోకుండా ఫ్యాక్టరీని రెండు నెలలుగా రన్‌చేస్తున్నారని వారు తెలిపారు. కనీసం ఫ్యాక్టరీ పేరుతో బోర్డు కూడా ఏర్పాటుచేయకుండా ప్రమాద నివారణ, భద్రతా నియమాలు పాటించకుండా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, యాసిడ్ కెమికల్ వేపన్‌ఱు న్యూట్రల్‌చేసే స్క్రబ్బర్‌ను కూడా ఏర్పాటుచేసుకోకుండా ఫైర్ హైడ్రేట్ లేకుండా ఫ్యాక్టరీని నడుపటం చట్టవ్యతిరేకమన్నారు. కార్మికులకు, సిబ్బందికి కనీస నైపుణ్యాలు కూడా లేవన్నారు. రసాయన పదార్థాల ఎంఎస్‌డిఎస్, రక్షణ జాగ్రత్తల ఎస్‌ఓపిలు, కనీస జాగ్రత్త చర్యలు తీసుకోకుండా చివరికి ప్రథమ చికిత్స చేసే కిట్స్ కూడా లేకుండా కంపెనీని నిర్వహిస్తున్నారని అధికారులు తమ పరిశీలనలో నమోదుచేసుకున్నారు. సమగ్ర వివరాలతో నివేదిక అందిన అనంతరం అవసరమైతే ఈఫ్యాక్టరీని మూసివేస్తామని, అప్పటి వరకు ఫ్యాక్టరీ పనులు నిలుపుదలచేస్తూ ఆదేశాలిచ్చినట్లు వివరించారు. కాగా సిపిఎం పట్టణ, మండల కార్యదర్శి, ఐద్వా రాష్ట్ర నాయకురాలు సోమోజు నాగమణి మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాంతంలో నిబంధనలు పాటించని ఫ్యాక్టరీలపై అధికారులు ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. షేర్‌మహ్మద్‌పేట గ్రామ ప్రజలు అనేకమార్లు ఆందోళనా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వదృష్టికి కాలుష్యం సమస్యలను తీసుకువచ్చినా ఫలితం లేకపోయిందన్నారు. చట్టవ్యతిరేకంగా కొనసాగుతున్న ఫ్యాక్టరీలపై ఇకనైనా కఠిన చర్యలు తీసుకుంటే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కావన్నారు. తమ ప్రాంతంలోని గ్రీన్‌టెక్ కెమికల్ ఫ్యాక్టరీ కూడా విద్యార్థులతో సహా గ్రామాస్తులకు తీరని నష్టాన్ని కలిగించిందన్నారు. అధికారులు సహకరించి అనుమతుల్లేని, కనీస జాగ్రత్తలు పాటించని ఫ్యాక్టరీలపై అవసరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



# స్థానిక పరిస్థితులను బట్టే రాజకీయ పార్టీలతో పొత్తు

### సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

## - పార్లమెంటు భవనాన్ని రాష్ట్రపతే ప్రారంభించాలి

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త పార్లమెంటు రాజ్యాంగబద్ధంగా రాష్ట్రపతితో ప్రారంభించాలని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి డిమాండ్ చేసారు.ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలను పాటించకుండా ప్రధాని నరేంద్రమోడీ ప్రారభించడం దారుణమన్నారు.ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానానికి నిరసనగానే సీపీఎంతో సహా 19 రాజకీయ పక్షాలు ఈ నెల 28న జరిగే పార్లమెంటు ప్రారంభ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామన్నారు.జాతీయ స్థాయిలో ఒక విధానంతో పనిచేసే సీపీఎం ఎన్నికల సమయాల్లో రాష్ట్రాల్లో ఉన్న స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పొత్తులు పెట్టుకుంటుందని స్పష్టం చేసారు.విజయవాడ సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాలకు సీతారాం ఏచూరి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీతో పొత్తు అంశంపై ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో ఇంకా స్పష్టత లేదన్నారు.చంద్రబాబు ఉదయం ఓ పార్టీతో, సాయంత్రం మరో పార్టీతో పొత్తులో ఉంటారన్నారు.ఆయన ఎప్పుడు ఏ పార్టీతో కలిసి ముందుకు నడుస్తారో ఆయనే స్పష్టత ఉండదన్నారు.గతంలో యునైటెడ్ ఫ్రంట్ కన్వీనరుగా ఉన్న చంద్రబాబు తమతో ఉదయం సమావేశం నిర్వహించారన్నారు.సాయంత్రానికి వాజ్‌పేయ్‌తో కలిసి పొత్తు మాట్లాడుకున్నారు,ఆ తరువాత చంద్రబాబు వామపక్షాలతో పొత్తు పెట్టుకున్నారన్నారు.ఆయన ఎప్పుడు ఎలా ఉంటారో చెప్పడం కష్టమన్నారు.దేశంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఉన్నారన్నారు.ఈ పరిస్థితుల్లో బిజెపిని వ్యతిరేకించే పార్టీలు సంఘటితంగా ముందుకు వెళ్ళవలసి వుందన్నారు.రూ.రెండువేలు నోట్లు రద్దు ఒక తుగ్లక్ చర్యగా సీతారాం ఏచూరి అభివర్ణించారు.దీనికి వెనుక బిజెపి కుట్ర ఉందన్నారు.త్వరలో వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో రాజకీయ కుట్రల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకుందన్నారు.ఆ పార్టీ ఎన్ని అక్రమాలు చేసినా ఈ పర్యాయం అధికారంలోకి రాదని అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వ విధానాలపైన సీపీఎం పార్టీ నిర్దిష్టమై పోరాటాన్ని నిర్వహిస్తుందన్నారు,దేశ వ్యాప్తంగా సీపీఎం,సీపీఐ తదితర వామపక్ష పార్టీలు మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను నిర్వహిస్తున్నాయన్నారు.

# జూన్ 10 వరకు బదలీలు పొడిగించి న్యాయం చేయండి

## విఆర్వో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, ఏప్రియల్ 27, ప్రభాతువార్త' :**గ్రేడ్-2 విఆర్వోలు, పదిహేను వేల రూపాయలు జీతంతో దూరప్రాంతంలో పనిచేస్తూ ఇబ్బందులకు గురవుతున్నందున ఈ బదిలీల్లో తప్పనిసరిగా అవకాశం కల్పించాలని, స్పష్టమైన ఆదేశాలిస్తూ బదిలీలు జూన్ 10 వరకు పొడిగించి అందరికి న్యాయం జరిగేలాగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏపి రాష్ట్ర విఆర్వో సంఘ రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు కోరారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి జీవో నెంబర్ 71 ఇవ్వడం జరిగిందని, ఈ నెల 22 నుంచి 31వ తారీఖులోగా బదిలీలపై నిషేదం ఎత్తివేయడం జరిగిందన్నారు. 5 సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసుకున్న వారికి తప్పనిసరిగా బదిలీలు చేయాలని, అలాగే రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసుకున్న వారికి కూడా రిక్వెస్ట్ బదిలీలకు అవకాశం కల్పించాలని విధి విదానాల ఖరారు చేస్తూ జీవో నెంబరు 71 ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారులకు బదిలీల్లో సరైన స్పష్టత లేకుండా ఇవ్వడంతో గ్రేడ్-1, గ్రేడ్-2 అని విభజిస్తూ జిల్లా అధికారులు బదిలీల విషయంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రేడ్ 2 విఆర్వోలు బదిలీల కోసం దరఖాస్తు చేసుకుంటే మీకు బదిలీలకు అవకాశం లేదని గ్రేడ్-2 ఖాళీలు లేవని అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ సిబ్బంది చెబుతున్నారని, ఈ మధ్యకాలంలో ఉమ్మడి జిల్లాలో బదిలీలకు అవకాశం కల్పించి ఎవరి సొంత జిల్లాలో దగ్గర మండలాల్లో విఆర్వోలకి బదిలీల్లో న్యాయం చేయాలని ఇప్పటికే సంఘం ఉన్నతాధికారులైన సిసిఎల్ఏ వారి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. సిసిఎల్ఏ నెందు అన్ని జిల్లాల కలెక్టర్లకు 71 జీవో ప్రకారం బదిలీల్లో డిప్యూటీ తహసీల్దార్ నుండి గ్రేడ్ వన్ గ్రేడ్-2 విఆర్వోలు అందరికి బదిలీలకు అవకాశం ఇస్తూ మేము జారీ చేసిన ది.24-05-2023న మెమో ఇవ్వడం జరిగిందన్నారు. ఇపుడు బదిలీల విషయంలో గ్రేడ్1 వాళ్ల గ్రేడ్1కి, గ్రేడ్-2 వాళ్ళ, గ్రేడ్-2కు పోస్ట్ వేయాలని తెలిపి అవకాశం కల్పించకుండా అధికారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎవరి సొంత జిల్లాల్లో దగ్గరి మండలాల్లో బదిలీలకు అవకాశం కల్పించాలని ఏపి విఆర్వో సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు కోరారు.

# నీతి ఆయోగ్‌కు 9 మంది సిఎంలు డుమ్మా

## వారు ప్రజల వాణిని వినిపించలేదన్న బిజెపి

**న్యూఢిల్లీ, మే 27:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశానికి తొమ్మిది మంది ముఖ్యమంత్రులు హాజరుకాలేదు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ ఆరోగ్యకారణాలరీత్యా హాజరుకాలేకపోతున్నట్లు తెలిపారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ హాజరుకాకపోవడానికి ఎలాంటిప్రత్యేక కారణాలను కూడా చూపించలేకపోయారు. అరవింద్‌కేజ్రీవాల్‌ప్రధాని లేఖరాస్తూ కేంద్రం ఇటీవల జారీచేసిన ఆర్డినెన్స్‌పట్ల నిరసన తెలుపుతూ ఈ సమావేశాన్ని బాయ్‌కాట్‌చేస్తున్నట్లు తెలిపారు. సహకార సమాఖ్యతత్వం అనేది దేశంలో ఒక జోక్‌గా మారిందని వివాదాస్పద ఆర్డినెన్స్‌ను బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రం తీసుకురావడంపై ఆయన తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ఈనెల 11వ తేద ఈసుప్రీంకోర్టు ఢిల్లీప్రభుత్వానికే కార్యనిర్వాహక నియంత్రణ ఉంటుందని, అధికారులపై పర్యవేక్షణ కూడా వారికే ఉంటుందని తీర్పుచెప్పింది. ఇదిలా ఉండగా నీతి ఆయోగ్‌షమావేశానికి హాజరుకాకపోవడాన్ని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ కూడా లేఖరాసారు. పంజాబ్ పట్ల కేంద్రం ఎలాంటిశ్రద్ధచూపించడంలేదని, అందువల్లనే తాను హాజరు కావడంలేదని అన్నారు. గత ఏడాది సమావేశంలోముఖ్యమంత్రి గ్రామీణా భివృద్ధి నిధులు, వరిదుబ్బుల దగ్ధం, రైతుల ఆందోలన వంటి వాటిని లేవనెత్తామని, కేంద్రం ఎలాంటి చర్యలుచేపట్టలేదని ఆయన అన్నారు. ఈ సమావేశం కేవలం ఫోటోసెషన్‌గా మాత్రమే మారుతోందని ఆయన అన్నారు. అందువల్లనే ఈసమావేశానికి హాజరుకాకూడదని నిర్ణయించుకున్నట్లుమాన్ తెలిపారు. ఇక తెలంగాణ సిఎం కెచంద్రశేఖర్‌రావు, పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, బీహార్ సిఎం నితీష్‌కుమార్‌లు కూడా ఈ సమావేశానికి హాజరుకాలేదు రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసేందుకు ఈ మూడుపార్టీలు ఇతర విపక్షాలతోకలిసి కూటమి ఏర్పాటుకు కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. ఒడిశాముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఎన్‌డిఎ, విపక్షాలకు రెండింటికీ దూరంగానే ఉంటున్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి ఆయన కూడా హాజరుకాలేదు. ఆయనకు ముందుగా ఏర్పాటుచేసుకున్న కీలక కార్యక్రమాలున్నందున ఈ సమావేశానికి రాలేదని సిఎం కార్యాలయం ప్రకటించింది. గైర్హాజరయిన ముఖ్యమంత్రులు ప్రజల వాణిని ఈ కీలక సమావేశంలో వినిపించలేకపోయారని, సుమారు వందకుపైగా అంశాలను ఈసమావేశంలో చర్చించాలని జాబితాచేసారని బిజెపి నాయకులు పేర్కొన్నారు. నీతి ఆయోగ్ అంటేనే దేశ అభివృద్ధి ప్రాధాన్యతలు కలిగిన సంస్థ అని అర్థమని, దేశ వ్యాప్తంగా అమలుచేసే విధివిధానాలకు రూపకల్పనచేసే సంస్థ అని ఇలాంటి కీలక సమావేశానికి హాజరుకాకపోవడం ప్రజల సమస్యలను పక్కనపెడుతున్నట్లేనని ఎద్దేవాచేసింది. నీతిఆయోగ్ సమావేశానికి రావడంలేదదంటే రాష్ట్ర అభివృద్ధిని బాయ్‌కాట్‌చేస్తున్నట్లేనని కేంద్రమాజీ మంత్రి రవిశంకర్‌ప్రసాద్‌పేర్కొన్నారు. వికసిత్‌భారత్ 2047, ఎంఎస్‌ఎంఇలపరిపుష్టికి ప్రత్యేకకార్యాచరణ, మౌలికవనరులు, పెట్టుబడులు, అనుమతులకు అతితక్కువ దరఖాస్తులు, మహిళ ఆసాధికారత, ఆరోగ్యం, పౌష్టికాహారం, వృత్తినైపుణ్యం, గతిశక్తి ప్రాంతీయ అభివృద్ధి, సామాజిక మౌలిక వనరులు వంటివాటిపై ఈ సమావేశంలో కీలక చర్చలుజరుగుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జరిపిన చర్చలు, నిర్ణయాల వివరాలను ఈ గైర్హాజరయిన రాష్ట్రాలకు అందే అవకాశం లేకుండాపోతోందన్నారు. ఉద్దవ్‌థాకరే శివసేన ఎంపి సంజయ్‌రౌత్ మాట్లాడుతూ బిజెపియేతర ముఖ్యమంత్రులే ఈ సమావేశానికి హాజరుకావడంలేదన్నారు. దీని అర్థం కేంద్రం వారిని పట్టించుకోవడంలేదన్నారు.

# విభిన్న రంగాల్లో విస్తృత పరిశోధకుడు సురవరం

- వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి
- వైభవంగా సురవరం ప్రతాపరెడ్డి జయంత్యుత్సవం

**హైదరాబాద్ (నాంపల్లి), మే 27, ప్రభాతవార్త :** సాహిత్య, పరిశోధన రంగాలతోపాటు సాంఘిక, రాజకీయ జీవనంలో ఆయన పాత్ర చాలా గొప్పదని, తరచి విశ్లేషించి లోతులకు పోతే ఒక వ్యక్తి తక్కువ సమయంలో ఎన్నో శాఖోపశాఖలుగా, విభాగాల్లో పనిచేయవచ్చని రుజువు చేశారని, భూగోళం నుండి ఖగోళం వరకు విభిన్నరంగాల్లో అధ్యయనం, పరిశోధనలు




సభలో ప్రసంగిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, శివారెడ్డి, చెన్నయ్య, కృష్ణవర్ధన్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు

చేసిన ఏకైకవ్యక్తి సురవరం ప్రతారెడ్డి అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెంటింగ్ శాఖల మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శ్లాఘించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన తెలంగాణ సారస్వత పరిషత్తు 80వ వార్షికోత్సవ సందర్భంగా 4రోజులపాటు పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరుగుతున్న వేడుకల్లో భాగంగా శనివారం రాత్రి జరిగిన తెలంగాణ వైతాళికులు సురవరం ప్రతాపరెడ్డి జయంత్యుత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి నిరంజన్‌రెడ్డి విశిష్ట అతిథులు సురవరం కుమారుడు, డా. సురవరం కృష్ణవర్ధన్‌రెడ్డి, విజ్ఞాన సురోవర ప్రచురణల అధిపతి కొండా లక్ష్మీకాంతరెడ్డి, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య తదితరులతో కలిసి సురవరం ప్రతాపరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రసంగించారు. సురవరం ప్రతాపరెడ్డి సాహిత్యంలో ఎన్నో పరిశోధనలు జేశారని, రాజకీయవ్యవస్థను మదింపు జేశారని, తాను జీవిస్తున్న కాలానికి చాలా వందల సంవత్సరాల సాంఘిక జీవనాన్ని అధ్యయనంచేసి పండగలు, ఆచారాలు జీవనిశైలి, పనిముట్లు, పాటలు ఆటలు కులాలు, వాటి వైషమ్యాలు రూపుమాపి మనుషులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చే మార్గాలపై కృషిచేశారన్నారు. ఆయనలోని సామాజిక కోణాన్ని అర్థం జేసుకొంటేనే ఆయన్ను నూటికినూరువాళ్లు అర్థం జేసుకొన్నట్లని స్పష్టం జేశారు. ప్రతాపరెడ్డి సాహిత్య శిఖరమేకాదు భిన్నరూపాల్లో ఎన్నో అధ్యాయాలు చేశారని, విజ్ఞానాన్ని ఆర్జించారని, సమ్మిళితమైన జ్ఞానంతో సమాజమార్పు కోసం పాటుపడ్డారని, సామాన్యుల కోసం పరితపించారని తెలివారు. ఆయనలోని భిన్నమైన కోణాలను, త్యాగాలను తెలుసుకున్ననాడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఆనాటి ప్రభుత్వం ఎంతో ప్రతిభ కలిగిన ప్రతాపరెడ్డిని పరిగణనలోకి తీసుకోకుండా విస్మరించడం వల్లనే ఆయన మానసికక్షోభ, ఆవేదనకులోనై అకాల మరణం చెందారని స్పష్టం జేశారు. వందేళ్ల తెలంగాణకు ఒక సమగ్రమైన స్వరూపం ప్రతాపరెడ్డి జీవితచరిత్రపై మూడు గ్రంథాలను చదివితే భావితరాలకు పూర్తిగా అర్థమవుతుందని, విజ్ఞన గ్రంథాలుగా ఉపయుక్తంగా ఉంటాయని నిరంజన్‌రెడ్డి తెలివారు. త్వరలో తెలంగాణ దశాబ్ది వేడుకల్లో ఒకరోజు వేలమంది సమక్షంలో వనపర్తిలోని పెద్దవేదికపై సురవరం మూడవ గ్రంథాన్ని పెద్దయెత్తున ఆవిష్కరింపజేసుకొందామన్నారు. ముందుగా జె.చెన్నయ్య స్వాగతోపన్యాసంలో ఆధునిక తెలంగాణ అభ్యుదయానికి ప్రతాపరెడ్డి వైతాళికపాత్ర పోషించారన్నారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో సారస్వత పరిషత్తు స్థాపకుల్లో ప్రతాపరెడ్డి ఒకరని, సురవరం జీవితం సాహిత్యంపై తాను పరిశోధన చేసిన సందర్భంలో ఆయన అసాధారణ ప్రతిభా సంపత్తిని తెలుసుకున్నానని పేర్కొన్నారు.

# ఖాతాదారులకు ఎస్‌బిఐ ఆఫర్

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త :** దేశీయ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారుల కోసం ఎన్నో రకాల సేవలను అందిస్తోంది. తాజాగా ఎస్‌బిఐ తన ఖాతాదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. కొత్తగా ఎవరైనా హోమ్ లోన్‌ను తీసుకోవాలని అనుకుంటే వారికి ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. వడ్డీ రేట్లను తగ్గిస్తూ బ్యాంకు కీలక నిర్ణయం తీసకుంది. దీంతో కొత్తగా లోన్ తీసుకునే వారితో పాటు, ఇప్పటికే ఉన్న రుణాలను రెన్యువల్ చేసుకునే వారికి తగ్గించిన వడ్డీనే వర్తిస్తుందని స్పష్టం చేసింది. హోమ్ లోన్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 45 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను తగ్గిస్తోంది.

# 25 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని 51 కోర్సులకు ఎన్‌బిఏ గుర్తింపు

## మరో 4 కాలేజీల్లో తనిఖీలు జరగాల్సి ఉంది

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 25 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని కొన్ని ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్(ఎన్‌బీఏ) గుర్తింపు లభించింది. 25 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని 51 కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపును ఇచ్చింది. ఒక కాలేజీలో ఒక కోర్సుకు ఎన్‌బీఏ గుర్తింపు ఉండగా.. ఒక కాలేజీలో రెండు, మూడు ఇలా రాష్ట్రంలోనే పేరున్న మాసబ్ టాంక్ పాలిటెక్నిక్ కాలేజీలోని 5 కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు లభించింది. పాలిటెక్నిక్ కాలేజీల్లోని కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు గనుక ఉంటే.. కేంద్రం స్పాన్సర్ చేసే కేంద్ర స్కీమ్స్‌లో ప్రాధాన్యత ఇస్తారని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు తేవడానికి ఎంతో కృషి చేస్తున్నట్టు తెలిపారు. అలా కృషి చేయడం వల్లనే ఇప్పటి వరకు 25 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని కొన్ని కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు లభించిందని తెలిపారు. ఎన్‌బీఏ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న 4 కాలేజీల్లో తనిఖీలు జరగాల్సి ఉందని తెలిపారు. అలాగే ఇప్పటికే తని ఖీలు పూర్తయిన 14 కాలేజీల్లోని కొన్ని కోర్సులకు త్వరలోనే ఎన్‌బీఏ గుర్తింపు లభించనుంది. ఎన్‌బీఏ గుర్తింపును సాధించిన కోర్సుల్లో ఎక్కువగా మెకానికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజ నీరింగ్, ఆటో మొబైల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మైనింగ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కోర్సులు ఉన్నాయి.

# అడవుల రక్షణ, పునరుద్ధరణకు మొదటి ప్రాధాన్యత

- ప్రత్యామ్నాయ అడవుల పెంపకం, కొత్త ఫారెస్టు బ్లాక్‌ల నోటిఫికేషన్
- కోతుల బెడద నివారణకు స్టెరిలైజేషన్ సెంటర్ల పెంపు: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అడవుల రక్షణ, పునరుద్ధరణకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. అటవీశాఖ పనితీరు, పురోగతిపై సచివాలయంలో మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణాకు హరితహారం ద్వారా ప్రభుత్వం పర్యావరణ రక్షణకు, అడవుల పునరుద్ధరణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. శాఖపరంగా అన్ని రంగాల్లో జాతీయ స్థాయి గుర్తింపు రావడం సంతోషకరంగా ఉందన్నారు. బిడి కార్మికులకు సేకరణ చార్జీలు, బోనస్ ఆన్‌లైన్ ద్వారా నేరుగా ఖాతాలకు చెల్లింపు ప్రక్రియన అధికారులకు కలిసి మంత్రి ప్రారంభించారు. సుమారు లక్ష మంది లబ్ధిదారులకు రూ.220 కోట్ల రూపాయల బోనస్‌ను చెల్లించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. హరితహారాన్ని విజయవంతం చేసి, గణనీయంగా పచ్చదనం శాతం పెరిగేందుకు కృషి చేస్తున్న అధికారులు, సిబ్బంది, భాగస్వాములు అవడంపై మంత్రి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ప్రభుత్వ అభివృద్ధి పనులకు అటవీ భూములను వినియోగించుకున్నప్పుడు ప్రత్యామ్నాయ భూముల్లో కంపా నిధుల ద్వారా అడవులను అభివృద్ధి చేస్తున్న రాష్ట్రాల్లో మనం అగ్రస్థానంలో ఉన్నామన్నారు. ఈ రంకంగా 135 కొత్త అటవీ బ్లాక్‌లను అభివృద్ధి చేస్తూ సుమారు 14వేల ఎకరాల అడవిని సృష్టించడంతో పాటు, ఆ అటవీ బ్లాక్‌లను ప్రభుత్వం ద్వారా నోటిఫై కూడా చేయడం ఒక రికార్డు అన్నారు. రాష్ట్రంలో వివిద ప్రాంతాలలో కోతుల బెడద అధికంగా ఉందని, రైతులు కూడా ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. నిర్మల్‌లో నెలకొల్పిన స్టెరిలైజేషన్ సెంటర్ తరహాలో దశల వారీగా అన్ని జిల్లాలకు విస్తరించాలన్నారు. అవసరమైతే ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని పిసిసిఎఫ్‌ను కోరారు. కవ్వాల్ టైగర్ రిజర్వు నుంచి గ్రామాల తరలిపు పురోగతి, గోదావరి పరీవాహక ప్రాంతాలలో టైగర్ కారిడార్ల విస్తృతిపై చర్చించారు. అటవీ నేరాల అదుపులో కటినంగా ఉండాలని, అవసరం అయితే పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని పడి కేసులు పెట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న విజిలెన్స్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలన్నారు.

అటవీశాఖలో ఖాళీల భర్తీని టిఎస్‌పిఎస్‌తో సంప్రదింపులు ద్వారా త్వరగా రిక్రూట్‌మెంట్ జరిగేలా చూడాలన్నారు. వీలున్న అన్ని ప్రాంతాలలో బాధ్యతాయుతమైన ఏకో టూరిజాన్ని ప్రోత్సాహించాలన్నారు. శాఖా పరంగా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని, పదేళ్ల ప్రగతిని అన్ని వర్గాలకు వివరించాలన్నారు. జూన్ 19 నుంచి ప్రారంభమయ్యే తెలంగాణ హరితోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, అటవీ అభివృద్ధి సంస్థ ఎండి చంద్రశేఖరరెడ్డి, అటవీ జాయింట్‌సెక్రటరీ ఎం. ప్రశాంతి, పిసిసిఎఫ్‌లు లోకేష్‌జైస్వాల్, ఎలూసింగ్ మేరు, ఎంసి పర్గెయిన్, అదనపు పిసిసిఎఫ్‌లు భగవత్, ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రటరీ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## మహానాడుతో నూతన ఉత్తేజం



ఇచ్ఛాపురం, మే 27, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడుతో పార్టీకి నూతన ఉత్తేజం వచ్చిందని 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్ అన్నారు. తామంతా ఇచ్ఛాపురం నుంచి తరలి వెళ్లి శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా కేటాయించిన ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు చెప్పారు. పార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ప్రసంగం ఉత్తేజపర్చిందని అన్నారు. 2024 ఎన్నికల్లో సైనికుల్లా పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ పత్రి తవిటయ్య, రాష్ట్ర కార్యదర్శి సాలిన ఢిల్లీ యాదవ్, బత్తిన కృష్ణయ్య, బోరుభద్ర లోహిదాసు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలం కేటాయించండి

ఇచ్ఛాపురం, మే 27, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలం కేటాయించాలని జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శ్రీకేష్‌బి లాఠ్కర్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తారని ఈ మేరకు 5 సెంట్ల స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ ఎలియా సుందరరాజు, పాల్, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు త్రిచక్ర మోటార్ సైకిళ్లు పంపిణీ

కవిటీ, మే 27, ప్రభాతవార్త

నియోజకవర్గంలో 10 మంది దివ్యాంగుల కు 12 లక్షల రూపాయల విలువ గల త్రిచక్ర మోటారు సైకిళ్లను పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ బల్లిపుట్టుగలో తన నివాసం వద్ద వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిసెంట్ డైరెక్టర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని నెహ్రూకు ఘన నివాళి

రణస్థలం, మే 27, ప్రభాతవార్త



భారతదేశ తొలి మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా శనివారం ఎచ్చెర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొత్తకోట్ల సింహాద్రి నాయుడు పార్టీ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నెహ్రూ పాలనను దేశప్రజలు మరువలేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కొత్తకోట్ల లక్ష్మి, నాయకులు కె జోగినాయుడు, ఎ జగదీష్‌నాయుడు, వై సూర్యనారాయణ, ఎమ్ గణేష్, రాజు, సూరిబాబు తదితరలు పాల్గొన్నారు.

## మహానాడులో రణస్థలం టీడీపీ నాయకులు



రణస్థలం, మే 27, ప్రభాతవార్త

రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ శత జయంతి, మహానాడు ఉత్సవాల్లో రణస్థలం మండలానికి చెందిన టిడిపి నాయకులు మజ్జి రమేష్, దుమ్ము అశోక్, మండపాక కనకారావు, మహదాసు రమణయ్య, శివాజీ, మాతా అప్పారావుతో పాటు వివిధ గ్రామాల నుంచి పలువురు నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా సిమాట్స్ ఇంజనీరింగ్ వార్షిక సమ్మేళనం

సరుబుజ్జిలి, మే 27, ప్రభాతవార్త

సిమాట్స్ ఇంజనీరింగ్ వార్షిక సాంస్కృతిక ఉత్సవం సేమం 2023 ఘనంగా నిర్వహించారు. ఇది అత్యంత ప్రసిద్ధ సాంస్కృతిక మరియు క్రీడా ఉత్సవాల్లో ఒకటిగా సవీత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ (సీమాట్స్) నిర్వహించింది. విశాలమైన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన సీమం అద్భుతమైన విజయాన్ని సాధించింది. వైవిద్యం, ప్రతిభ, సృజనాత్మక వ్యక్తీకరణ సారాంశాన్ని ఘనంగా చాటింది. ఈ సంద ర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. సీమం 2023లో రాక్‌స్టార్ డిఎస్పీ, వరలక్ష్మి శరత్‌కుమార్, కుక్‌విత్ కోమలి ద్వారా ప్రసిద్ధమైన సంతోష్, ప్రతాప్ వంటి తారలతో పాటు దర్శకులు డాక్టర్ దీపక్ నల్లస్వామి, డాక్టర్ రమ్య దీపక్, సీమాట్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చదరం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు కార్యక్రమంలో పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట

కొత్తూరు, మే 27, ప్రభాతవార్త



నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శనివారం రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు, మహానాడు కార్యక్రమానికి పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి హాజరయ్యారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పాతపట్నం మాజీ శాసనసభ్యులు, తెదేపా ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణమూర్తి, కూన రవికుమార్, తెలుగుదేశం పార్టీ జిల్లా ముఖ్యనేతలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్ల సేవలు మరువరానివి : సర్పంచ్ గంధవరపు ఈశ్వరి

కొత్తూరు, మే 27, ప్రభాతవార్త



మండలం ఓంద్రుజోల గ్రామ సచివాలయం పరిధిలో పని చేస్తున్న గ్రామ వలంటీర్లకు ఓంద్రుజోల సర్పంచ్ ఉపసర్పంచ్ గంధవరపు ఈశ్వరి, చింతాడ వెంకటసత్యంల ఆధ్వర్యంలో శనివారం ఘన సన్మానం జరిగింది. ఈ మేరకు వీరిరువురూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని సర్పంచ్ గంధవరపు ఈశ్వరి కొనియాడారు. అలాగే గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చింతాడ వెంకట సత్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో గ్రామ వలంటీర్ల సేవలు మరువరానివని కితాబిచ్చారు. కార్యక్రమంలో ఓంద్రుజోల సర్పంచ్ గంధవరపు ఈశ్వరి, ఉపసర్పంచ్ చింతాడ వెంకట సత్యం, సర్పంచ్ ప్రతినిధి నాగేంద్ర, వైఎస్ఆర్‌సీపీ నాయకులు సంకు వరహాలింగం, సనపతి సత్యం, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

## వాలంటీర్ల సేవలు అమోఘం : స్పీకర్ తమ్మినేని సీతారం

బూర్జ, మే 27, ప్రభాతవార్త



ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా పని చేస్తున్నవాలంటీర్ల సేవలు అమోఘమని ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం మండలంలోని కొల్లివలస గురుకుల పాఠశాలలో నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా వాలంటీర్లకు స్పీకర్ చేతుల మీదుగా సన్మానం చేయడంతో పాటు సేవవజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులను అందించి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయ సాధన కోసం రథసారధులుగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అనేకమైనటువంటి పథకాలను అందించి నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసేవకే అంకితమయ్యారన్నారు. సిఎం తీసుకువచ్చిన సచివాలయం వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నేన నాగేశ్వరరావు, జెడ్పీటిసి బెజ్జిపురం రామారావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమనాయుడు, రాష్ట్ర డైరెక్టర్ ఎఎంసి మాజీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, బూర్జ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, సర్పంచ్ బూరి శ్రీరామ్మూర్తి, తహశీల్దార్ రమణారావు, ఎంపీడీఓ రవీంద్రనాథ్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

పలాస, మే 27, ప్రభాతవార్త



జీడి ప్రధాన పంటగా బ్రతుకుతున్న రైతాంగాన్ని ఆదుకోవల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని రైతు నాయకులు బి.వాసుదేవరావు, బి.ఆనందరావు అన్నారు. నేడు కాశీబుగ్గలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ జీడి పిక్కలు బస్తా ధర గతం కంటే దారుణంగా పడిపోతుంటే ప్రభుత్వం, స్థానిక మంత్రి ప్రేక్షక పాత్ర వహించడం మంచిది కాదని వారన్నారు. మాది రైతు ప్రభుత్వమని ప్రకటనలు చేయడం వల్ల రైతులకు న్యాయం జరగదని వారన్నారు. 80 కేజీల పిక్కల నుంచి జీడిపప్పు సగటున 23 కేజీలు వస్తుందని, లోకల్ మార్కెట్‌లో అమ్మితే రూ.19,500లు. అదే ఎగుమతి చేస్తే 23వేల రూపాయలు వస్తుందని వారన్నారు. ఇలా రైతులను నిలువున దోపిడీ చేస్తుంటే ప్రభుత్వం ఏమీ చేస్తుందని వారు ప్రశ్నించారు. ఇదేనా రైతు ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. గత సంవత్సరం 1000 రూపాయలు బోనస్ ప్రకటించి తప్పుకున్నారని వారు గుర్తు చేశారు. మన రాష్ట్రంలో దాదాపు 2.5 లక్షల ఎకరాలు జీడి సాగులో ఉందని ఎకరానికి సగటున మూడు బస్తాలు దిగుబడి అనుకుంటే 75 లక్షల బస్తాలు అవుతుంది. బస్తా ఒక్కంటికి 3వేలు బోనస్ ఇచ్చినా 225కోట్లు మించదు. ఈ చిన్నపాటి మొత్తాన్ని చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం ఉన్నదా అని ప్రశ్నించారు. తితిలీ పెంచిన నష్టపరిహారం కొద్ది మందికి ఇచ్చి చేతులు ముదురుకు కూర్చున్నారు. రైతుల పట్ల మొత్తం ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో సరైన గుణపాఠం చెబుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మహాసభ నాయకులు అప్పయ్య, పాపయ్య, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రెండో విడత శిక్షణ

గార, మే 27, ప్రభాతవార్త



1998కి చెందిన ఉపాధ్యాయులకు రెండో విడత శిక్షణ శుక్రవారంతో ముగిసిందని డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎం.భారతమ్మ తెలిపారు. 1998, 2008కి సంబంధించిన ఉపాధ్యాయులకు రెండో విడత శిక్షణలో ఆమె మాట్లాడుతూ నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులు శిక్షణ సద్వినియోగం చేసు కుని విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో రిసోర్సు పర్సన్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ఆముదాలవలస, మే 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించేలా చూడాలని ఎపీజెఎసీ అమరావతి ఉద్యోగ సంఘాల నేతలు కోరారు. తమ దీర్ఘకాలిక డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేలా చొరవ చూపాలని సంఘ నేతలు విన్నవించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం ఎపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాంకు ఉద్యోగ సంఘ నేతలు వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగులతో స్నేహపూర్వక వాతావరణం ఏర్పడేలా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిపై ఉందన్నారు. తమ డిమాండ్ల సాధనకు పరిష్కారం జరిగేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని సంఘ నేతలు సభాపతికి విన్నవించారు. ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లించాలని, 11వ పిఆర్‌సి ప్రతిపాదించిన స్కేల్స్ బయటపెట్టేలా చూడాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎల ఎరియర్స్ చెల్లింపులు చేయాలని, పిఆర్‌సి ఎరియర్‌స చెల్లించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 12వ పేరివిజన్ కమిషన్ వెంటనే నియమించాలని, పెండింగ్‌లో ఉన్న మూడుకొత్త డీఏలను విడుదలయ్యేలా చూడాల్సిన బాధ్యత సిఎంపై ఉందన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను అక్కడ రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్దీకరించిందన్నారు. తక్షణం ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణపై నిర్ణయం ప్రకటించాలని కోరారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈహెచ్‌ఎస్ ద్వారా క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ అమలు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కొత్త జిల్లాల కేంద్రాల్లో 16శాతం హెచ్ఆర్ఎ ఇవ్వాలని అన్నారు. పై డిమాండ్లు అన్నింటిని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని వాటి పరిష్కారానికి సిఎం స్పందించేలా చొరవ చూపాలని వారు స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ సర్కార్ ఉద్యోగులతో స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పిందన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేసిందన్నారు. సిపిఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణ వంటి అంశాలపైమంత్రివర్గ ఉపసంఘాన్ని ఐఎఎస్ అధికారులతో నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. వీటి నివేదికల ఆధారంగా తదుపరి చర్యలకు ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగం అన్నారు. ఉద్యోగులతోనూ, ఉద్యోగ సంఘాలతోనూ ముఖ్యమంత్రి సానుకూల దృక్పదంతోనే అడుగులు వేస్తున్నార న్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు మరింతద సమర్ధవంతంగా పని చేసి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. స్పీకర్ తమ్మినేని సీతారాంను కలిసిన వారిలో ఎపిజెఎసి అమరావతి, శ్రీకాకుళం జిల్లా చైర్మన్ కె.శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసులు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, జిల్లా ట్రెజరర్ జి.ఎల్.ఈ శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.అమర్నాధ్, శ్రీకాకుళం డివిజన్ సహాధ్యక్షులు ఎస్.గణపతి, టెక్కలి డివిజన్ కార్యదర్శి ఆర్.రవి పాల్గొన్నారు.

## పిహెచ్‌సీల్లోనే డెలివరీలు చేయాలి

హిరమండలం, మే 27, ప్రభాతవార్త



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ఎక్కువగా గర్భిణీ స్త్రీలకు డెలివరీ అయ్యేలా చూడాలని హిరమండలం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సి.హెచ్.సాయిగీత అన్నారు. శనివారం హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సాయిగీత మాట్లాడుతూ అధిక ప్రమాదం ఉన్న గర్భిణీస్త్రీల జనన ప్రణాళిక నమోదు చేయాలని ఎన్‌సిసిడి సర్వేలో 30 ఏళ్ల పైబడి లక్ష్యం 22 శాతం అధిక రక్తపోటు కేసులు, 30 సంవత్సరాల కంటే ఎక్కువ జనాభా కలిగిన ప్రతి మధుమేహం కేసులు 20శాతం అవ్వాలని కోరారు. పిహెచ్‌సిలో డెలివరీలు చేయాలని అన్నారు. ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో యాంటెనాటల్ మరియు ప్రసవానంతర సదుపాయాలను మెరుగుదల చేయాలని, రక్తహీన కలిగిన వారిని నమోదు చేయాలని, పాఠశాలలకు వెళ్లని కౌమార బాలికల సర్వే, రక్తహీనత పరీక్షలు చేయాలని కోరారు. వైద్యసిబ్బంది, ఎఎన్‌ఎంలు ఉన్నారు.

## మృతుని భార్యకు రూ.5లక్షలు వైఎస్సార్ బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

కొత్తూరు, మే 27, ప్రభాతవార్త



కొత్తూరు మండలం నేరడి పంచాయతీ పరిధిలోని జోగిపాడు గ్రామస్తులు లుకలాపు హరి ముకుందరావు దురదృష్టవశాత్తు ఇటీవల విద్యుత్ షాక్ కారణంగా అకాల మరణం చెందిన సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5లక్షల రూపాయల వైఎస్సార్ బీమా ఆర్థిక సహాయ చెక్కును పాతపట్నం శాసన సభ్యురాలు రెడ్డి శాంతి శనివారం నియోజకవర్గ కేంద్రం పాతపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో మృతుని భార్య లుకలాపు కృష్ణవేణికి అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, బూర్లె శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## చౌక్కారవానిపేటలో గరుడ ప్రతిష్ట ధ్వజస్తంభం కార్యక్రమం

సంతబొమ్మాళి, మే 27, ప్రభాతవార్త



మండలం మరువాడ పంచాయతీ చౌక్కారవానిపేటలోని శ్రీరుక్మిణి సత్యభామ రాధా సమేత వేణుగోపాలస్వామి దేవాలయం ప్రాంగణంలో శనివారం సప్తహ సత్సంగ, గరుడ ప్రతిష్ట ధ్వజస్తంభ కార్యక్రమం జరిగింది. పురోహితులు శ్రీనుబాబు ఆలయ ప్రధాన అర్చకులు గణపతి స్వామిల ఆధ్వర్యంలో ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమం, హరినామ సంకీర్తన, యజ్ఞము, గోమాత పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సనపల కరుణకుమార్ మాస్టర్ అధ్యక్షతన సత్సంగ సమావేశం జరిగింది. కాపు తెంబూరు దత్త ఆశ్రమ పీఠాధిపతులు బ్రహ్మచారి నిరువుసానందస్వామి మాట్లాడుతూ కోటి 84 జీవరాసుల్లో మానవ జన్మ చాలా ఉత్కృష్టమైనదని అన్నారు. సనాతన ధర్మానికి విరుద్ధంగా ప్రజలు నడుస్తున్నారని తెలిపారు. అందుకే ఇలాంటి సప్తహం, సత్సంగ కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరయ్యే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిమార్గం వైపు నడవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డ అయ్యబాబు, నిర్మలకుమారి, జ్ఞాన విలక్షణాంద్రస్వామి, నరసింహస్వామి, ఎంపీటీసీ సూరాడ రాజారావు, ధనరాజు మాస్టారు, బైబిల్ భీమారావు, గోవిందస్వామి, రమణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25



## పోలీసుల పనితీరు భేష్ : జిల్లా ఎస్పీ రాధిక

కొత్తూరు, మే 27, ప్రభాతవార్త



కేసులు త్వరగా పరిష్కరించడంలో కొత్తూరు పోలీసులు ముందున్నారని జిల్లా ఎస్పీ జిఆర్.రాధిక కొనియాడారు. ఈ మేరకు శనివారం శ్రీకాకుళంలో జరిగిన నెలవారి నేరసమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రాధిక మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన కేసులను త్వరగా పరిష్కరించడంలో కొత్తూరు పోలీసుల పనితీరు భేషుగ్గా ఉందని ఈ సందర్భంగా ఆమెకు కితాబిచ్చారు. ఈ నేపథ్యంలో కొత్తూరు ఎస్సై మురపాక గోవిందకు ఆమె చేతుల మీదుగా అవార్డు వరించింది. ప్రధానంగా కొత్తూరు సిఐ ఆర్.వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఎస్సై మురపాక గోవింద నేతృత్వంలో కొత్తూరు పోలీస్‌స్టేషన్ సిబ్బంది బాగా పని చేస్తుండడాన్ని ఆమె అభినందించినట్లు తెలిసింది. అలాగే సిబ్బందికి ప్రత్యేక అభినందనలు ఆమె తెలిపినట్లు తెలిసింది. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జిఆర్‌రాధిక, కొత్తూరు ఎస్సై మురపాక గోవింద తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం తప్పదు

కోటబొమ్మాళి, మే 27, ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం తప్పదని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి అలికాన రాజేశ్వరి అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్రఅధ్యక్షులు కె.సూర్యనారాయణ పిలుపు మేరకు నిరాహారదీక్ష చేపట్టారు. జిల్లాలో అన్ని తహశీల్దార్ కార్యాలయాల వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పాత పింఛను విధానాన్ని తిరిగిఅమలు చేయాలంటూ ఆమె డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాలు ఒక్కొక్కటిగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొంతు కలుపుతన్నాయని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లు ప్రభుత్వ పెద్దలకు మొరపెట్టుకున్నా చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని కనీసం పరిష్కారం దిశగా ఆలోచించడానికి కూడా సుముఖత వ్యక్తం చేయడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. పలు రూపాల్లో ఉద్యోగులు తమ అసహనాన్ని ప్రదర్శిస్తే చివరికి తమ సంఘం గుర్తింపు రద్దుకు సైతం తెగబడడం బాధాకరమన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ రద్దు, పిఆర్‌సి సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వ వైఖరితో ఉద్యోగ, ఉపాధ్యాయుల అసహనంతో కనిపిస్తున్నారని, దానికి తోడుగా వేతనాలు సకాలంలో జమ కాకపోవడం మరింత సమస్యగా మారుతుందన్నారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వంతో పోరాటం చేస్తున్నా ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని తాము దాచుకున్న పిఎఫ్ డబ్బులు కూడా దారి మళ్లించారని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే తమ పోరాటాలు ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ శిబిరంలో సంఘ నాయకులు సిమ్మ సోమేష్, మోహనరావు, అప్పారావు, చినరాజులు, చినబాబు, రామకృష్ణ, కళ్యాణి, మణికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ లబ్ధిదారులందరికీ రుణాలు ఇప్పించండి : ఎపిఎం కూర్మారావు

ఆముదాలవలస, మే 27, ప్రభాతవార్త



ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు కట్టించే ఉద్దేశ్యంతో గృహనిర్మాణ సంస్థ ద్వారా హౌసింగ్ లోన్ మంజూరు చేస్తున్న స్వయంశక్తి సంఘాలలో సభ్యులుగా ఉన్న లబ్ధిదారులందరికీ బిల్లు అయ్యేవరకు పెట్టుబడి కోసం కనీసం 35 వేల రూపాయలు వరకు లబ్ధిదారుకు అదనపు రుణం ఇప్పించాలని వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తమ సిబ్బందికి ఆదేశించారు. శనివారం మండల మహిళా సమాఖ్యలో జరిగిన సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో గృహ నిర్మాణాలు వేగవంతమై, గ్రామాల్లో లబ్ధిదారులంతా సామూహిక గృహప్రవేశాలు చేసుకోవడానికి వీలుగా ఏ గ్రేడ్‌లో ఉన్న సంఘ సభ్యులందరికీ వారి అవసరం మేరకు ఇల్లు కట్టుకోవడానికి కావలసిన రుణాలను మంజూరు చేయించాలని సూచించారు. ఇప్పించిన అన్ని రుణాలను గ్రామ సచివాలయంలో గల వెల్ఫేర్ అసిస్టెంట్ లాగిన్‌లో అప్‌డేట్ చేయిచాలని గ్రామాల్లో మహిళా రైతులతో ఏర్పాటు చేయించి, ఆరు నెలలు పూర్తయి పంచసూత్రాలు పాటిస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంఘాలన్నింటికీ కూడా బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కోఆర్డినేటర్లు సుభద్ర, చంద్రరావు, రమణ, రామప్పుడు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా షిరిడీ సాయిబాబా వార్షికోత్సవం



జలుమూరు, మే 27, ప్రభాతవార్త

మండలంలోని పర్లాం గ్రామంలో కొలువై ఉన్న షిర్డీసాయిబాబా మందిర వార్షికోత్సవం ఘనంగా జరిగింది. స్వామి వారికి గురువారం నుంచి శనివారం వరకు భక్తులు పూజలు చేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ తాడేల త్రినాధరావు అధ్యక్షతన జరిపారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం సుమారు వెయ్యి మందికి నారాయణసేవ (అన్నప్రసాదం) చేశారు. ఈ కార్యక్రమంలో ఈ మూడు రోజులు భక్తులు పూజలు నిర్వహించారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో సమస్యలు పరిష్కారం

### స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, మే 27, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత అర్హత ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలను ఇంటి వద్దనే అందించడం జరుగుతుందని, ప్రజాపరిపాలన వ్యవస్థలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు వెంగళరావుకాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులతో, సంబంధిత అధికారులతో కలిసి స్పీకర్ తమ్మినేని ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా అర్హత ఉండి సాంకేతిక కారణాల దృష్ట్యా పథకాలు అందకపోతే గ్రామ సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికితీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. వార్డులో పలు సమస్యలను స్పీకర్ దృష్టికి పలువురు తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. వార్డులో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం ద్వారా జగన్మోహన్‌రెడ్డి పరిపాలనపై ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నట్టు అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, బోర చిన్నంనాయుడు, పొదిలాపు తిరుపతి, స్థానిక నాయకులు కుప్పిలి సత్యన్నారాయణ, బొడ్డేపల్లి రవి, బొడ్డేపల్లి అజంత, పొదుగు శ్రీను, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

28-05Pg10exM:Layout 1 5/28/23 12:35 AM Page 1





# ధోనీ వర్సెస్ పాండ్యా

## తుదిపోరులో విజేత ఎవరు?

### నేడు అహ్మదాబాద్‌లో ఫైనల్‌మ్యాచ్

**అహ్మదాబాద్:** రెండునెలలుగాక్రికెట్ అభిమానులను ఎంతో అలరించిన ఐపిఎల్ 2023 16వ సీజన్ ముగింపుదశకు చేరం ది. విజేతను వెల్లడించే మహాసమరం నరేంద్రమోడీ స్టేడి యంలో జరగబోతోంది. దిగ్గజ టీమ్‌లు చెన్నై సూపర్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్ రెడీ అయ్యాయి. ఐదోసారి కప్‌గెలిచి ధోనీసేన ముంబయి రికార్డును సమంచేయాలనిచూస్తోంది. వరుసగా రెండోసారి కప్ గెలిచేందుకు హార్ధిక్‌సేన పట్టుదలతో ఉంది. గతసీజన్‌లో నిరాశపరిచిన చెన్నై జట్టు ఈసారి అనూ హ్యంగా పుంజుకుందంటే అందుకు ధోనీయే కాలరణం. తనదైన వ్యూహాలతో జట్టును విజయపథంలో నడిపించాడు. లీగ్‌దశలో రెండోస్థానంలో నిలిచిన ఆజట్టు డిఫెండింగ్ ఛాంపియన్‌ను మట్టికరిపించి ఫైనల్‌కు వచ్చింది. టైటిల్‌కు అడుగుదూరంలో నిలిచింది. రుతురాజ్ గైక్వాడ్, డేవన్ కాన్వే ఓపెనింగ్ భాగస్వామ్యమే చెన్నై అతిపెద్ద బలం. ఫైనల్‌లో గెలిచేందుకు ఈజంట మరోసారి అద్భుత ఆటను చూపించాలి. శివమ్‌దూబె రవీంద్రజడేజా, రహానెలతో మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంది. ఫినిషర్‌గా ధోనీ సత్తాచాటేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంది. క్వాలిఫైయర్‌లో గుజరాత్‌ను ఓడించిన జట్టును తక్కువగా అంచనావేయలేం. షమీ మోహిత్‌శర్మ, ఆఫ్ఘానిస్తాన్‌ద్వయం రషీద్‌ఖాన్, నూర్‌అహ్మద్‌ల బౌలింగ్ ఎదుర్కొనేందుకు మంచి ప్రణాళికలు అత్యవసరం. ఇక అరంగేట్రం సీజన్‌నుంచి ఇప్పటివరకూ అన్నివిభాగాల్లో రాణిస్తున్న గుజరాత్ జట్టు క్వాలిఫయర్‌వన్‌లో చెన్నైపైఓడిపోయినా తిరిగిపుంజుకుని అదే జట్టుతో ఫైనల్‌కు సిద్ధం అయింది. సులువుగా శతకాలు చేస్తూ రికార్డులు చెరిపేస్తూ మంచి ఫామ్‌లో ఉన్న గిల్‌మరోసారి రాణిస్తే ఫైనల్‌లో తిరుగుండదు. ఇక వృద్ధిమాన్ సాహాకూడా సహకరిస్తున్నాడు. ముంబయి మ్యాచ్లో సాయిసుదర్శన్‌కూడా మంచి ట్యాలెంట్‌చూపాడు. విజయ్‌శంకర్, హార్దిక్ పాండ్యకూడా విజయాల్లో భాగంగా ఉన్నారు. గుజరాత్ బౌలింగ్ దాడి మెరుగ్గానుంది. పర్పుల్‌క్యాప్‌రేస్‌లో జీటి బౌలర్లే ఉన్నారు. షమీ 28 వికెట్లు, రషీద్‌ఖాన్ 27 వికెట్లు, మోహిత్‌శర్మ 24 వికెట్లతో ఈరేసులో ఉన్నారు. ఇక ముంబయితో మ్యాచ్‌లో మోహిత్‌శర్మ ఐదు వికెట్లతో సత్తా చూపించాడు. ఆరెంజ్‌క్యాప్ ఎటూ 851పరుగులతో శుభ్‌మన్‌గిల్‌వద్దనే ఉంది. అరంగేట్రం సీజన్‌తరహాలోనే గుజరాత్ ఈసీజన్‌లో సత్తాచాటింది. పదిజట్లలో పాయింట్లపట్టికలో అగ్రస్థానంలోనిలిచి ప్లేఆఫ్స్‌కు దూసుకొచ్చింది. చెన్నైతో తొలిక్వాలిఫయర్ ఓడినా రెండో క్వాలిఫయర్‌లో ముంబయి ఇండియన్స్‌ను చిత్తుచేసింది. ఇక చెన్నై క్వాలిఫయర్‌లో జీటిని ఓడించి టోర్నీ విజేత తన లక్ష్యంగా చాటిచెప్పింది. ఈసీజన్‌లో తొలిమ్యాచ్ గుజరాత్, చెన్నై జట్లమధ్యనే జరిగింది. అలాగే ఇపుడు ఫైనల్ మ్యాచ్‌కూడా ఈ రెండుజట్లమధ్యనే సాగుతోంది. ఎవరు విజేతగా నిలిచినా ఈసీజన్‌లో ఎన్నో అద్భుతఘట్టాలు ఆవిష్కృతం అయ్యాయని చెప్పగలం.

## అట్టహాసంగా ఐపిఎల్‌ముగింపు వేడుకలు

**అహ్మదాబాద్:** ఐపిఎల్ ఫైనల్ వేడుకలను బిసిసిఐ అట్టహాసంగా ముగించేందుకు సన్నాహాలు చేసింది. సుమారు రెండునెలలపాటుసాగిన ఈ టోర్నీ ఇక ఫైనల్‌మ్యాచ్‌తో ముగుస్తుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో ఈ వేడుకలను అదిరిపోయేలా నిర్వహించాలనిచూస్తున్నారు. గత ఏడాది ఇదే స్టేడియంలో ఐపిఎల్ 15 ఫైనల్‌జరిగింది. రాజస్థాన్‌రాయల్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య పోరులో గుజరాత్ జట్టు గెలిచింది. ఈ వేడుకల్లో ప్రముఖ సంగీతకారుడు ఎఆర్‌రెహ్మాన్, బాలివుడ్ నటుడు రణ్‌వీర్‌సింగ్‌లు స్టేడియంలోని ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించారు. ఈ ఏడాది వేడుకలకు కూడా వారినిరప్పించేందుకు బిసిసిఐ ప్రయత్నిస్తోంది. ఇప్పటివరకూ అయితే స్పష్టత రాలేదు. ఇక 16వ సీజన్ ఆరంభ వేడుకల్లో అరిజిత్‌సింగ్, తమన్నాభాటియా, రష్మిక మందన్నా ప్రేక్షకులను అలరించారు. ఐపిఎల్‌ముగింపు వేడుకలకు కనీవినీ ఎరుగనిరీతిలో సెలబ్రిటీలను తీసుకురావాలని ఇపుడు బిసిసిఐ యోచిస్తోంది. అయితే ఎవరెవరు హాజరవుతారన్నది మాత్రం నిర్ధారణకాలేదు. ర్యాపర్స్ కింగ్ వివియన్ డివిన్, న్యక్లెయ ఉదయన్‌సాగర్, కింగ్ అర్పన్‌కుమార్ చండెల్‌లతోపాటు తెలుగు ప్రేక్షకులకు పరిచమయమైన జొనితా గాంధీలు కూడా వస్తున్నారు. గల్లీర్యాప్‌ద్వారా డివిన్ గుర్తింపుపొందాడు. ముగింపు వేడుకలు మ్యాచ్‌ప్రారంభానికి ముందే జరుగుతాయి. కానీ ఈసారి మ్యాచ్‌ప్రారంభానికి ముందు కొన్ని ఇన్నింగ్స్ తర్వాత కొన్ని ప్రదర్శనలు ఉంటాయి. తొలుత డివిన్, న్యూక్లెయర్‌లప్రదర్శన ఆ తర్వాత కింగ్, జొనితా గాంధీలు మరో ఇన్నింగ్స్‌తర్వాత అలరిస్తారు.

## వర్షం వస్తే ఫైనల్ విజేత ఎలా?

### నేటి ఫైనల్‌మ్యాచ్‌పై నెటిజన్ల శోధన

**అహ్మదాబాద్:** ఐపిఎల్ సీజన్ ముగింపుదశకు చేరింది. ఆదివారం నగరంలోని నరేంద్రమోడీ స్టేడియం వేదికగా రాత్రి 7.30 గంటలకు ఐపిఎల్ చివరిమ్యాచ్ ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ తలపడుతున్నాయి. ఎవరు గెలిస్తే వారిదే ట్రోఫీకైవసం అవుతుంది. క్వాలిఫయర్ వన్ మ్యాచ్‌లో గుజరాత్‌పై గెలిచి చెన్నైటీమ్ ఫైనల్‌కు చేరుకోగా, ముంబయి ఇండియన్స్‌ను క్వాలిఫయర్2లో ఓడించి తుదిపోరుకు గుజరాత్ టైటాన్స్ అర్హత సాధించింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ చెన్నై జట్లు ఢీకొడం ఇది మూడోసారి. ఇప్పటికే చెరొక మ్యాచ్‌లో గెలిచాయి. అహ్మదాబాద్‌పరిసరాల్లో ఆదివారం వర్షం పడే సూచనలున్నాయి. మ్యాచ్‌జరిగే సమయంలో వర్షం 20శాతం మాత్రమే ఛాన్స్‌అని వాతావరణ శాఖ చెపుతోంది. కానీ ముంబయి గుజరాత్‌మ్యాచ్‌కు వర్షం కొంత అంతరాయం కలిగించింది. సుమారు 45 నిమిషాలు టాస్ ఆలస్యంగా వేసారు. అలాగే గేమ్‌ని కూడా అరంగట ఆలశ్యంగాప్రారంభించారు. 20 ఓవర్ల మ్యాచ్‌జరిగి గుజరాత్ మ్యాచ్ విన్నర్‌గా నిలిచింది. ఫైనల్‌మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగిస్తే పరిస్థితి ఏమిటన్న అంశంపై అంచనాలు జోరందుకున్నాయి. వర్షంతో 20 ఓవర్ల ఆట సాధ్యం కాకపోతే కనీసం ఐదు ఓవర్ల గేమ్‌ను ఆడిస్తారు. అలాకూడా సాధ్యపడకపోతే లీగ్‌దశలో మెరగ్గైన ప్రదర్శన చూపించిన గుజరాత్ టైటాన్స్ టీమ్ విజేతగా నిలుస్తుంది. ఐపిఎల్ 2022సీజన్‌లో గుజరాత్ జట్టు విజేతగా నిలిచింది. మబరోవైపు చెన్నై సూపర్‌కింగ్స్‌కూడా ఇప్పటికే నాలుగు సార్లు టైటిల్ గెలిచింది.

## మొన్న రాహుల్... నిన్న ఇషాన్ కిషన్



### డబ్ల్యుటిసి ఫైనల్‌కు గాయాల బెడద

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ లీగ్‌ముగిసిన కొన్ని రోజుల్లోనే టీమిండియా ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడుతోంది. ఇంగ్లండ్‌లోని ఓవల్ వేదికగా భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య ఈ మ్యాచ్ జరుగుతుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌కోసం ఇప్పటికే ఇరుదేశాలు తమ టీమ్‌లను ప్రకటించాయి. రోహిత్‌శర్మ సారథ్యంలో టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్స్‌లో ఆడుతుంది. ఇప్పటికే స్టార్‌ప్లేయర్ విరాట్‌కోహ్లీ మహ్మద్‌సిరాజ్‌సహా కొందరుక్రికెటర్లు లండన్‌చేరుకున్నారు. ఐపిఎల్‌పూర్తయితే అంతా ఈ మ్యాచ్‌కోసం వెళతారు. ఈమ్యాచ్‌కు ముందు భారత్‌జట్టును గాయాల బెడద వేధిస్తోంది. ఇప్పటికే ప్రధానపేసర్ బుమ్రా బ్యాటర్ కెఎల్‌రాహుల్ దూరం అయ్యారు. కొందరు పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించాల్సి ఉంది. ఈపరిస్థితుల్లో డబ్ల్యుటిసి ఫైనల్‌కుప్రకటించిన జట్టులో ఉన్న ఇషాన్‌కిషన్‌కూడా గాయపడటం టీమ్‌మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. క్వాలిఫయర్‌టు మ్యాచ్‌లో ఎడమచేతివాటం బ్యాటర్ ఇషాన్‌కిషన్ గాయపడ్డాడు. గుజరాత్ బ్యాటింగ్ సమయంలో 16వ ఓవర్ పూర్తయినత ర్వాతస్ట్రైకింగ్ ఎండ్‌వైపు వెళుతున్న కిషన్‌ను అనుకోకుండా ముంబయి పేసర్‌క్రిస్ జోర్డాన్ ఢీకొట్టాడు. క్యాప్‌తలపైకి ఎత్తేందుకు జోర్డాన్‌చేయిపైకి ఎత్తగా అటుగా వస్తున్న కిషన్ కంటికి బలంగా తాకింది. దీనితో కిషన్ మళ్లీ మైదానంలోకనిపించలేదు. ఇక గాయపడిన కెఎల్‌రాహుల్‌స్థానంలో ఫైనల్‌కు కిషన్‌ను ఎంపికచేస్తే ఆతడుసైతం గాయాలబారినపడ్డాడు. గాయం తీవ్రతపై పూర్తిసమాచారం వచ్చాకే కిషన్ లండన్ వెళతాడని అంచనా. కాగా ఈ టెస్ట్‌ఫైనల్‌కోసం టీమిండియాలో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్యా రహానె, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్, ఇషాన్‌కిషన్‌లను ఎంపికచేసిన సంగతితెలిసిందే. స్టాండ్‌బై ప్లేయర్లుగా రుతురాజ్ గైక్వాడ్, ముఖేష్‌కుమార్, సూర్యకుమార్ యాదవ్‌లను సెలక్టర్లు ఎంపికచేసారు.

## విజేతకు రూ.20 కోట్లు ప్రైజ్‌మనీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వజిఏతగా నిలిచిన జట్టుకు రూ.20 కోట్ల నగదు బహుమతి దక్కుతోంది. రన్నరప్‌గా నిలిచిన టీమ్‌కు రూ.13 కోట్లు అందచేస్తారు. క్వాలిఫయర్‌దశలో నిష్క్రమించిన ముంబయి, లక్నో జట్లకు కూడా క్యాష్‌ప్రైజ్ దక్కుతుంది. క్వాలిఫయర్2లో ఓడి టోర్నీనుంచి నిష్క్రమించిన ముంబయి ఇండియనన్స జట్టుకు రూ ఏడు కోట్లు, ఎలిమినేటర్‌లో పరాజయం పాలయిన లక్నోసూపర్‌జెయింట్స్‌కు రూ.6.5 కోట్లు అందనున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2023 ఎడిషన్‌కోసం మొత్తంగా రూ.46.5 కోట్లు కేటాయించారు. అందులోభాగంగా ఐపిఎల్ 16వ సీజన్‌లో ఏఏ టీమ్‌కు ఎన్నికోట్లు దక్కుతాయన్న వివరాలు కూడా వెల్లడి అయ్యాయి.

సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ హోల్డర్ ఎక్కువ పరుగుల వీరుడికి రూ.15 లక్షలు, అత్యధిక వికెట్లు తీసిన క్రికెటర్ పర్పుల్‌క్యాప్ హోల్డర్‌కు రూ.15 లక్షలు, సూపర్‌స్ట్రైకర్ అవార్డు గెలుచుకున్న బ్యాటర్‌కు రూ.15 లక్షలు, ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్‌దిసీజన్‌కు రూ.20 లక్షలు, మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ ఆఫ్‌ది సీజన్‌కు రూ.12 లక్షలు అందుతాయి. ప్రారంభం సీజన్ 2008లో విజేతకు 4.8 కోట్లు ఇచ్చారు. రన్నరప్‌కు 2.4 కోట్లు దక్కాయి. ఈప్రైజ్‌మనీ మొత్తం నిర్వాహకులు క్రమంగాపెంచుకుంటూ వచ్చారు. గత ఏడాది టైటిల్ గెలిచిన గుజరాత్‌జట్టు 20 కోట్లు, రన్నరప్‌గా నిలిచిన రాజస్థాన్‌కు రూ.13కోట్లు వచ్చాయి.

## ఐపిఎల్‌ముంగిట ధోనీ అరుదైన రికార్డు



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో అరుదైన రికార్డుకు సిఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ ఒకే ఒక్క అడుగుదూరంలో ఉన్నాడు. ఇప్పటికే సిఎస్కే టీమ్ ఐపిఎల్ ఫైనల్‌కు చేరుకోగా ఆదివారం అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో టైటిల్‌పోరులో తలపడుతోంది. ఆ మ్యాచ్‌లో ధోనీ ఒక రికార్డుకూడా సాధించనున్నాడు. 2008నుంచి ఐపిఎల్ ఆడుతున్న ధోనీ ఇప్పటివరకూ 249 మ్యాచ్‌లు ఆడాడు. ఆదివారం జరిగే ఫైనల్ వ్యక్తిగతంగా ధోనీకి 250వ మ్యాచ్. ఐపిఎల్ 16ఏళ్ల సీజన్‌లో 250 మ్యాచ్‌లు ఆడిన మొదటి క్రికెటర్ రికార్డును అందుకుంటున్నాడు. ఈ రికార్డులో ధోనీ తర్వాత రోహిత్‌శర్మ 243మ్యాచ్‌లు, దినేశ్‌కార్తీక్ 242, విరాట్‌కోహ్లీ 237, రవీంద్ర జడేజా 225 మ్యాచ్‌లతో వరుసగా టాప్‌ఐదులో కొనసాగుతున్నారు. ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ఇప్పటివరకూ నాలుగుసార్లు టైటిల్ విజేతగా నిలిచింది. 2010, 2011, 2018, 2021లో ధోనీ కెప్టెన్సీలోని సిఎస్కే ట్రోఫీని సాధించింది. ఇప్పటివరకూ ఐదుసార్లు ఒక్క ముంబయి జట్టు మాత్రమే గెలిచింది. ఇపుడు ఐదోసారి ట్రోఫీ గెలిచేందుకు సిఎస్కే పట్టుదలతో ఉంది. ఆదివారం మ్యాచ్‌లో చెన్నై గెలిస్తే రోహిత్‌శర్మ సరసన ధోనీకూడా నిలుస్తాడు. ఐపిఎల్ 2023 క్వాలిఫయర్2లో ఓడిపోయిన ముంబయి ఇండియనన్స టోర్నీనుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే.

# మోడీ 9యేళ్ల పాలనలో స్టాక్ ఇన్వెస్టర్లకు లాభాలే..

**ముంబై, మే 27:** ప్రధానిగా మోడీ తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో దేశీయ స్టాక్ మార్కెట్ల పనితీరు ఎలా ఉంది. అసలు ఇన్వెస్టర్ల సంపద ఎంత మేర పెరిగిందో తెలుసుకుందాం.

పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి కరోనా మహమ్మారి వంటి అనేక కారణాల మధ్య దలాల్ స్ట్రీట్ 9 యేళ్ల ప్రయాణం గడిచింది. ఈ క్రమంలో ప్రధానిగా మోడీ రెండు పర్యాయాలు దేశానికి సేవలు అందించారు. ఈ కాలంలో నిఫ్టీ-50 సూచి దాదాపు రెండు రెట్లు పెరిగింది. ఇదే క్రమంలో మార్కెట్ కేపిటలైజేషన్ మూడు రెట్లు పెరిగి రూ.28 లక్షల కోట్లకు చేరుకుంది. అలాగే 2014-23 మధ్య కాలంలో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారత ఈక్విటీల్లో 49.21 బిలియన్ డాలర్ల మేర నికర కొనుగోళ్లు జరిపారు. ఇదే సమయంలో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు 9 యేళ్ల కాలంలో రూ.7 లక్షల కోట్లను కుమ్మరించారు. కేవలం 2020 సంవత్సరం మాత్రమే వారు నికర అమ్మకందారులుగా ఉన్నారు. ముఖ్యంగా ఈ కాలంలో కరోనా మహమ్మారి తెచ్చిన సవాళ్లను భారత్ అధిగమించి ముందుకు సాగుతున్న తరుణంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా కొనసాగుతోంది. అలాగే ద్రవ్యోల్బణాన్ని అదుపుచేసేందుకు చేపట్టిన చర్యలు ఫలితాలిస్తున్నాయి. వడ్డీరేట్ల పెంపు గరిష్టస్థాయికి చేరుకోవడం, అధిక ఫ్రీక్వెన్సీ సూచికలు సానుకూలంగా ఉండడంతో మనీ మేనేజర్లు భారత ఈక్విటీ మార్కెట్ పై



బుల్లిష్‌గా ఉన్నారు. మోడీ హయాంలో ఇన్వెస్టర్లకు అత్యుత్తమ రాబడినిచ్చిన రంగాలను పరిశీలిస్తే, ఐటి అగ్రస్థానంలో నిలిచింది. తొమ్మిదేళ్ల కాలంలో నిఫ్టీ ఐటి సూచి ఏకంగా 219శాతం పెరిగింది. ఈజాబితాలో బ్యాంకులు, ఆర్థిక సేవలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 9యేళ్లలో నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 216 శాతం, బ్యాంకు నిఫ్టీ 190 శాతం లాభ పడ్డాయి.

# పిఆర్ సుందర్‌కు సెబి షాక్



**ముంబై, మే 27:** మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబి) రిజిస్ట్రేషన్ లేకుండా పెట్టుబడి సలహాలు ఇస్తూ, భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుల కారణంగా ఫైనాన్షియల్ ఫిన్‌ఫ్లుయెన్సర్ పిఆర్ సుందర్‌పై సెబి ఆగ్రహం వ్యక్తం చేసింది. పెట్టుబడి సలహా ఇవ్వడానికి, సెబి రెగ్యులేషన్ 2013 ప్రకారం ఒక వ్యక్తి లేదా సంస్థ పెట్టుబడి సలహాదారుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. కానీ పిఆర్ సుందర్ ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా సలహాలు ఇస్తున్నారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో రూ.6కోట్ల జరిమానా చెల్లింపుతో పాటు, ఒక యేడాది పాటు ఎలాంటి సెక్యూరిటీ లావాదేవీలు నిర్వహించకుండా సెబి నిషేధం విధించింది. ఈ వ్యవహారంలో పిఆర్ సుందర్, మార్కెట్ రెగ్యులేటరీతో ఒక సెటిల్‌మెంట్‌కు వచ్చారు. దీని ప్రకారం, పిఆర్ సుందర్‌కు చెందినటువంటి మూడు కంపెనీలు పొందిన లాభాన్ని మొత్తం వడ్డీతో సహా తిరిగి చెల్లించేందుకు అంగీకరించాయి. మూడు కంపెనీలు ఒక్కోటి రూ.15 లక్షలకు పైగా అమౌంట్‌ను 12శాతం వడ్డీతో సహా మొత్తం రూ.6 కోట్లకుపైగా చెల్లించనున్నాయి. దీని గురించి గతంలో పిఆర్ సుందర్, అతని కంపెనీ మన్కుసన్ కన్సల్టింగ్, కో-ప్రమోటర్ మంగయార్‌కరసికి సెబి షోకాజ్ నోటీసులు జారీచేసింది. తాజాగా ఇప్పుడు చర్యలు తీసుకుంది. చెన్నైకి చెందిన ఇన్‌ఫ్లుయెన్సర్ పిఆర్ సుందర్ వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నాడు. టెలిగ్రాం, వివిధ సోషల్ మీడియా సైట్ల ద్వారా ప్యాకేజీలతో పెట్టుబడుల కు సంబంధించిన సలహాలు ఇస్తుంటారు. అయితే ఆయన తప్పుడు ట్రేడింగ్ కాల్స్ ఇస్తున్నారని, అలాగే దీనికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదని, పైగా సలహాల కోసం భారీగా ఫీజులు వసూలు చేస్తారని పలువురు సెబీకి ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతోపై నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ తగిన శాస్తి జరిగిందని కామెంట్లు చేస్తున్నారు.

# క్షీణించిన క్రూడాయిల్ ధరలు

**ముంబై, మే 27:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర స్వల్పంగా తగ్గింది. బ్యారెల్ ఒక్కంటికి 75 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇదివరకు 78 నుంచి 80 డాలర్ల వరకు ట్రేడింగ్ నమోదైంది. బ్రెంట్ ఫ్యూచర్స్‌లో బ్యారెల్ ఒక్కంటికి 77.12 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీ డియట్‌లో బ్యారెల్ రేటు 72.87 డాలర్లు. క్రూడాయిల్ బ్యారెల్ ధర 75-80 డాలర్ల మధ్యే కొనసాగుతున్నప్పటికీ, వాహనదారులపై మాత్రం పెట్రోల్, డీజిల్ మోత తప్పట్లేదు. క్రూడాయిల్ ధర కదలికలకు అనుగుణంగా వాటి రేట్లను సవరించే అవకాశాలు లేకపోలేదు. శనివారం ఢిల్లీలో పెట్రోల్‌ధర లీటరుకు రూ.96.72, డీజిల్ ధర రూ.89.62 గా నమోదైంది. ముంబైలో పెట్రోల్ ధర లీటరుకు రూ.106.35, డీజిల్ ధర రూ.94.28, కోల్‌కతాలో పెట్రోల్ ధర లీటరుకు రూ.106.03, డీజిల్ ధర రూ.92.76గా నమోదైంది. చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89గా ఉంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38గా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38, హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర లీటరుకు రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర 94.04 రూపాయలుగా నమోదైంది. తిరువనంత పురంలో పెట్రోల్ ధర 107.87 రూపాయలు, డీజిల్ ధర 96.67 రూపాయలు, నోయిడాలో పెట్రోల్ ధర 96.79 రూపా యలు,, డీజిల్‌ధర 89.96 రూపాయలు, గురుగావ్‌లో పెట్రోల్ ధర 97.18 రూపాయలు, డీజిల్ ధర రూ.90.05గా నమోదైంది.

# వాణిజ్యం

## రెండు వేల నోట్లు వినియోగం తక్కువే!

**న్యూఢిల్లీ, మే 27:** రూ.2వేల నోటును ఉపసంహరించుకున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించిన తర్వాత, గతంలో నోట్ల రద్దు సమయంలో అంతటి ఇబ్బంది తలెత్తలేదు. దీనికి ప్రధాన కారణం ఏమిటో ఓ సర్వేలో తేల్చి చెప్పింది. భారతీయులలో మూడింట రెండు వంతుల మంది ప్రజల వద్ద కనీసం ఒక్క 2వేల కరెన్సీ నోటు కూడా లేదని అందులో తేలింది. అధికవిలువ కలిగిన నోటు వినియోగం తగ్గుతోందని ఆర్‌బిఐ చేసిన ప్రకటన కూడా ఇదే విషయాన్ని ధృవీకరిస్తోంది. కమ్యూనిటీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో 64శాతం మంది తమ వద్ద 2వేల నోటు లేదని తెలిపారు. 6శాతం మంది తమ వద్ద లక్ష కంటే ఎక్కువ పెద్దనోటు రూపంలో ఉన్నట్లు వెల్లడించారు. అయితే ఈ సర్వేలో మొత్తం 12,121 మంది పాల్గొన్నారు. సమాధానమిచ్చిన వారిలో 15 శాతం మంది వద్ద 20వేల వరకు, 7శాతం మంది వద్ద 20నుంచి 40వేల మధ్య, 6శాతం మంది వద్ద 40వేల నుంచి లక్ష విలువైన 2వేల నోట్లు ఉన్నట్లు చెప్పారు. దేశంలోని 341 జిల్లాల్లోని భారతీయుల నుంచి తమ సర్వేకు 57వేలకుపైగా స్పందనలు వచ్చినట్లు లోకల్ సర్కిల్స్ తెలిపింది. వారిలో 64శాతం పురుషులు కాగా మిగిలినవారు మహిళలు. 2వేల నోటును ఉపసంహారణ కోసం మే 19న ఆర్‌బిఐ ప్రకటన విడుదలచేసిన తర్వాత 91శాతం మంది విక్రేతలు దానిని అంగీకరించడం కష్టంగా ఉన్నట్లు తన సర్వేలో తేలినట్లు పేర్కొంది.

# కళతప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, మే 27:** పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్. కొండెక్కి కూర్చున్న బంగారం ధరలు కాస్త దిగి వస్తున్నాయి. బంగారం ధరలు శనివారం వరుసగా మూడో రోజు తగ్గాయి. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి ఇది మంచి అవకాశం అని చెబుతున్నారు నిపుణులు. ఇటీవల కాలంలో అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ సంవత్సరం ధరలు దాదాపు ఆరంభం నుంచి కొండెక్కి కూర్చున్నాయి. బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక తాజాగా దేశీయంగా బంగారం ధరలు శనివారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారానికి రూ.100, 24 క్యారెట్లు రూ.110 మేర తగ్గింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.55,550 గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,600గా ట్రేడవుతోంది. రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,650, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,750గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,550గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,600గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,600లుగా ఉండగా, 10గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,650గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,550గా



ఉండగా, 10గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ.60,600లుగా నమోదయ్యాయి.

# మొబైల్ యూజర్లకు 'దామ్' మాల్‌వేర్ పరేషాన్



**న్యూఢిల్లీ, మే 27:** ఆండ్రాయిడ్ మాల్‌వేర్ 'దామ్'తో ముప్పు పొంది ఉందని కేంద్రం హెచ్చరికలు జారీచేసింది. ఈ వైరస్ మొబైల్ ఫోన్లలోకి చొరపబడిముఖ్యమైన సమాచారాన్ని హ్యాక్ చేస్తుందని, కాల్ రికార్డులు, కాంటాక్టులు, హిస్టరీ, కెమెరా తదితరాలను తన అధీనం లోకి తీసుకుంటుందని జాతీయ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ తాజాగా హెచ్చరించింది. ఈ మేరకు మొబైల్ వినియోగదారులు జాగ్రత్త వహించాలని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయొద్దని కోరింది. సెక్యూరిటీ ప్రోగ్రామ్‌లను కూడా బోల్తా కొట్టించి, అందుకు అనుగుణంగా రాన్సమ్‌వేర్‌ను డెవలప్ చేసుకునే సామర్థ్యం ఈ మాల్‌వేర్‌కు ఉందని ది ఇండియా కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ తెలిపింది. సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు, ఫిషింగ్, హ్యాకింగ్‌ల నుంచి సైబర్ స్పేస్‌ను రక్షించేందుకు ఈ విభాగం కృషి చేస్తుంది. ఒకసారి దామ్ మాల్‌వేర్ ఇన్‌స్టాల్ అయిన తర్వాత మొబైల్ సెక్యూరిటీ వ్యవస్థను మభ్యపెడుతుంది. డేటాను తస్కరించేందుకు ప్రయత్నిస్తుంది. ఒకసారి దాని ప్రయత్నం ఫలిస్తే చాలు ఫోన్‌లోని రీడింగ్ హిస్టరీ, బుక్‌మార్క్స్ తస్కరించేందుకు ప్రయత్నిస్తుంది. ఒకసారి దాని ప్రయత్నం ఫలిస్తే చాలు ఫోన్‌లోని రీడింగ్ హిస్టరీ, బుక్‌మార్క్స్ తదితర కీలక సమాచారాన్ని దొంగలిస్తుంది. బ్యాక్‌గ్రౌండ్ ప్రాసెస్‌ను నిలిపేస్తుంది. కాల్ డేటాను కూడా హ్యాక్ చేస్తుందని సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ తెలిపింది. సమాచారం మొత్తాన్ని తస్కరించిన తర్వాత దానిని 'ఇఎన్‌సి' ఫార్మాట్ ఎన్‌క్రిప్ట్ చేసుకొని, ఒరిజినల్ డేటాను డిలీట్ చేస్తుందని పేర్కొంది. దీని బారినపడకుండా ఉండాలంటే అనుమానాస్పద యుఆర్‌ఎల్స్‌ను క్లిక్ చేయవద్దని, అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా మెసేజ్ చేస్తే స్పందించవద్దని జాతీయ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ కోరింది.

# తలకిందులైన ఝున్‌ఝున్‌వాలా స్టాక్స్

**ముంబై, మే 27:** దివంగత స్టాక్ మార్కెట్ బుల్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా మన మధ్య లేనప్పటికీ ఆయన ఆలోచనలు ఇన్వెస్టర్లను నడిపిస్తూనే ఉన్నాయి. ఇప్పటికీ ఆయన ఇన్వెస్ట్ చేసిన కంపెనీలను, పోర్ట్ ఫోలియోను చాలా మంది ఫాలో అవుతూనే ఉన్నారు. ఈక్రమంలో రాకేష్ ఝున్‌ఝున్ వాలా ఫ్యామిలీ పెట్టుబడులు పెట్టిన స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ షేర్లు భారీగా పతనమయ్యాయి. ఒక్కరోజే షేర్ల ధర ఏకంగా 10శాతం మేర పడిపోయింది. కంపెనీ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో సంపద ఆవిరైంది. ఇన్సూరెన్స్ స్టాక్ క్షీణత కారణంగా రేఖా ఝున్‌ఝున్‌వాలా ఒక్క రోజే ఏకంగా రూ.500 కోట్లు పోగొట్టుకున్నారు. పైగా రేఖా సంస్థ ఈ కంపెనీకి అతిపెద్ద ప్రమోటర్లలో ఒకరుగా ఉన్నారు. వారాంతపు ట్రేడింగ్ ముగిసే సమయానికి స్టాక్ ధర రూ.534.95గా నిలిచింది. స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ మార్చి షేర్‌హోల్డింగ్ ప్రకారం, రేఖా ఝున్‌ఝున్‌వాలా తన భర్త రాకేష్ ఝున్‌ఝున్‌వాలా 14.25 శాతంతో పాటు 3.07 శాతం వాటాలను కలిగి ఉన్నారు. అంటే ఝున్‌ఝున్‌వాలా ఫ్యామిలీకి స్టార్ హెల్త్‌లో మొత్తంగా 17.32శాతం వాటా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.